
GVP01C125

Blank Page



GANA RAJAN

Sole Publishers:
R. ETHIRAJIAH & SONS,
Glass & Picture Merchants,
103, Devaraja Mudali Street,
MADRAS 3.

COPYRIGHT
RESERVED BY THE
PUBLISHERS.

Blank Page

GVP01C125

ఉమర్ అలీషాకవి

ఖండకావ్యములు



శ్రీ ఉమర్ అలీషాకవి గ్రంథప్రచురణ సంఘమువారిచే
ప్రకటింపబడినది.

కాపీరైటు రిజిష్టరు చేయబడినది]

మొదటి కూర్పు
500 ప్రతులు

రాజమహేంద్రవరము
సరస్వతీ పవర్ ప్రెస్ నందు
శ్రీ అద్దేపల్లి నాగేశ్వరరావుగారిచే
ముద్రితము.

శ్రీ ఉమర్ అలీషాకవి ఖండకావ్యములు

విషయసూచిక

విషయము		పుట
1. ఎవరు తల్లి (1918) *	...	1
2. కలము (1920)	...	6
3. గ్రంథాలయములు (1915)	...	7
4. గ్రామదేవత (1919)	...	10
5. మోక్షగీతి (9. 10. 1921)	...	14
6. నిమ్నజాత్యుద్ధరణము (1919)	...	19
7. శ్రీ మహమ్మద్ ప్రవక్త (1923)	...	22
8. ఆకాంక్ష (1936)	...	26
9. మొఱుగుడు పురుగు (1911)	...	29
10. కావ్యకాంత (1921)	...	32
11. జల్యనువాలాబాగు (1921)	...	36
12 ఐకమత్యము (1916)	...	40
13. నెలవంక (1921)	...	43
14. శ్రీ రాముడు (1920)	...	44
15. పల్లెటూరికావు 1937	...	49
16. కాఫీ (1922)	...	54
17. మత్సలు (1935)	...	57
18. వీడినాపాట (1930)	...	59
19. మేలుకొలుపు (1930)	...	63
20. జీవిత నాట్యము (1920)	...	68

* బ్రాకెట్టులలో పేర్కొనిన సంవత్సరములలో వ్రాయబడినవి.

విషయము		
21. చాతకము (1911)	...	7(
22. పేదరికములోని రహస్యము (1918)	...	7
23. ధనమా! అన్నమా! (1919)	...	7ర
24. అహింసాగీతము (1921)	...	7ర
25. విద్య (1919)	...	.
26. నవ్వు (1918)	...	80
27. భారతీసమితి	...	83
28. అక్షరము 1930	...	84
29. సందె	...	86
30. నాకింక మరణమేది? (1920)	...	89
31. అల్లాప్రభు (1928)	...	90
32. శ్రీ మహమ్మద్ రసూల్ (1926)	...	94
33. ముసద్దిసెహాలీ (1908)	...	96
34. పారాణి 1918	...	109
35. శ్రీ రాజా రామమోహన్‌రాయ్ 1928	...	110
36. కథకుడు (1943)	...	113
37. హాఫీజ్ (1923)	...	129
38. తానేషా 1920	...	131
39. జీవగీతము ౧ (1916)	...	134
40. సంకేతనము	...	137
41. భ్రాంతి ౧	...	139
42. బంతి	...	142
43. ఉండిపోయే దేమి	...	144
44. వాణి	...	147

విషయము		
45. జగత్ప్రవృత్తి	...	150
46. ప్రేమగానము	...	152
47. జాతీయవిద్య (1921)	...	154
48. సంశయము	...	156
49. విరహము	...	159
50. జీవగీతము - 3 (1916)	...	159
51. నాకేటి సిగ్గు	...	162
52. పాతివ్రత్యము (1915)	...	163
53. జేవు	...	168
54. గాంధి (1922)	...	176
55. ప్రకృతి విలసనము (1913)	...	177
56. ఎవరు ?	...	178
57. కావ్యము	...	179
58. విమర్శకుని కలము (1935)	...	180
59. శుష్కపుష్పాలు	...	182
60. ప్రకృతిపాడిన గీతము	...	184
61. భారతమాత కాలము (1922)	...	186
62. ప్రేమ	...	188
63. కాలము	...	189
64. దృశ్యము	...	190
65. ప్రభాత కిన్నెర	...	191
66. చదువు — కవిత	...	192
67. పరిషత్ప్రశంస	...	193
68. అకాపట్యము (1915)	...	195

విషయము		పుట
69. పతంగము	...	202
70. భ్రాంతి — ౨	...	208
71. గాలిపాట	...	214
72. నిర్వాణము	...	216
73. ప్రేమనర్తకి	...	222
74. ప్రకృతి (1921)	...	224
75. ప్రార్థన	...	226
76. జన్మభూమి	...	228
77. రాటము (1922)	...	231
78. పాంథుడు (1921)	...	232
79. రాథ (1925)	...	234
80. ఆలకింపు	...	235
81. భాష	...	236
82. కవి	...	237
83. అడవిపాట (1920)	...	239
84. లేఖిని	...	241
85. రుజ	...	243
86. మూషికము — మని (1936)	...	245
87. శృంగార పద్యములు (1920)	...	247
88. గీతము ం (1915)	...	250
89. జడత్వము	...	251
90. పాంథుని శిథిలపురప్రవేశము (1944)	...	252
91. తెలుగుభాష — దానిదురవస్థ (ఉత్పలమాలిక)	...	254
92. పరిణామము	...	257

విషయము		పుట
93. దేశమాత (దండకము) (1921)	...	260
94. నీతిపద్యములు 1938	...	263
95. ఆశీర్వాద పద్యములు (1912)	...	273
96. శ్రీ పంచమజార్జి రాజరాజేంద్రుని హిందూదే శాగమనము (1912)		276
97. శ్రీ శ్రీ బికనీర్ మహారాజ స్వర్ణోత్సవధ్యాన శ్లోకపంచకం		282
98. శ్రీ పంచమజార్జి సార్వభౌముని నిర్యాణము (1936)		283
99. శ్రీ తుమురాడ సంగమేశ్వర శాస్త్రిగారు	...	284
100. శ్రీ మౌలానాషౌకత్ అలీ నిర్యాణము (1938)	...	285
101. శ్రీ గొమరరాజు లక్ష్మణరాయ నిర్యాణము	...	286
102. శ్రీ ఎ. వి. దానుపంతులుగారి నిర్యాణము	...	287
103. గ్రామ్యభాష 1920	...	288
104. ఆంధ్ర సారస్వత ప్రశంస 1920	...	290
105. భారతమాత (1921)	...	293
106. స్త్రీ స్వాతంత్ర్యము	...	295
107. ప్రేమగీతము 1915	...	298
108. గ్రామ్యము 1919	...	299
109. గీతము ఆ 1936	...	302
110. జాతీయ గీతము (1912)	...	305
111. శశి – నిశి (1933)	...	307
112. నైరాశ్యము	...	310
113. కవికలనములు (1921)	...	312
114. ధనము (1921)	...	313
115. శ్రీ మౌలానా మహమ్మదలీ నిర్యాణము (1930)		313

విషయము		పుట
116. శ్రీ వేరి వేరయ్య శాస్త్రిగారు (1912)	...	314
117. లైలా విలాపము (1920)	...	316
118. ఈశ్వరుఁడు (1930)	...	317
119. పంచములు (1921)	...	318
120. ఆంధ్ర దేశపు మహమ్మదీయులస్థితి (1912)	...	319
121. శౌద్దాదు మధుపీధి (1933)	...	322
122. నిశా సందేశము (1944)	...	329

రెండవ భాగము

పద్యములు 1 to 200 (1936 to 1944)	...	340

Blank Page



Dr. Umar Ali Shah, D. Litt., (A.I.A.)

Telugu Poet

[Photo 1944]

శ్రీ ఉమర్ అలీషాకవిగారి జీవితసంగ్రహము.

శ్రీ ఉమర్ అలీషాకవిగారు పీఠికాపురమున క్రీ. శ. 1885 వ సంll లో జన్మించిరి. వీరి తండ్రిగారు మహర్షి మొహియుద్దీన్ భాషా గురువర్యులు. వీరి జనని చాన్బియాంబ.

వీరి తండ్రిగారు అరబ్బీ, పారశీక, సంస్కృతాంధ్ర పండితులు, ఆధ్యాత్మిక విద్యాపీఠాచార్యులు, ఆత్మవిద్యాపారంగతులు. వీరి కుటుంబము పూర్వమునుండియు భాషాపాండిత్యమునకు, ఆధ్యాత్మికవిద్యా సంపత్తికిని ప్రఖ్యాతిగాంచినది. శ్రీ కవి గారు చిన్ననాడే సంస్కృతాంధ్రములు విశేషముగా నభ్యసించిరి. తదుపరి అరబ్బీ, పారశీ కాంగ్లభాషలు నేర్చిరి. వీరు ఆంగ్లములో వ్రాయుట, మాట్లాడుట యెఱుంగుదురు కాని ఆంగ్ల పద్య కావ్యములందు ఎంతమాత్రము వీరికి ప్రవేశము లేదు. వీరు సహజ కవులు. వీరి 16వ వర్షమున తెనుగున ధారాళముగా కవిత్వము జెప్పిరి. వీరి 18వ యేట 'మణిమాల' యను నాటకము వ్రాసి అచ్చొత్తించిరి. అది షేక్స్పియర్ మహాకవి నాటకమువలె నున్నదని అప్పటి పత్రికలు కొనియాడినవి. వీరి కనేకచోట్ల ఉద్యోగము లిచ్చెదమని ఆహ్వానించినను వాటి కంగీకరింపక భాషాసేవ దేశసేవ జేయుచు తమ జీవితమును గడిపిరి. వీరు 1934 వ సంవత్సరము డిశంబరు నెలలో అఖిల భారత శాసనసభకు సభ్యులైరి. ఆపదవి వీరి మరణమువరకు నుండెను.

వీరికి International Academy of America వారు 1936 సంవత్సరమున Doctor of Literature బిరుద మొసగిరి. శ్రీ కవిగారు వంశపారంపర్యముగా వచ్చుచున్న ఆధ్యాత్మిక విద్యాపీఠమునకు ఆచార్యులై పదహారువేల జనమును శిష్యులుగా నొనర్చిరి.

వీరి యోగికజ్ఞానమును కొనియాడుచు వీరిశిష్యులు వీరికి బ్రహ్మర్షి బిరుద మొసంగిరి. వీరి సతీమణి అగ్బర్ బీబీగారు వీరితో ఢిల్లీనగరమువెళ్ళి ది 5-4-35 తేదీని నలంకరించిరి. అదినమున ఢిల్లీశాసనసభ మూయబడెను. వీరు గతించినప్పుడు వీరికి దుగురు కుమారులు యిరువురు కుమార్తెలు పెక్కురు పౌత్రపౌత్రికలు నుండిరి.

శ్రీ కవిగారి జీవితచరిత్ర ప్రత్యేక పుస్తకముగా వ్రాయబడుచున్నది. వీరు రచించిన నూఫీ వేదాంతగ్రంథమందు వీరి జీవితము సంగ్రహముగా నిట్లు వ్రాసిరి.

—• స్వీయము •—

క. అమోఘాయద్దీన్ బాద్షా
నామ మహాయోగి కగ్రనందనుఁడను నా
నామహితాగమ హిత వి
ద్యామతి "ఊర్మిళీషా" మహాకవి నేనున్.

సీ. రచియించినాఁడ విభ్రాజితదివ్యప్ర
బంధముల్ పది కావ్య బంధములఁగ
వ్రాసినాఁడను కల్పనాసక్తమతి పది
నాటకంబులను కర్నాటఘక్క-
కూర్చినాఁడను కళాకోవిదుల్ కొనియాడ
నవలలుపది నవ నవల లనఁగ
తెలిగించినాఁడ నుద్దీపితాఖండ పా
రసి కావ్యములు పది రసికులలర

తే. రసము పెంపార నవధానక్రమములందు
ఆశువులయందు పాటలయందు కవిత
చెప్పినాఁడ నుపన్యాస సీమలెక్కి-
యది "ఊర్మిళీషాకవి" యనఁగ నేను.

ఉ. రాజులఁ జూచితిన్ సుకవిరాజుల నోర్చితిఁ బేరమోయ రా
రాజులనోలగంబుల విరాజితపండిత సత్క-వీంద్ర వి
భ్రాజిత మౌలవీబిరుద పట్టములందితి యూనివర్సిటిన్
దేజము మీఱ సభ్యుఁడయితిన్ మతబోధకుఁడైతిఁ గ్రమ్మఱన్.

ఉ. వ్యాసములున్ విమర్శనలు భావకవిత్వరసైక చారు వి
న్యాసములున్ మతాంతరమహాపరివర్తన తత్త్వరూపకో
పాసనముల్ పురాణములు వ్రాసితి భారతభూమి నే నుప
న్యాసములిచ్చుచున్ దిరిగినాఁడను "ఊర్మిళీషా" కవీంద్రుఁడన్.

ఉ. వేలు రచించి విద్యలనుబెట్టి గడించితి పారితోషికా
ద్యాళిని వేయినూట పదియార్లను సింహతలాటముల్ మహా
భీలకసత్క-ళాకనక విశ్రుతముల్ జయభేరిమ్రోయ హిం
ఢోల వనీనటత్క-కవి తండములేమిటి లెక్క- మాకడన్.

పీఠిక

'శ్రీ ఉమర్ అలీషాకవిగారు రకరకాల కవిత్వముఁ జెప్పిరి'— అని 'భారతి' పత్రిక. ఈఖండకావ్యముల సముచ్చయమం దా రకరకాల కవిత్వము కాన నగును. శ్రీ ఉమర్ అలీషాకవిగారు 1908 వ సం॥ నుండి 1944 వ సం॥ ల మధ్య అప్పుడప్పుడు వ్రాసిన లఘుకావ్యములను చేర్చి 'ఖండకావ్యము' లను పేర ప్రకటించినాము. ఇంచనేకములు పత్రికలయందు ప్రకటింపబడినవి. 'కథకుడు' 'నిశాసందేశము' జ్ఞానసభల నివేదికలుగా 1943, 44 సంవత్సరములలో ప్రకటింప బడినవి. 'హోలీ' చిన్నపొత్తముగా కాకినాడ ముస్లిం సంఘమువారు 1909 లో ప్రకటించిరి. శ్రీ కవిగారు పత్రికాసంపాదకుల కోరికపై లఘుకావ్యములు వ్రాసి పంపుచుండిరి. మఱియు వారు తమ మిత్రులవద్దకు వెళ్ళినప్పుడు మిత్రుల కోరికపై పద్యములు వ్రాసి యిచ్చుచుండిరి. ఇట్టివి ఢిల్లీనుండి బళ్ళారివరకు గలవు. వీటి నన్నిటిని సంపాదించుట మిక్కిలి దుస్తరమైనది. భాషాభిమానులు వారివద్ద యిందు ప్రకటింపఁబడని లఘుకావ్యములున్న వాటిని మావద్దకు పంపినచో రెండవ ముద్రణయందు ప్రకటించెదము.

రెండవభాగమునందు పద్యములు కొన్ని ప్రత్యేకముగా ప్రకటించినాము. శ్రీ కవిగారు 1934 సం॥ నుండి వారి జీవితాంతము వరకు అనగా 1945 సం॥ వరకు అఖిలభారతశాసన సభాసభ్యులుగా నుండిరి. అసందర్భమున సిమ్లా, ఢిల్లీ వెళ్ళు చుండిరి. ఈ రెండవ భాగమునందు ప్రకటించిన పద్యములు చాలవరకు ఢిల్లీ, సిమ్లాలలో వ్రాసినవి. వీటిని ప్రత్యేకముగా ముద్రింపఁదలచినాము; కాని అవకాశము లేక ఈ పుస్తకముతోనే జతపర్చినాము. శ్రీ కవిగారికి భావము స్ఫురించినప్పుడెల్ల చిత్తు కాగితములపై పద్యములనువ్రాసి పడవేయుచుండిరి. వీటిలో కొన్ని పద్యములు అసంపూర్తిగా కూడ నుండిపోయినవి. అట్టివానిలో భావము పూర్తియైన వాటిని ప్రకటించినాము. ఉదా:

"కలధన మర్ధవాహినులుగా రచియించి నిజానురాగమం
గలపెల నాంధ్రవాటికలు గాదుల నిండితి....."

ఈ చిత్తు కాగితములపై వ్రాయఁబడిన పద్యములకు తిరిగి శుద్ధప్రతికూడ వ్రాయ బడలేదు. శ్రీ కవిగారి జీవితకాలమున వారువ్రాసిన గ్రంథములు అచ్చుపడక పోవుట

మిక్కిలి శోచనీయము. శ్రీ కవిగారు తమ గ్రంథములు అచ్చగునప్పుడు వాటిని సవరించుచుండిరి. మఱియు అసంపూర్తియైన పద్యములను కూడ పూరించియుందురు.

ఋషిసత్తములైన శ్రీ ఉమర్ అలీషాకవిగారి కావ్యములు వాఙ్మయమునకు నూతనవికాసము కలిగించుచున్నవి. పంచభూతములు సృజియింపబడినట్లే ఈశ్వరాజ్ఞచే కవితావృష్టియు కురియుచుండును. దీనిని జాతి మత భేదములు లేక గ్రహించుటయే సమంజసము. శరచ్చంద్రునిఁ జూచి కన్నులు మూసుకొనుటలో ప్రయోజనము లేదు. శ్రీ అలీషా కవిగారి కవిత్వ తత్త్వసుధాసముద్రము అపారమైనది. వీరొక పద్యమునందు-

శా. నేనే కోకిలమైన మావిచివురుల్ నించారభక్షించి మీ
ఙ్ఞానంబంతయు పంచమస్వరము శృంగారంబులోఁ బెట్టి నే
గానంబున్ వొనరించి యీ వనము లోకంబంచుఁ జూపించి మి
మ్మానందాబ్ధినిఁ దేల్చియుందును కదా యీనాటి కానాటికిన్.

నిజముగా శ్రీ కవిగారు తమ కవితా తత్త్వమును పంచమస్వరమున బెట్టి చదువరుల నానందాబ్ధినిఁ దేల్చిరి.

వి. ఎస్. శాస్త్రి.

అభివందనములు

శ్రీ ఉమర్ అలీషా కవిగారి యముద్రిత గ్రంథములు యిరువది వరకు నున్నవి. ఈ అముద్రితగ్రంథములలో నాటకములు, ప్రబంధములు, నవలలు ఖురాన్ షరీఫ్ తర్జుమా, మహమ్మదు వారి జీవిత చరిత్ర, (పద్య కావ్యము) సాది, ఉమర్ ఖయ్యాం పారశీక కవుల కావ్యముల ఆంధ్రీకృత గ్రంథములు, పెక్కు ఖండకావ్యములు, వేదాంతకీర్తనలు, విమర్శలు, వేదాంతగ్రంథములు, వైద్యగ్రంథములు, అనేక వ్యాసములు ఉన్నవి. ఇవి వీరి జీవితకాలమున ముద్రింపబడక పోవుట మిక్కిలి శోచనీయము. ఈ యావద్గ్రంథములను ప్రకటించుటకై 1946 వ సంవత్సరమున "శ్రీ ఉమర్ అలీషా కవి గ్రంథప్రచురణ సంఘు" మను నొక సంఘము స్థాపింపబడినది.

ప్రభుత్వము వారి అనుమతి లేకనే కాగితములు లభ్యము కాక పోవుటచే నీ యుద్యమము పెనుకబడినది. 1949 వ సంవత్సరమున ఉమర్ ఖయ్యాం పద్య కావ్యములను ప్రచురించినాము. ఈ సంవత్సరము ఖండకావ్యములను ప్రచురించినాము. మా ఉద్యమమునకు పరమేశ్వరుడు తోడ్పడుగాక. ఈ గ్రంథ ముద్రణకై ఈ దిగువ పేర్కొనిన జ్ఞాన సభాసభ్యులు ధనసహాయము చేసిరి.

శ్రీమతి అల్లూరి సత్తెమ్మగారు
శ్రీ అకురాతి నారాయణమూర్తిగారు
శ్రీ అల్లూరి సుబ్బయ్యగారు
శ్రీ ఈవన వీరాస్వామిగారు
శ్రీ పెనుమెత్స బుచ్చిపెంకయ్యగారు
శ్రీమతి మల్లంపల్లి మహాలక్ష్మమ్మగారు
శ్రీమతి మంతెన సీతయ్యగారు
శ్రీ నడింపల్లి తిరుపతయ్యగారు
శ్రీమతి ఘూడావర్ధుల వీరభద్రమ్మగారు
శ్రీ కలికి పద్మనాభంగారు

వీరెల్లరకు మా కృతజ్ఞతాభివందనములు.

ఈ గ్రంథప్రచురణయంధు తోడ్పడిన శ్రీ కవిగారి బాల్యస్నేహితులగు కవిరాజ హంస శ్రీ వోలేటి పార్వతీశ్వర కవిగారికి మా కృతజ్ఞతాపూర్వకములగు వందనములు.

శ్రీ సరస్వతీ ముద్రాక్షరశాలాధికారులగు శ్రీ అద్దేపల్లి నాగేశ్వరరావుగారు మిక్కిలి శ్రద్ధాభక్తులతో ఈ గ్రంథము ముద్రించి యిచ్చిరి. వీరికి మా అభివందనములు.

శ్రీ కవిగారి యెడల అమితభక్తి గౌరవములు గలిగి ఈగ్రంథమును చిత్తు నుండి శుద్ధప్రతి వ్రాసిన శ్రీ వోలేటి వేంకటసుబ్బారావుగారికి మేము కృతజ్ఞులము.

1 - 4 - 50

మదీన్ కబీర్ షా.

వారణాశి సత్యనారాయణశాస్త్రి.

శ్రీ ఉమర్ అలీషాకవి గ్రంథప్రచురణ సంఘము

అధ్యక్షులు : హుస్సేన్ షాగారు

జ్ఞానసభా పీఠాచార్య.

కార్యదర్శులు : 1. మదీఁ కబీర్ షాగారు, B. A., B. L.,

2. ఆచార్య వారణాశి సత్యనారాయణశాస్త్రిగారు

కోశాధికారి : కేచారిశెట్టి సుబ్రహ్మణ్యముగారు

సహాయకోశాధికారి: ఖాదర్ బాషాగారు

సభ్యులు : 1. అల్లూరి సత్తెయ్యమ్మగారు

2. అవసరాల వేంకటరావుగారు, B. A.,

3. రిమ్మలపూడి వెంకటరాయుడుగారు

4. మేకా వేంకటరాయుడుగారు

5. నడింపల్లి వరహాలరాజుగారు

6. రెడ్డి అంకినీడుగారు

7. కంటె చంద్రన్నగారు

8. గారపాటి రామచంద్రయ్యగారు

9. యార్లగడ్డ వీర్రాజుగారు

10. ఈవన వీరాస్వామిగారు

11. కపిలవాయి రమణమ్మగారు

12. షేక్ హుస్సేన్‌గారు. B. A. B. T. S.

13. తాలాబ్ ఆలీగారు, B. A.

14. మొహియ్యుద్దీన్ బాషాగారు, B. A. B. L.,

15. తాలాబ్ అలీషాగారు

Blank Page

సీ. సాధించితిని యోగసాధనంబులు హిమా
గమ మెక్కి మతిని చక్కాడియాడి ;
బోధించితిని జ్ఞానసాధనక్రమములు
చెవినిల్లు గాఁ జేసి చెప్పి చెప్పి ;
సవరించితిని పెద్దసారస్వతంబును
శబ్దశాస్త్రంబులు జదివిచదివి ;
చూపించితిని రాజ్యలోపంబు లాంగ్ల ప్ర
భుత్వంబు మంగర మోపి మోపి,

తే. ఇప్పుడప్పుడె నలువదియేండ్లపైన
దాఁటిపోయెను వయసు నీనాఁటికైన
శాంతి గలుగదు నీ కళాధ్వాంతమందు
జీవితము తెన్ను సుడిబోవు నావబోలు.

మ. ననునీజ్ఞానమహాసభాసదులు నానాదానవర్ణించి 'ఆ
దిని మీపూర్వపితామహుల్ గురువులై దివ్యత్వమేపారఁగా
ఘనవిజ్ఞానకళాప్రవృష్టి ప్రజహృత్కాంతారముల్ నింపిరా
మని మీ రాకృతి బోధసేయుఁదగు 'ఊర్వశీ' భాషగతిన్

మ. అని నెయ్యంబునఁ గౌరఁగాని మహాపూర్ణంబు సంధిల్లఁ నా
నని యీజ్ఞానమహాసభాకథన మత్యంతంబు కష్టంబు మే
దిని సంసారనిమగ్నమానసులు వర్ణింపంగ సాధ్యంబు గా
దని యున్నంత నెలుంగసేతునని నే నారభమున్ జేసితిన్.

ఉ. భారతదేశ శాసనసభా సభికత్వపదంబుఁ జేరి నేఁ
గౌరవ జ్ఞాన సభ్యులు నకుంఠితదీక్ష జగంబు మెచ్చఁగా
భూరితప స్సమాధి తమ బుద్ధిని నిల్పి జయంబుఁ దెచ్చినా
రారయ జ్ఞానశక్తికి నజాండము కంపలుచుండు జూచితే.

చ. కవితనెలుంగనట్టి పృథుకాలము వ్రాసితి పుస్తకంబు లో
కవితనెలుంగి వ్రాయుటకు గంటమురాదు నుపన్యసించు నా
దివముల విద్యతోఁ గలసి తృప్తిఘటించెడు వాని నిప్పుడో
లవము నుపన్యసించుటకు లజ్జఘటించెడు నేమిచెప్పుదున్.

ఢిల్లీ భారతశాసనైకసభ రూఢిన్ ప్రాతినిధ్యంబు సం
ధిల్లన్ జేరి మహత్తరోజ్జ్వలకళాధిక్యంబు రాజిల్ల వి
ద్వల్లోకంబున రాజకీయకలనావ్యాపారపారంగతం
బెల్లన్ వేట్కను నిర్వహించుచును నే నీగ్రంథమున్ ప్రాసితిన్.

ఉ. ఏను హిమాలయంబుపయి కేకిక్ తపస్వులఁ జూచి వారి వి
ద్వాణములన్ గ్రహించి విజనంబగుచోట రచించినాఁడ నా
నా నవకావ్యమార్గము లనంతముగా హృదయాంతరంగ వి
జ్ఞానము విశ్వరూపముగఁ గన్పడునట్లు దృశంబుమార్చుచున్.

శా. నాలోనన్నవి నేనుజూచినవి విన్నాణంబులై లోకమం
దాలోకింపఁగరాని యీ యమరవిద్యాతత్త్వమర్మంబు లం
దేలోటున్ జనియింప దీశ్వర రహస్యైకైక మీమార్గ మే
మేలా దాచెదమంచుఁ జెప్పితిని మీరిద్ధాత్ములై తేరఁగన్.

క. మాతాతయు మఁ తండ్రియు
ఖ్యాతిని ఆ ఖైలలి మహాగురువర వి
ద్యాతత్త్వము నేర్చిరి వి
ద్రీతుల వివరింతు రెట్లుగరీతులు తెలియన్.

—♦ అగ్గబ్బరాంబ ♦—

శా. ఆ ఢిల్లీనగరాంగ్లశాసనసభాభ్యర్థిత్వ మర్థింపఁ డిఁ
చాడన్ నేను కృతార్థుఁడై జనిన నాకై వచ్చి ప్రాణంబులున్
వీడెన్ నాసతి అగ్గబ్బరాంబిక చలత్ విద్యుల్లతన్ బోలె; యీ
నాఁ డే నక్షులఁ 'గోరి' పైవిడుచుచు న్వ్యర్థింతు నిర్జీవినై.

ఉ. ఏను రచించినట్టి కృతు లెన్నిఁటినో వినె తల్లి; తండ్రి నా
నా నవనాటకప్రకరణంబులు నాఁడఁగ జూచినాఁడు, ఢి
ల్లీ నగరాంగ్లభారతమహీధవ శాసనసభ్య సత్పదం
బొనఁగగాంచి 'అగ్గబ్బ' రమరాలయమేఁగె వెలుంగుచుక్కయై.

ఆ. ఎన్నో బాధలు బొందుచుండు మని న న్నీభూమివర్జించి యా
పు న్నెంపుంగని అగ్ని రేగె దివికిన్ బూర్ణేందుబింబంబు వా
ర్ధి న్నిద్రింపగ బోయినట్లొక మహాంభీభూతమాలిన్య సం
భన్నాస్మన్స్వినిషిద్ధజీవిత మభూషం బెన్ని నాళ్లుండినన్.

సీ. ఏమాట చెప్పిన నెదురాడగా లేదు
పరమసాధ్వీత్వంబు వరలుకతన
బ్రాహ్మణాల నర్పించి పరిచర్యలను జేసె
పరమహర్షంబు ముందరను నిలువ
కలిమిలేములను నొక్కటిగాగ గణియించె
నిత్యకల్యాణంబు నెలకొనంగ
ఏవురు కొడుకుల నిద్దరు కూతుల
నసిశంబు దీవించు నాత్మశాంతి

తే. ప్రతిదినంబును చదువు ఖురాన్ము మాఁ
శౌచశీలాన నలువది వత్సరములు
ధరణి జీవించి స్వర్గాన కరిగె అగ్ని
రాంబ దినిబాలు నీరాంజనంబులిడఁగ.

చం. పరమపవిత్ర యీ పెలది పండితురాలు నితాంత సత్యసం
భరిత రసాత్మక ప్రకృతి వడ్డికిబారెడు ప్రేమమూర్తి సుం
దర క్షమాపోషితం బయిన ధర్మపథంబును సంతరించి నీ
శ్వరునెద నగ్ని రాంబ కడు ప్రార్థనసేయుచు నెల్లవేళలన్.

కా. పల్లెన్ బుట్టిన ఢిల్లిలో బ్రిటిషుసామ్రాజ్యంబు పాలించు వా
రెల్లన్ వచ్చి సమాధిజేసిరి భవన్మృత్యున్ విచారించి యో
ఫుల్లాబ్జానన 'అగ్ని రాంబిక' భవత్పుణ్యంబు డేశాల రా
జిల్లున్ విచ్చినకుండఁబోలె వెస నే జీరాడుచున్నా నిటన్.

చం. హృదయము ముక్కలౌనటుల నేడ్చుచుఁ గన్నులనీరు కాల్వలై
చెదరఁగ నిమ్నలోకములఁ జేరుటకంటె సమాధితోంటి నీ
సదనము జేరు మార్గము విచారణజేయుట లెస్స యైహికా
స్పద విభవానుషంగభవబంధమువాసిన నిన్ను చూడఁగన్.

శ్రీ కవిగారు యిస్లాం మతస్థులు. వీరి మాతృభాష ఉర్దూ. ఆంధ్రభాష మాతృభాషగా కానివారు తెనుఁగున సరసకవిత్వము చెప్పినవారు ఈకవిగా రొక్కరే. వీరు రచించిన మహాభారత కౌరవరంగ మను నాటకమున —

" నాటకముల్ ప్రబంధము లనంతముగా రచియించి వాణీ కా
వ్యాటవి భావవీథుల విహారమొనర్చి జయధ్వజంబు వా
గ్వీటిని నిల్పినట్టి జనవిశ్రుతు ఉమర్ అలీషాకవీంద్రుడన్ ... "

అని వ్రాసిరి.

వీరు రచించిన గ్రంథము లేబదివర కున్నవి. శ్రీ కవిగారు తమ శిష్యులకు దర్శనమిచ్చుటకై నరసాపురము (పశ్చిమగోదావరిజిల్లా) పెళ్ళి అచ్చట ది 23 జనవరి 1945 వ నాటి సాయంత్రము 5 గంటలకు దివి నలంకరించిరి. వీరి భౌతికదేహమును పిఠాపురము దెచ్చి 24 వ తేదీ సాయంత్రము రైలుస్టేషను వద్దనున్న వారి యారామములో సమాధిచేసిరి.

Blank Page



ఎవరు తల్లి!

I

ఉమర్ అలీషాకవి

ఖండకావ్యములు

ఎవరు తల్లి!

నుదిటిపై జుక్క, రత్నాలు ♦ పొదిగినట్టి
కమ్మ, తలకట్టు, వర, కలం ♦ కారిచీర
సొరు సొంపార బొరుమై ♦ జారు జార
చేరెడేసి కన్నులు కురుల్ ♦ బారెడేసి
లత్తుకరసంబు పదముల ♦ మెత్తి, నెత్తి
గంప నెత్తుకపోయెడు ♦ గరిత యెవరో?
ఎఱుక జెప్పక పోయెద ♦ వెవరు తల్లి?

గగనమునననుండి, హిమవన్న ♦ గమ్మునుండి
జాహ్నవినిఁ గూడి శర్వాణు ♦ చాటు మణఁగి
ఆర్యభూమిని విడిచి విం ♦ ధ్యాటవులకు
వలస దిగి వచ్చి "ఉదయార్కు" ♦ పట్నవీధి
విడిచి నడిదారిలోఁ జాల ♦ విసిగి విసిగి
కాకతీయుల ఘోర సం ♦ గ్రామరంగ
మందుఁ గాలూది రక్తసి ♦ క్తాన్న మూర
గించి, రణదుందుభిని, గీర్తి ♦ గీతములను
బాడుచు, దిశాంతముల జయ ♦ ధ్వజము లెత్తి,
భూతి రేకెత్తఁ గొన్నాళ్లు ♦ ప్రొద్దు పుచ్చి,

లంగరెత్తిననాఁడు క ♦ లంగు మదిని
నిన్నుఁ జూచిన జ్ఞాపక ♦ మున్న దబల! ॥ నుదిటి ॥

శాతవాహనశకనాథ ♦ సార్వభౌము
లొలయు నాస్థానసీమల ♦ నోలగముల
ప్రథిత పటాటవీర మా ♦ ర్తాండకోటి
నిండుకొలువున గజరాజు ♦ లుండుకోట
మేటి చాళుక్యగణ పాక ♦ నాటిప్రభుల
యల నిజామాదినృపుల సౌ ♦ ధాలమోల
మహితమాణిక్యదీపముల్ ♦ మండుచోట
పరనృపాలకిరీటముల్ ♦ వంగుచోట
విమలసురభిశానిలములు ♦ వీచుచోట
సిరి సరస్వతి యొకచోటఁ ♦ జెలఁగుచోట
గజ్జె, లందెలు మ్రోయఁగాఁ ♦ గనకవృష్టి
గురియ; దివిజాంగనల మనో ♦ హరవిలాస
భాసమాన కళా సము ♦ ల్లాసలీల
నవ్వువెన్నెల లలమఁగ ♦ నాట్యమాడి
నట్టి శ్రీరాజ్యలక్ష్మివే ♦ యను చొకింత
జ్ఞాపకం బున్నదమ్మ! ని ♦ జంబు చెప్పు ॥ నుదిటి ॥

ఆంధ్రభాండారములను ము ♦ త్యాలమణులు
మలచి కట్టినసౌధాల ♦ మంటపాల
వ్రేలు వీరుల తెలుఁగు చి ♦ త్రాలు విశ్వ
రూపభారతి తెచ్చి యా ♦ రోపితాభి
నయములైనట్టి నాణెముల్ ♦ నగల సొగసు
నగమువారిన గేదంగి ♦ నొగల తెన్ను

ఎవరు తల్లి!

వెన్నెలను, సెలవంకల ♦ నిలిచి దిద్ది
సుద్దు లొలయ రాగాల వి ♦ శుద్ధగీత
గానరసవాహినులను, ము ♦ క్కాక దీరి
నాట్య నిగమపాటవము క ♦ ర్నాటఫక్కి
దిక్కుల వెలార్చి, ప్రేమ పెం ♦ పెక్క సుధల
మార్చి మల్లెల మలపి వే ♦ మారు నదిగొ
గంపలోఁ బోసి పట్టక ♦ వంపునప్పుడు
నిన్నుఁ గాతన్న జ్ఞాపక ♦ మున్న దోసె!
నిన్న పలదన్నజ్ఞాపక ♦ మున్న దోలె! ॥ నుదిటి ॥

తెలుఁగుకత్తుల నెత్తురుల్ ♦ కడిగివేసి
ఘంటములఁ బోసి, భారత ♦ ఘట్టములకు
వీరరుచి పెట్టి తల ♦ బ్రాలువేయుచున్న
నన్న, తిక్కన్న ముకుళిత ♦ హస్తములను
పలుకుపలుకునఁ జేనెలు ♦ చిలుకునట్టి
జిలుఁగుబెట్టినపోతన్న ♦ తెలుఁగువాణి
కంచుఢక్కను బ్రద్దలు ♦ గాగఁ గొట్టి
పెలయు శ్రీనాథభట్టు క ♦ విత్వధాటి
తత సుధామధురోక్తుల ♦ దండలల్లి
వాణిని నలంకరించిన ♦ భట్టునోటఁ
గాంచనోదయ సౌరభ ♦ కలనమట్లు
కవితఁ గూర్చిన సోమ్ముని ♦ కలమునందు
నీదు సొగసును, నీ తీవి ♦ నీ విలాస
భాసమాన సముల్లాస ♦ బంధుర ప్ర
భా వికాసము, నీ మహా ♦ ప్రజ్ఞ చూచి

యున్న జ్ఞాపక మొక్కింత ♦ యున్నదమ్మా!
నిలిచి నా సంశయముదీర్చి ♦ వెడలిపొమ్మా! ॥నుదిటి॥

మగధ సింహాసనమున సా ♦ మ్రాజ్యలసిత
పాటలీపుత్ర వీధుల ♦ వనమునందు
వారువము లెక్కఁ యేనుఁ గం ♦ బారు లెక్కఁ
ఒలయ చౌడోలు కట్టిన ♦ యొంటె లెక్కఁ
నవల లాడుచు నీరాజ ♦ నంబు లిడఁగ,
లాజ లొకమూలఁ జల్ల, వి ♦ రాజమాన
తేజమున స్ఫురదరుణ ప్ర ♦ దీప్తకాంతి
వందిమాగధు లలరి కై ♦ వారములను
జేయుచు, నిశాంతకలశ సం ♦ స్థిత వినూత్న
భావగంభీర భయద రూ ♦ పములఁ బోలు
పేరు పేరుల బిరుదముల్ ♦ పెట్టి వీర
కోటి మేటి సాహసములఁ ♦ జాటి కోట
లెక్కఁ జయభేరి వ్రేయ నూ ♦ రేఁగునాఁడు
పగలు కర్పూరదీపముల్ ♦ పట్టునాఁడు
నీవు మావెంటనుండిన ♦ యెఱుక గలదు
ఆ రహస్యమ్ము చెప్పి నీ ♦ వరుగ వమ్మా! ॥నుదిటి॥

కృష్ణ, గోదావరీ, పినా ♦ కినులు, తుంగ
భద్ర లిసుక వెట్టిన తేట ♦ బయళులందు
పిల్లగాలికి వాహ్యాళి ♦ వెడలిపచ్చు
పుర పురంధ్రుల జత గూడి ♦ పూలమాల
లెగుర వేయుచుఁ బకపక ♦ నగుచు పాట
పాడుకొనుచు నెత్తమ్ముల ♦ నాడుకొనుచు
సందడి మహోన్నతంబు ని ♦ స్సంశయంబు

ఎవరు తల్లి!

గాగ నేకరువెట్టి రా ♦ గాలు తీసి
వాసిఁ గైచేసి కవితా ప్ర ♦ వాహవీచి
ప్రేమకుడ్యాల తలుపులు ♦ విప్పి వేడ్క
విశ్వగానంబు సేయుచు ♦ విహ్వలమతి
ఊసులాడిన జ్ఞాపక ♦ మున్న దింక
ఒలసి తిరిగిన జ్ఞాపక ♦ మున్న దింక.
ఆ నిగూఢంబుఁ జెప్పి పో ♦ వమ్మ జనని ! ॥నుడిటి॥

ప్రేమ వినువీధి వెలువడె ♦ వేగుచుక్క
కొక్కొరో కో యనుచుఁ గూసెఁ ♦ గుక్కుటంబు
తీరె రేయెల్ల వెలిఁగిన ♦ దీపకళిక
జారచోరుల కొంగుబం ♦ గారమైన
రేయి తెగువెల్ల జల్లారి ♦ పోయె మతియు
రిక్క లన్నియుఁ దెరవెక్క ♦ నక్కిపోయె
కలువ నిదురించెఁ, దుమ్మెద ♦ కులము లేచె
వీచుగాలిని రాలిన ♦ విరుల వాస
నలు చెలంగెను, మగనాలి ♦ వలపు గురుల
దులిపి రాల్చిన ఫువ్వులు ♦ దోగె ననఁగ
అదిగో! వినవచ్చెఁ జూడు మ ♦ వ్యక్త మధుర
రవ సుధారసధారలు ♦ గ్రాలునట్టి
స్వాగతంబు; పికమ్మ్మ ర ♦ సాల కుటజ
మందు, భ్రమరంబు వికచార ♦ విందమందు
నీ గరిమకయి పంపెను ♦ స్వాగతంబు
స్వాగతంబు త్వదర్థంబు ♦ స్వాగతంబు;
మమ్మ్మఁ బునరుద్ధరింపుమో ♦ యమ్మ! నీకి
దే సుమాంజలి! ముమ్మాటి ♦ కిదె నమస్సు!—

కలము

కలమ! నీరూపవైఖరీ ♦ కలనఁ గాంచ
ఎంతో వింతగఁ బోఁచు రా ♦ ద్ధాంతమునకు
నెమలిపురినుండి యేకరూ ♦ పమున వచ్చి
విశ్వమేలుచు నున్నా వ ♦ నశ్వరముగ
జన్మచే స్వల్పవస్తువు ♦ సార్వభౌమ
పదము గనుటన్నఁ బుణ్య సం ♦ పదయె గాదె ॥కలమ॥

రెండునాల్కలు నీ కున్న ♦ నొండె చేసి
పాపపుణ్య సుఖాసుఖ ♦ రూపము లగు
ద్వంద్వములయందు నీవు న ♦ ద్వంద్వవగుచు
బ్రహ్మరాతలనే దిద్ది ♦ ప్రకృతినెల్లఁ
గదపుచున్నావు విజయ ♦ ఖడ్గంబురీతి –
సుకవికరమున నైంద్రజా ♦ లకుని చేతి
కుంచెవలెఁ జిత్రకారుని ♦ కుంచెవలెను
చిత్రచిత్రాలు విశ్వరూ ♦ పత్రయంబు
చూపుచున్నావు రసములు ♦ సోమముట్ట
మధురమధ్వాసవంబులో ♦ మలసినట్లు
ప్రాత ప్రొత్తుల సభ్యత ♦ వచ్చినపుడు
విరిగి పడిన జాతీయ జీ ♦ విత పునాది
యొఱుకనునఁ బడి చెడిన య ♦ భ్యున్నతిని ని
షిద్ధ పాషండ ఖిన్న వి ♦ శీర్ణ మలిన
విలయనదులందు నడుపు నా ♦ వలకు నీవు
కాంచన వికారమైన చు ♦ క్కాని వగుచు
కాచితివి పెక్కు సుడుల రా ♦ కాసిగములఁ
రణ శతఘ్నులు, శస్త్ర ♦ పరంపరలును,
తీర్చి జయభేరి వాయించి ♦ తెచ్చినట్టి
రాజ్యములకెల్ల మొదటి వా ♦ రసుఁడ వీవ;
యీవు కులహీనుల కరాల ♦ నిఱికెదేని
నింక గౌరవములకుఁ జో ♦ టేది చెపుమ!

గ్రంథాలయములు

చ. జననియు జన్మభూమియును ♦ స్వర్గముకన్న గరీయమైన వం
చనియెడు వాణి వీనులకు ♦ హాయిగ సోకినరీతి, శారికా
స్వనములు, చంద్రికాధవళ ♦ శారదరాత్రులు సొంపు సింపలే;
వనపు! మనోహరంబు సము ♦ ర్జిత కాంతియుతంబు గావునన్.

ఉ. భారతమాత! నిన్నుఁ బరి ♦ పాలనఁ జేసినవారు కీర్తిఁ గ
న్నారు; విలాస మేర్పడ న ♦ నంతశుభంబుల నొంది స్వర్ణ దీ
నారములన్ గడించి చని ♦ నారు; వసుంధరలందు మేటి వ
న్నారు గదమ్మ! నీ ధరణి ♦ నాథులు యోధులు చిత్ర మేర్పడన్.

తే. మున్ను నీగర్భవనమున ♦ బుట్టినట్టి
ప్రతిసుమంబు సుగంధాఢ్యఁ ♦ బరిఢవిల్ల
వైదుషీభృంగరుతి-వినఁ ♦ బడుచునుండె
నిప్పు డవి లేవు వన మేదో ♦ చెప్పలేము.

తే. నీవు స్వర్గంబవో కాక ♦ నిఖిల విభవ
ములకు నెలవైన తేజఃప్ర ♦ పూర్ణవోకొ-
గంపెడు నిసుంగులను గాంచి ♦ కాంచనములు
నింపుచుఁ గళావిలాసముల్ ♦ నెఱపినావు.

సీ. విన సొంపునింపెడు ♦ విమలగాంధర్వంబు
సలరించు మేటి గా ♦ యకులు లేరు
రమణీయ జాతి గీ ♦ తములను రచియించి
పాడింపఁగల కవీ ♦ శ్వరులు లేరు

ఉమర్ అలీషాకవి ఖండకావ్యములు

లలిత నూతన కళా ♦ కలితగీతిని యంత్ర
ములు సేయగల కార్మి ♦ కులును లేరు
ప్రకృతిపదార్థ జీ ♦ వజ్యోతి శోధించి
భ్రాతృభూమిం దరించు ♦ వారు లేరు

గీ. దేశమును సంఘమును సము ♦ దీర్ణవృత్తి
నరసి యుద్ధరింపఁగల నా ♦ యకులు లేరు
అట్టి మనపూర్వికుల కథ ♦ లరలయందు
పుస్తకాకృతి నీక్షింపఁ ♦ బోలు నింక.

సీ. మనసంఘ జలధికి ♦ వెనుకపాటే కాని
పోటుతగిలి ముందు ♦ బోవలేదు
మనజాతి చంద్రున ♦ కనయాక్షయమె కాని
శుక్లపక్షపు శోభ ♦ జూడ లేదు
మన దేశ భవనంబు ♦ మహిని గూలుటె కాని
యే శిల్పియును లేవ ♦ నెత్త లేదు
మనభూమిభూజ మిం ♦ కను బుల్లవిరుగుచు
న్నది గాని ప్రాయు ట ♦ న్నదియె లేదు

గీ. మన మహాజనమేఘుంబు ♦ దినదినంబు
ప్రాల్గు గురియును గాని నీ ♦ రములు లేవు
అట్టి మనపూర్వికుల కథ ♦ లగలయందు
పుస్తకాకృతి వీక్షింపఁ ♦ బోలు నింక.

శా. ఏ దేశోదయ దివ్యదీపికలచే ♦ నీ రేడులోకంబులఁ
ప్రాదుర్భావ కళాప్రదీపకళికా ♦ వ్రాతంబు వెల్గొందెనో
ఆ దేశం బిపు డంధకారమయమై ♦ యల్లాడుచున్ రోజు లెం
తో దైన్యంబునఁ బుచ్చుచున్న దకటా ♦ యూహింప నింకేటికిన్.

గ్రంథాలయములు

సీ. మధుమాసముల మేయు ♦ మావిచిగుళ్లకై
పంచమస్వర మభ్య ♦ సించే బికము
కుసుమాసవము ప్రేమ ♦ మెసవి వినోదింప
వనచరత్వము నేర్చి ♦ కొనియె భృంగి
మేఘమాలికతోడ ♦ మిత్రానురాగంబు
ప్రకటింపఁ గఱచెన ♦ ర్తనము నెమిలి
పూదీవ తీవకుఁ ♦ బోయి తేనె గడించు
పాండితి నలవాటు ♦ పడియె నీఁగ

తే. సహజపాండిత్య మిటు గాంచి ♦ విహగ క్రిములె
ప్రకృతిని నలంకరించుచుఁ ♦ బఱగుచుండ
మనము మనుజాశయంబు నా ♦ ర్జనవిధంబు
వదలినాము సౌభాగ్యంబు ♦ వదలినాము.

సీ. దేశాభిమానంబు ♦ దీపింప **నూఱూర**
గ్రంథాలయము లుంచి ♦ క్రాలవలయు
సంఘసంస్కారంబు ♦ సవరింప **నూఱూర**
గ్రంథాన్వయము జెప్పఁ ♦ గడఁగవలయు
జాత్యభివృద్ధి వి ♦ చారింప **నూఱూర**
గ్రంథార్థపఠనంబు ♦ గఱపవలయు
జన్మభూమికి మేలు ♦ సలుపుట కూఱూర
గ్రంథదర్శనవృత్తి ♦ గడఁగవలయు

తే. అట్లుగాకున్న శుష్క-వా ♦ క్యములవలన
ఫలము చేకూర దాంధ్రుల ♦ భావిజీవి
తము మహోన్నతములఁగూలి ♦ తల్లడిల్లుఁ
గాన భారతి కొకయిల్లు ♦ గట్టుఁడయ్యా.

క్షామదేవత

ఉ. ఆకటికూటికిఁ గరిఁవు ♦ డైనను గంజి లభింపలేదు ; రెం
డాకులొ నీళ్లొ త్రావి మరి ♦ యాదకు నిల్చెదమన్న గుడ్డ లే ;
దాకరి కేకవస్త్రము గృ ♦ హంబున గోచికి మించి యింక మే
ఱాకర మేమి లేదు బ్రతు ♦ కాళ యెటో కడె క్షామదేవతా !

ఉ. కూటికిమోము వాచి పసి ♦ కూన లలో యని యేడ్చునిండ్లు నా
నాఁటికి హెచ్చుచున్నవి ; ది ♦ నంబు యుగంబునుబోలెఁ దోఁచు నే
చోటికిఁ బోయినఁ గడుపు ♦ చుమ్మలుచుట్టుకపోవుచుండె నీ
కాటక మందుఁ జెందు కడ ♦ గండ్లిఁకఁ దప్పవె క్షామదేవతా !

ఉ. కందులకాటకం బని జ ♦ గజ్జను లాడుదు రప్డు కూడ నీ
చందము మూఁడుసేరుల నొ ♦ సఁగరు రూకకు ; నిట్టివిడ్డురం
బెందు ఘటిల్లలేదు ; దుర ♦ దృష్టమె కాని, ధరిత్రి పండలే
దందువ ? కాదు ! నీదు మహి ♦ మాతిశయం బిది క్షామదేవతా !

ఉ. "అంగడిలోన నన్ని గల ♦ వల్లునినోట శనున్న" దన్న యా
భంగి సమస్తసస్యములు ♦ భారతమాత యొసంగుచున్న మా
కుం గలకష్టనిష్ఠుర మ ♦ కుంఠితదైన్యదవానలంబు బా
యంగల మార్గమేర్పడ ద ♦ హంకృతపూరితక్షామదేవతా !

చ. తిని తినువారికక్కు రితి ♦ తీరఁగఁ దేరఁగఁ గోరినంత యి
చ్చినభరతాన్వయం బిపుడు ♦ చేరెఁడుప్రాలకుఁ జేయి చాచి హా
యని బ్రతిమాలినన్ దొరక ♦ వయ్యెను ; చేటు ఘటిల్లె ; నింక మా
ధినములు చెడ్డ వయ్యె భవ ♦ దీయవిలాసము క్షామదేవతా !

శ్యామదేవత 11

సీ. ఆరంభ మయ్యే మా ♦ కార్బతునాటి ది
వాళ్లాకె నిఱుపేద ♦ వాలకంబు
మరుసటియేఁడె భీ ♦ మాకంపెసీలు మా
యిల్లు వాకిలిని న ♦ ష్టేటఁ గలిపె
యుద్ధంబు పేర్చెప్పి ♦ యుఁన్న మట్టున కుత్త
మర్ణలూడ్చిరి మచ్చ ♦ మాపినట్లు
వర్షాలు లేక మా ♦ వరిచేలు పండక
సిస్తులకై యున్న ♦ యా స్తి పోయె

తే. ఇట్లు కొనయూపిరికి వచ్చు ♦ నట్లు చేసి
గాలివానకుఁ బడుచెట్లు ♦ ఓలె మమ్మోఁ
జేసినావు దరిద్రాగ్నిఁ ♦ ద్రోసినావు
శ్యామదేవత ! కదలు దే ♦ శంబువదలి.

ఉ. వందలు వేలు దెచ్చుకొను ♦ వారలు సైతము పుట్టెఁడాకటన్
ప్రొందుచు నుండ కూలి కొక ♦ మాడ గడించుదరిద్రు లంద తో
చందము పొట్ట పోసికొనఁ ♦ జాలుదు ? రాలును బిడ్డ లేడ్వ నా
మందిర మెట్టులుండు ? నొక ♦ మూరుఁ దలంపవు శ్యామదేవతా

ఉ. అన్నము రామచంద్ర యని ♦ యూర్చుచు వీధులవెంట నెందఱో
ఖిన్నులు కంథ మెత్తి తమ ♦ ఖేదము పాడుచు మొత్తుకొంచు నే
మున్ననుగాని యొక్కఁడి ♦ యన్నము బెట్టెడు జేఁడులేఁడు సం
పన్నతఁగన్న దేశము శ ♦ వంబటు లున్నది శ్యామదేవతా !

ఉ. కుంచము బోర్లవేసి తల ♦ గుడ్డను పృష్ఠముక్రిందఁ జేర్చి యూ
పంచులకట్ట నెత్తికిఁ బ ♦ సందుగఁ జేరిచి యింక వర్తకం
బంచు వచింపరా దని భ ♦ యంపడి పెట్టకుఁ గాళ్లు చాచి చిం
తించుచు నుండ్రి కోమటులు ♦ దిక్కఱి దీనత శ్యామదేవతా !

ఉ. ఓమ్మనకుఁ బవల్ నిశలు ♦ ఓకలి కట్టుక దంపు దంచి జీ
వమ్ములు నిల్పువార లోక ♦ వంకను ధాన్యము లేక బాష్ప వ
ర్షమ్ములు నింప; ధాన్యపు సు ♦ రల్ పనిలేకయె బూజుపట్టి మే
ఘమ్ములఁ జూచుచున్న వీఁకఁ ♦ గార్యము లేదని క్షామదేవతా!

ఉ. పూసలు, పుస్తు లమ్మినను ♦ బూటకు బత్తెము చాలదయ్యె; నా
యాసము నోర్చి కూలి నొక ♦ యర్థ గడించిన నేరునూక లి
చ్చేసరి కెంతో కష్టము, "రి ♦ లీఫు సొసైటులు" వారి బాధలుఁ
బాసిన నెట్టులో బ్రతుక ♦ వచ్చును దీనత క్షామదేవతా!

ఉ. కూలియు నాలి మూని కను ♦ గొంచు బజారున బియ్యమమ్ము కం
ట్రోలున కేగి దేహి యని ♦ రూక యొసంగిన బేడకంటె రా
జాలవు బియ్యమంచు నొక ♦ జాము దినార్థము యున్న వానికిన్
సోలెఁడు గింజలే యొసఁగు ♦ చున్నవి దీనత క్షామదేవతా!

ఉ. చెమ్మట యూడ్చియున్ దినము ♦ చేసినకూలిని బెట్టి కొన్న బి
య్యమ్మున సెట్టి తవ్వ కొల ♦ యుంచున లాభము దీసి నోటు మా
ర్కమ్మునఁ గాని దీసి జవ ♦ రాలి కమర్చును నానుపేట; ఆ
కొమ్మ మఱొక్కరెమ్మ కిడి ♦ కోల్పడుచున్నది క్షామదేవతా!

ఉ. రోగముచేతఁ బండుకొని ♦ రోయుచునుండిన వాని మేనియం
దీఁగలు, పేలు, దోమలును ♦ నెంతయు నల్లులు పీల్చు రక్త; మా
లాగునఁ బేదవాం డ్రని త ♦ లంపక వారల కాసువీసమున్
లాగిరి కంటురోలునకు ♦ లాభము సేయఁగ క్షామదేవతా!

ఉ. పరదేశంబుల వస్తువుల్ ప్రియము కా ♦ వచ్చుఁ; మహాయుద్ధముల్
పరవాసంబులఁ గాల్పవచ్చు; నవి మా ♦ పైఁగట్టి మాధాన్యముల్
పరరాజ్యంబుల కంపి మావసువులున్ ♦ బంగారముల్ పోవ దు
ష్కర దుర్భిక్షదవాగ్ని ముంపఁదగునే ♦ క్షామాంగనా! నిర్దయన్.

ఉ. గారెలు వండవే యనుచుఁ ♦ గాంతుఁడు కాంతకుఁ జెప్ప నామె నో
రారఁగ వ్రేలుఁజూపి యిది ♦ యొక్కటె యున్నది రంధ్ర ముంపసం
బారము వేఱె లేదనిన ♦ భంగి గృహస్థుల యిండ్లఁ బైకి బం
డారమె గాని లోపల లొ ♦ టారము చూడుము క్రొమదేవతా!

సీ. మధురాన్నములు మాని ♦ మహనీయు లందఱు
దోసె లుప్మాలకు ♦ దాసు లైరి
శతవర్ష జీవులు ♦ శల్యగతప్రాణు
లకట కాఫీగత ♦ ప్రాణు లైరి
ఎళనీరు ద్రావి హా ♦ యిగ సుఖించెడు వార
లైసు సోడాలకు ♦ నర్థు లైరి
కర్పూర తాంబూల ♦ ఖాదను లగువారు
ఖాగఖిల్లీల స ♦ ద్దారు లైరి.

గీ. మంచి పెసరట్టు, సిగరెట్టు ♦ మనకు రెండె
పంపె స్వర్గంబునుండి యీ ♦ శ్వరుఁ డటంచుఁ
బలికి కొఱమాలి నినుఁ గోరి ♦ పిలిచినాము
గాని, లేకున్న నీవు రాఁ ♦ గలవె కఱవ?
క్రొమదేవత! లేక రా ♦ గలవె నీవు.

శా. ఏపైనన్ మిము మొక్కఁబూటయిదే; నేఁ ♦ డే గాదు వెయ్యేఁడు లీ
క్రొమంబుల్ పది తోఁక చుక్కలును, రా ♦ కాసుల్, నభోవీథులుఁ
భూముల్ బ్రద్దలుగొట్టినన్ భయము రాఁ ♦ బో దేమియున్ మాకు; మా
క్షేమం బీశ్వరు శక్తిపైఁ గలదు ని ♦ క్షేపంబు క్రొమాంగనా!

మోక్షగీతి

విమలమై స్వచ్ఛమై కళా ♦ విహితమైన
యజ్ఞవేదిక రాజిల్లు ♦ నదిగో! నీవు
మానసికమైన యోగ స ♦ మాధియందు
నిలిచియ సుహాపస్సుల వ్రేల్చ ♦ వలయు నేఁడు
నిలిచి ప్రాణానిలము లియ్య ♦ వలయు నేఁడు.
ఆ మహాధ్వర సముపాస ♦ నా మహత్వ
మమల మజ్ఞాన తిమిరంబు ♦ నాహరించు
శాంతియుత తేజ మెల్లెడ ♦ సంతరించు
దివ్యశక్తి మనోవీధి ♦ తేజరిల్లు
అఖిల పాతక కాలుష్య ♦ మణఁచివైచు
సకల తాపోపశాంతిని ♦ సంఘటించు ॥విమల॥

ఇదియె జన్మకు తేఱువు, మా ♦ కిదియె సుగతి,
ఇదియె నిర్వాణ; మిదియె మా ♦ కిద్ధపథము;
ఆత్మస్వాతంత్ర్యమునకు దే ♦ హాభిమాన
ముడిగి కర్మవాంఛల నెల్ల ♦ నుడుగవలయు
వలయు నెత్తురునైన నీ ♦ వలయుఁ దుదకు
నిదియె యోగంబు ముక్తికి ♦ నిదె పునాది
యిదియె సంగపరిత్యాగ ♦ మిదియె శాంతి
రాగముల రోసి యెల్ల స్వా ♦ ర్థములఁ బాసి
శ్రాద్ధకర్మమె యవధిగాఁ ♦ జలుపవలయు
నిరుపమాన మహాశాంతి ♦ నిలుపవలయు
రక్తసిక్తమై బలి పీఠ ♦ రాజ మదిగో
త్యాగభోగంబు లనెడు హా ♦ స్యములతోడ

మోక్షగీతి

బిలుచుచున్నది కర్మవీ ♦ రులను జూచి
పలుకుచున్నది కార్యశూ ♦ రులను జూచి
అక్షయంబుగ నగ్నిప ♦ రీక్ష జేయ
దీక్షబట్టెను జగము ను ♦ భిక్ష మెసగ
తెలివిలో త్యాగ మిప్పుడే ♦ తెలియవలయు
తెలివిలో కాంతి యిప్పుడే ♦ తెలియవలయు
జనని యాదేశ మిది యూర్వ ♦ జన్మభూమి
వధ శిలాస్తూపమును దాల్చి ♦ పలుకు గంటె
మాతృసేవ నొనర్చెడు ♦ మానఘునుడు
పూజ్యు డన్నిటు; వాని స ♦ ద్బోధసంబె
మోక్షసిద్ధికి మరి బంధ ♦ మోక్షములకు
కారణం బది స్వారాజ్య ♦ కారణంబు
ఈవు నీ నిశ్చయము దాటి ♦ యేగ వలవ
దీవు నీప్రతిజ్ఞను దాటి ♦ పోవ జనదు
సాధ్వి భర్తమాటను దాటి ♦ సాగబోదు
కలము కవికన్న నధికంబు ♦ పలుకబోదు
మురళి వాయించువానిని ♦ మఱచిపోదు
చారు విజ్ఞాని గురునాజ్ఞ ♦ మీరబోడు
నీవు నీ నిశ్చయము దాటి ♦ పోవ దగదు
గ్రహతతులు మాఱు; లోక చ ♦ క్రములు మాఱు
పగలు, రేలును, ఋతువు ల ♦ బ్దములు మాఱు
ధగణి మాఱును యుగయుగాం ♦ తములు మాఱు
మాతృసను లెక్క కిసుమంత ♦ మీఱిపోవు
నీవు నీ నిశ్చయము దాటి ♦ పోవ దగదు

నీవు నీ ప్రతిజ్ఞను దాటి ♦ పోవఁ జనదు
దాస్యశృంఖల లను జీవి ♦ తంబు గడపి
ధనమదాంధుల కొలువు బం ♦ ధనములందుఁ
జిక్కి యాత్మీయవ్యక్తిని ♦ దక్కి స్రుక్కి
నీ మనోభావములఁ జంపి ♦ కామ మోహి
వగుచు నజ్ఞాన ఘోర గా ♦ ఢాంధకార
మందుఁ జిక్కి యదే తల ♦ క్రిందు లైతి
వింకఁ బైకి వచ్చెడు దారి ♦ యేది నీకు?
ఇంక నీవు నీవగుతోవ ♦ యేది నీకు?
ఉన్న నీబ్రతు కధ్వాన్న ♦ మన్నమాట.
ఉన్న నీవ్యక్తి భూభార ♦ మన్నమాట
మాతృసేవ నొనర్పని ♦ మానవుండు
దేశసేవ నొనర్పని ♦ త్రిమ్మరీఁడు
నీకళేబర మెన్నాళ్ళు ♦ లీడ్వఁగలఁడు
ఊర్వి నెన్నాళ్లు చావక ♦ యుండఁగలఁడు
చచ్చి పుట్టెద వనుమాట ♦ సర్వమిథ్య
చచ్చి లేచెద వనుమాట ♦ సర్వమిథ్య
ఈ సహోదరకోటి నీ ♦ క్షించు నీకు
ఈ మహాఘోరకాల మీ ♦ క్షించు నీకు
ఈ మహామారి భూత మీ ♦ క్షించు నీకు
ప్రాణ మన్నఁ దృణప్రాయ ♦ మట్లు నీకు
గానవచ్చునఁ; వధలన్నఁ ♦ గానరావు
కంత మురివెట్టి లాగినఁ ♦ గానరాదు
అవి సమూధికన్నను నెక్కు ♦ డగునె సఖుఁడ?
అవి మనోయజ్ఞమునకు నీ ♦ డగునె సఖుఁడ?

మోక్షగీతి

నీవు చారాణాకుండై నేడు ♦ నిలువవలయు
నీవు స్వార్థవాదివిగాగ ♦ నిలువవలయు
కండ లొలిచిన ను స్సను ♦ చుండరాదు
తలను ఖండించినను ప్రేమ ♦ దలగరాదు
రక్తనాళము లుప్పొంగ ♦ రాగయుక్త
మైన పల్లవి స్వాతంత్ర్య ♦ మను స్వరంబు
లమ్మనేర్చిన చరణ భా ♦ గమ్ములందు
గూర్చి పాడుము బహుశత ♦ ఘుల్లలను బ్రేల్చు
నట్టి మేఘము లుతీవిన ♦ యట్టు లగును
అదె స్వరాజ్యభేరిగ లోక ♦ మావరించు
అదియె రోదసీకుహరంబు ♦ కదపిపైచు
మనుజహృదయంబు గరచుటో ♦ మాటగాదు
మనుజభావంబు మూర్చుటో ♦ కూటగాదు
భూమి నాటిన బీజంబు ♦ మొక్క-యగును
మనను నాటిన మాట కా ♦ మ్యము ఘటించు
కలుషకర్మ మనంత మ ♦ గాధజలము
నీవు సాగరమున నున్న ♦ నావ యిప్పు
డాయమును గూర్చ లంగరు ♦ వేయవలయు
హితము నార్జింప తిష్ఠ సా ♦ ధింపవలయు
అరులఁ దెగటార్చి స్వాతంత్ర్య ♦ మందవలయు
ఇదియె నిష్కామకర్మ నీ ♦ వెఱిఁగియున్న
ఎల్లరకు దీని యర్థమే ♦ యెఱుకపడదు
పక్షు లన్నిటికి రసాల ♦ పల్లవములు
తినుట కాహార మగు నని ♦ తలఁప దగదు
కోకిలమురీతి కూ యని ♦ కూసినపుడె

నీకు సాయుజ్యపదవి రా ♦ నేర్చు నిజము
ఇదియె మోక్షంబు జన్మకు ♦ నిదియె యవధి
ఇదియె యిహపరసాధక ♦ మిదియె జ్ఞాన
మిదియె యోగంబు వేదాంత ♦ మిదియె తెఱవు
గాన నీ యజ్ఞమును జేయఁ ♦ గడఁగు మింక
హోత్రిష్టై నివృత్తి క్రియా ♦ పాత్రమైన
సర్వతంత్ర స్వతంత్రత ♦ సంఘటించు
బుత్విజునితోడ నీ మనో ♦ వృత్తి నిలిపి
మఖము సాగింపు సర్వతో ♦ ముఖముతైన
నైహికాముష్మికంబుల ♦ కదియె పథము.

నిమ్న జాత్యుద్ధరణము

అఖిలవిశ్వకుటుంబి, మా ♦ యూస్వాయూపి
నిగమములజేఁడు, శశికంటె ♦ సొగసుకాఁడు
తోఁచి తోఁపక యొకట దో ♦ బూచులాడు
నతని కేమైనఁ గలవె నీ ♦ చాధికతలు ?
నతనికేమైన గలదె నిం ♦ ద్యాదికములు
కుసుమ సౌగంధ్యములఁ జల్లు ♦ కొనుచుఁ గుసుమ
కోమలులచెంత, ఘోరకా ♦ కోదరముల
పొంత మసలుచుఁ జల్లని ♦ ప్రొద్దుసందు
ధూళిధూసరకలితయై ♦ దోఁగునట్టి
గంధవహుని కేమైనను ♦ గలదె మైల ?
ధవళ కిరణాళిచే విశ్వ ♦ ధాత్రిఁ దనిపి
తమముఁ బరిమార్చి, జీవసం ♦ తతికిఁ గూర్చి
లోకబాంధవ పదవిని ♦ స్వీకరించు
కర్మసాక్షికి నేమైనఁ ♦ గలదె తమము ?
కనదనూనపవిత్రగం ♦ గాలహారికి
దీపితాఖండ చంద్ర చం ♦ ద్రికలవెలిఁగి
కువలయామోద మొసరించు ♦ కుంభవృష్టి
కరయ శ్వపచాదిభేదముల్ ♦ పఱిఁగునొక్కొ
భేద మన నీర్ష్యచేఁ గల్గుఁ ♦ గాదె సఖుఁడ !
సృష్టి యొక నిమిత్తమె చేసె ♦ నీశ్వరుండు
చేతివ్రేళ్ళున్న యట్లు లీ ♦ స్త్రీలు పురుషు
లుండవలెఁ గాని, కలహాంబు ♦ లుండఁదగునె ?
ఆర్యు లాదిని దస్యులై ♦ యడవులుండుఁ

దిరుగు ప్రజతోడఁ జేసె చు ♦ ట్టురిక మరసి
యవన విభులకు బిడ్డల ♦ నరణ మిచ్చి
యపుడు రసపుత్రకులు వియ్య ♦ మందినారు ;
తురకపిల్లను వెంకటే ♦ శ్వగుఁడు పెండ్లి
యాఁడె ; నాళ్వారు లను మాల ♦ నాఁడు గలఁడు
కంసరాక్షస బంధువ ♦ తంసుఁడైన
కృష్ణుఁ డెవరో విమర్శించి ♦ రేని నతఁడు
ఆది భారతవాసియం ♦ చరయఁ గలరు
పాండవులు గూడ భారత ♦ వర్ష మునను
పూర్వ వాసులనుండియే ♦ పుట్టినారు
ఆర్యదస్యులభేదంబు ♦ లంతరించి
యొక్క త్రోవను, నొకకోవ ♦ నొక్కరత్న
హారమందలి పూసల ♦ యట్టు లింత
వఱకు భాగ్యాళిలోఁ దూఁగి ♦ వచ్చినారు
దిశల జయభేరి నాయించి ♦ దిగ్గజముల
కుంభయుగములపైఁ గీర్తి ♦ కోమలాంగి
గజ్జ లందెలు ప్రాయాఁగాఁ ♦ గనక వృష్టి
గురియ నాట్యంబు నలిపెను ♦ గొన్ని నాళ్ళు
ఆ దినంబులు కల లయ్యె ♦ నల్పమతుల
కలములకు వెలవచ్చెఁ, గే ♦ వలము స్వార్థ
పరులు సౌజన్యమును మాని ♦ పరమనీచ
శ్వపచబ్రాహ్మణ భేదముల్ ♦ సలిపి మనుజ
కోటియను మేటిసౌధంబు ♦ గూలునట్టు
నిప్పు పెట్టిరి ; బానిచే ♦ నేఁటిదాఁక
మండుచున్నది గాని యే ♦ పండితుండు
నడుము కట్టి యూ చిచ్చార్పఁ ♦ గడఁగలేదు.
సంఘ సంస్కారమంట, య ♦ సంఖ్యమైన
బ్రాహ్మణేతర సభ లంట ! ♦ బ్రహ్మవిదులు

నిమ్న జాత్యుద్ధరణము

బ్రాహ్మమతమఁట! బోధనా ♦ భ్యాసమందు
సర్వ మానవసమతను ♦ జాటునంట
ఆంధ్రు లుద్యమ మఁట స్వారా ♦ జ్ఞఁబు దెచ్చి
దేశ ముద్ధరింతు రఁట! యే ♦ తీరొ? యిన్ని
యున్న వాకూర్మరతియె గాని ♦ యొక్కటైన
ఆచరించిరె మీరు మా ♦ యున్నలార!
ఆచరింతురె మీరయ మా ♦ యున్నలార?
దేశవాసుఁడు, మీయిష్ట ♦ దేవుఁ గొలుచు
మీకు సోదరప్రాయుఁడు ♦ మీసఖుండు
మాలవాఁ డని వర్జించి ♦ త్రోలఁదగునె?
మైల వచ్చునె పుట్టిన? ♦ మాటలందు
నేర్పవచ్చును శ్రీరంగ ♦ నీతు లెన్నొ
చేయసివి చెప్పుటకుఁగాదె ♦ మిన్నతేనుఁ
అగ్నిలో బొగ్గులను ఖని ♦ బాదికమఁటి
వేసినపు డన్ని యగ్నిసా ♦ వెలసి వెడక
వేఁడి తగ్గిన సిది బొగ్గు, ♦ వెండి యిది యఁ
టంచు వేర్వేఱుకళలఁ గా ♦ న్పించునట్లు
మనకు బ్రాహ్మాగ్ని ♦ తగ్గిన ♦ వెనుక బాతి
భేదములు వచ్చి సర్వంబు ♦ భిన్న మయ్యె
కూటికిని గుడ్డకును బాసి ♦ కూలవలసె
క్షామములు నీతిబాధలు ♦ ఋణము క్రుణము
వేలకొలఁదిని దవఁపొట్ట ♦ బెట్టుకొనుటఁ
జూడలేకుంటె; క్రీస్తులు ♦ గూడి యున్న
వాఁడు దవఁజాతిలో లాగి ♦ వైచుచున్న
వార; లిఁక సంఘ మేరీతి ♦ బ్రతుకఁగలదు
ఈశ్వరా! పూర్వ మిట నొక ♦ హిందుజాతి
కల దనుచు వచ్చువారలు ♦ దలఁపనట్లు
నిలుపుమీ! దీనిభారంబు ♦ నీదె గాన.

శ్రీ మహమ్మద్ ప్రవక్త

౧

చిమ్మచీకటిలో నెల ♦ చెలగి నట్లు
కొండకనుమలఁ గోయిల ♦ కూసి నట్లు
ముండ్లు వికసించిన గులాబి ♦ పువ్వు పగిది
ఆరబులలోనఁ బొడమి సాం ♦ పారినావు
క్రూరదనుజులలోఁ ♦ బ్రేమ ♦ కూర్చినావు
పరమమంత్రార్థ గీతముల్ ♦ పాడినావు
జీవలోకము మోహింపఁ ♦ జేసినావు
హృదయ సీమల నాట్య మా ♦ డించినావు
చేతనాచేతనము లొక్కరీతిఁ ♦ జేసి
తిరిగి యధ్యాత్మవిద్యను ♦ గఱపినావు
ఓమహమ్మదు! మము బ్రోవు ♦ మో ప్రవక్త.

౨

అలవసంతాగమమునఁ గా ♦ రాకు లూడ్చి
చిగురు లెత్తెడు క్రొమ్మావి ♦ చెట్లపగది
నీదు "కలమా"ను బాడి య ♦ సాధులైన
సాధులైరి; క్రూరులు సదా ♦ చారులైరి
భీరులు మహాహవప్రచండ ♦ వీరులైరి
కండకావరమున నోరు ♦ గానకుండ
పురుషులము మేము, పరులంత ♦ పురుగులనుచు
నెంచునరబుల నొంచి దీ ♦ పించినావు
ఓమహమ్మద్రసూల్ బ్రోవు ♦ మో ప్రవక్త.

3

వేలుపొక్కఁడు గాని, వే ♦ వేలు గారు
దైవమొక్కఁడె గాని, భే ♦ దములులేవు
విగ్రహార్చన విజ్ఞాన ♦ విధము గాదు
ప్రతిమలను బూజ సేయుట ♦ పాడిగాదు
శిలల, దారుల, దైవాలఁ ♦ జేయరాదు
ఆత్మతేజంబు గుడులఁ జ ♦ ల్లార్పవలదు
ఆదిమధ్యాంతరహితుఁడై ♦ యలరు నతఁడు
నామరూపక్రియాశూన్య ♦ ధాముఁ డతఁడు
అతఁడె యతనికి సాటి; కా ♦ రితరు లెవరు
ఇదియె పరమార్థ మని నిశ్చ ♦ యించి, పాడి
ఇదియె మోక్షమార్గం బని ♦ యెఱుక చేసె
నెవఁడు, నీశక్తి వర్ణింప ♦ నెవరి తరము
ఇట్టి నీభక్తి వచియింప ♦ నెవరితరమా
ఓమహమ్మద్రసూల్ ప్రోవు ♦ మో ప్రవక్త.

4

కలుకు జూబయళ్ళను వేడి ♦ గాలిఁ బైరు
పంటలును, పాడిపశువుల ♦ మాట లేదు
పొందు లేదు రేయుఁ బగలు ♦ పోరు పోదు
అట్టిదుర్భరదుస్సహా ♦ మైన పాడు
కోనలోన నరబ్బుల ♦ కోనలోనఁ
బుట్టినావు; జగంబులు ♦ మెట్టినావు
ఎల్లవారిచేఁ గీర్తి పా ♦ డించి నావు
ఓమహమ్మదు ! మము బ్రోవు ♦ మో ప్రవక్త.

౫

ధూళిధూసర పరివృతా ♦ భీల నికిల
దోషదూషిత వసుధ ని ♦ దేశభూమి
కామమోహితు లరబుల ♦ కాణయాచీ
బుట్టినావు విద్యాభిక్ష ♦ పెట్టినావు
భరతవర్షంబువలెఁ బుణ్య ♦ ధరణిగాము
క్రూరులరబులమునికి వీ ♦ రులకు మునికి
అట్టిచోట బుట్టి సాం ♦ పారినావు
మంచి కులమున నీవు జ ♦ న్మించినావు
ఎంచి సంస్కారములను గా ♦ పించినావు
ఖలుల నెల్లను బరిమార్పఁ ♦ గలిగినావు
దేశదాస్యంబు విడిపించి ♦ తీరినావు
దీనుల ననాథలను జేరఁ ♦ దీసినావు
ఓమహాత్మ్యము; మముఁ బ్రోవు ♦ మో ప్రవక్త.

౬

ఆఁడుబిడ్డలు పుట్టుట ♦ యలఁతి యనుచు
ప్రాణములతోడ భూమిలో ♦ ప్రాతువారు
ఆసవము ప్రాగి పినతల్లి ♦ నైన జెఱచు
ఖలుదురాచారచరితంబు ♦ గలుగువారు
గ్రామదేవతలకు బలి ♦ గా నొసంగి
చెప్పరానన్ని హింసలఁ ♦ జేయువారు
కులము, దేశంబు శాంతిని ♦ గోరువారు
దేశనాశనహేతువుల్ ♦ తెచ్చువారు
కఠినదీర్ఘకోపంబును ♦ గలుగువారు

శ్రీమహమ్మద్ ప్రవక్త 25

అరబు లనువారు పరికింప ♦ నలతివారె
వారలను వంచి నీచేతఁ ♦ బట్టినావు
వారిని బవిత్రులను జేసి ♦ వరలినావు
ఓ మహమ్మదు ! మము బ్రోవు ♦ మో ప్రవక్త.

2

చదువు నేపాఠశాలను ♦ జదువకున్నఁ
జదువుకొనువారికంటె ని ♦ శ్చయముమిన్న
పండితుండవు, కవివి, యు ♦ ద్దండదివ్య
విభవవిజ్ఞానమూర్తివి ♦ వేఱుగాదు
వసుధను "ఖురాను" శ్రుతులను ♦ బాడిపాడి
కఠినపాషాణముల నెల్లఁ ♦ గరచినావు
కన్నకూతురు గర్భిణి ♦ గా నెఱింగి
చంపినను వానిఁ గాఁచిన ♦ శాంతుఁడీవు
నిన్నుఁ జంపఁగ వచ్చిన ♦ నింద్యుఁ జూచి
కరుణనేర్చిన ప్రేమ సా ♦ గరుఁడ వీవు
శాంతగుణధామ ! యోరసూల్ ♦ సార్వభౌమ
ఓమహమ్మదు మము బ్రోవు ♦ మో ప్రవక్త.

ఆకాంక్ష.

1. వెడలి పోయెద నీ విశ్వ ♦ వీధి విడిచి
కడచి పోయెద నక్షత్ర ♦ గతులు మీరి
పాతి పోయెదఁ బైలోక ♦ పథములకును
నడచి పోయెద నల గగ ♦ నాలు దాటి
అధికులో యుధములో యెవ ♦ రైనఁగాని
భ్రాంతులై నాదువెంట రా ♦ వలదు మీరు
భక్తులై నాదువెంట రా ♦ వలదు మీరు ॥వె॥

2. వదలివేయుఁడు తృణములు ♦ వదలునట్లు
విడిచివేయుఁడు సమిధలు ♦ విడుచునట్లు
స్వర్గనరకాలయాసలు ♦ వదలివేసి
పాపపుణ్యాలకబురులు ♦ రూపుమాపి
మోక్షబంధాలతలుపులు ♦ మూసివేసి
అక్షరాద్వైతబ్రహ్మ ప ♦ దార్థతత్త్వ
భావజిజ్ఞాసలను దన్ని ♦ వైచి దేవ
పూజల నమస్కృతుల నిప్పు ♦ పుల్లగీసి
దోసి లొగ్గి వేడెదుభక్తిఁ ♦ బాసి, శాశ్వ
త ప్రభాభాసమాన నూ ♦ త్న ప్రదీప్త
జ్ఞానతేజంబులో లీన ♦ మైన వెలుఁగు
వెలుఁగులోపల నానంద ♦ విభవ మొంది
సాంద్రవిభ్రమనీలాభ్ర ♦ షండకల్ప
మండితాఖండశిఖిని ను ♦ ద్దండలీల
మూడి బూడిదయై యొక్క ♦ మట్టికణము
నైనఁ గాకుండఁ బోయెదఁ ♦ గాన మీరు – భ్రాంతు

3. అదియె నిత్యంబు; నచ్చర ♦ మదియె నిజము
అదియె అవ్యయ మదె పర ♦ మాత్మతత్త్వ
మదియె అనురాగములకాణ ♦ యూచి ప్రకృతి
విశ్వముల కెల్ల నెలవైన ♦ పీఠభూమి
అదియె కవిలోకముల కెల్ల ♦ నాటపట్టు.
ప్రేయసీ సమాగమ మహా ♦ విభవవీధి
గాన సౌందర్యముల కీర ♦ వైనచోటు
తపములకు నెల్ల ఫలమొచ్చుఁ ♦ దనరుచోటు
నగవులకుఁ దావలంబయి ♦ నెగడుచోటు
ఊహ చొరరానిచోటు సం ♦ దేహములకు
లొంగనటువంటి చోటు; యే ♦ లోటులేని
చోటు శాంతికి స్థానమై ♦ సొక్కుచోటు
అదియె నా జన్మభూమి నా ♦ కదియె నెలవు
అదియె నా వాస మదియె నా ♦ సదన మరయ ॥అ. వె॥

4. నన్నుఁ గని యేడ్చువార లెం ♦ దున్నవారు
నన్నుఁ దలపోయువార లెం ♦ దున్నవారు
నా మరణ మహాజ్వాలలో ♦ నా మహాప్ర
భాప్రళయకాల దందహ్య ♦ మానమానని
తాగ్ని నెవ్వారు కాలి వె ♦ న్నాడఁ గలరు?
బాష్పకణములు నా చితి ♦ పైని రాల్చి
ఆరుపఁగ వచ్చువార లు ♦ న్నారె జగతి ॥అ. వె॥

5. నా మరణవేదికను నేను ♦ నా కరాల
వైచుకొని నేనె శయనించి ♦ వగచి వగచి
కరఁగి కన్నీళ్లు కడువడిఁ ♦ గార్చి కార్చి

నేఁడినిట్టూర్పులనుఁ బుచ్చి ♦ వేగి వేగి
ఆ వ్యసన దూయమానదుఃఖ ♦ మానలాన
మిడుతవలె కాలి ప్రాణాలు ♦ విడుతు; మేను
మట్టిఁ గలియఁగ నా మైత్రి ♦ పట్టలేక
పూలు గురియును ఆ మహా ♦ పుణ్య సీమ
వాసనలు వీచు బ్రహ్మాజి ♦ జ్ఞాసలందు
మందులై పారువారి కా ♦ నందజనక
మగుచు మూర్ఛలఁ దేల్చు బా ♦ హ్యప్రపంచ
గరిమప్రేమానురాగంబు ♦ పరిఢవిల్ల ॥అ. వె॥

6. ఇదె సమాధి యియ్యదె యోగ ♦ మిదియె శాంతి
శాంతి పాథకుఁడా! నీదు ♦ స్వాంతశరధి
పొంగి పొరలు తరంగాల ♦ మునిఁగి తేలి
వ్రాసితిని గీతి నీ రీతిఁ ♦ బాడిపాడి
ఇట్టు లుంరాలిపా కవి ♦ యెఱుక చెప్పె.

మేలుగుడుపురుగు

1. పంటకాలువ గట్టబోయి
రొంటిగంట రాత్రివేళ
నొంటిగా నిలుచుంటినీ ము
క్కంటినీ గనుగొంటినీ

2. కాపు లందరు పార లెత్తి
ఆపుచుండిరి యేటినీరు
ఆ ప్రవాహములోపల నా
చూపు నిలిచిన దావలా ॥నా॥

3. మెఱుపుకంటె తేటు గలది
కరకు వజ్రము మీరియున్నది
మెఱుఁగుడుఁ బుర్వందులో పడి
యరుగుచుండెను నీటిలో.

4. దానిరూపు నాదుచూపు
దానినడక నాదురాక
ఆ నిమిషమునందున నా
మేను పులకరించెను

5. నేను దానితో మాటలాడి
నాను నా కతి జాలివచ్చెను
దానివైఖరి చెప్పగా వి
న్నాను అశ్రులు రాల్చగా ॥వి॥

6. దాని తేటు నదీజలంబున
దానికాంతి నదీతటంబున

ఉమర్ అలీషాకవి ఖండకావ్యములు

ఆనుమాలై యున్నది నా
యానసము కెదురైనది ॥నా॥

7. జంటబాసి వచ్చునపుడు
తుంటవిల్తునిబారి దగిలి
మంటబడుటకు మారుగా సుడి
గుంట బడితివా నేరుగా॥ సుడి॥

8. నీ విలాపము నెవరు విందురు
నీ విలాసము నెవరు గందురు
నీవు యేలాగైనను నీ
భావిదశ చెడిపోయెను ॥నీ॥

9. కావరమున పోవలేదని
కానికార్యము సేయలేదని
దేవులాడుచు నుంటివి నా
దేవుతో డనుచుంటివి ॥నా॥

10. నీ వియోగము సైపలేక
నీ విభుం డటు నున్నవాఁడు
నీవు వానిని గలియఁగా బో
లేవు నీ గతి చూడగా ॥బో॥

11. ఏటి కడ్డము వైచిరి నీ
చోటి కిప్పుడు పోవలే వా
బాట పూడి పోయెను ము
న్నీటికాపుర మాయెను ॥ము॥

12. కేలు నీవు సడవివీధుల
గ్రాలు యామినిబెట్టుకొను దీ

పాలపోలిక దనరుచు నీ
లీలచెడితివి వసతుచు ॥నీ॥

13. పై డిపిచ్చుక నిన్ను విడచెను
గూడు గుంటలు లాగివై చిరి
తోడునీడ పోయెను నిన్
గూడువా రెవ రింకను ॥నిన్॥

14. ఎంత సేపు వంతబడెదవు
కొంత సేపులో తెల్ల వారును
వింతయగు నీ తేజము ఆ
సాంతముగ నగపర్చము ॥ఆ॥

15. అనిన నాఖద్యోతి మెఱసెను
అప్పుపై తేజంబు నిలిచెను
అనుకొంటి నదె యీశ్వరునిగా
మనసునకు వినిపింపగా ॥నా॥

16. చుక్కలై నను చూచివచ్చు
రెక్క లున్నవి గాని నీటవి
ముక్కలై నవి యెగురలేవు; ఇం
కెక్కడ నీఖేచరత్వము.

17. ఒక్కమా రే మారిపోయెను
ఒక్కమా రే తిరిగిపోయెను
ఎక్కడిది నీపూర్వసదనము ఇం
కెక్కడిది నీఖేచరత్వము.

18. లీల ఉం రాలీష కవి కా
ఖిలలీగురు డొరుక చెప్పిన
నీల తోయద జ్యోతిని యీ
వేళ నే గనుగొంటినీ.

కావ్యకాంత

ఏది కాలత్రయాబాధ్య ♦ మేది భిలము
గాక పరిపూర్ణతత్త్వసం ♦ కాశ మగుచు
వెలయునో, యేది యిహాపర ♦ ములకు సాధ
కంబొ, దానిని గాంచి లో ♦ కమును గాంచి
పలుకు కవికి సదా వాని ♦ కలమునకును
కావ్యకాంతకు నా నమ ♦ స్కారశతము.

మేఘమాలిక లోఁ దోఁచు ♦ మెఱవు చూచి
చుక్కకను విచ్చి చూచెడు ♦ సొబఁగు చూచి
ప్రసవసౌరభములు జల్లు ♦ వనముఁ జూచి
దరులఁ బ్రవహించు నేటిసం ♦ దడిని జూచి
పూలపైని సీతాకోక ♦ పురుగుఁ జూచి
కులుకు బంగారుపిచ్చుక ♦ గూడుఁ జూచి
నెమలి పురి విప్పి యూడెడు ♦ కొమరు చూచి
రాత్రి గాచెడు వెన్నెల ♦ రాయుఁ గాంచి
రాలఁ దృణములఁ గల హిమ ♦ రాజిఁ గాంచి
భవ్యశారదరాత్రివై ♦ భవముఁ గాంచి
భీతహరిణాక్షికన్నుల ♦ బెళుకుఁ గాంచి
పాడెడువసంతకోకిల ♦ స్వరము గాంచి
వెలఁది నిజనాథుపై నుంచు ♦ ప్రేమఁజూచి
పలుకు కవికి సదా వాని ♦ కలమునకును
కావ్యకాంతకు నా నమ ♦ స్కారశతము.

వనమహాలక్ష్మి తామర ♦ పళ్ళెరమున
గొజ్జంగులం బెట్టి హారతి ♦ గొలుపుచుండ
తేరిపారంగ తుమ్మెద ♦ ద్రిమ్మరీడు
చూచి విటనారికచమల ♦ సొబంగువిరారు
మల్లికలం జేరి మధుపాన ♦ మత్తచిత్తుం
డగుచు నవరసభరితమై ♦ యలరునట్టి
పాటలను బాడి వలపింప ♦ వచ్చుచుండ
మదనుకొలువున జీతంబు ♦ కుదిరి శుకము
వనశకుంతకుసూనాకల ♦ స్వానము లప్పె
చేయకుండ బరాబరుల్ ♦ చేయుచుండ
చిమ్మచీకటి దెసలను ♦ గ్రమ్మి పువ్వు
పొదల ఖద్యోతములు రాత్రి ♦ పొలంతికురుల
మెఱయు మొల్లలవలెం గాంతిం ♦ బరపుచుండ
కేచురాయను తిత్తూదు ♦ బాచకాండు
బండిపులుంగను రండోలు ♦ వాద్యగాండు
తీతువను బాకనూదు దూ ♦ దేకువాండు
గుడ్లగూ బను శుభపాఠ ♦ కుండు గడంగి
నదువ గోలాహలంబులు ♦ నభము ముట్ట
మదనుం డత్యంతవైభవ ♦ సదనుం డగుచు
చెఱకు విల్ వంచి కాముకుల్ ♦ చెదరి పరువ
కుసుమమార్గణములు వేసి ♦ కొనుచు నూత్న
యౌవనుల మనోవీధుల ♦ కరిగి వారి

సీమలను జేరి రాజ్యంబు ♦ సేయుచుండఁ
గాంచి పలుకు కవికి వాని ♦ కలమునకును
కావ్యకాంతకు నా నమ ♦ స్కారశతము.

ధనమదాంధులకనుల కం ♦ జనము లుంచి
భూధవుల వంటినుండెడు ♦ పులుసు విడిచి
పండితులకుండుశృంగముల్ ♦ భంగపఱిచి
అగపడినకావ్యకాంతల ♦ సొగసు దిద్ది
పారుసెలయేటిజలముల ♦ పాటపాడి
హరిణశాబకములతోడ ♦ నాటలాడి
శాద్వలంబుల సైకత ♦ స్థలములందు
సాంధ్యరాగంబు లీనెడు ♦ సమయములను
చాతకము మింట వానకై ♦ చంచుపుటము
విప్పి యెలుఁగెత్తి యేమేమొ ♦ ముప్పు గడచు
మాటలాడెడు దోధ్యునీ ♦ మార్గమందు
జూపు మలపుచు జగమెల్లఁ ♦ జూచి చూచి
ప్రకృతి యొకనల్లపూసగాఁ ♦ బరిగణించి
పరగ బ్రహ్మాండభాండంబు ♦ పట్టరాని
భావములతోడ హావభా ♦ వములతోడ
కవితలను పువ్వుదండలు ♦ గా రచించి
తన స్వజాతివధూవరు ♦ లను నలంక
రింపఁజేయుచు జగముఁ ద ♦ రింపఁజేయు
కవికి, రత్నాలఁ దూఁగు నా ♦ కలమునకును
కావ్యకాంతకు నా నమ ♦ స్కారశతము.
ప్రాత శృంగారపాఠముల్ ♦ పలికి పలికి
పంచబాణుని యమబాధ ♦ వ్రాసి వ్రాసి

కావ్యకాంత

వెన్నెలను మండునగ్నిగా ♦ బిలిచి పిలిచి
తెమ్మెరను వేడిగాడ్పని ♦ తిట్టితిట్టి
మోముపద్మంబు, కన్ను లం ♦ భోజదళము
కరము తామరతూడు, వ ♦ క్షస్థలంబ
పర్వతయుగంబు, నడుము న ♦ భంబు, భంబు
గోరటంచును జెప్పిన ♦ గోడె తిరిగి
చెప్పి తలనొప్పి యెత్తించు ♦ చెనఁటిత్రోవ
మాని మహనీయమైన వి ♦ జ్ఞానగరిమ
లోకసామ్రాజ్యపట్టాభి ♦ షేకమునకు
మార్గదర్శకులై పుణ్య ♦ మహితమైన
జాతిగీతంబులను వ్రాసి, ♦ చచ్చియున్న
సంఘమును లేవనెత్తెడు స ♦ త్కవీంద్రుఁ
డందఱికిఁ బూర్ణ్యుఁ డతనివా ♦ క్యామృతంబు
ప్రాణ మందఱి కతనికా ♦ వ్య స్వరూప
మందఱికి భుక్తిముక్తి శు ♦ భావహంబు
కాన నట్టికవిత్వమా ♦ ర్గమును దెలిసి
పలుకుకవికి సదావాని ♦ కలమునకును
కావ్యకాంతకు నా నమ ♦ స్కారశతము.

జల్యానువాలాబాగు

ఉ. పౌరుల శస్త్రశాస్త్రముల ♦ పద్ధతినేరనివారి సాధుసం
నారులఁ బట్టి డయ్యరు పి ♦ శాచము జల్యానువాలబాగులో
దూరి వధించెఁ దద్రుధిర ♦ దుఃఖసముద్రము భారతీయ హృ
ద్వారము సొచ్చి యగ్నివలె ♦ జ్వాలలు మీచుచునున్న దెంతయున్.

ఉ. యూరపుదేశ మెక్క డల ♦ హూణకిరాటపుళిందు లేడ? యూ
ఘోరరణంబునం దరులఁ ♦ గూల్చి జయధ్వజ మెత్తినట్టి మూ
భారతవీరయోధు లొక ♦ పాలు! నిరంకుశశాసనాగ్నిసం
స్కారముచేసినారు; సిత ♦ జాతికి నీతియటంచు నున్న దే.

ఉ. రౌలటుశాసనంబు సమ ♦ రంబునగెల్చినదాని కంకుగా
గాలము మీనజాలమున ♦ గైయొనరించినరీతి హూణభూ
పాలు రొసంగినారు పరి ♦ పంధినృపాలురు నవ్వునట్టు ల.
య్యో! లవమైన ప్రేమమగు ♦ నోయి! కృతఘ్నత వేఱయున్న దే.

ఉ. యూరపుదేశ మట్టిటుల ♦ నూగగ శౌర్యపరాక్రమంబులన్
భారతవీరకోటి రణ ♦ పాండితి వారులఁ జీల్చి రక్తసి
క్తారుణమూర్తులై నిజజ ♦ యధ్వజముల్ నెలకొల్పినప్పు డీ
దారుణ మెచ్చెఁ దద్రుధిర ♦ ధారలు భోరసఁ బొర్లిపారఁగన్.

చం. ప్రళయపయోదముల్ గురియు ♦ భంగి ఫరంగి పిరంగిగుండ్ల గుం
డెలదర దేహపంజరము ♦ డిల్లఁగ జల్లెడరీతి మార్చినన్
పాలసియు నిస్సురస్సురని ♦ స్రుక్కఁడు చిక్కఁడు వైరిచేతికిన్
బలవదరిప్రభంజనుఁడు ♦ భారతవీరుఁడు మాటలేటికిన్.

జల్యానువాలా బాగు

శా. ఆహారంబున కంగలార్పఁడు, రణవ్యాపారపారాయణుం
డై హార్యక్షమురీతి వైరిగజకుం ♦ భానీకముల్ చీల్చి సం
దేహం బందక యాత్మరక్త మొలికిం ♦ చెన్ భారతీసైనికుం
డాహా! ఆంగ్లకిరీటరక్షణసము ♦ ద్యోద్దక్తిసంయుక్తుఁడై.

సీ. ఒకచోట నీహార ♦ నికరంపురాలపైఁ
బవళించు రణము ♦ రే బవలు నలిపి
ఉన్నచోఁ దిని యున్న ♦ యుదకముల్ ద్రావి జీ
వించుఁ బోరును విం ♦ జించుచుండు
ఆసవపాన ము ♦ ర్వ్యాసనసంసక్తుఁడై
గతి మాలి వైరివం ♦ కలకుఁ జనఁడు
అగ్నిగోళములకు ♦ నాపాత్రీయగుఁ గాని,
వెన్నిచ్చి పాఱఁ డే ♦ వేళఁ గాని
అట్టిశౌర్యంబు వెచ్చించి ♦ ఆహవమున
విజయ మార్జించి వచ్చిన ♦ వీరవరులు
భారతీయులు వట్టిసే ♦ వకు లటంచుఁ
జెప్ప నోరాడెనే విదే ♦ శీయులార ?

ఉ. ఈ యఘ మూరకే విడువ ♦ దీ విపరీతము దారుణంబు; యే
దో యొకనాఁడు చండీ యిలు ♦ దూరి మహాప్రళయంబులీల రా
జేయును భారతీయునెడ ♦ జేసిన పాపఫలంబుమీకు; రా
జేయుధనంబు వడ్డిగ్రసి ♦ యించినరీతి ; గ్రహింపుడెంతయున్.

సీ. సేవకవృత్తియే ♦ జీవికాదర్శంబు
దొరబాబులని వెంటఁ ♦ దిరుగువారు
మీదాస్యమే మాకు ♦ లేదు పొమ్మనుచున్న
మోక్షమార్గం బని ♦ మ్రొక్కువారు

పిల్లికి భిక్షంబు ♦ పెట్టనివారైన
యుద్ధబుణా లిచ్చి ♦ యులుకువారు
భ్రాతృనినైనఁ గా ♦ పాడనివారైన
యూరపులో బావఁ ♦ గోరువారు

తే. దైవమును మాని దయ్యాలఁ ♦ దలఁచువారు
పుణ్యమును వీడి, పాపానఁ ♦ బోవువారు
ఎవరు పోయినఁ దనబాగు ♦ నెంచువారు
నగుచుఁ బ్రజ లుండ దొరల నో ♦ నాడనేల ?

సీ. బానిసత్వము నుగ్గు ♦ పాలఁ బోసిన దోషి
అన్నవస్త్రము లాచి ♦ కొన్నఖలుఁడు
కాటకం బనెడు ర ♦ క్కసిని దెచ్చినపంద
కక్షులఁ బెంచిన ♦ రాక్షసుండు
నిర్బంధశాసన ♦ నిచయమార్చినజాణ
పన్ను వేసిన మహా ♦పాతకుండు
మత్తువస్తువు లమ్మి ♦ విత్తముఁ గొనుద్రోహి
కయ్యాలఁ బెంచిన ♦ కఠినతముఁడు.

తే. కలికిఁజెలికాఁడు యమునకు ♦ వలపుకాఁడు
మోసములకు తావు, విరోధ ♦ ములకు ప్రోవు
దుర్గణంబులకాణాచి ♦ తులువ, బూచి
ఈ చికాకుల నించె మా ♦ యించెపాపేఁడు.

సీ. కపటాకులను బోలఁ ♦ గల పసిబొలుర
నెండలో నడిపి హిం ♦ సించినోరు
నడచిపోయెడు వారిఁ ♦ బడఁద్రోసి, ప్రజలను
బొట్టపైఁ బ్రాఁకించి ♦ పొడిచినాడు

నిరపరాధుల నెల్ల ♦ నిలఁబెట్టి పిఱ్ఱలు
చితుకునట్టులఁ గొట్టి ♦ చెనకినారు
శుద్ధాంతకాంతలఁ ♦ జొచ్చి, కొప్పులఁ బట్టి
మానభంగము జేసి ♦ మరలినారు

వేల ప్రజల తుపాకుల ♦ పాలు జేసి
కోసి, ప్రాణార్థములు లాగి ♦ వేసినారు
తెలిసి పంజాబు పరువును ♦ దీసినారు
కలుషమని జంకఁబోక రా ♦ కాసిమూక.

చ. జలియనుబాగులో జనులఁ ♦ జఱపిన రక్తము వర్షపాతముం
బలెఁ బ్రవహించె; మొండెములఁ ♦ బ్రాణము లుండినవారి యార్తిసం
కలితరవంబు గర్జనము ♦ కైవడి మ్రోసె దిగంతభూములఁ;
ప్రళయము వచ్చెనో యనుచు ♦ పౌరులు పారిరి ప్రాణభీతులై.

ఏకమత్యము

ఆ. చంద్ర చంద్రికవలె నాంధ్ర ♦ జగతి నిండి
యంతటను సాంద్రతమ తేజ ♦ మావరింప
విద్యయు వివేకమును గూర్చి ♦ వెలయు మీసు
ఆంధ్రచంద్రిక ధరణి చం ♦ ద్రార్క మగుచు.

తే. తెలుఁగు వా రొక్కరు, మహమ్మ ♦ దీయు లొక
గలసి యన్యోన్య మైత్రిచే ♦ దెలుఁగుబాస
నాంధ్రచంద్రిక యనుపేర ♦ నలరు పత్రి
కా ప్రకటనంబు సేత భా ♦ గ్యంబు గాదె!"

సీ. తిలల చందమున గో ♦ పులచేత నలరాతు
తెలుఁగుదేశము వీరి ♦ నెలవుగాదో
ఆంధ్ర మహావిష్ణుఁ ♦ డాదరించిన మహా
మహిత భూస్థలి వీరి ♦ మూతగాదో
శైలాకృతుఁ డనంత ♦ పార్శ్వభాముఁడు నేలు
నాంధ్రంబు వీరి కా ♦ ణాచిగాదో
త్రైలింగదేశ మ ♦ ధ్యంబునఁ బొడమిన
తెలుఁగుబాసయె వీరి ♦ దిక్కుగాదో

గీ. ఆర్యరక్తంబె వీరి దే ♦ హములయందు
స్వచ్ఛమై నేటిదాఁక యే ♦ పారుచుండె
మతము వేఱైన జాతి స ♦ మ్మతము గాదె
భ్రాతృవరులార! సుగుణ సం ♦ పన్నులార!

సీ. అన్యోన్యమైత్రిచే ♦ నలరారలేదె యీ
ర్ష్యల వీడుమతము పెం ♦ పలరునప్పుడు
సంక్షోభవించి వా ♦ సము సేయలేదె బౌ
ద్ధులు, నాస్తికులు వచ్చి ♦ నిలిచినప్పుడు
కలసికట్టు తనాస ♦ మొలగలేదే మహమ్మ
దీయు లిస్లామును ♦ దింపినప్పుడు
ఐకమత్యముతోడ ♦ నాలింపలేదె క్రై
స్తవసోదరులు బోధ ♦ సలుపునప్పుడు

ఆ. ముక్తికొఱకు మతము; ♦ భుక్తికఁ గాదు; దే
శంబుకొఱకుఁ గా ద ♦ సంశయంబు
బౌన యొకటి, దేశ ♦ వాసంబు నొక్కటి
మనకుఁ గల్గు మైత్రి ♦ మానఁదగునె.

సీ. జాతు లన్నియు నేనె ♦ రీతు లన్నియు నేనె
యనలేదె శ్రీకృష్ణుఁ ♦ డనఘమూర్తి
మతము లన్నియు నావె ♦ మతవేదములు నావె
యనలేదె యఁ మహా ♦ త్మునను రసూల
జగ మంతయును వాఁడె ♦ నిగమంబులును వాఁడె
యనలేదె శంకర ♦ మునివరుండు
దృశ్యమంతయు నశ్య ♦ మిది యనశ్యంబని
యనలేదె చైతన్యుఁ ♦ డాది మునులు

తే. ఇట్లు మతమతాంతరులైన ♦ యెల్ల పొబుధు
లాడుచుండఁగ భేద మే ♦ నాఁడు గలదు?
బౌసకును, దేశమునకుఁ దో ♦ డ్పడఁగ వలయు
భేదభావంబు వీడి వి ♦ వేకుల్లార.

శ్రీ ఉమర్ అలీషాకవి ఖండకావ్యములు

ఆ. ఆంధ్రదేశ మనెడు ♦ నట్టి యీవెూడప్పై
భిన్నమత్తము వాళ్ళ ♦ లున్న వాడు;
ఒకరి కెగ్గు గదుర ♦ నొకరు రంధ్రమునేయు
సమముగానె హాని ♦ సంభవించు.

సీ. వికచారవింద సం ♦ ధ్యకముల నలరారు
నళికులంబులయందుఁ ♦ గలుగు మైత్రి
కోకిల కేకారవ ♦ కోకిలాలాపంబు
లొలయు గీతికలందుఁ ♦ గలుగు మైత్రి
నెలరాల రాలు వు ♦ వ్వుల సుధల్ చిలికెడు
కలికి పల్కులయందుఁ ♦ గలుగు మైత్రి
గైరికధాతు రా ♦ గంబుల సాంధ్యరా
గముల యైక్యమునందుఁ ♦ గలుగు మైత్రి

తే. భారతీయులయం దల ♦ రారుఁగాత
జాతికిని, నీతికి నిధాన ♦ మై తనర్చు
దేశభాషలు సత్కృ వ ♦ ర్ధిల్లుఁ గాత!
గ్రామ్యము లడంగ గ్రంథముల్ ♦ గ్రాలుఁగాత.

తే. ఇట్టు లభ్యుదయము వెల ♦ యించుకోఁగకు
నాంధ్రచంద్రిక చిరకాల ♦ మవనియందుఁ
దనర నీ పద్య పత్రిక ♦ మును రచించే
దవిలి వుంరాలిషా యను ♦ కవి యొకండు.

సీ. ఆంధ్రమండలిఁ బుట్టి ♦ యాంధ్రులై వర్తించి
యాంధ్రపద్యము విడ ♦ నాడఁ డగుని
ద్రవిణంబు లైనను ♦ ద్రవ్యంబు లైనను
భాషతోఁ దల్లితోఁ ♦ బాటి యగుని

చంద్రచంద్రికలట్లు ♦ సమరసైక్యంబందు
జాతియు నీతియు ♦ జార్పదగునె

ద్రిండు నాఁదగు నాంధ్ర ♦ దేశాస హున దత్త
మండలంబుల కీర్తి ♦ మాపఁదగునె

కనకవర్షము గురి ♦ సిన రాజ్య మిది దండ
కారణ్య మిపుడు సే ♦ యంగ నగునె

తే. ప్రోది తెగఁ ద్రెంచి సంస్కార ♦ మూలను డింపి
దురభిమానంబుఁ గూలిచి యీ ♦ శ్వరుని మఱచి
టూకి యగు తెల్విఁగూడి, తా ♦ టోటు లాడి
రూఢి చెడరాదు జనులార ♦ మూఢమతిని.

నెలవంక

తే. దర్పకుఁడు వచ్చి వంచిన ♦ ధనువువలెను
పాలకడలిలోపలి వెండి ♦ పడవవలెను
ప్రకృతి కన్య ప్రాపెడు పాన ♦ పాత్రవలెను
నభముపైఁ దోఁచె రెండవ ♦ నాఁటివిధుఁడు.

తే. ఎవతెయో దీపమునుఁ బెట్టి ♦ యేగె నింట;
దాని గని పతంగంబు సం ♦ తసముతోడ
వలచి ప్రాణంబు లర్పించి ♦ వైచె; నేను
నామనోహారి కేల యీ ♦ నోమనైతి!

తే. మిడుతపై దీపమున కెట్టి ♦ విడువరాని
ప్రేమయో గాని యొక్క రా ♦ ప్రియును గూడ
బ్రతుకనియ్యదు; మిడుత దా ♦ వలచి పడిన
దాను బడి యీడిపోవు సం ♦ తసముతోడ.

శ్రీ రాముఁడు

రామచంద్రుండు దశరథ ♦ రాజ తనయుఁ
డై యయోధ్యాపురంబున ♦ నవతరించెఁ;
గడపె హితులతోఁ దన బాల్య ♦ కాల మెల్ల
కాల మంతయు గడియలై ♦ గడచిపోయె
కాని, కాలంబు రాముని ♦ గాని, వాని
సుగుణచారిత్రములఁ గాని ♦ సుంతయేని
మఱపలేదు; మఱెన్నఁడు ♦ మఱవఁబోదు.
ఇదియె పరమార్థ మండఱి ♦ కిహాముసందు
దేవుఁడే దేహధారియై ♦ దివిని విడిచి
భువికి దిగి రా నవసరంబు ♦ పుట్ట దెపుడు
ఎవగు బాల్యంబునుండి జి ♦ తేంద్రియ లయి
దేశసేవ యొనర్తుగో ♦ దేవుఁ డట్టి
వారి హృద్వీధిలో నుండి ♦ వఱలుచుండు
మాట లేల తక్కిన వన్ని ♦ బూటకములు.
రాముఁ డాదర్శమూర్తి బా ♦ ల్యంబునుండి
తప్పు నాడఁ డెవ్వరి బెట్టి ♦ దములు వలుకఁ
డాడి తప్పఁడు కలనైన ♦ ననృత మన్న
మాట యొఱుఁగఁడు కాంతల ♦ మాట లెపుడు
ఱొబుసుసకునైన నెత్తఁ డే ♦ మున్నఁగాని
మిగుల మిగమాటి, లజ్జావి ♦ మిశ్రితుండు
సఖులు సోదరు లని లేక ♦ సంచరించు
నమల ప్రేమాబ్ధి పొంగి పొ ♦ ర్లాడుచుండ
నిండు సంతోషమునఁ దూఁగు ♦ చుండు నెపుడు

నియమముల మీరి చెడుగు రా ♦ నీయఁ డెదను
మదము, మాత్సర్య మనునవి ♦ మొదలె లేవు
సదయహృదయుండు బహు సాధు ♦ సజ్జనుండు
అతని సారూప్య మందఱి ♦ కబ్బవలయు
అతని విజ్ఞాన మందఱి ♦ కందవలయు
నతని నర్థించి యట్టి యో ♦ గ్యత గడించి
మాతృదేశంబు పూజించి ♦ మనుట లెస్స.
ఒక్కనాఁడు ప్రాతఃకాల ♦ ముదయశైల
శిఖర మరుణాకృతిని దాల్చి ♦ చెన్ను మీఱి
పక్షు లుదయగీతంబులు ♦ పాడుచుండ
కుసుమ పరిమళముల మోచి ♦ కొనుచు మంద
మందగతిఁ బిల్లవాయువు ♦ మాటి మాటి
కొండలు పులకితముగఁ జేసి ♦ వెడలుచుండ
అట్టి బ్రహ్మముహూర్తాన ♦ ఆ ప్రశాంత
సమయమందు విశ్వామిత్ర ♦ సంయమీంద్రుఁ
డరుగుదెంచె; కషాయ చే ♦ లాంచలములు
నలుదెసల ధగద్ధగితమై ♦ యలరుచుండ
కక్షపాలయు దండంబు ♦ నక్షమాల
కాంతు లీనఁగఁ దన తపో ♦ గర్వనిరతి
తెలిపె బ్రహ్మచర్యమునందు ♦ తేజ మప్పుడు.

... ...

అతని కెదురుగ దశరథుఁ ♦ డరుగుదెంచి
ఔదలను మ్రొక్కి పూజించి ♦ యతనిరాక
కేమి కారణ మన మాని ♦ యిట్టు లనియె
రామభద్రుని నా యజ్ఞ ♦ రక్షణార్థి

మదుగుచున్నా నొసంగు మ ♦ భ్యంతరంబు
లాడ కని యర్థియై వచ్చి ♦ యడిగి వాని
నెంటఁ గొనిపోయె దండక ♦ విపినమునకు
రామునకుఁ బదాబ్జేడుల ♦ ప్రాయమైనఁ
గౌశికునివంటి మౌనిశే ♦ ఖరుఁడుఁ గూడ
శిరము వంచి నమస్కృతి ♦ చేసినాఁడు
చేతులారంగ నతని బూ ♦ జించినాఁడు
తల్లిదండ్రుల మాటలు ♦ దప్పకుండ
సత్యము వచించువారిని ♦ సద్గుణాఢ్యు
లైన వారిని బ్రహ్మాదు ♦ లైనఁ గాని
గౌరవింపక పోవ రే ♦ కాలమైన
మొగలి రేకులు కురుచగా ♦ ముళ్లనున్న
సౌరభం బెల్ల వారును ♦ సన్నుతింతు
రటులె జ్ఞానముచే వృద్ధు ♦ లైన వారి
నెల్ల వారును బూజింతు ♦ రిందు నందు

... ...

కౌశికుండును, రాముండుఁ ♦ గాన కేగు
దారిలో నడ్డుదూరి దు ♦ ర్వార ఘోర
రాక్షసాలయ సంచార ♦ దక్ష ఘోటి
తాటకాసుర తీండ్రించి ♦ మాట లాడ
నొక్కఁ బ్రేటునఁ దల రెండు ♦ ముక్కలగుచు
ప్రయ్య నేసెను; గుణమును ♦ బట్టి రాముఁ
డరికులభయంకరుండు వీ ♦ రాధివీరుఁ;
డంతఁ గౌశికుఁ డెంతయో ♦ సంతసమునఁ
దోగి రాముని గీర్తించి ♦ కొగిలించి

క్రమ్మఱ ముని వసిష్ఠాగ్ర ♦ మమ్మునకును
నడచె నటఁ భీభ్వాదిన మొందు ♦ గడపుటకును
నాఁడు త్రికాంత తపసి జ ♦ నంబుగూడ
జూడవచ్చిరి; ఆ వసి ♦ ష్ఠుని కుటీర
మాదినము నిత్యకల్యాణ ♦ మై దనర్చె;
అందులో బ్రహ్మఋషులు మ ♦ హాత్ములైన
దేవఋషులు రాజఋషు లు ♦ దీర్ఘ తేజు
లగుచుఁ గోలాహలంబున ♦ నలరుచుండి
రంతట వసిష్ఠ తాపసి ♦ యట్టి లేచి
వార లొసఁగెడు ఫలపుష్ప ♦ పత్రములను
రోసి శూన్యహస్తుఁ డయి జ ♦ జ్ఞాస నొక్క
మూల నిలుచున్న శ్రీరామ ♦ మూర్తిఁ జేరి
అర్ఘిఁ బూజించి తెచ్చి య ♦ ర్ఘాసనంబు
నొసఁగ నెల్ల రాశ్చర్యంబు ♦ నొంది దాని
హేతు వేమని యడిగి రా ♦ ఋషిని ఋషులు
శిష్టగుణగరిష్ఠుండు వ ♦ సిష్ఠుఁ డిట్టు
లనియె వినయము రేకెత్తు ♦ నట్టు లపుడు :
"ఓ మహామునులార ! యీ ♦ రామచంద్రుఁ
డతి సుగుణసాంద్రుఁ డితఁడు బా ♦ ల్యంబునుండి
దుర్గుణంబుల నెదనుండి ♦ త్రోలినాఁడు
సొంతసొమ్మునె తృణముగాఁ ♦ జూచినాఁడు
ఒరుల కార్తార్థములు ధార ♦ వోసినాఁడు
లోకకంటకయును, దైత్య ♦ లోకమునకుఁ
బంటయును నగు తాటకఁ ♦ బట్టి దాని
జీల్చి చెండాడి జగతికి ♦ క్షేమ మొసఁగి

శ్రీ ఉమర్ అలీషాకవి ఖండకావ్యములు

శాశ్వతఫలంబు మనకును ♦ సకలజనుల
కొక్కసారి ప్రసాదించి ♦ యున్న యితని
దర్శనఫలంబుకన్న వృ ♦ థాఫలంబు
లెన్ని మీరిచ్చినను వేడ్క ♦ లెసఁగఁబోవు
ఇట్టి ఫలములె మన మపే ♦ క్షింపఁబలయుఁ
జెడ్డఫలములు మనము వ ♦ ర్జింపవలయుఁ.
ఇతనికన్న మహాత్ముఁడీ ♦ యిల నెవండు?
ఎన్నితపములఁ జేసిన ♦ నెన్ని జన్మ
ముల నొనర్చిఁ దన స్వార్థ ♦ మునకె గాని
అధిక మేమున్న దీక నీ ♦ మ హాయశుండు
స్వార్థము పరిత్యజించి లో ♦ క్షార్థ మూర్తి
దేహము సమర్పణముఁజేసి ♦ దేశసేవ
సంఘసేవయు నీరీతి ♦ సలిపినాఁడు.
ఇతఁడు పూజ్యుండు గాక మ ♦ ఱేమి యగును!
ఎవ్వరు జితేంద్రియులు నయి ♦ యీశ్వరార్ప
ణంబుగాఁగఁ బరోపకా ♦ రం బొసర్తు
రట్టినారు బ్రాహ్మణులైన ♦ నెట్టి యన్య
జాతివారైనఁ గాని య ♦ శంబుఁ గాంచి
వసుధఁ బూజింపఁబడు టెది ♦ వాస్తవంబు."

పల్లెటూరి కాపు

౧

ఎవ్వరో యీ దారి
ఈ కొండ ఈ లోయ
ఈ మారు మూలల్లో
ఈ పూరి కొంపల్లో
ఏగుచున్నారు. మ
మ్మడుగుచున్నారు.

౨

మా వూరు మా పేరు
మా దారి మా కోన
మా వైతు పల్లెల్లో
మా పేద పాపల్లో
మార్పు లున్నాయ?
నిట్టూర్పు లుడిగాయ?

౩

మా చేలు మా గొడ్లు
మా చెర్వు కన్నాలు
మా చోల్లు మా పాట్లు
మా చిత్ర చిత్రాలు
చూచిపోతారా? మ
మ్మాచి కొంటారా?

౪

ఈ గోర్వి కుంచెల్లు
ఈ మెఱుగు బుర్వాల్లు

తోల్కారు మెరుపుల్లు
తాటాకు మంటల్లు
మాకు దీపాలు. మా
నెలవంక రూపాలు.

౪

ఈ కొండ దేవతలు
ఈ కోయ గొంపలు
ఈ కటిక చీకట్లు
ఈ కట్టి మంచాలు
మాకు బ్రాసెనో? ఖవి
మాకు వచ్చెనో?

౯

వానల్ల తడిసేటి
కానల్లో మెలిగేటి
మా నల్ల రూపుల్లో
మా తెల్ల చూపుల్లో
మీకు చోటుందా?
చీకాకు పోయిందా?

౭

చేలంట తిరిగేటి
ఆలంట మసిలేటి
పాలికాపుల్లోను
కాలాన్ని మార్చేటి
కాలు చూచారా?
మా కోల గన్నారా?

౮

వెదుకూసలను వంచి
పొదరిండ్లలో పొంచి
కదలేసి రాకాసి
కదుపుల్లో కడతేర్చి
నది మరచినారా?
మీ రణి గడచినారా?

౯

•ఆ గాలి అలు వీచి
ఈ గాలి యిటు వీచి
మా గొంగళుల మూతి
తేగొట్టిపోతే, మేము
సాగి పోలేమా! మే
మాగి పోతామా?

౧౦

ఆ పిడుగు లటు రాలి
మా పిడుగు లటు దూలి
ఆ పాప కూపాలు
మా పట్టుపుగ్గాలు
తపలే పంటారా! మే
మోపలే మంటారా!

౧౧

మా జోగి పూకలే
మాజాతి కారులే

ఆ జారు కేజర్ల
లో జొచ్చి జయభేరి
గో జవంటార?
ఆ రోజు గంటార?

౧౨

కాలంబు మారితే
మూలంబు తెలిసితే
కోల కాలాహియా
నేల పాతాళమా
చాల నన్న పాకై
పాలు గొంటారు. యీ

౧౩

చేల్లో భాగాలు
పాల్లో రాగాలు
నేల్లో సౌధాలు
ఈలాగు మారితే?
ఏ లేదంటారా? మాతో
ఆల మంటారా?

౧౪

పువ్వుల్లో ముళ్లుంచె,
నవ్వుల్లో విషముంచె,
తివ్వల్లో తేళ్లుంచె,

ఎవ్వళ్లో తెలిసితే,
నెవ్వరంటారు ? ఇది
అట నెవ్వ రుంటారు?

౧౫

సాగినన్నాళ్లు మీ
వేగు సాగిందన్న
సాగునా కలికాల
మీగిపోకుండ మా
బాగు రా దంటార?
ఆలాగు కా దంటారా?

౧౬

ఏలాగు చెప్పితే
ఆలాగు నడిచితే
ఆలీషా తలచితే
ఆ లేఖినే విష
జ్వాల చల్లార్చదా?
కాలంబు మార్చదా?

కాఫీ

తే. ఆకటికి శంకరుండు సం✗ ♦ లార్చి విషము
ద్రావనే గాని కాఫీని ♦ ద్రావలేదు
నిండు దాహార్తియై యుగ్ర ♦ స్తన్యపు జలధి
ద్రావనే గాని కాఫీని ♦ ద్రావలేదు.

తే. అమరు లమృతంబు ద్రావినా ♦ రవ్వపుఁ; ఇవ్వపుఁ
ద్రావుచున్నామ కాఫీని ♦ లేనిచో మనము
అది జరామరణంబులఁ ♦ నొవ్వు యుండుఁ
నిది జరామరణంబుల ♦ నిచ్చుచుండుఁ.

తే. సురల కమృతంబుఁ బోసి యు ♦ సురల కెల్ల
కాఫి పోసెను మోహినీ ♦ కాంత రమ్ము
అవని ఆ కాఫియే యిప్పు ♦ డవతరించి
మనలఁ బీడించుచున్నది ♦ దినదినంబు.

తే. మధువుకన్నను దియ్యనై ♦ సుతిని దనుఁగు
సుధను మించినదై చాల ♦ సొగసు మీఱ్చి
చక్కెరకు మించి యమృతంబు ♦ చిక్కఁబఱుచు
కాఫి కన్నను వేఱె భ ♦ క్ష్యంబు గలదె.

సీ. గురుపు చెప్పినఁ గాని ♦ గుడికిఁ బోవనివాఁడు
కాఫీ దుకాణంబు ♦ కడకుఁ బోవు
పరదేశ విద్యని ♦ బడికిఁ బోవనివాఁడు
పెసరట్లకై పోయి ♦ పీకులాడు

కోటి పోయినఁ గాని ♦ కోర్టు కెక్కనివాఁడు
పోటీకోటీ (తాగఁ ♦ బోవుచుండు
పవిత్రము తాచారములో ♦ మలిచి పోయినవాఁడు
మధురమగా కోకోను ♦ మలిచిపోఁడు

తే. అఖిల సంగపరిత్యాగి ♦ యైన కాఫి
మాట చెప్పినఁ (దాగక ♦ మానలేఁడు
సూర్య నెఱుఁగనివారలఁ ♦ జూడవచ్చు
కాఫి యెఱుఁగనివారలఁ ♦ గాంచలేము.

సీ. శిష్టుని లెక్కింపని ♦ సిద్ధాంతి సీజరు
సిగరెట్టుకై (మొక్కి ♦ సేవసేయు
దివిజుల నోడించు ♦ కవి దిగ్గజమునఁ గూడ
కాఫి యన్నను నమ ♦ స్కార మిడును
కుండలీంద్రుని గెల్చు ♦ దండిపండితుఁడైన
అయిసు, సోడాకు జో ♦ హారు నేయు
ఆలుబిడ్డలు తన ♦ కేల యుం చను యోగి
ఉప్మా యటన్నఁ గే ♦ లొగ్గి వేడు

తే. హిడ్డె నన్న విద్యార్థి చే ♦ హీ యటంచు
వడలటన్నను గురువు ప ♦ హ్వా యటంచు
తిరుగుచుంద్రు త్రికాలముల్ ♦ మురువ కింక
కాఫి హోటలన్న నిజము న్న ♦ ర్గంబు గాదె.

తే. వేడి వేడి కాఫిని నిచ్చు ♦ వేళ గాని
జూచినంతనె (ప్రాణాలు ♦ లేచివచ్చు
కాంత లేకున్న మానె నే ♦ కాలమందు
కాఫి యుండినఁ జాలు దుఃఖంబు లేదు.

ఉ. కాంతయుఁ గాఫి యొక్కటన ♦ గా దగునా యని మిత్రుఁ డొండు రా
ద్ధాంతము సేయఁ జొచ్చె నది ♦ తథ్యము గాదు నిజంబు కాఫియున్
గాంతయుఁ జిత్తరంజన మొ ♦ నర్చుదు రందును కాఫి గర్భమం
దెంతయుఁబోయి హాయియిడి♦ యీప్సితముల్ ఘటియించు; పైపయిన్
గాంత సుఖంబు గూర్చు నది ♦ గావునఁ గాఫికిఁ జాల వేవియున్.

తే. కాఫి యన్న సురాగంబు ♦ గాదు మాకు
కాఫి యన్నను రాగంబు ♦ గలదు మాకు
కాఫి రాగంబు కంటెను ♦ కాఫి యండె
మనసు లగ్నంబు జెందు నే ♦ మనిసఁ గాని

తే. కాఫితో సంధ్యవార్చెడు ♦ ఘనులు గలరు
కాఫి కాదంబరీ దేవి ♦ గాదె జగతి

... ...

... ...

ఆ. కల్లుపయిని నురుగు ♦ కాఫిలో వేడిని
నూదుకొనుచుఁ ద్రాగు ♦ చుండవలయు
కాని, కాఫి కున్న ♦ గౌరవ మల కల్లు
కాచ నందువలనఁ ♦ గలుగ లేదు.

మత్స్యలు.

కలకలని నవ్వుచున్న వె ♦ న్నెల వెలుంగు
అమృతనిభమైన యీ ధ ♦ రాంశుకాంతి
నేల యీ మబ్బుతునుక మా ♦ యింపఁ జూచు
ఈ నిశాకన్య యేల నీ ♦ లాలకములఁ
గప్పుచున్నదో యీ పరా ♦ గంబు దోగి
ఈ హిమాంబుధూమంబున ♦ నేకశత స
హస్ర కరములఁ గబళింప ♦ నరుగుచున్న
దీ మహాప్రేమ ప్రళయము ♦ దేమి గలదో
ఈ మహారాగరసమున ♦ దేమి గలదో ॥కఁ॥

జీవితం బను నీవహ్ని ♦ శిఖలనడుమ
హృదయనిర్భేదకంబైన ♦ యీ విషాద
గహనములమధ్య చిమ్మచీఁ ♦ కటులందుండి
దేనిదో వెల్గు వెల్గడే ♦ గానవచ్చె
నింగి నెల లేదు ప్రణయ ల ♦ తాంగి నీల
నీరదాభ్యంతర పటకు ♦ టీరములను
తెఱచి మెఱపుతీఁగలు పన్ని ♦ యిరుల ఖైరులు
జార విడువగ గాఢాంధ ♦ కారమైన
విశ్వనాటకరంగంబు ♦ వెడలిపోయె
ఘూకములు కూయుచున్న యీ ♦ చీఁకటులను
ఉల్కలును రాలుచున్న యీ ♦ యుగ్రములను

ఈ శిలావేదికలను మా ♦ హృదయఫలక
మందు గల వహ్నిదగ్ధ ప్రే ♦ మాక్షరములు
కాలి డాగైన నాయంత ♦ రాళ మిట్టు
లెవరు ప్రాసిరో యీ లోతు ♦ నీ రహస్య
మెవరు దీసిరో? యిది వార ♦ లె ప్లొఱుంగఁ
జాలిరో? ప్రేమపాశాలఁ ♦ జదువుకొనుచు
మేఘములఁ బోయి గర్జించి ♦ మింటి కెగసి
ఉడులఁ దిరుగుచు నేలకుఁ ♦ బడెడు జడుఁడు
ప్రాసియుండును; అది మహా ♦ జ్వాలలీల
మండుచున్నది; ఆ వెల్గు ♦ నిండుచున్న
దింక దీనిని జల్లార్ప ♦ నెవరితరము?
ఇంక దీనిని వారింప ♦ నెవరితరము?

ఏది నా పాట

ఈ ప్రణయగీత మెందుండి ♦ యేగుదెంచు
ఈ యమృతకంఠ మే వ్యక్తి ♦ నెనసి వచ్చు
ఆ రసాత్మకాక్షర సమూ ♦ ధ్యాయ మెందు
నణఁగియున్నది యెవరి దా ♦ స్యమునఁ గలదు.
దాస్యశృంఖలాబద్ధ వి ♦ ద్యావధూటి
కేది యీ రీతి స్వాతంత్ర్య ♦ మేది సొగసు
ఏది నా పాట నా గీత ♦ మేది కవిత.
విహ్వల నిషిద్ధ దైన్య జీ ♦ వితమునందు
విషసమారూఢ దగ్ధ ♦ జీవితమునందు
ఏది యీ రీతి స్వాతంత్ర్య ♦ మేది సొగసు;
ఇది యవాఙ్మానసంబు న ♦ తీంద్రియంబు
ఇది మహాశూన్యగళదణు ♦ పదరవంబు
నేను వాకొనుగీతంబు ♦ నేఁ దలంచు
భావ మీ జరదశరీర ♦ వాణి పాడి
పాడి ప్రకటించు ప్రకృతి ని ♦ వాళి యొసఁగ
ఇంక నాకు స్వతంత్ర మిం ♦ తేని కలదె!
ఇంక నాకుఁ గర్తవ్య మే ♦ దేని గలదె!
మెఱుపుతీవలు, రత్నాలు ♦ మేళవించి
మిణుఁగురులు వెన్నెలల వన్నె ♦ లనువుపరచి
ప్రేమరసవాహినులఁ దేలు ♦ వీచికలను
అల ప్రభాత నిశాంత నా ♦ ట్యానుబద్ధ
శర్వరీకాంత మోహన ♦ స్వరవిలాస
మాధురీ మార్గణంబుల ♦ మాటునందు

మనలు జీవిత పాషాణ ♦ మండలంబు
మండి యెగయు బూడ్దిదపయి ♦ నుండి రాలి
వ్రాయుచున్నది యీపాట ♦ పాంథకోటి
చదువుకొనునట్లు, కోవిదుల్ ♦ చదువువట్లు
ఇంక నీ పాట నా దని ♦ పించు పెట్లు?
ఇంక నీగీతి నా దని ♦ బొంకు పెట్లు?
ప్రణయ నిస్వాణ మదె వ్రాయుఁ ♦ బయనమైన
యునక పథికుల వా గమ్మ ♦ తోపవృష్టి
అదే ప్రవాహావిధంబున ♦ నరుగుదెంచి
వీచికలచేత ఈ గీతి ♦ నెల్లివిరియు.
ప్రతిలతాగుల్మములయందు ♦ ప్రతిఫలించి
ప్రతిజలాశయమం దభి ♦ వ్యక్తి నొంది
ప్రతినదీగర్భమందుండి ♦ బయలు దేతి
వ్రాయుచున్నది దిశలు మా ♦ ర్మ్రోయునట్లు,
పాడుచున్నది జగము సొం ♦ పారునట్లు
ఇంక నీ పాట నా దని ♦ పించు పెట్లు?
ఇంక నీ గీతి నాదని ♦ పించు పెట్లు?
ప్రాతపాఠాలు వల్లించి ♦ ప్రాతకథలఁ
జాటి యీ నాటి కవితాన ♦ ధూటి గట్టి
ప్రాత త్రోవలు మున్నాబు ♦ పరిఢవిల్ల
వెదకి పాశ్చాత్య ఫేను బూ ♦ డిదను పూసి
పులిమి తలదువ్వి బిచ్చపు ♦ వెలఁది చేతి
బొమ్మ నొడించి నవ్వించి ♦ బుగ్గిచేసి,
ఏడ్చి కన్నీళ్లు దుడిచి మీ ♦ కింద మనుచు
నేను మీ ముందు పెట్టి మె ♦ ప్పించలేను;

ఏ ది నా పా ట

నేను కవిని నా కల మీఁజ ◆ గాన నొక్క
మాఱు ఖడ్గంబు కైవడి ◆ మాఱుఁగలదు
ఒక్కమాఱు సంస్కర్త గా ◆ నోపఁ గలదు;
గాన కవితను నూత్నమా ◆ ర్గములఁ ద్రిప్పి,
క్రొత్త వన్నెల జగము రే ◆ కెత్తునట్లు
చేసి, చక్కెరతో నింపి ◆ వేసి నా స్వ
శక్తి యీశ్వరశక్తిగాఁ ◆ జాటలేన!
దపసి దివిజుల నేలకు ◆ దింపలేన?

మొగ్గగా లేచి పూచి యే ◆ మో విలాస
పూర పూరిత కాంతులు ◆ పొంగి పొరలు
నట్టి నానా విశీర్ణ పు ◆ ష్పాసవములఁ
ద్రావి మైకొన విరహా సి ◆ ద్రాణమైన
రమణి వద రాగముల నైక్య ◆ రము గడించి
ఆమెపారాణి మైనిండ ◆ నలము కొనఁగ
ఆమె ప్రేమసామ్రాజ్యంబు ◆ నాచికొనఁగ
ఆమె దృక్పథ సర్వస్వ ◆ మందుకొనఁగ
వెడలి గేదంగి పూల పు ◆ ప్పొడుల మ్రగ్గి,
మాసి, రెప్పొత్తిపోయి హా ◆ తాశమైన
భ్రమర మీ గీతి యులుఁగెత్తి ◆ పాడుచుండ
తేటి యీ పాట నా దని ◆ చాటుచుండ
ఇంక నీ కైత నాదని ◆ బొంకు టెటుల!

పంచమస్వరాళికిని వి ◆ పంచికలకు
విరహులకు రాగరస సము ◆ ద్వేలమైన
పాఠ శాలను పెట్టి సోం ◆ పారునట్టి

కోకిలము చంచుపుటమున ♦ లోకమునకు
పాడి, వినిపించు నిది తొలి ♦ పాఠ మనుచు
చదివి వినిపించు నిది తొలి ♦ చదువుగాఁగ
ఇంక నీ పాట నా దని ♦ పించు కెట్లు?
ఇంక నీ గీతి నా దని ♦ బొంకు కెట్లు?

మనసు మనసును గలిపి యే ♦ మాటకైన
మరపు రాకుండుటకుఁ దన ♦ వరుని మనసు
కొంగులోపల ముడి వేసు ♦ కొన్నయట్టి
ప్రేమకాముని హృదయార ♦ విందమందు
రేక రేక నీ పాట చి ♦ త్రించియుండ,
స్వరము స్వరమున నీ పాట ♦ మెఱయుచుండ
పలుకు పలుకున నీ పాట ♦ కులుకుచుండ
ఇంక నీ పాట నా దని ♦ పించు కెట్లు?
ఇంక నీ గీతి నా దని ♦ బొంకు కెట్లు?

కవుల భాండార మిట్లు లో ♦ కము గ్రహింప
కవుల సర్వస్వ మిట్లు వ్ర ♦ క్కలయిపోవ
ఇంక శూన్యభాండముల లె ♦ క్కేమి గలదు?
ఇంక ముక్తకంఠముల జో ♦ లేమి గలదు?
గాన కవి విశ్వరూపంబు ♦ గాంచవలయు
ఇంక కవి విశ్వమై విని ♦ పింపవలయు.

మేలుకొలుపు

మేలుకొనరే - జనులు - మేలుకొనరే॥

మేలుకొనరే నిద్రపోయెడు
వేళ కా దిది తెల్లవాఱెను
కాలవాహిని పొంగి పొరలి వి
శాల విశ్వము ముంచుచున్నది ॥మేలు॥

క్షితిఁ జర స్థిర సంతతులు తమ
బ్రతుకు లను నాటకములోపలి
వెతలు ముగిసెడు నెడుటి తెరగతి
మతులు గప్పె సుషుప్తి యహహా
గతులు మార్చెడు కాలనాథుఁడు
ధృతి ప్రభాత నిశాత సాయక
వితతి యదె వినువీధి పరపఁగ
అతిప్రశాంత నిశా కవాటము
కుతుక మొప్పఁగఁ దెఱచివచ్చెను
అతివపోలిక వేగుజుక్క. ॥మేలు॥

కడలి సిరిఁగోఁబుట్టు కలువల
పడవ లెక్కి నదీనదంబులఁ
బడి వనాళి వసంతుత్రోఁ జత
పడసి మలయ ధరాధరంబుల
వెడలి భిల్ల సరోజనేత్రల
జడల ముడిచెడు మల్లియల పు
ప్పొడుల దాఁగుడుమూఁత లాడుచు
నడచి మలయజశీతజలములు

కడిగి శుచిస్మిత సౌరభంబుల
నొడిని నిడుకొని వచ్చె పవనుఁడు. ॥మేలు॥

కలయుజాండము లదర నల్లని
వలువచే మేల్ముసుఁగు గప్పియు
చెలఁగుచును బర తెంచి చీఁకటి
కలికి కన్నులకాటుకను తన
వెలుఁగుతోఁ గడు దిద్ది కుంకుమ
తిలక ముంచినరీతిఁ దనరుచు
శలభములు ఫలకాంక్ష సేయుట
వలనఁ గలిగెడు మోక్షు త్రోవో.
తెలుపుచును సన్మార్గపోలిక
నిలిచి వెలవెలఁ బోతె దీపము. ॥మేలు॥

విరుచుపరచి వనాంతమును వ
ల్లరములో కప్పురపుహారతి
వరలఁగా వసరము యొనస్సున
కెరఁగి స్వాగతముల నొసంగఁగ
పరభృతాది శుకాంగనలు తమ
స్వరసుధారసధార లొలుకఁగ
గిరులు దరులు ప్రతిధ్వనింపఁగ
తరుల నెక్కి వసంతగీతము
లరసి పాడుచు నందులో నీ
శ్వరుని తేజము గాంచు సమయము. ॥మేలు॥

చెఱకువిల్లును వంచి విరహుల
విరుల శరముల నుంచి రొత్తిన
మరుఁడు క్రూరనిశాచరుఁడు తన

దురితములు కతిలజ్జ జెందుచు
మరలె దిక్కు మొగంబుతో నా
తెఱఁగునన విహారించి వెన్నెల
లుడులలోన వియోగులను కథ
మరలఁజేసి విషాద పెట్టిన
భరమునను సంబరము విడిచియు
చరమగిరి కేతెంచె చంద్రుఁడుం ॥ మేలు॥

తోయజంబులు నిద్ర లేచెను
తోయజాక్షులు లేచి గంగా
తోయములకై పోవుచుండిరి
తోయజుఁడు గేయెల్ల వెన్నెలఁ
గాయుచును చరమాద్రి నిలిచెను
ఆయు వల్పము తెలియ రేమని
తోయదంబులఁ బ్రకృతి గంటలు
వేయుచున్నది కోళ్లు కొక్కో
కో యటంచును దిసలు బీటలు
వాయుగా నదె యలుచుచున్నవి. ॥ మేలు॥

వసనములు కామములు సింద్రియ
వివశమైన మలీమసమతి
దవులకుండఁగ జ్ఞానజాహ్నవి
నెవఁడు హృదయము కడిగివేయునో
అవల వారల బ్రహ్మజిజ్ఞా
సాంతరంబు తమంబు బాసియు

ప్రవిమలంబగు తెలిబిలో నీ
శ్వరుని తేజము నోఁచుకైవడి
దివిని జలధిని నిసిని విడిచియు
రవి యదే యుదయించె సభమున, ॥మేలు॥

పవనములు కామములు నరిష
డ్వర్గముల బిగు వణఁగిపోయిన
నవల గంగాజలము పోలిక
నాత్మ మిగుల పవిత్రమై తోలి
పరిచయంబులు విడిచి విలసిత
బ్రహ్మజిజ్ఞాసాంతరము మతి
దవిలి తమసును బాసి యీశ్వర
తత్త్వమున తేజంబు గాంచెను
ప్రవిమలాత్మ్మని తెలివికైవడి
రవి యదే యుదయించె నభమున, ॥మేలు॥

నిద్రపోయె నదే చతుష్క న
ముద్ర ముద్రిత లోకజాలము
నిద్రపోయెను భూతకోటి యు
పద్రవంబులఁ దగిలి మాయా
నిద్ర తోలఁగిన బ్రహ్మవేత్త ల
నిద్రదీప్తి స్వరాజ్యదుర్గము
భద్రముగ కాపాడి దేశద
రిద్రమును తెగటార్చ్నుఁడో యన

మేలుకొలుపు

నిద్రపోదురె భారతీయులు
నిద్రపోదురె వీరవనితలు. ॥మేలు॥

కాల మనయము లోకమును నీ
లీల కేలఁ బవళ్లె రథములఁ
దోలి తోలి రజంబునై వడిఁ
దూర్చి పూచిన ప్రవ్వులో యన
నేల రాల్చి విషాద మగు నీ
వ్యాళమును తెగటార్చు మంత్రము
లాలకింపఁగ నదిగో శ్రీ యూ
ఖిలలీగురుఁ డిచటనే డుం
రాలిషాకవి కెఱుకఁ బలికెడు
వేళ బ్రహ్మముహూర్త మియ్యది. ॥మేలు॥

జీవిత నాట్యము

గడచిపోయిన జీవిత ♦ కాల నాట్య
రంగమున చేసినట్టి వ ♦ ర్తనము నందు
ప్రతిపదము క్రింద మున్డ్లె గ ♦ న్పడుచు నుండె
ప్రతి నిషిద్ధ మాతావర ♦ ణ తతియందు
చీమలే పట్టుకొనుచుండె ♦ నేమొ గాని
శాంతి మొక్కడీ దింక ది ♦ గంత దృశ్య
మైన సౌందర్యమున లీన ♦ మైన తెరల
చాటుమాటున బ్రతుకను ♦ నాట కాంత
రాగమైత్రి పాడుచు నను ♦ రాగరసవి
శేషవాహిని హృదయ సం ♦ స్పృష్ట భూమి
లందు పారించి ప్రేమ రా ♦ జ్ఞముల నేల
పేది యవధాన మీ దగ్ధ ♦ పాదపముల
మ్రొలా సుడిగాలి ముంగల ♦ బోర్లవడ్డ
గోవృష్టమును దీనిని నేరు ♦ చూడఁ గలరు!
నెచ్చెలులపొంత ప్రాంత వ ♦ నీ విలాస
లాలస పథాల వెన్నాడి ♦ లాస్యహాస
భాసిత శ్రీల ప్రొద్దులు ♦ మోసులెత్తఁ
బుచ్చుటకు నీ ప్రకృతి తోడు ♦ వచ్చుమాట
లేక పోయెను; రంగ వ ♦ ల్లికలయందు
మురుపుసూపు సింగారంపు ♦ ముత్తెసరుల
క్రేవలందు పూఁదీవ వా ♦ కిళ్ళయందు

జీవితనాట్యము

పచ్చతోరణములఁ గట్టి ♦ పళ్ళెరములఁ
హారతి యుషస్సునకు నిచ్చి ♦ అంజలిని ఘ
టించి స్వాగతమిచ్చి య ♦ ర్థించి కురుల
యిసుకులను గ్రాలు తలఁబ్రాలు ♦ విరులు గురియ
వాసనలఁ దోఁగి, వలపుల ♦ వాలు విరియ
నవ్వులను దేలి జీవిత ♦ నాటకాంక
మును చతుర్థాంకముగఁ జేయు ♦ టనునది గన
లేదు; ముంగిళ్లు ముసుగులు ♦ లేవనెత్తి,
యిరుల కాటుకపట్టి క ♦ ద్దారల నిరికి,
పరువ్రలెత్తి రసస్వరూ ♦ పముల డాసి,
వాసిమెయి పొలయల్కలం ♦ దోసిళ్ళులను
బోసి, బటిమాలి, మోముఁ మో ♦ ములను జేర్చి,
ఏడ్చి, కన్నీళ్లు దుడిచి, యే ♦ మేమొ బాస
లాడి, వగలాడి వేడుక ♦ యీగడములు
కోసి కన్నెత్తి చూడలే ♦ దానమాత్ర
ముండిపోయెను పగిలిన ♦ గుండెలందు.

చాతకము

ఉ. చాతకపక్షి ! నీ విల నీ ♦ జంబుగ సద్గుణ రాశిపంచు నీ
నీతికి నీ మనోహర పు ♦ నిర్మల బుద్ధికి సంతసించి వి
ఖ్యాతిగఁ జెప్పుకొందురు గ ♦ దా నినునీ దగు భాగ్యమేమి నీ
జాతి ఖగంబు నింక పనఁ ♦ జాలము చూడము ముజ్జగంబులన్.

చ. పరభృత మున్నదన్న నది ♦ పక్షులలోఁ గడు ప్రౌఢయైనఁ దా
పిరవాయిలపాలి శత్రువు స ♦ వీన నుపాస్తుని పెద్దబంటు సుం
దర శుకచక్ర శారికలు ♦ దర్పకు సైన్యము రాజహంస మో
సరసిజనాళ భక్షకము ♦ చాతక మీ యివి నిన్నఁ బోలునే.

శా. గూడా లేదు; లతావనీరుహములన్ ♦ గూర్చుండ ; వీ కుక్షికిన్
గూడా యొల్లవు; నీరుద్రావవు బలే! ♦ గ్రుడ్డెట్లుగాఁ బెట్టెదో
జోడేరీతిని గట్టెదో నిదుర యె ♦ చ్చోఁ బొందువో నింగిపై
నాడన్ రెక్కలు నొవ్వవో శ్రమముగా ♦ దా పేద సారంగమా

ఉ. చంచుస గింజ లేరికొనఁ ♦ జాలవొ ? కూపనదీజలంబు భ
ర్జించుటలేదొ ? యాకలి న ♦ శించెడి మంచులు త్రాగినావొ ? వ
ర్జించితొ కూడు యోగివయి ? ♦ జీవము లేగతి నిల్చె ? నెట్లు నీ
ద్ధించెను నీకు నిర్మలిన ♦ దివ్యశరీరము వానకోయిలా ?

ఉ. సొంపగు నీచరిత్ర మతి ♦ చోద్యము వర్షజలంబు త్రాపవా
ఛింపుము వంట నిత్యమది ♦ చేకురునే ? యిటు లెన్నినాళ్లు జీ
వింపుచు నింగినాడెదవు ♦ విప్పిన రెక్కలు మూయకుండ ? నూ
హింపగరాదు నీకుఁ బర ♦ మేశ్వరుఁ డేమి యనుగ్రహించెనో.

ఉ. పక్షులలోన నీవు కడు ♦ పండితురాలవు గాగ నేదియున్
భక్షణసేయకుండె దన ♦ వానపు దీక్ష వహించితంచు నా
రక్షకుఁ డిందరన్ మనుచు ♦ రాజగుటన్ నినుఁగూడఁ బెంపగా
వీక్షణజేసి వాన గురి ♦ పించునొ యేమొ యెఱుంగ శక్యమే.

ఉ. ఆకలిలేనివా రవని ♦ యందు గనంబడ రేదొ వేళ కే
యాకులొ నీరక్షీరములొ ♦ యానఁగఁ బోయెదువారె గా, యిసీ
నీకరణిం గనంబడరు ♦ నిర్జరు లొక్కరె తప్ప మానుగా.
నాకనివాస మిర్వురకు ♦ నైజము వేఱుగఁ జెప్ప నేటికిన్.

ఉ. భూమి వసించువారు పర ♦ పొచ్చెములం బడి యాలుబిడ్డలం
దే మమకార ముంచి పర ♦ మేశ్వరుఁ గొల్వరటన్న బుద్ధిచే
నేమివ్రతంబు నిల్పినను ♦ నిచ్చటి కేగిన వానకారునం
దేమర కోర్కెమాట స్మరి ♦ యింపుము సత్కవి నీవు గావునన్.

చ. నెల లిరునాల్గు నింగిపయి ♦ నిల్వన నీరయి నిల్చియుంటి నా
కలరగ నూరె నేటి దిన ♦ గండము దాటె నటంచు దోయ్యదిశన్
జలదము దోప వేచుకను ♦ నాగక నీటికొరంబా లేక లో
పల వడగల్లొ చూచి మరి ♦ భక్షణసేయుము వానకోయిలా.

పేదరికములోని రహస్యము

ఉ. పేదఱికంబుచేత కడు ♦ బేలగ పైకి నటించు మర్త్యుఁడా
పేదఱికంబు లేనియెడ ♦ పీరునిపై వడి కన్నుగానకే
సాదుల బాధపెట్టుదు ని ♦ జంబిది దైవ మెఱింగి శిక్షగా
పేదను జేయుఁగాని పర ♦ పీడనమున్ బొనరింపఁ డెన్నఁడున్.

ఆ. పైకి చూడ సాధు ♦ భంగియౌ పిల్లికి
రెండురెక్క లీశ్వ ♦ రుండె యిడిన
జగతిపైని నింక ♦ ఖగుల ముంచునే
వెదకి వెదకియు తిని ♦ వేయుఁ గాని

ఆ. ఆవులకును గల్గు ♦ లావు శృంగంబులు
గాడిదలకు తలను ♦ గలిగెనేని
తిరిగి తిరిగి ప్రజల ♦ నురుమూడ కుండునే
సృష్టిలో రహస్య ♦ మెవఁ డెఱుంగు ?

తే. సహజముగ నెవ్వఁ డాత్మచే ♦ సజ్జనుండో
యతఁడె భాగ్యంబు పొందుట ♦ కర్హుఁ డగును
ఈశ్వరుఁడు భాగ్య మిచ్చిన ♦ హీనుఁ డెపుడు
గర్వియై బాధలిడు జగ ♦ త్సర్వమునకు.

తే. ఖలున కిల భాగ్యమబ్బినఁ ♦ గాని యది య
నర్థ మగును చీమకు ఱెక్క ♦ లబ్బినట్లు
కాక యది నడుమంత్రపు ♦ కలిమి యైన
మంచివారికి హాని గా ♦ వించు నిజము.

తే. ఈశ్వరునిమాయ నెప్పు డా ♦ యీశ్వరుండె
యెఱుఁగుఁ గాని మనుష్యు లే ♦ పెఱుఁగఁ గలరు ?
కలిమిలేముల నిఁడ వాఁడె ♦ తెలియుఁ గలఁడు
ప్రజలసంగతి మనకంటె ♦ బాగుగానుఁ.

ధనమా! అన్నమా!

తే. ఆణిముత్యాలు గడియించు ♦ నవసరమున
కూటికైనె బెంగ రాదను ♦ కొంటి నిప్పు
డొద్ద ధనమున్న కూడురా ♦ పద్దె పృథివి
విధివిధాన మలంఘ్యా మే ♦ విధునకైన.

తే. ఎవరికైనను మే మేళ ♦ నే యవస్థి
వలన నా గంతుకంబుగా ♦ పచ్చినట్టి
కష్టశతములు దేవుండె ♦ గడపవలయు
గాని ముత్యాలు ధనములు ♦ గడపగలవె.

చ. ధన మొకజాతిలోహము గ ♦ దా యది మారిన సస్యమెంతో వ
చ్చును; నొకమేళ రాబ్జములు ♦ చొప్పు నశించిన మారఁబోదు; దం
ధనధన మన్నమాటలు క ♦ థల్ వలెఁ దోఁచును; నెన్నఁడైన నీ
జనులకు నన్నమే బ్రతుకు ♦ సాధన మీ ధనమానె యారయన్.

ఆ. ధనముకన్న నన్న ♦ దాతయే. సంతృప్తి
సేయఁగలఁడు చేసి ♦ చెప్పఁగలఁడు
ధన మొసంగి చాలు ♦ ననిపింపఁ జాలఁడు
అన్న మొసఁగఁ జాలు ♦ ననును నతిథి.

తే. ధనము దినలేరు; అన్నమే ♦ మనుజులకును
జీవనాధార మగుట నా ♦ శివుని భార్య
"అన్నపూర్ణ" యే గాని యే ♦ మన్నగాని,
యధమ ధనపూర్ణ గాదు ల ♦ చ్చమ్మవలెను.

చ. దగఁ గొని యాకటల్ దడసి, ♦ దహ్యత నొండెడువేళ నోటిలో
దిగుటకు నీళ్ళొ ల్కిషాలా మఱి ♦ తియ్యని పండులో లభ్యమైనచోఁ
దగు ; నది ప్రాణములన్ నిలుపుఁ ♦ దద్దయు స్వర్ణము నాణెము త్తెవుఁ
నగలు లభించినన్ వృథ ధ ♦ నంబునకున్ విలువన్న దున్న దే.

ఆ. ఇట్టి ఘోరమైన ♦ యీ కాననలోన దా
హాగ్ని కింధనంబు ♦ నైనవేళ
నోట ముత్య ముున్న ♦ పాటి మన్నుండిన
ఫలము లేదు స్వాదు ♦ జలము వలయు.

ఉ. ఆకటిచేత నేలఁబడి ♦ యాశలు రాలఁగ నంగలార్చు నీ
వ్యాకుల శోకతప్తనకు ♦ స్వర్ణ కిరీటను నెత్తి నుంచినన్
లేకొక తట్ట పెట్టినను ♦ లేదు సుఖంబును సేగి త్యాగ భో
గాకరమైన యీ తనువు ♦ నన్నమయం బని యెంచఁగాఁ దగున్.

ఆ. కాన దీని నెల్ల ♦ గను గొని విబుధుండు
ఉన్నమట్టుకు దిని ♦ యుండు నింట
గాని యర్థవాంఛ ♦ కడగండ్లపాలయి
చావఁబోడు లోభి ♦ చచ్చినటులు.

అహింసా గీతము

జగము సృజియించినట్టి యీ ♦ శ్వరునిఁ జూడు
పంచభూతాలు వాని యే ♦ ర్పాటుఁ జూడు
సూర్యచంద్రుల చక్కని ♦ శోభఁ జూడు
కాల పరిణామ వైచిత్ర్య ♦ గతిని జూడు
ఎంత వింతఁగఁ దోఁచు నీ ♦ యంతరాత్మ
నిన్న పూయని లతలు నేఁ ♦ డెన్నో పూలు
పూయుచున్నవి సొగసు పు ♦ ప్పొడుల జల్లి ;
నిన్న పారని యేళ్లు నేఁ ♦ డెన్నో నీళ్లు
నొసఁగుచున్నవి తల్లి పా ♦ లో యనంగ ;
ఫలరసాదులు వృక్షముల్ ♦ పగలు రేలు
గురియుచున్నవి జీవముల్ ♦ గురియునట్లు ;
గడ్డిగసరుల మేయు గో ♦ గణము పాల
నిచ్చుచున్నది కరుణ రే ♦ కెత్తుకట్లు ;
వానికై మనఃపూర్వక ♦ స్వాగతంబు
పంపి మనయాత్మ వాని క ♦ ర్పింపవలయు
అదియె పుణ్యంబు మోక్షాన ♦ కదియె దారి
అదియె యోగంబు భాగ్యాన ♦ కదియె తెఱవు
దీని కన్యంబు వృథ యని ♦ తెలియవలయు
గోవులను బఱ్ఱెలను పాలు ♦ గ్రోలి వాని
గోయువాఁ డెంత క్రూరుఁడో ♦ వ్రాయఁ దరమె?
రాతికంటెను కఠినుఁ డా ♦ రాక్షసుండు
రాక్షసునికంటె ద్రోహి యా ♦ రాజసుండు
నోరెఱుంగవు, కొట్టిన ♦ మారకుండు

అరచి తమ ముట్టి నెప్పు డీ ♦ శ్వరునితోడ
చెప్పుకొను గాని మనతోడ ♦ చెప్పుకొనవు
మనబరువు మోచి యెంతో బా ♦ ధను సహించు
మనకొఅకు పాల నిచ్చి వే ♦ దన సహించు
వాని గోయుటకంటె పా ♦ పంబు గలదె
వాని దినుగంటె వేఱు పా ♦ పంబు గలదె
పాలు త్రాపి రొమ్మునను గుద్దు ♦ వారికంటె
యేరు దాటి తెప్పను గాల్చు ♦ వారికంటె
కఠినపాషాణ మని వాని ♦ గాంచవలయు
పిట్టపిడుగని వాని భా ♦ వింపవలయు
జీవహింస మాన్పిన బుద్ధ ♦ దేవుఁ డటంచి
యజ్ఞధేనుల కాపాడి ♦ నట్టి ద్వైత
మతగురుండు మధ్వాచారి ♦ మార్గ మెంచి
వేదమున యజ్ఞమున బలి ♦ లేదటంచు
దెల్పు నలదమూనందు నం ♦ దేశ మరసి
లేడిపిల్లను వదలి పా ♦ లిచ్చు తల్లి
నూఅడించు సిబక్తజన ♦ తీరు గాంచి
పరమదయ కాకరంబైన ♦ వారి మన క
బీరు నలగాంధి మున్నగు ♦ ధీరమతుల
నెంచి జీవహింసను విస ♦ ర్జింపవలయు
పుణ్యాధనులార! భారత ♦ పుత్రులార!

విద్య

ఉ. విద్య మహాపదార్థము వి ♦ వేక కళాలసితంబు నైన దీ
విద్య చరాచరంబయిన ♦ విశ్వ మెఱింగెడు చూడ్కివంటి దీ
విద్య బలంబు, తేజము, ప్ర ♦ వీణత నిచ్చును సర్వభర్మసం
వేద్యమునైన నీపరమ ♦ విద్యకు మించిన భాగ్య మున్నదే.

చ. యవను లరబ్బు లార్యులు ని ♦ హా విభునంబున శౌర్యధుర్యులై
యవని జయధ్వజంబులు ది ♦ శాంతములన్ నెలకొల్పిరంచుఁ ద
త్పూర్వి ళల కీర్తిగీతములు ♦ పాడెద రా విభవంబు విద్యచే
గవిసెనుగాని కోర్బలత ♦ ఖడ్గబలంబుచఁ గా దొకప్పు ఁ.

సీ. మధుమాసములు ♦ మేయు పూవిచిగుళ్లకై
పంచమస్వర మభ్య ♦ సించుఁ బికము
కుసుమాసవము ప్రేమ ♦ మెసవి వినోదింప
పనచరత్వము నేర్చు ♦ కొనును తేటి
మేఘమాలికతోడ ♦ మిత్రానురాగంబు
ప్రకటింపఁ గలచు న ♦ ర్తనము నెమిలి
పూఁదీవ తీవకుఁ ♦ బోయి తేనె గడించు
పాండితి నలవాటు ♦ పడుచు సరళ

తే. ఇట్లె జడములు సహజ సా ♦ హిత్యగరిమ
ప్రకృతిని నలంకరింపుచుఁ ♦ బరఁగుచుండ
మనుజుఁడై పుట్టి విద్య నా ♦ ర్జనవిధంబు
వదలినాఁ డన్న జీపచ్చ ♦ వం బతండు.

సీ. కాటుకకల్లు చీఁ ♦ కటు లజాండము, నిండఁ
దూర్చించి మెఱయు ఖ ♦ ద్యోతమందు
రోదసీకుహరంబు ♦ మ్రోయు నుషస్సుల
నెలుఁగెత్తి పాడు ♦ కోకిలమునందు
కంటకంబులు చుట్టు ♦ కలికాకు లుండిన
గవ్వచుండు గులాబి ♦ ప్రువ్వునందు
మాంసమిశ్రిత మలీ ♦ మసమైన శుక్తిని
దీపించు నాణెము ♦ త్తెమ్ముగందు

తే. ప్రణయవతి సాధ్వి ప్రేమ హృ ♦ ద్వ్యానజమందు
కట్టియును లోహ మగు కపి ♦ కలముఁదందు
గోపబాలుని పిల్లన ♦ గ్రోవియందు
విద్య రసముతో నైక్యమై ♦ వెలయుచుండు.

తే. విద్య చదువుటచేతనే ♦ వెలయఁబోదు
విద్య యాచరణంబున ♦ వెలయఁగలదు
విద్య లోకార్థమేగాక ♦ విద్య తనను
తా నెఱుంగుటకై యుండు ♦ తథ్యముగను.

తే. విద్య కుక్షికిఁ గై వెచ్చ ♦ పెట్టరాదు
కోటివిద్యలు కూటికై ♦ కూర్చువారు
రేగుపళ్లకు మణుల న ♦ ర్పించువారి
వంటివారని తెలియఁగా ♦ వలయు నెవ్వఁడుం.

తే. విద్య పొట్టకూటికి లేక ♦ విక్రయించు
వాఁడు పండ్లఁ చెట్టును గొట్టి ♦ వంటకట్టుఁ
జేసినట్టుల యగును; న ♦ న్యాసికైన
విద్య భాగ్యంబు గూర్చు నే ♦ వేళకైన.

తే. రాజు నాశ్రయించెడువాఁడు ♦ భోజనమున
కిన్ని యటుకులు దొరకక ♦ ఖిన్నుఁడగుట
సంభవించును; మూ సర ♦ స్వతిని నాశ్ర
యించువాని కాబాధ రా ♦ దించుకైన.

తే. ఎందఱో విద్య నేర్చి యుం ♦ దందు భైక్ష్య
పాత్రహస్తులై యాచించి ♦ బాధపడుట
నరయుచుంటిమి, నిజ మట్టి ♦ పురుషులందు
గల దురభ్యాసములె దాని ♦ కారణంబు.

ఉ. అంచితవిద్య నేర్చి యది ♦ యాచరణంబునఁ బెట్టి దాని జూ
పించనివాఁడు వ్యర్థుఁడవి ♦ వేకి నిజంబుగ గ్రుడ్డివాని చే
నుంచిన దీపమట్టు లతఁ ♦ డుర్వీజనావళికెల్ల మేలు గా
వించును గాని వాని కొక ♦ వీసము లాభములేదు జూడఁగన్.

ఆ. అట్టివాని వయసు ♦ వ్యర్థంబు నర్థంబు
బెట్టినాఁడు గాని ♦ యెట్టి వస్తు
వైన కొననివాని ♦ యటు పోవు ననుజ్ఞ
మెఱిఁగి పండితుఁడు చ ♦ రింపవలయు.

నవ్వు

రూఢమై శాంత తేజస్క ♦ రూప మగుచు
సదయమై ప్రపుణ్యమయి ని ♦ ష్కపట మైన
నవ్వు మోమును మేము నా ♦ నంద దేవ
తగ నుపాసింతు మరసి నం ♦ తతము దెలిసి.

ద్యోదిశను మేఘమాలలో ♦ దోచునట్టి
మెఱుపు కైవడి రత్నాల ♦ సరము లందు
తళుకువలె చంద్రచంద్రికా ♦ ధవళపరిమ
ళంబులై యొప్పు పుష్ప చ ♦ యంబుపగిది
నవ్వు మోమును మేము నా ♦ నంద దేవ
తగ నుపాసింతు మరసి నం ♦ తతము దెలిసి.

ఇద్ధ జీవితవార్ధి దా ♦ టించు నావ
అయు వను గాలిపడగను ♦ నాపు త్రాడు
కాలకన్యాలలామ ర ♦ త్నాలమూల
నతి ప్రణయకోప మేఘజం ♦ ఝానిలంబు
నైరి వీరవచస్సర్ప ♦ గారుడంబు
విమల శాంతరసంబుపై ♦ వీచుగాలి
ప్రేమలత మనోవని పెట్టి ♦ పెంచుమూలి
వాంఛ యను చారుశుక్తికి ♦ స్వాతివాన
రాగ రోగాగ్ని నార్చు వ ♦ ర్షాగమంబు
సకల విభవార్థ కుసుమ వ ♦ సంత ఋతువు
మోక్షలక్ష్మీకి పరునకు ♦ మోహలేఖ
ఉదిత విజ్ఞానశరధి కిం ♦ దూదయంబు

ప్రేమ నిండార నవ్వి న ♦ వ్వించు నవ్వు
నవ్వు మోమును మేము నా ♦ నంద దేవ
తగ నుపాసింతు మరసి నం ♦ తతము దెలిసి.

నవ్వులేని మొగంబున, ♦ వువ్వులేని
వనము, నివయోవనంబున ♦ వలపులేని
తరుణి, జ్ఞానంబులేని వి ♦ద్యా విధాన
మట్లు శోభావిహీనమై ♦ యడఁగుచుండు
పాచి తీయనియిల్లునా ♦ తోఁచుచుండు
నవ్వు మోమును మేము నా ♦ నంద దేవ
తగ నుపాసింతు మరసి నం ♦ తతము దెలిసి.

నవ్వు నాల్గువిధంబుల ♦ నట్ట మనుచు
నవ్వు మాంయాప్రధాన ♦ మను ♦ న్మాద మనుచు
నవ్వు నీచసూచక జనా ♦ నంద మనుచు
నుడివినను మాకు వానితో ♦ నబును లేదు
తెగడినను మాకు వానితో ♦ తగవు లేదు
మాకు నిర్మల మగు నవ్వు ♦ మహితమైన
ప్రేమ మానందజనక జీ ♦ వితము వలయు
విషపునవ్వును కొందలంట ♦ పీడవలయు.

మనుజుఁ డేగిన, వాని న ♦ వ్వును విలాస
భాసురంబగు ప్రేమ మీ ♦ ప్రకృతియందు
మలసి చిత్రింపఁబడు; వాని ♦ దలఁచువారి
కతని నవ్వుమొగంబు ప్ర ♦ త్యక్ష మగును
నతని నిష్కపటాకృతి ♦ యర్థ మగును.

నవ్వుమోమున ప్రేమను ♦ నివ్వటిల్లు
జివ్వని మనోహారాంగి నీ ♦ చాన నెపుడు
మఱువఁగాఁ గలవొక్కొ? యే ♦ హాయమూరి
మందు దిన్న విధౌగార్తిఁ ♦ గుందుచున్న
సతులతో వేడ్క నుదయించి ♦ శాంతశీత
కాంతి నల్దెస లలమ ని ♦ శ్చింతలీల
నవ్వువెన్నెల లలర శూ ♦ న్యమునఁ దోఁచు
చంద్రు నెన్నఁడు మఱువఁగా ♦ సాధ్య మగునె
తామరస మిత్రనేత్ర సం ♦ దర్శనాప్తి
నిండి నిండారు మోదంబు ♦ నెగడుచుండి
నవ్వునట్టుల వికసించి ♦ నైజకాంతి
వెలసినప్పుడు వీక్షించి ♦ కలలనైన
మఱువనేర్తువె నీవు నీ ♦ సరసిజమును?
ఇట్టులే నవ్వుగూర్చి యూ ♦ హించుకొనుము
ఇట్టులే నవ్వునై యుపా ♦ సించుకొనుము
నవ్వుమోమును మేము నా ♦ నంద దేవ
తగ నుపాసింతు మురసి సం ♦ తతము దెలిసి.

భారతీసమితి

తే. ప్రకృతి తెరలోన దాగి తా ♦ బాటపాడి
రంగమున వచ్చి తానె పా ♦ త్రగ నటించి
ప్రేక్షకుండయి చూచు తా ♦ విశ్వమూర్తి
భారతీసమితికి నాట ♦ పట్టు సగుత.

ఉ. భారతికిన్ నిరంతర ము ♦ పాస్యము నైన తెలుంగుబాస లో
భారతి తేనెతేట లగు ♦ పల్కుల నామె నుతించుచో నలం
కారమునై యెసంగు రస ♦ గౌరవఫక్కి సువర్ణదీప్తి నా
నారవణాలమాలగ త ♦ నర్చు నిజి బిటి జెప్పవచ్చినన్.

ఉ. ఏ వసుధన్ జనించితివో ♦ ఎవ్వరికోడలవో గదమ్మ వి
ద్యావతి! యాంధ్రభారతి! యు ♦ ర్థార్థముగా మొనమొన్న నీవు గో
దావరి తీరమందున గ ♦ దా లభియించితి వాంధ్రజాతి గీ
తావళి పాడుచున్ లయకు ♦ నందెలు మ్రోయంగ నాట్యమాడుచున్.

ఉ. ప్రాక్తను వెట్టిదో తెలియ ♦ రాదు భవత్సహజస్వరూప సం
సక్తినిబట్టు కాంచినను ♦ సంస్కరణంబులఁ బొందియున్న నో
వ్యక్తిగఁ దోఁచు భారత మ ♦ హా మహితంబగు సత్ప్రబంధ మాం
ధ్రోక్తినిఁ బాడుచుండ విను ♦ చున్నది లోకము నేఁడు భారతీ.

మ. సహజంబైనది కొంత కృత్రిమమునై ♦ సంస్కారలభ్యంబునై
మహితంబైనది కొంత తెల్గుకవితా ♦ పూర్ణంబుఁ జర్చించి త
న్మహనీయస్థితి భారతీసమితి సం ♦ భావించి భాషించు లో
క హితార్థంబుగ దీని నీశ్వరుఁడు ని ♦ ష్కం బర్థి కాపాడుతన్.

అక్షరము

1. ఎంతకాలంబు కన్నీళ్ళ ♦ నీ విధాన
కార్చి యెలుఁగెత్తి యేడ్చి నిన్ ♦ గాంచలేక
జీవములుపుత్తు నోస్వామి ♦ చెప్పవేమి ?
ప్రాణములు నిల్పుకునో స్వామి ♦ చలుకవేమి ? ॥ఎం॥

2. అహములు ప్రభాతములు సంధ్య ♦ లదుగుచుండె
యుగములు యుగాంతరము లిట్లు ♦ లెగిరిపోయె
కరకురాతిని బోలు నా ♦ గఠినమనసు
కరగకున్నది నీప్రేమ ♦ శరధిలోన
సమయకున్నది నీ కళా ♦ బ్నాలలకు
యేవిధంబున నినుఁ జూతు ♦ చేవిధాన
నిన్నుఁ జేరుదు ? నాకింక ♦ తెన్నుగలదె ? ॥ఎం॥

3. విశ్వమానవలోకంబు ♦ వెదకినాఁడ
వెడలి రోదసీకుహరాలు ♦ వెదకినాఁడ
గగనవీధులు, చొరరాని ♦ కాననములు
గిరిదరీద్వార ఘోర దు ♦ ర్భరవిపణ
నిమ్న సోపానములఁ బడి ♦ నేలరాలి
లేచి యెగఁబ్రాకి ప్రాకి నిన్ ♦ జూచుకొలఁదికి
జతన మొనరించినాఁడ నా ♦ శక్తికొలఁది
గాని నీజాడ సుంతయుఁ ♦ గానఁబడదు
నీస్వరూపం బొకింతయు ♦ నెఱుకఁ బడదు
పలుక రెవ్వరు తెలిసిన ♦ వారు లేరు ! ॥ఎం॥

4. స్నిగ్ధ ధూళిధూసరతమో ♦ చ్ఛిన్నతప్త
పులినసీమలో సెలయేటి ♦ పొంతలందు

విరులు గురిసెదచోట్లా ? సుం ♦ దర శకుంత
ములరుతంబులు మిన్నులు ♦ ముట్టుచోట్లా ?
యెంసు నున్నావో నీనెల ♦ వెందుగలదో ?
పలుక రెవ్వారు తెలిసిన ♦ వారు లేరు ! ॥ఎం॥

5. తుద మొదలు లేని నీయూపు ♦ దోచ కెన్నో
పాట్లు పడి గొంతుకెత్తి నిన్ ♦ బాడి, పాడి
యలసినాఁడను కంఠంబు ♦ చిరిగిపోయె
వెన్నపూసలు సడలె ని ♦ ర్వ్రణమైన
వీణతంత్రులు తెగిపోయె ♦ వ్రేళ్లనుండి
కటికిరక్తంబు బొటబొటఁ ♦ గారఁజొచ్చె
ప్రాణములు సొమ్మసిల్లె నో ♦ స్వామి నీవు
గానగారావు నేను నిన్ ♦ గాంచకుండ
బ్రతుకఁజాలను నీప్రేమ ♦ పట్టలేను. ॥ఎం॥

6. ఏమిసేయుదు నసురైన ♦ నెగిరిపోదు
అకట అపుడైన నాకష్టి ♦ నరయుకొఱకు
వత్తువో లేదో పచ్చిన ♦ నత్తు వేమొ
నీ పదరజంబు సోకి నే ♦ నెప్పటివలె
లేచివచ్చెద సుమ్ము నిన్ ♦ జూచుకొఱకు. ॥ఎం॥

7. ఒక్క కన్నిటిచుక్క కో ♦ కొక్కచుక్కకు
వ్రాసినాఁడను నీప్రేమ ♦ పట్టలేక
హృదయకుహరంబు చింపి వీ ♦ క్షించినాఁడ
నీవు నవ్వుచు కన్పించి ♦ నాపు దేవ
ఇట్టు లుంరాలిపాకవి ♦ యెఱుక చెప్పె.

సందె

ని

తీగ తెగిపోయింది

అయ్యయ్యో

తీగ తెగిపోయింది

తంబురా

తీగ తెగిపోయింది

అలాగె

రాగ మూగిపోయి

జోగిపోతుంది

రసములో

సాగిపోతుంది.

ని

సందె పడిపోయింది

అంతట

అంద మేదో వచ్చింది

ఇందులో

చందమా మున్నాడ

ఈ రేయి

చందురుని తెగనాడు

పువ్వొక్క టుంది

ఆ నవ్వె

అంద మిస్తుంది.

3

పడవ పోతూ ఉంది
ఆ యొడ్డు
గడచి పోతూ ఉంది
ఆ యేరు
పొడిచి వడి యెక్కింది
అందులో
నదుపువా రెవ్వారో
పాడుచున్నారు.
పాటలో
ఒడలు మరచారు.

4

ఆ మధువు గొని వచ్చి
ఆ లేమ
సామగానము చేసి
నవ్వుచు
ప్రేమపాఠము చెప్పి
పోవుచు
తిరిగి చూచింది
గుండెల్లో
రాయి విసిరింది.

శ్రీ ఉమర్ అలీషాకవి ఖండకావ్యములు

౫

ఆ ప్రొద్దు వ్రాలింది
ఇంతలో
ఈ ప్రొద్దు పొడిచింది
మాటలో
ఆ ప్రభాతపధూటి
ఎలు గెత్త
ఆ పొలతి పాడిన
ప్రేమ ప్రళయంబు
రుధిరంబు
కురిసె హృదయంబు.

౬

మచ్చ పడిపోయింది
నా గుండె
ఉత్సవము పోయింది
ఈ జన్మ
వచ్చి పోయిం దిట్లు
వలపులో
చచ్చిపోయెనా
అపుడైన
స్వేచ్ఛ కలిగెనా !

నా కింక మరణ మేది?

నా విషాద కథావిధా ♦ నంబుఁ జెప్ప
లేను, వ్రాయగా లేను, నా ♦ తోనె యీ వ
హ్నిని చల్లారవలయు; కా ♦ ష్ఠానుషంగ
మైన ధూమంబు శిఖి లీన ♦ మైన పగిది
మెఱసి మేఘాలతోఁ బోవు ♦ మెఱపులాగు నా॥

మరణవేదనా దోదూయ ♦ మాన మాని
తంబు నగు దీని నెవ్వారు ♦ తలఁపఁగలరు
ఘోరమగు దీని నెవ్వారు ♦ కోరఁగలరు నా॥

కాదు తెలిసికొనెడు కోర్కె ♦ గలదయేని
నా విషాద కథావిధానంబు ♦ నా కవోష్ణ
బాష్పావృతాక్షు లీ ♦ యుర్వి రాలి
వ్రాయుచున్నవి నా రుధి ♦ రంబుచేత
అరయుచున్నవి నా హృద♦యంబుచేత
చెప్పుచున్నవి వినుఁడు నా ♦ జిహ్వాచేత
సాంధ్యరాగాలవలె మీరు ♦ చదువుకొనుఁడు
ఆ ప్రభాతాలవలె మీర ♦ లాచికొనుఁడు
ఎఱ్ఱికలువలవలె నెత్తి ♦ నెత్తుకొనుఁడు
దీపకళికలవలె నెదఁ ♦ దీసికొనుఁడు నా॥

ఏడ్పుచే బ్రద్దలైన నా ♦ హృదయసీమ
క్రక్కుచున్నది నెత్తు రా ♦ కంతలుంత
నోగ్రయగు యజ్ఞపశువన ♦ నొప్పి యహహా
ప్రేతభూతంబు లవి ద్రావి ♦ భీతిరహిత
ప్రేమగీతాలు స్వేచ్ఛగా ♦ పేరుఁబెట్టి
పాడుచున్నవి యీరతా ♦ భ్రమలు సుధను
గురియుచున్నవి నాకిఁక ♦ మరణ మేది—

అల్లాప్రభు

శా. శ్రీలీలాలిన మేటి వంచెత్రిగి నే ♦ సేవింపగాబోను. నా
శ్రీలన్ గైకొనకెంచి కుంటివయి న ♦ ర్థింపంగ రాలేను నీ
శ్రీలావణ్య ప్రభుణ్యా మార్గణ న నా ♦ చిత్తంబు సంధిల్ల నే
వేళన్ గొల్చెద భక్తి పూర్ణ మనిసై ♦ విజ్ఞప్తి అల్లాప్రభూ! 1

మ. నిను జింతించి భజించి మొక్కి మదిలో ♦ నిశ్చింబు సేవించి నీ
వినుతిం జేసియు దానికిన్ ఫలముగా ♦ విజ్ఞప్తి మోక్షంబు దే
మ్మని నే బేరము పెట్టబోను భవ ♦ దీయంబైన ధాన్యంబు నా
పనిగా జేసెద నూపిరింబరె స్వభా ♦ వం బొప్ప నల్లాప్రభూ! 2

మ. జలరాశిన్ విలసిల్లు వీచికలతో ♦ సఖ్యంబు గావించి పు
వ్వులతో నెయ్యము సల్పి తమ్మునలతో ♦ బొత్తై నభోవీథి జ
క్కులతో వియ్యమలంది నీ ఘనఘనా ♦ కారంబు జింతింతు ని
ర్మల సౌభాగ్యసుధా ప్రవృష్టి గురియున్ ♦ రావయ్య అల్లాప్రభూ! 3

మ. జల మధ్యంబున లేచు బుస్బుదము లో ♦ జన్ బెద్దలై కొన్ని కొ
న్నిలవాకారములై తనర్చు పగిదిన్ ♦ నీ యందు రూపించు మ
ర్త్యులు నీచాధిక తాగతమ్మ భవసం ♦ దోహంబులన్ భ్రాంతులై
కలహింపన్ జనుచుందు రీ పని యెఱుం ♦ గన్ లేక అల్లాప్రభూ! 4

మ. కలుముల్ లేములు నచ్చు బోవునని మే ♦ ఘుప్రాతముల్ మింటిపై
కలయం బ్రాకుచు నేగునట్లు సుఖదుఃఖ ♦ ప్రాప్త మప్రాప్తముల్
కలలంబోలెఁ దనర్చు గోరికలు వృ ♦ థాచ్ఛాయలన్ బోలె మ
ర్త్యుల వెన్నాడు మహేంద్రజాలము జగం ♦ బూహింప నల్లాప్రభూ! 5

మ. కలడో లేడో పరాత్పరుం డనెడు శం ♦ కన్ గొంద రధ్యాత్మవా
దులు తామే పరిభ్రమాత్ముడందురు సదు ♦ ద్యోగంబునన్ గొంద రా
శల తేయుంబగ లోకరీతి మతి ని ♦ ష్ఠన్ గొల్చుచున్ గొందతా
వలసిన్ గాంతురో లేదో నీదు సిజయూ ♦ పంబర్థి నల్లాప్రభూ! 6

శా. పాపంబెన్నడు నేయుచో దెఱుగ కే ♦ పాపంబు గావించినన్
నాపై కోపము జూపబోక కరుణన్ ♦ రక్షింపవే కావవే
యాపద్బాంధవ దేవదేవ సదయా ♦ యవ్యాజ తేజోమయా
నీపై భారము మోపినాడ గృప పో ♦ నీకయ్య, అల్లాప్రభూ! 7

మ. ధనహీనుండయి పుత్రదార గృహాయు ♦ క్తంబైన సంసార దుఃఖ నిధిన్ మున్గుచు తేలుచున్ వసు మదిన్ ♦ గాసంత నూహింప లే
కనయంబున్ మృగతృష్ణకై జనెడు దా ♦ హాసక్తునన్ బోలె బో
వు మోహావిలచిత్తుడై చపలుడై ♦ మూర్ఖుండు నల్లాప్రభూ! 8

మ. ధనముల్ ప్రాప్తములోస లేనియెడ సం ♦ తాపంబునన్ గుందినన
ధనికున్ జేరి విధేయుడైనను బ్రియ ♦ త్నప్రక్రియా కౌశలం
బున నెన్నేని యొనర్చినన్ దుదకు రా ♦ బోదొక్క వీసంబు నిన్
వనయంబున్ మదిగొల్చు వారికిగు స ♦ ర్వస్వంబు లల్లాప్రభూ! 9

మ. నిను తేజో లసితాంతరాత్మ వనుచున్ ♦ విశ్వింతునో లేక లో
క నికాయ ప్రణుతాఖిల ప్రజనుగా ♦ గాంక్షింతునో పుణ్య స
జ్జన దృగ్గోచరతత్త్వమూర్తి వసి ♦ స్ఫాంతునో భక్తి నే
మని పూజింతు బరాపరాత్మవు మహా ♦ త్మా, దేవ, అల్లాప్రభూ!

మ. నినుఁ జింతింపఁగ లేక పెక్కు సపసత్ ♦ నీ నా వివాదంబులన్
జను లంధఃపతితాత్ములై చెడుదు రా ♦ శా పాశములో జిక్కి దే
హిని వర్జించిన నీ వెఱుంగబడుదో ♦ నిత్యంబు నాయూన బా
సిన నీ తేజము భూతవచ్చు నెమలన్ ♦ సిద్ధంబు నల్లాప్రభూ! 11

మ. కడియన్నంబున కాసజేసి ధనికా ♦ గారంబులన్ జేరి క
ట్టడి నిట్టూర్పుల బుచ్చి యాచకులు క ♦ ట్టా వేడినన్ వార లె
క్కడి భూతంబిది యంచు రోయుదురు జ ♦ క్కన్ నిన్ను నర్థించితే
యిడవా యన్నము లోకరక్షకుడ వీ ♦ వేగావ అల్లాప్రభూ! 12

శా. రాజుల్ ధూర్తులు దుష్టచిత్తులు మృషా ♦ ప్రాగల్భ్యమూర్తుల్ వృథా
వ్యాజస్తోత్ర పరాయణుల్ కుమతులా ♦ పాపాత్ములన్ జేర నే
యోజన్ జెల్లదు కోవిదప్రతతి యు ♦ ద్యోగించి నీ కర్థులై
యోజింపన్ నిఖిలార్థముల్ బడయ లే ♦ రో రాదో అల్లాప్రభూ!

మ. శునకాకారులు దూషకుల్ విటనటుల్ ♦ శుద్ధాంత కాంతాళిపై
కనువేయన్ వెనుదీయనట్టి కుకవుల్ ♦ కాసంత సందున్న స
జ్జనులన్ మూడిచి పొట్ట నింపుకొను ల ♦ జ్జా హీనులన్ రాజు లో
జను బూజింతురు వారి జేర్వవల దీ ♦ జన్మాన నల్లాప్రభూ! 14

మ. ఘనకర్పూర పరాగరాశులను వే ♦ ట్కున్ దెచ్చి వారాశి బో
సిన రీతిన్ నవరత్న భాండమున గా ♦ సిన్ జొన్న గుగ్గిళ్లు వం
డిన లీలన్ జనులెల్ల ప్రేమనొ క దం ♦ డీ పాటిగాఁ జేసి భూ
వనితార్థంబుల వెచ్చ పెట్టెదరు నీ ♦ పై బెట్ట కల్లాప్రభూ! 15

మ. తపనోష్ణంబున నీళ్ళు కాగి యవి సం ♦ ధ్యన్ జల్లనై నట్లు లా
తపముల్ జేసి గడించు మోక్షమునని ♦ త్యం బొట తథ్యంబు నీ
కృపచే గల్గిన మోక్షమే నిరుకు భ ♦ క్తిన్ నిన్ను సాధించి నీ
యపవర్గంబును బొందువారి కగు ని ♦ ర్వ్యానంద మల్లాప్రభూ! 16

మ. సిరి పుణ్యంబునరాదు పాపమునకే ♦ సిద్ధించు డబ్బున్న వా
రరయన్ బంధులచే సతీసుతులచే ♦ నజ్ఞానిచే జ్ఞానిచే
కరమున్ నిందలపాలు జెందుచును దుఃఖ ♦ ప్రాయులై యుందు రీ
కొఱ తేలా భవదర్థసేవసుధ మా ♦ కున్ గూర్చు మల్లాప్రభూ! 17

మ. మృగముల్ బక్షులు కీటకంబులు దినం ♦ బెచ్చోటనో తుత్తు పో
వ గడింపన్ నియమించి తీ విడవు ద్ర ♦ వ్యంబేరికిన్ దాఁచనీ
వగ మర్త్యాళికె యేలబెట్టితివి జీ ♦ వభ్రాంతి గర్వించి నీ
సుగుణారాధన సేయ నోపదుగదా ♦ సర్వేశ అల్లాప్రభూ! 18

మ. ఎలుకల్ చీమలు తేనెటీగ లట నా ♦ ర్జించున్ ధనంబట్టి వా
రలకున్ గౌరవమేల నిత్తురొ, తృణ ♦ ప్రాయుల్ గదా భాగ్యవం
తులు వారిన్ గొనియాడుచున్ బ్రతుకు నం ♦ ధుల్ నిన్ను వీక్షింప లే
రలఘు ప్రాభవు నిన్ను వేడనిడవే ♦ ఐశ్వర్య మల్లాప్రభూ! 19

శా. నీవే విశ్వమయుండవైన దివిపై ♦ నీ రేజభాండంబుపై
ఆ వైకుంఠముపై వసింతు వన మి ♦ థ్యావాదమే గాద లెం
కే పృథ్వాకృతినైన వేళ్ళ నది పీ ♦ ల్చింపంగ రానేర న
ట్లో వెందున్ గనరావు సర్వము భవత్ ♦ దృశ్యంబు అల్లాప్రభూ! 20

శ్రీ మహమ్మద్ రసూల్. ని

అతఁడె శ్రీ మహమ్మడు మున్న • ష - రసూలు
అతఁడె మానవోద్ధారకుఁ • డతఁడె ప్రభువు
అతఁడె మార్గదర్శకుఁడు మ • హా ప్రవక్త.
ఎవనికై లోకములు సృజి • యింపఁ బడెనో
యెవనికై జీవజాల మ • ర్థించునొక్కొ
యెవనిలో విశ్వ ముకపూస • యేనికాదో
యెవనిలో గతాగతకాల • మెఱుకఁ బడెనో అతఁడె॥

అదియె యోంకారుఁ డక్షరుఁ • డవ్యయుండు
భవ్య దివ్యావతార ప్ర • భా ప్రపూర్ణుఁ
డఖిల కల్యాణగుణమూర్తి • యనుపమాన
శమదయా స్ఫూర్తి లోకైక • చక్రవర్తి అతఁడె॥

ప్రకృతిమేఘాల గర్జించి • వార్థివీచి
కల శిరంబును వంచి వె • న్నెల బయళ్ళ
తేట తెల్లంబుగా వేసి • డెలిసికొనెనొ
చేరఁజాలనిపాతాళ • సీమలందు
వెడలఁజాలని నక్షత్ర • వీథులందు
తేట తెల్లంబుగా వేసి • తెలిసికొనెనొ అతఁడె॥

కుసుమసౌరభములఁ దోఁగి, • కువలయముల
దాఁగి, రోదసీకుహరాల • కేఁగి యేఁగి
అణువు మొదలు మహోగ్రహా • దంతరముల
నిండి దీపించు నెవని బ్ర • హ్మాండకాంతి అతఁడె॥

అరబు స్థైకతసీమ్నల ♦ కరకురాల
బోలు కరుణావిహీనులఁ ♦ బొడమె నే ప్ర
భాకరుఁడు, దోషదూషిత ♦ భావకలిత
తమసు నశియింపఁజేసి వి ♦ స్తారకాంతి
జీవములఁ బోసె భక్త రా ♦ జీవములకు అతఁడొ॥

దారుణదురంతదుఃఖ వ ♦ ధావిధాన
సంక్షుభితరక్తసిక్త వి ♦ శ్వంభరాల
ప్రేమరససుధానిర్ఝరీ ♦ స్రోమ మచట
వెల్లువలుగాఁగ బోత్రించి ♦ విమలభాత్మ
భావకేదారములు తృప్తిఁ ♦ బండి పొరల
సిరుల కాణాచిజేసి ర ♦ క్షించె నెవరు
నిత్యకల్యాణ దాయిత్వమై ♦ నిలిచె నెవరు అతఁడొ॥

చదువులోపల తత్వంబు ♦ చదివె నెవరు
సత్యశాంతాలలో తేటు ♦ చాటె నెవరు
విమలశీలంబు ప్రజకు నే ♦ ర్పించె నెవరు
విగ్రహారాధనలు విడి ♦ పించె నెవరు అతఁడొ॥

ఆసవము వ్యభిచారంబు ♦ నణఁచె నెవరు
మహా దురాచారములు బరి ♦ మార్చె నెవరు
బానిసతనంబు మొదలంట ♦ బాపె నెవరు
సతులకెల్ల స్వాతంత్ర్య మొ ♦ సంగె నెవరు
ఈశ్వరుని యేకతను ప్రభో ♦ ధించె నెవరు
అతఁడొ శ్రీ మహమ్మదు ముస్త ♦ ఫా రసూలు
అతఁడొ మానవోద్ధారకుఁ ♦ డతఁడొ ప్రభువు
అతఁడొ మార్గదర్శకుఁడు ను ♦ ద్ఘోషవక్త.

ముసద్ది సె హాలీ*

క. చాలునికాశా! నీకర
వాలంబున మా మనోజ్ఞ ♦ వాంఛాలతికా
జాలంబుఁ ద్రుంపఁబోకు మ
దాలసవృత్తులు సదా ము ♦ దంబిడవు సుమీ. 1

శా. ఓ వాంఛాలలనా! భవన్మహిమచే ♦ నుద్యత్ప్రభాకీర్తి మా
కో వీయంగదె మా మనోరథ చయం ♦ బిష్టార్థముం గూర్చి మా
భావంబందు నిరాశఁ బోఁదుడిచి సౌ ♦ భాగ్యంబులఁ బొందు వి
ద్యావిభ్రాజిత వివేక తేజముల ని ♦ య్యంగావలె న్నిచ్చలున్. 2

ఉ. తెరవుల గాసిఁజెంది కడు ♦ దీనత హైన్యముచేతఁ జిక్కి దు
ష్కరవిపదబ్ధులఁ బడి ♦ విషాదమునొంది పథశ్రమంబునఁ
బిరబిరఁబోవు పాంథుఁడును ♦ భీతిని జెందక వాంఛ నిన్ను సం
స్మరణముఁ జేసి ధైర్యమున ♦ సంపదవృత్తిఁ జరించు నిమ్మెయిన్. 3

చ. పొలమునుమున్ను వాఁడయిన ♦ బ్రొద్దును గాలముఁ గాలరీతులఁ
జలముల వర్షధారలను ♦ జారు నదీనదనిర్ఝరావళిఁ
దలఁపక నిన్ను నమ్మికొని ♦ దైవముపై బరువుంచి కర్షవృ
త్తుల నొనరించు, లేనియెడ ♦ దుర్ఘట మన్నము; ధాన్యమబ్బునే. 4

ఉ. జోగుల భోగవంతులను ♦ శుద్ధదరిద్రుల భాగ్యవంతులఁ
సాగరగాములఁ ధరణి ♦ జానులఁ జేసి సికందరప్రభుఁ
బాగగు రాజరాజుగ నొ ♦ నర్చి కొలంబసుపుణ్యమూర్తి కెం
తేగతియై వినూత్న జగ ♦ మిచ్చుట నీమహిమంబుఁ గాదొకో. 5

---

* హాలీకవి ఉర్దూభాషలో వ్రాసిన కావ్యమున కనువాద సంగ్రహము.

చ. చెడితిమి మేము స్వాహితుల ◆ చేష్టలు విభ్రమమున్న చీకటిన్
గడుకొనియుండె, నా కొలఁది ◆ గాక సమూహసఘాటి సంఘమం
దిదులుల రక్తపాతముల ◆ నెన్నిటిఁజేయఁగ నోచియున్నదో
కడువడి నీ మహోన్నహిమ ◆ గాంచి నటింపఁగఁ గంటిమింతకున్. 6

ఉ. ప్రస్తుతసంఘ మెంతయును ◆ ప్రాణవిహీన మహీజమై సదా
నిస్తుల సత్ప్రభావటుల ◆ నిర్మలకీర్తి వివర్ణమై యిసుం
డస్తమయంబు నొందుగతి ◆ నంధతమోవృతమై చనుచున్నఁ బ్రశ
శస్త మతాభిమాన భవ ◆ శస్త్రవివాదము మాని దింతకున్.

సీ. ధనమార్జనముఁ జేసి ◆ తగుల మొందుటకంటె
దంబుమీఱెడు గౌర ◆ వంబు మేలు
పరుహోకింతయు లేసి ◆ బ్రతుకు గాంచుటకంటె
సన్యాసి వైపోవఁ ◆ జాల మేలు
మోహపాశంబుల ◆ మునిఁగి వీఁగుటకంటెఁ
బ్రాప్త్యాభార్ధ సం ◆ తృప్తి మేలు
పగుల మే లగు దన ◆ శిరముపై నిడుకంటె
మరణించి దివిపైకి ◆ నరుగ మేలు

ఇట్టివారలు భువిలోన ◆ నెట్టులున్న
నొక్కచోట విధేయులై ◆ యుండఁబోరు
వారు పడియున్నవారలు ◆ భాసరవిక
రాళిపైనుండు, మృతజీవు ◆ లగుటకతన. 8

సీ. మతసంఘమునఁ గొంద ◆ అతి విషాదాత్ములు
కొందఱు సంతోష ◆ కోవిదులును
దార్జన్యమునఁ బాప ◆ మార్జింతు రొందఱు
సాధులై కొందఱు ◆ సాగుచుంద్రు

అతి మహావిభ్రాంతు • లౌదురు కొందఱు
కొందఱు విజ్ఞాన • సుంహాచంద్రు
ఈ ప్రమత్తులలోన • నెసఁగు కొందఱు, చారు
సౌలభ్యవిజ్ఞాన • సదయ మతులు
ఇట్టు లన్యోన్య భేదము • లీసడించి
యొంత జీ సంఘమును ద్రుణీ • కృతి యొనర్చి
యలరుచున్నారు నిర్భాగ్యు • లైన వారి
యందు సౌభాగ్యవంతులు • కొందఱుంద్రు. 9

ఉ. ఒక్కొకవేళ మర్త్యహృద • యోద్యమముల్ దెరలించి మార్చి పెం
పెక్క విదేశసంఘముల • నెన్నిటి నూఁపఁజేసి లేపి యొ
క్కొక్కెడ వాహినీశతము • నూఁతనఁ జైకొని కాచి నాఁలం
దెక్క ప్రపంచరాజ్యముల • కొక్కఁడఁ జేయుదు వైభవంబుగన్. 10

తే. కష్టములు కొంత తలఁసూపి • నిష్ఠురముల
వెత లధోగతి కట్టించె • నిత్యవాంఛ
లేప నల్ దిశల్ దలకించి • లీలతో నొ
కింత యభివృద్ధిఁ గాంచెదు • చింత సేయ. 11

చ. కటకటయంచు మా స్థితికిఁ • గంటను నీరును బెట్టుచుండ హృ
త్పుటములు ప్రయ్యలోఁ సటులఁ • బొక్కఁగ నేటికి సంఘమొందు చీఁ
కటులు వెలార్చు భాస్కరవి • కాస నిభంబగు తేజ మియ్యెడన్
బటుతరకీర్తితోఁ జగతిఁ • బర్వఁగనున్నదటంచుఁ దోఁచెడిన్. 12

మ. మన యిస్లాము న ప్రేమలేదు మతన • మ్మగ్గౌరవాధిక్య ముం
దున నుద్దేశముఁ లేదు కేఁబవలు నే • దోఁ దోఁచకున్నాము కా
ని నిరాలంబులు గానేము జూడిరి • త్న ప్ర ప్రభావంబుతో
ఘన సంతాపము తొలఁగిల్లనొట్టు • గాంచెను నత్యంతమున్. 13

మ. మన మన్యోన్య వివాదసంకుల మహా ♦ దుర్మార్గతా మోహసంతత భా
వనలం బొల్లెడివారమై చెడిన, నా ♦ చారంబు నూహింపనో
పను వైరాబ్ధి తరంగభంగనిజ నై ♦ పుణ్యప్రభా జాల చే
తనులై నారమటంచుఁ గాననిదియుం ♦ ద్వద్భాగ్య మూలంబగుం.

తే. నిజపరిజ్ఞానశూన్యులై ♦ నిందసేయ
విషయ విజ్ఞానబాహ్యులై ♦ వెలయు కొంద
ఱున్న మన కధోగతిగల్గె ♦ నన్నమాట
యందఁ దెలుఁగుదు రాపద ♦ లొందు కతన. 15

చ. మతమున నేఁడు కర్మపథము ♦ మార్గములందు విధింపఁబడ్డ స
న్మతహిత బోధనాక్రమము వి ♦ నోదకథా విషయంబు లేమొ యే
గతిని జరింపఁగావలెనొ ♦ కానకపోయినఁ బూర్వులేగు ప
ద్ధతులను బూజసేయుము మల ♦ దారులపూరక మాశ్రయించెడిన్. 16

తే. ఆత్మగౌరవాధిక్యంబు ♦ హానివడిన
బుధసమారాధనము మాపఁ ♦ బూనలేదు
వారి నడవడి వీడిన ♦ వారి గౌర
వించి కలనాడు జ్ఞప్తియుం ♦ దుంచి రిపుడు. 17

చ. తను చరితంబు వంశము మ ♦ తంబు యశంబు జనంబు సాహస
ప్రముదవిలాసలాలన వి ♦ భావిభవంబులుఁ గాంచి యొక్కచో
విమల మనోహరాకృతిని ♦ వేమఱు సంతస మందునందు నే
మమున విచారసాగర ని ♦ మగ్నతఁ జెందును బ్రస్తుతస్థితిన్. 18

తే. ఇట్టి లజ్జయు సంతోష ♦ మే తలంచి
చూడ గౌరవ సౌభాగ్య ♦ సూచకంబు
ఏలనన్నను మనపూర్వు ♦ లీ విధానఁ
జేసిరని తాము నా రీతిఁ ♦ జేయఁగలరు. 19

చం. గడచినచానికిఁ బగవ ♦ గాఁ బనిలేదని తృప్తచిత్తులై
చెడుగునడంచి సంఘమున ♦ సిద్ధవచో విహితానులాపులై
పడివడి వృద్ధిచేకొనఁగ ♦ వచ్చెదురీతు లుపన్యసించి యే
గెడువరి కేగి పూర్వ నిజ ♦ కీర్తిగడింపఁగఁ జూడఁగానలెఁ. 20

సీ. జనులార ఘనులార ♦ మన కెట్టికష్టంబు
టలవడెనో చూడ ♦ వలయు మీరు
మన వెంటవచ్చిన ♦ మన తోడివారు స
వారులైఁజనిరి యె ♦ వ్వారు లేరు
నర్థవాహబు నిజ ♦ స్థానంబు జేరి
మనము త్రోవ మొదటఁ ♦ గనికీనాము
కుటుంబేగఁజూచిన ♦ నెన్నాళ్ళకో నిర్గ
మనానమును జేర ♦ మనకుఁ గలదు
ధి
కాని యూర్ధ్వండుకంటెను ♦ గడవమేలు
ధైర్యమంతులకుఁ దోడ్పడు ♦ ధైవమెపుడు
నీడఁబోయిన నెండకు ♦ నోడరాదు
కలదు కాలంబు నభివృద్ధి ♦ గాంచుకొఱకు. 21

ఉ. మొక్కినఁ బేయువాఁడె ఫల ♦ ముర్వి భుజియించెడు రీతి కార్యముల్
గ్రక్కున సేయువాఁడె తన ♦ రార సభీష్టఫలంబులందు రే
కొక్కెడ మందభావమునఁ ♦ గూయుచునున్నఁ జెవుల్ శశంబు వె
క్కిన కుర్మరాజునకు ♦ బేలతనంబున నోడు నైవడిన్. 22

కం. శ్రమయే ఫలదాయకిమగు
శ్రమయే భగవద్దయా ప్ర ♦ సారంబొసఁగున్
శ్రమగౌరవ మిడు గౌరవ
మిమరఁ గిలంబునకు మనకు ♦ సతిశయ మదియే. 23

ఆ. పాటుపడకుండ్న మన పూర్వ ♦ ప్రజలు నేడు
గణిత విద్యాప్రసూనము ♦ గంధగరిమ
వెలువడదు శేముషీకుల ♦ విలువ లరయ
నింతయేటికి భగవంతుఁ ♦ డెఱుఁగలేఁడు. 24

తే. విశ్వకాశుష్మికంబుల ♦ కరయగా బ్ర
యత్నమే ముఖ్యకారణ ♦ మగునుగాన
నిహము వీడినఁ బరమైన ♦ నెఱుగుకొఱకు
యత్నములు సేయఁదగు మర్త్యుఁ ♦ డైనవాఁడు. 25

చం. నిముషము కష్టమున్ బడరు ♦ నిర్భయుఁడై భయముండుచోటికిఁ
బ్రమదముతోడఁ బోఁజనరు ♦ వచ్చిన దుర్యశమార్పవేయనే
శ్రమపడలేరు లజ్జను శి ♦ రంబునఁ దాల్చి చరిత్రుగాని సా
ధ్యములగు మంచిమార్గముల ♦ చర్చలొకింతయుఁ జేయలేరొగిఁ. 26

ఉ. పూర్వులు దేశభక్తులను ♦ బుణ్య యశోవిభవాభిలాషులై
సర్వము జేసిపెట్ట మన ♦ సంఘమునందు విలాసదీధితుల్
పర్వెఁ బ్రపంచవన్యమున ♦ బంధురకీర్తి సుమాలి పూయఁగా
నిర్వహణంబొనర్ప మన ♦ నేర్పులు చాలమిరాలఁజూచెడిఁ. 27

కం. శాంతియు సుఖమును మది వి
శ్రాంతియుఁ గోరఁ కనుదినము ♦ శ్రమపడి సంఘం
బెంతయు వృద్ధికిఁ దెచ్చి ది
గంత మహాకీర్తి గాంచి ♦ గడచిరి యార్యుల్. 28

సీ. సరిలేని సంఘ సం ♦ స్కార పద్ధతులందు
సాహసౌదార్యంబు ♦ సలిపి సలిపి
మతసదాచార ప ♦ ద్ధతులందుఁ దన మస్తి
ప్రాణముల్ వెచ్చింప ♦ వలసి వలసి

హితవచఃప్రకట సం ♦ గతులందుఁ దమమేను
ప్రజలకై శౌర్యంచి ♦ ప్రబలి ప్రబలి
దేశోపకార సం ♦ దేశంబు లలరించు
బుద్ధులు జనులకుఁ ♦ బోసిపోసి
తాము చచ్చినఁ బ్రజలను ♦ నోముకొఁకుఁ
బాటుపడినారు రేబవల్ ♦ పరమదయను
ఇట్లు జీవింప వారి స ♦ మిద్ధవరము
ఇట్లు మరణింప వారి ♦ సమిద్ధదివము. 29

చం. ఎవరు విపత్తులన్ శ్రమ వ ♦ హింతురో వారెయుశంబుఁ గాంతు రీ
యవనిసి గష్టములఁ బడక ♦ చూత్సాహాంబగు గౌరవంబు వై
భవము ధరాధిపత్యము ప్ర ♦ పంచసుఖంబులు రావు; వృక్షముల్
నవనవలాడి చిన్నవయి ♦ నన్ గద పెద్దవియై ఫలించెడున్. 30

ము. ధర నేస్థానమునందుఁ గీర్తి గలవో ♦ ధైర్యంబు బోనాడి సు
స్థిర సంఘం బభివృద్ధిచేయఁగల యో ♦ ధిక్యంబు లెందున్నవో
భరమై క్షీణతఁగాంచు సంఘమును లే ♦ వంజేయు దోశ్శక్తి యే
పరశక్తిం గలదో వృథావిడిచి సం ♦ భావించుచున్నా మెగిన్. 31

తే. చదువు చాలదు జనులార ♦ ముదముగనుట
కింక రోదసీ కుహారము ♦ దఁకురించు
వివిధవిద్యా ప్రపంచంబు ♦ లవని నెఱుఁగు
గొఱకు యత్నింపవలె మేలు ♦ గొఱకు మనకు. 32

సీ. మనయందు యోజింప ♦ మహిత సౌలభ్యమా
గొన్ని విశేషంబు ♦ లున్న వింక
మన మెఱుంగము గాన ♦ మరణించు లోపలఁ
గాంచకుండిన మట్టిఁ ♦ గలియు నవియు

నీ మహామాణిక్య ♦ మీశ్వరేచ్ఛాదత్త
మై ప్రకాశించుఁ ♦ బ్రత్యక్షలీల
భ్రాంత చిత్తంబునఁ ♦ బాల్యాగ్ని దానిని
బోఁగొట్టవలవదు ♦ పోఁగలవలదు

ఎచట మాంద్యంబు నజ్ఞాన ♦ మెచటఁ గలదొ
యెవరు దౌర్జన్యమున భాగ ♦ గొడనివారో
యట్టి హీనులు మనయందుఁ ♦ బుట్టిరిపుడు
గాన వారింపమార్గ ♦ మూనవలయు. 33

తే. ఎవరు విద్యాధికారముం ♦ దిద్ధశక్తి
పూని యాచంద్రతారక ♦ మైనకీర్తి
తో విజయలక్ష్మితోఁ గూడఁ ♦ దూఁగినారో
వారి పుత్త్రకు లిపుడు ఫ ♦ కీరులైరి. 34

తే. జగతి విపరీత కార్యముల్ ♦ జరిపి మఱియు
భువిని దివిఁ జేసి దివిని నీ ♦ భువిని జేయఁ
జాలిన మహానుభావుల ♦ సహజ రక్త
ధార నేటికి మనయందుఁ ♦ బారుచుండె. 35

మ. అధికారంబది యస్తమించెఁ గల భా ♦ గ్యంబెల్ల సున్నాయె నీ
పృథివీ రాజ్యము పూజ్యమాయె నిఁక వం ♦ ప్రీతిన్ మదోద్రిక్త దో
ర్విధి వర్ధానవముల్ నశించె మఱియున్ ♦ విద్యాప్రగల్భత్వ మీ
బుధవంశంబు యశంబు నిల్పుటకునై ♦ బోఁపై ప్రదీపించెసిన్. 36

మ. యవనారబ్బిక కాజిరోమకములౌ ♦ ర్యావర్తదేశంబు లీ
యవనీ భాగమునన్ వివేకజను లత్యం ♦ తంబు విద్యావధూ
నవలావణ్యకలాకలాపములఁ బ ♦ న్యాసించుటన్ గాదె యా
జనసత్వంబులు శేముషీకలితమై ♦ చర్చింపఁగానయ్యెడిన్. 37

శా. ఈ విద్యారసనీయరత్నము సగా ♦ యింపారుసొంపారు సం
భావింపంబడుఁగాసీఁమమూల్యమునుదె ♦ ల్పుం దాఁ దర్కింపగా
నేవారున్ మదిఁబూన రింతకు మను ♦ ష్యోచ్చామహాశక్తియై
యావిర్భావమునొందె దైవమువలెన్ ♦ నైకస్వరూపంబులన్. 38

చ. కులగిరులన్ బగిల్చి ఖగ ♦ కుంజరపంక్తిని బట్టియిచ్చి యీ
జలధి నిగ్గిచ్చి యంధ్రకము ♦ సంబును జూపి ధగిత్రోఁ ద్రిప్పి రి
క్కులగతులన్ వృథాగతుల ♦ గా నొనరించి ప్రపంచవాహినుల్
వలనునొనర్చుకార్యములు ♦ వారక యీవిరిచేతఁ జేసి బొ
మ్మల రచియించిమానవుల ♦ మాటికినటింపఁగఁజేసెదీవకా. 39

చ. చెడుశిల లింధసంబులుగఁ ♦ జేయుచు నావలఁ వేలుపైని పో
నడుమ్రుచు మూసలందున ని ♦ నాదకులన్ రచియించిభూమిలోఁ
గడుకొరులోహములు వెలికిఁ ♦ గ్రక్కఁజేసితటిల్లతాళ్ళిచ్చో
గడుఘ్రుచు తంతినార్త తృటి ♦ కాలమునన్ గగనాంతరాళమున్
వడి జను పక్షనిర్ధళిత ♦ వాహనముల్ రచియించి దేవతలన్. 40

సీ. నాగరికత్వంబు ♦ నాటి సింగారించి
వెలయించుచున్నది ♦ విద్యాసుపుత్రి
అభివృద్ధి యను సేన ♦ కధికారియై చాల
వెలయించుచున్నది ♦ విద్యాసుపుత్రి
కర్మకాసుల కుప ♦ కరణంబు లరిచించి
వెలయించుచున్నది ♦ విద్యాసుపుత్రి
యోధవీరులకు నా ♦ యుధమై ప్రపంచాన
వెలయించుచున్నది ♦ విద్యాసుపుత్రి
ధైర్యసాహసవంతు ♦ ధరణి మూపి
వెలయఁజేయించుచున్నది ♦ విద్యాసుపుత్రి

గీహాములనైనఁ గష్టంబుదేశ్యఁ ♦ జేసివిడిచి
వెలయఁజేయుచునున్నది ♦ విద్యసుమ్ము. 41

చ. యవనుల నాంధ్రరాజుల ల ♦ యంబొనరించెను రాక్షసాలి పె
ద్దవము నడంచి యుగ్రభయ ♦ సత్త్వమహాహవవీరపంక్తి నీ
భువి బలిపెట్టెఁ బౌరుషము ♦ బూడిదపాలొనరించె నంచిత
ప్రవిమలసత్యలాలిత ♦ భావములన్ వెలయించె నింతగన్. 42

తే. కుంజరంబును దోమచేఁ ♦ గూల్పఁగల్గు
బండ్ల నోడల నోడలు ♦ బండ్ల జేయుఁ
గోటఁగోడలు గోటితో ♦ మీటఁజేయుఁ
గనచయములైన మట్టిలు ♦ గాఁగఁజేయు. 43

తే. విలసితంబగు విద్యావి ♦ వేక మొకటి
ధరణి సహకారిమార్గప్ర ♦ దర్శకంబు
నెవరు చేతురో వారు మా ♦ నవులకంటె
శ్రేష్ఠతములగువారు ను ♦ త్కృష్టులగుట. 44

ఆ. ధరణి దాఁగియున్న ♦ ధననిధుల్ వెలికించి
విజయమొక్కనిచ్చి ♦ వెలయఁజేసి
గాలి నగ్ని జలము ♦ గాలంబు స్వాధీన
పఱచుఁజూనె విద్య ♦ పరమకృపను. 45

చ. ఇనుములనైన ధైర్యము నొ ♦ సంగెను బిడకు దైన్యమైన నీ
పృథివి యశంబుతో నుదర ♦ పోషణ సేతురు విద్యయున్న చో
వెడలెడ లెంతదవ్వయిన ♦ వేగరుపాటును లేక యిట్టిదే
పోడము నుడ్డుఁ జూపినను ♦ బూర్వుల జీవితముల్ తలంచినన్. 46

ఉ. అంచితమైనవిద్య గల ♦ దంచు వచించినమాత్రసే ప్రపం
చించి ప్రయాణమైనను వి ♦ చిత్రగుహాంతర మార్గగాములై
రెంచగనెల్లచోట్ల నిటు ♦ లేగెడు బాలురె గానపత్తు మూ
హించ మహమ్మదీయ సృపు ♦ లేలెడుకాలమునందు వింతగాన్. 47

తే. ధర నజామియ్యనూదియ్య ♦ దసరిరొకటి
నాసబియ్యాజఫీసియ్య ♦ హాసాబియ్య
వారెదియ్య యజీజియ్య ♦ వాసిగాంచె
నిరపేముస్తాన్‌సరీయ్యజీ ♦ నియ్యయనెడు
ఘనరవాహియ్య యిజ్జీయ్య ♦ యనెడు సర్వ
విధకళాశాల లమరును ♦ విద్యకొఱకు
గట ప్రీజాజీఒఖుర్ది ♦ ప్పాఖియనెడు
సంఘములవార లాగాడు ♦ చనువ్రచండ్రు. 48

ఉ. ధైర్యముపీడబోక యల ♦ దైవముపైభరముంచి నాత్మపుం
గార్య మొనర్చుచేయెరువు ♦ గా గొనుశక్తిని వీడి ఘన్యా చా
తుర్యముతో మనోరథము ♦ దోలుచు నిట్టిటు లూగసీక గాం.
భీర్యముపూని సుస్థిర వి ♦ వేకముతోడ జనంగాపలెన్ జుడీ. 49

తే. గడవండలచిం గష్టముల్ ♦ గడవంగలరు
చేయంగలిగిన కార్యముల్ ♦ చేయంగలరు
ధైర్యకరములం బొప్పంబు ♦ దాగియుండు
ధైర్యమతులకుం దోడ్పడు ♦ దైవమెప్పుడు. 50

తే. దాసులకు దాస్యవృత్తియు ♦ ధరణిపతుల
కరయ బరిపాలనా పిధుల్ ♦ గలుపు చుండు
హృదయ వైరాక్షరంబుల ♦ నెల్లజెల్లుప్రం
బిన్న పెద్దల సమదృష్టి ♦ నెన్నజేయు. 51

క. విను పేదల మొరవిన్నమనసు
శరణార్థుల గాచినిజయు ♦ న్యాతంత్ర్యులన్
బరపునిజేచ్ఛ నెపగుచుం
జెరనిడు విడిపించునిదియె ♦ చిత్రాకృతిరో! 52

తే. వర్తకము వ్యవసాయంబు ♦ ప్రాభవంబు
దినదినాభివృద్ధినిగాంచె ♦ దీనిచేత
గర్మవిద్య లతివ్యతి ♦ కరముగాంగ
ధరణిపెలయించె సంఘ సం ♦ స్కరణములను. 53

చ. మతములయందు సంతత స ♦ మంజసమంజుల సాభిలాషమున్
హిత మభిమాన మాదర ము ♦ ప్రీతకళావిభవంబు లిచ్చి సం
తతముప్రజానురాగమును ♦ దారముగ్రుచ్చిన పూసలోయనగ
హితమునుజూపు నందటి క ♦ స్నేహనవీనసము లీయజాలెడిన్. 54

ఉ. ఎచ్చటవిద్య లేదో యట ♦ హీనతయున్ విపరీత చేష్టలున్
ముచ్చటలాటమూర్ఖతలు ♦ ముద్దులుగుల్కని గట్టిమాటలున్
హెచ్చగు నప్రతిష్ఠలు న ♦ నేకముతైన పశుత్వబుద్ధులున్
బెచ్చుగబుట్టుగాన నది ♦ వీడొకలుపందగు మర్త్యకోటికిన్. 55

ఆ. ఎచట విద్య లేదో ♦ యచ టరాజకమగుఁ
గీర్తులుడుగు దుష్ట ♦ వర్తనంబు
పెరుగు సంప్రదాయ ♦ విభవములల్ బోకార్చు
చెడుగు వచ్చు బమ్మ ♦ చెప్పుదుపగిది. 56

తే. పనులు సాగవు వ్యాపార ♦ మును నశించు
ధనము నశియించు రోంపల ♦ తగులు బడును
దినదిన క్షీణతలుపట్టు ♦ దీనదశలు
వచ్చు రోగంబు లిలమును ♦ బ్రజలకంత. 57

తే. శాస్త్రచర్చ చికిత్సా ప్ర ♦ శస్త్రరీతు
లస్తమించును సోమరి ♦ కాది పద్ధ
తులు నశించు సౌన్నత్యంబు ♦ తొలఁగిపోవు
కలిత జయలక్ష్మి గతి లేక ♦ కానఁబట్టు. 58

ఉ. బట్టలు పచ్చడంబులును ♦ బంధురదీపిక లాటనస్తువుల్
బుట్టలు పెట్టెలన్ వివిధ ♦ భూషణముల్ నిరతంబు వాడుచున్
గట్టుచు నుండు వస్తువులు ♦ కాగితముల్ కలముల్ సమస్త మి
ప్పట్టునఁ జూడ స్వాంతమగు ♦ వస్తువు గానఁగ రాదు గీములన్. 59

ఉ. ఆపదలయ్యె, నిగ్గలు ను ♦ పాంబుధి ముంచుటచేతఁ గాదె యా
రూపమువచ్చె దేశమున ♦ రోతి జనించెను దీనికింకనే
కాపును గానరాదు పసన ♦ కాపురమంతయు జనించెనుమ్మహా
దీపము గాలిలోఁ బడియెఁ ♦ దీరసి చెట్టు మఱేమి పుట్టునో. 60

తే. కాలపురుషుండు మతము సం ♦ ఘంబులరసి
యోగ్యతా యోగ్యతలఁ బట్టి ♦ యొసఁగుచుండె
భూరి రణభేరి కేతువు ♦ క్రూర సాధ
నాధికారంబు గౌరవ ♦ స్వాభిగమము. 61

దండకము - ఓ దేవ యెంపాపహా సాక్షీ యిలాహీ రసూలిల్ల మా
దైన్యముల్ బాపి రక్షింపుమా యూర్త్రరక్షా కటాక్షించి మా క్షేమముల్
కూర్చి నిక్షేపముల్ చేర్చి సాక్షా స్వమా మాక్షులక్ష్మిన్ బ్రసాదించి
కాపాడుమో దేవదేవా నమస్తే నమస్తే నమః.

పారాణి

గీ. మనుఁగు దీయపు రావు నా ♦ ముందు కబల
ఏల యడిగినపెట్టె దీ ♦ లీల బాల
నే నొనగ్చిన యపరాధ ♦ మేమొ చెప్పుమ
హృదయమును జింపిపెట్టెద ♦ నిదిగొ గొనుము
వేడి క్రొన్నెత్తు రదిగొ నీ ♦ ప్రేమగీత
ముసు బఱించుచు బుసబుస ♦ పొంగి పొరలి
పోవుచున్నది నీ పాద ♦ ములను దాఁక
వేరె పారాణి నీవీఁక ♦ వెట్టుకొనకు.

శ్రీ రా జా రా మ మో హ న రా య్ *

ఉ. భారతభూమియే పరమ ♦ పావనమూ ర్తి మహాశుభా ప్రుఁ డిం
పార సముద్ధరించెఁ బన ♦ బ్రహ్మసమాజము పేర న మ్మహా
వీరుని రామమోహనుని ♦ వేడెడు నీ శత వార్షికోత్సవ
శ్రీ రమణీయ వైభవ మ ♦ శేషశుభంబుల గూర్చుగావుతన్.

ఉ. భానుర బ్రహ్మగాన మొగి ♦ భారతభూమి బ్రతిధ్వనించి వి
న్యాస మొనర్చినప్పుడె య ♦ ఘోఘుభయంబులు మాసె నీశ్వరో
పాసనతోడి మానవులు ♦ భ్రాతలు ప్రేమయె యాత్మయన్న వి
శ్వాసముగల్గె నెంతయు ను ♦ షస్సమయం బది దేశలక్ష్మికిన్.

ఉ. ఈశ్వరు డొక్కఁడీ ప్రతిమ ♦ లేటికి గొల్చెదరంచు ధీరుడై
శాశ్వతబోధ యీ యుపని ♦ షత్తులనుండియుఁ దీసి వ క్తయై
విశ్వమునందు జాటె దన ♦ ప్రేమయు సోదరభావమున్ మహా
శశ్వదుదార బ్రహ్మమత ♦ సారముగా శిరసావహింపగన్.

ఉ. క్రూరపు సాగుమానమును ♦ గూల్చుటకై కులిశంబు గొన్న జం
భారివిధంబునఁ వెడలె ♦ నాంగ్లము తత్ప్రభుకోటిబట్టి సం
స్కార మొనర్చె సంఘమును ♦ సాంతముగా మన రామమోహనుం
డారయ భారతావని మ ♦ హాత్ముని నేమఅనోప దెన్నడున్.

సీ. సహగమనమె యింక ♦ సాగుచుండిన నేడు
తరుణులు సగపాలు ♦ తరిగి యుండ్రు
భ్రాతృభావమె ప్రజల్ ♦ పడయుకుండిన నేడు
మత కలహంబుల ♦ మడిసి యుండ్రు

---

* శతవార్షికోత్సవ సందర్భమున వ్రాసినపద్యములు.

విధవావివాహములో ♦ వేలయకుండిన నేడు
భ్రూణహత్యల సతుల్ ♦ పోలిసి గుంద్రు
సంఘసంస్కారంబె ♦ సలుపకుండిన నేడు
మూలజాతులు రూపు ♦ మాసి యుండ్రు

ఇట్టి వెన్నిటి నెలకొల్పి ♦ యెసక మెసగె
మహిత బ్రహ్మసనూజన ♦ న్మతము ధాత్రి
నీ శతాబ్దోత్సవమున ని ♦ న్నెంచవలదె
రాజరామమోహనరాయ ♦ ప్రణుతగేయ !

ii. ధర్మము చెప్పునన్న టీని ♦ దండ్రుల నైనను లెక్కసేయ డే
కర్మలనైన శాంతమును ♦ గౌరవమున్ విడనాడబోవ డా
నిర్మలచిత్తు నీశ్వరున ♦ నింద్య చరిత్రునిగా దలంచు నే
మర్మములేని రాజు జన ♦ మాత్రుడె మోహను డీజగంబునన్.

iii. అవతారాలు పడే పురాణముల వ్రా ♦ యంబోలు లెక్కింపగా
అవతారాలు పదొందుచూడ మన రా ♦ యారాజరాంమోహనుం
డవతారంబె నిజంబు బ్రహ్మమత వి ♦ న్యాసంబునన్ లోకసం
స్తవ సౌందర్య సుధర్మ శాంతములు సం ♦ స్థాపించె దేశంబునన్.

iv. క్రమముగ వచ్చి రాయుగ యు ♦ గంబున రాములు ధర్మ రక్షణా
ర్థము ; కృతమందు నా పరశు ♦ రాముడు త్రేతను రామచంద్రు డ
శ్రమగతి ద్వాపరాన బల ♦ రాముడు ; నీకలియందు బుట్టి ని
క్కముగను రామమోహను డ ♦ ఘుప్రకరంబుల రూపుమాపగన్.

v. దేశము నుద్ధరింప నిజ ♦ దేశము వాసి విదేశ మేగి సం
దేశము లచ్చటం దెలిపి ♦ దీనత ప్రాణము వాసినట్టి నీ
తో శిబి యేసు హరిశ్చంద్రుని ♦ తో ంటి బలిప్రభు లీడువత్తురే
కాశికి కాకినాడకును ♦ గల్గెడు నంతరమున్న దారయన్.

చ. సకలము నీదు సంస్కరణ ♦ సారము గావున రామమోహనా!
శతమున కీవు నాథుడవు ♦ సత్యము నీయదె భిక్ష భారత
ప్రకట మహామహీతలము ♦ భాసురమై యలరార విద్యచే
సుకర వివేకసంపదల ♦ నూడిదగా నిడినాడ వన్నిటన్.

గీ. మరల నూతేండ్లు బ్రహ్మస ♦ మాజలతకు
గాలవాహిని పడిపోక ♦ క్రమము విడక
క్రొత్త పూవులు పూసి ది ♦ క్కులకుఁ బ్రాకి
వెలయుచున్నది దేవతా ♦ విభవ మొంది.

ఉ. ఒక్కొక సత్ప్రకారంబు ధర ♦ నొక్కొక సంస్కరణంబు జేసి పెం
పెక్కుట గాని బ్రహ్మమత ♦ మెంతయు సారముగాగ నొప్పె, నీ
ఫకీ. మతంబె మున్ భరత ♦ వర్షమునన్ జనియించియున్న నీ
చిక్కులు భ్రాతృ వైరములు ♦ చేకురునే మన రాజ్యమూడునే.

ఏకధకుఁడు

ఉ. దేవుఁడు నెల్లెడఁగలఁడది
భూవలయాంతరమందు జీవ ♦ బుద్ధి దిరుగు నీ
కేవలము తెలిసికొనినచో
నావల నాదె వ్యక్తసిద్ధి ♦ గది యేకమగున్.

సీ. ఈకవిత్వాలలో ♦ నీకావి వలువలో
దేవుని వెదకినఁ ♦ దెలియలేదు
ఈజపమాలలో ♦ నీజడా దేశాల
శోధించి యాత్మను ♦ చూడలేదు
ఈగిరిమర్గాల ♦ నీచిమ్మచీఁకట్ల
నీశ్వరరూపు ద ♦ ర్శించలేదు
ఈయుపవాసాల ♦ నీ యుపన్యాసాల
మోక్షసామ్రాజ్యంబు ♦ పొందలేదు

గీ. ఆఱుమూఁడైన మూఁడాఱు ♦ లైన దాని
నేకముగఁజేసి మదిని ని ♦ ర్జించలేదు
శూన్యములవంక నెలుగెత్తి ♦ చూచి యేడ్చి
మ్రొక్కి ఫలసిద్ధిలేక వా ♦ పోయినాఁడు.

సీ. ఈ స్వర్ణశృంగార ♦ మీ కాటి వలెవాటు
వేసినవాఁడె నా ♦ భిక్షుకుండు
కపాలము కన ♦ కంబొ దినారాల
తండులంబులొ తిని ♦ యుండు నితఁడు

కలసి పోరాడకున్న ♦ నే మోక్షమును లేదు
నే నీ సేవకుఁ బ్రదుకు ♦ కైనవాఁడ
నా భక్తి పెద్దది ♦ నా తెలివి కొద్దివాఁ
డైనను నా ముక్తి ♦ యలతి కాదు

తే. ప్రేమ మూర్తి భవించిన ♦ విపణివీధు
లందు రాగరసంబు చె ♦ న్నొందుదాని
వెలకు వెంకేంచి కొనెదనా ♦ కలుగు గలరె
ప్రేమ బాహ్యాంబరంబు భా ♦ వింప వలదు. 3

శా. నీవే బ్రహ్మవు గాఁదలంచినను నీ ♦ నిర్నిద్ర తేజంబులో
దేవుం డుండెనటంచుఁ జూడవిడె నీ ♦ దివ్యత్వ మేసూవ్రు రాఁ
బోవంబోదు రహస్యముల్ తెగి కుకీ ♦ వ్రన్ మానుమార్గంబులో
నేవో కల్లలు బొల్లు లల్లవలదో ♦ యీకూటి కాసూటికిన్. 4

ఉ. జీవము భారమయ్యె మఱి ♦ సీధువుఁద్రావిన వానిభంగి ని
ర్జీవ సమాధిలో మతిని ♦ జీర్ణముఁజేసి నిజానురాగ సం
భావిత వృత్తి కాలమును ♦ బాడొనరించుట యేమి లాభమా
దేవుఁడు రాఁడు మేమువితి ♦ ర్యలాఁ జూపుము సత్యదంతయున్.

ఉ. పూతలువెట్టి మట్టి నొక ♦ బొమ్మనుజేసి నిపాత వస్తు సం
జాత మలంకరించి తెర ♦ చాటున దాఁగుడుమూఁతలాడు స
త్యేతరమైన వస్తు వొక ♦ యింతయు దాఁచఁగ లేవు నీ మహా
ఖ్యాతికి నెగ్గుకాదొ భవ ♦ గాత్మ్ర కెనో గుడి కట్టరాదొకో. 6

ఉ. ఆ నెలలేని సింగి కను ♦ కాదుల కాటి నిశావధూటికిన్
గానుకఁబెట్టి రిక్కలను ♦ కాంచన కౌశిక హార పంక్తు లా
జాను విలంబ కేశముల బా ♦ రంగఁ గుంకుమబొట్టు పెట్టిన
ట్టూవఁగ వేఁగుచుక్క యిద ♦ సూర్యుని బంపెఁ దపస్సు నే మగన్. 7

ఉ. ఏటులు కోటలెక్కి తన ♦ పుత్రశతగీతము పాడిపాడి క
ణ్ణాటకుహూణసమ్మోజ్వలోప ♦ రంపరంబొల్చెను సిపికంబు యీ
ఘాట నిసాలబాష్యమును ♦ బాయని కారణ మేమొ కుక్షి యీ
రాటము పెట్టెనో మతి మ ♦ రల్చి తపస్సు తిరింపజూచెనో. 8

చ. చితి నొకక కట్టె కాలుచును ♦ చేష్టలు సుడుంకుటంజూచి నీవు నీ
మతి దలపోయు భావముల ♦ మాటున నీ నిజమున్న దన్న నా
కుతుకము భావదాస్యముల ♦ కున్ దిగి స్వస్తిని చెప్పుచున్న దీ
ప్రతినలు మృత్తికాభ సము ♦ వాస్తవములేగద తత్త్వవేత్తకున్. 9

ఉ. మానము సేయుబుద్ధి కల ♦ పోయుము జీవితమందు పెద్ద ని
శ్వాసలుబుచ్చి యీగతి స్మ ♦ శానముజేరినఁ గాని పూర్వ వి
శ్వాసము మాఱలేదు జన ♦ భావము మున్నగు దాకనుండు రా
కాసి తమస్సు ప్రాప్పడినఁ ♦ గాని ముముక్షున కర్థమున్న దే. 10

క. ప్రతిబంధకములన్నియు
బ్రతుకున కే దీనియందు ♦ ప్రత్యూహము నీ
మతి సేర్చు విచారంబులు
పతితముఁ గన్నిఖ్యుఁ గావు ♦ సంగతి నెనఁగున్. 11

గీ. ఈశ్వరుం జూడ కోర్కెతో ♦ నీగవయము
నయము రాలేదు దేవుని ♦ దయను లేదు
ఆశ చిగురెత్తె ప్రేమ మ ♦ ధ్యాసనంబు
పిలుచుచున్నది యూనంద ♦ వీనులందు
లాగుచున్నది యూనంద ♦ వాగురులకు. 12

ఉ. సోదెలు చెప్పవచ్చు నొక ♦ క్షుద్రునిపై గలభక్తి యోగమ
ర్యాదలటుంగు తాత్త్వికుని ♦ యం దెసలారదు మాయలోక మిం
దేది నిజంబొ యేది జడ ♦ మించుకఁ జూడదు, నాస్తికుండు దు
ర్వాదియె భక్తరూపమున ♦ వచ్చును వానిని నమ్మజెల్లునే! 13

చ. నిజములుఁ జెప్పెనేని యవి ♦ నింద్యములంచు దలంతు రీ మహా
ప్రజల కబద్ధ నాటకము ♦ ప్రాయికమైనది దానియంచు త
ద్విజిత విలాససంపదల ♦ విహ్వలముల్ నడిపించు భక్తిలో
గజిబిజిలేని దారిని నొ ♦ కండునుఁ బోఁడు యథార్థమూఁడగన్ 14

సీ. ఎవ్వరేమన్నారొ ♦ యెవ్వ రెటుంగునో
మఱుఁగులో మాట ♦ లెవ్వరికిఁ దెలుసు
ఏ యడూరో యేపల్లో ♦ యెందు దాఁ గున్నాఁడో
జాడఁ జెప్పెడి నెర ♦ జాణ యెవరు
చూపేది యొకటి యా ♦ రూపున్న దొకటి యా
మాపులో గుర్తించు ♦ మార్గమేది
అందరఁ జూచుచో ♦ నందర దాచుచో
కొందర కైనను ♦ నందదేమొ

తే. అది యవాఙ్మనసం బది ♦ యర్థహీన
మది మహాత్తర మది దారు ♦ ణావగాహ
మది ప్రళయకాల మాది మ ♦ ధ్యాంత రహిత
మది సుధాకలశంబు న ♦ వ్యము నిజంబు. 15

ఉ. దారులు కట్టిపోయినవి ♦ దాఁగొనుచోటులులేవు వైరి సం
హారముసేయు నేర్పుఁ బడ ♦ యం దలపోయఁగ లేదు నేఁడు కాం
తార నివాసమున్ సలుపు ♦ దా మనితోఁచె జితేంద్రియత్వ మీ
తీరునఁగాదు సీదొనఁగు ♦ తెచ్చిన దెవ్వరొ చెప్ప రెవ్వరున్. 16

ఉ. మా హృదయంబు మచ్చపడి ♦ మాసి యదే వసివాడియున్న దా
శాహింపతంబు నేడొ విష ♦ మాశయముల్ వచరించుకాని వ్యా
మోహము బాయలేదు మఱి ♦ మోద మొసావో యెసంగునట్టి యా
కూహక మెన్ని నాళ్ళు కథ ♦ కుండది చెప్పుము వేయి మ్రొక్కెదన్. 17

ఉ. ఏమిటిదృశ్య మిందొకటి ♦ యేని నిజంబుగ లేదు శూన్యమం
దే మఱుగైన యీసొగసు ♦ లేటికి వ్రాయును చిత్రలేఖకుం
డీమతిమాలి పాటకుఁడ ♦ దేవనిగా పఠియించు నేల న
య్యో మహనీయమార్గములు ♦ నూసు తెఱుంగని వారిచర్యముల్. 18

ఉ. మీకట గోచరంబయిన ♦ మేదిని మాకును గోచరించు మీ
నాకము మాకవాటముల ♦ నారయుపచ్చెను మీమనస్సులో
ఆ కలధౌతసౌధముల ♦ యందు పథశ్రమఁబడ్డ పెద్ద యా
శా కనకాంగిముందర త్వ ♦ దాకృతిచిత్రమునుండు జూడఁగన్. 19

సీ. ఈపాటిదానికై ♦ యీపాటపాడితే
చేటలముత్యాలు ♦ జెరఁగఁగలమె
ఈలాటి సొగసుకై ♦ యీసీధుఁద్రావితే
గంగపొంగేధార ♦ గాంచఁగలమె
ఈగతి రాగాల ♦ నాగళ్ళదున్ని తే
పైడికంచాలు రాఁ ♦ బొడఁగలమె
ఈప్రేమప్రళయాల ♦ నేళ్ళొండిపోయితే
నాకాశవీధుల ♦ నరయఁగలమె

తే. జీవితంబను నీవహ్ని ♦ శిఖలమధ్య
నేది దిగఁబెట్టి యేది మా ♦ యించె జెప్పు
మేదియమృతంబు నింక మా ♦ కేది స్వర్గ
మేది దేనికి నదిసరి ♦ పోదు గంటె! 20

ఉ. మే మపకీర్తిపాలయి వి ♦ మీలితశోచనముల్ ఘటించి యీ
భూమిని చాలకాలము వ ♦ పోయెదు మాది నిష్ఫజీవితం
బేమిటిలెక్క? ఖూమరవి ♦ యుంచెదు త్రోపలుమాకు కిట్టవి
సోమరసంబు నాకమును ♦ జూపెదు కావనలేదు తాత్త్వికుల్. 21

ఉ. చూడుడు ఫకీరువీడు తన ♦ పూటకూళ్ల లోకము జూచుచున్న నా
నాడె జగత్తునే మఱచి ♦ నాడు యుషస్సున మేళవించుచున్
బాడెడు గీతముల్ రజని ♦ పాడిన వేయని నాట్యమాడు వె
న్నాడుడు తదర్థమీకపట ♦ నాటకు లేమి గ్రహించు నెచ్చెలీ! 22

ఉ. మాటలు చెప్పునట్టి కొఱ ♦ మాలిన భైక్షుకజీవితాంకమున్
నాటకమాడనేల? పద ♦ నాయనఁ బూటలు గోచరించు నీ
లాటి కళావినోదవిసి ♦ లాటలహారతులిచ్చి తేసి వా
చాటులు నప్పుపోదు రిక ♦ చాటున దాఁగుడుమూఁతలోయనన్. 23

చ. ఎచటకుఁబోదువోయి విష ♦ యేచ్ఛలు నీమది బాసియున్న వా
యచట పిపాసకై యొకట ♦ లాశయముండఁగనోపదా! పదాం
కచయము బాటసారులకుఁ ♦ గాదనలేము నివాళితో జగత్
ప్రచలితమంత్రమూన్పడును ♦ భైక్షుక మేపని కాదు చూడుమీ. 24

శా. అప్పుడే కాలము మాఱిపోయినది నీ ♦ వారంభశూరత్వ మీ
యపవాదంబులఁబడ్డదోయి యికనీ ♦ యధ్యాత్మతత్త్వంబు నే
డుపుమార్గంబులు కట్టిపోయినవి నీ ♦ యున్ నిప్పులుర్ గ్రాలు నీ
జపహోమంబులు పెరుకై కలవు ఏ ♦ జ్ఞానంబు మాయింపఁగన్. 25

ఉ. ఆడిన దాడకుండఁ దెగ ♦ నాడితి వెంతయు గాని నిన్ను నే
న్నాడుట మానలేదు మరి ♦ యోదలమాపును మాపివేసి యీ
నాడు నిజంబు చెప్పుదు తి ♦ నంత నిశాకలశంబుబట్టి యీ
బూడిద నెత్తి బోసితివి ♦ బొక్కిన మాకిఁక మోక్షమున్నదే. 26

ఉ. లోపము లేని నీ చరిత ♦ లోపములుం బెట్టువారి దే
లోపము ఖ్యాతికెక్కెయును ♦ లోకము చీకటి వెల్గుం జూడంగా
నోపక ధిక్కరించు గదు ♦ నోన్ముఖమై నిశిబద్ధ నీ మహా
దీపము కేమి లోపము ప్ర ♦ తీతికిం దాంగుడుమూంతలున్న వే! 27

చ. గుణములు కట్టివేసినవి ♦ కోర్కెలు లేవు విభూతసగ్ధ మీ
తనువు బలీమసంబయిన ♦ ధారుణి కేవల నామమాత్ర మీ
ఘనతర రాగదోషములు ♦ గావు మహాత్ముండనంచు నెంచు నీ
వెనుక నచించు నిందలను ♦ వింటివె! లోకము మాయ నేర్తు వే. 28

ఉ. నాకు నిహంబు మోక్షముల ♦ మార్గములన్నియుం జూడవచ్చు నీ
వేకరువెట్టు తత్త్వచయ ♦ మేమియు నం దగుపించం బోవ దీ
చీకటి కాంతి నాకము ♦ చెంగట నాట్యము సేయ నెంచు నీ
వేకరణీక నచించెద వి ♦ సీ! సెలయేళ్లను రాస్తు మొట్టునే! 29

ఉ. మానవలె నేటికిన్ వగచు ♦ మార్గము లేమ నివాళి బట్టి మీ
దేవుని గొల్వ కొండతని ♦ దీనన మీకు త్రిలోక సాధకం
బై విలసిల్లుం గంచు మది ♦ మందిర నొంద [illegible] లోకమున్
మీ [illegible] చీకటిక్ బడి [illegible] ♦ మీలో తమ్ము [illegible] త్రిప్పుపోకడే. 30

గీ. మాట చెప్పుచు వేదాంత ♦ మాటిగాలి
గాను గెద్దుల వలె నాగి ♦ కపలంబోదు
మాటను [illegible] కథ మున్ని ♦ మార్గముల వి
[illegible] ♦ [illegible] 31

సీ. [illegible] చీకట్లు ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]

ఈ తపోవనముల ♦ నీతరుచ్ఛాయల
వసియించలేదు కై ♦ వసముకాదు
ఈమంత్రతంత్రాల ♦ నీహోమజపముల
సాధింపజనదు క ♦ ష్టములముపోదు

తే. తెగి జితేంద్రియపదము సా ♦ ధించి యీ ర
హస్యము విధూతకులినాంక ♦ మైన తెరవు
మబ్బు తెరలనుచించి ప్ర ♦ మాదశర ప
రంపరలలోన నిన్ను ద ♦ ర్శింపఁగలవు. 32

చ. జడలుధరించి దండకము ♦ జార కమండలువల్క-లాజినం
బడరెడు భిక్షకుండు నశ ♦ నాశను తండులకక్షపాలతో
కడుపును నింపుకోఁదలఁచి ♦ గానముచేయుచు పోవు చూచితే
చెడి యతివై తపోమహిత ♦ సిద్ధిని జెందుట కేవియత్నముల్. 33

సీ. తపసుజేసితినంచుఁ ♦ దలఁచెదవేకాని
తపసులో మర్మంబు ♦ తరచినావె
తపసు నాపోజ్యోతి ♦ తరఁగల వెన్నాడి
వెలుఁగులో వెలుఁగయి ♦ నెలయుచలయు
అవలనాదబ్రహ్మ ♦ మై సోహమైశాంతి
రేకెత్తి మనసును ♦ లేపవలయు
మనసులేచినమీఁద ♦ మాయమాశ్రైపోవు
మాయలో మహిమల ♦ మరుగుకలదు

తే. అదెసమాధి యున్మనీయంబు ♦ నదియె జీవ
దేహముల రెంటి విడఁదీయు ♦ తెరవు కఅవు
దీర నానందవాగ్ధిని ♦ దేలిపోవు
నావ! నాయన్న, తపసుక ♦ న్నావ నీవు 34

శా. రేలన్ జెట్లవిహంగపంక్తులు నిశా ♦ శృంగార మిూక్షించి యీ
వ్యాళంబేటికి నింగిబట్టెను జనా ♦ వాసంబు కంపింప ర్ణ
ల్లోలంబయ్యె జగంబు పూర్వరజ నీ ♦ లోలత్వమేపార నీ
వేళన్ బాడును క్రొత్తప్రాతలు మహా ♦ వేదాంతముల్ వింటివే. 36

ఉ. జానపదంబు నీతగుల ♦ చాటున సైకత సీమలందు పం
తానకు నాడుపిల్లలు రు ♦ తంబున గొంగలు క్రొక్కు చెర్వు చఱ
దాన జగంబు మట్టి ప్రపు ♦ దంబులఁ బుచ్చును దుఃఖమన్న మూ
ర్ఖానకుఁబోకు మీతపసు ♦ కాదనువారు నెఱుంగ రేనియున్. 37

సీ. తెల్ల తెల్ల వారనీ ♦ తెలివిలోఁ గోళ్లను
కాకులు కూసెనే ♦ వేఁకుజాము
స్ఫురియించె నే పిల్ల ♦ తెస్మరల్ వీయుచు
పూల/సుగంధాల ♦ మోసి తెచ్చి
ఆయంతరిక్షాన ♦ ఆవేగు చుక్కలో
ఆవెల్లఁదనము నీ ♦ కర్థమైన
దా! పదా! యిది నీ ప ♦ దార్థంబుగా నర్థ
మైనదా! యెన్నాళ్ళ ♦ కైన గాని

తే. నీవు పడికట్టుమాటల ♦ నేకరవిడి
పాడుచున్నావు నీశ్వర ♦ భక్తి పాఠ
ములు మహాయోగివలె నవి ♦ మోక్షమిడవు
నీ నిజంబంత నీలోనె ♦ నెగడుఁగంటె. 38

గీ. వీడ్పులోనవ్వు నవ్వులో ♦ నేడ్పు తొంగి
చూచు చున్నది మా కంట ♦ చూచువారి
కీ రహస్యాలు తెలియును ♦ నితరు లేమి
చూడనేర్తురు ప్రకృతిలో ♦ సొగసులరసి. 39

మ. బహుదూరాన నిపాతవాతములలోఁ ♦ బాశేదో విన్పించు నీ
యిహ సంబంధము లేదు దాని కమర ♦ త్రోచ్చా విభాసంబు దోఁ
చు హిమాంశుండునుదోఁచుజ్యోత్స్నఁదలపిం♦చున్ భ్రేమరూపంబులే
కుహనా సంస్కృతి లేదు వింటివె యతీ ♦ శ్లోకాకారు మేఘుంబులన్.

శా. ఏదో కిన్నరపాటఁబాడు నది నీ ♦ కిష్టంబుగాకున్న నీ
వా దారిన్ బడిపోకు నీమనసులో ♦ నారాగరూపాప్తియే
లేదో మోదము బంధరూపమని నీ ♦ బుద్ధిన్ వితర్కించితో
కాదో! కాదనలేము గాని సొగసున్ ♦ గారింపఁగాఁ గర్జమే. 41

సీ. ఆలకించే దేమి ♦ యాలాటి దృశ్యాలు
శూన్యాల చూపులు ♦ చూడనచ్చు
ఆలపించే దేమి ♦ యాకాశ వీధుల
మబ్బు రథాలు శే ♦ బ్దములు సేయు
నడచిపోయే దేమి ♦ కడల పగ్గాలు ము
క్కలుజేసి నూర్ధ్వాలో ♦ కముల కెగయు
మాటలాడే దేమి ♦ మాయలో మహిమలు
పాలవెల్లి నుతించి ♦ పడయునప్పుడు

గీ. వేణువునుబట్టి పూరించు ♦ వేళలందు
నొకరి కానందమును మఱి ♦ యొకరి కేడ్పు
వచ్చు నిజమేదొ తెరచాటు ♦ మాటుపడి ర
హస్యమార్గాల నడుచు హా ♦ స్యములఁబడుచు. 42

శా. పాతాళంబు పెకల్చివచ్చెను సుషుః ♦ ప్రాజ్ఞ్యోతి యీరీతి సం
ధ్యాతత్త్వంబు సిజావకాశము నిధి ♦ ధ్యానంబు గావించి నీ
ప్రాతల్ క్రొత్తలు పెట్టి పాడెదవు నీ ♦ ప్రావీణ్యమేపార నీ
చాతుర్యం బెవ రాలకింతు రది వా ♦ చాగోచరంబౌ నొకో. 43

ఉ. ఆ వెఱుగందు నేను గల ♦ నారయ నీవనుకొన్న వేల్పులే
డావల మృగ్యమై శబళ ♦ మై కనుపించెడు చిమ్మచీఁకటిన్
నీవు నిమీలితాక్షుఁడయి ♦ నిల్చిన-చోట విశాలమైన నీ
కేవల స్వస్వరూపమునఁ ♦ గేంద్రము నేనని, జూడు నెచ్చెలీ. 44

చ. ఇతఁడొక యైంద్రజాలకుఁడు ♦ నీత్రఁగకుంచె జగత్త్రయంబులన్
బ్రతినవహించి జూపు పది ♦ వస్తువుఁ గాదనుకొండు వానిలో
మతి జడభావ మొందదియె ♦ మాయ నిమిత్తములన్ని నిట్టి సం
గతి గలవే గతాగతముఁ ♦ గాదని యీ తెరదాట శక్యమే. 45

గీ. వెతకుచున్నాము మమ్మిమా ♦ వెనుక ముందు
జన్మ జన్మాంతరంబులు ♦ జారిపోయి
గడ్డివలె లేచి చేటుల ♦ వడ్డ జీవి
యే విధంబున ముక్తి వీ ♦ క్షించునోయి. 46

శా. నిద్రా ముద్రితమైన నీతలపులో ♦ నిర్వాణ తేజంబు యే
సద్రూపంబును మోసి కానఁబడె నా ♦ సౌదామినుల్ చీఁకటిన్
ఛిద్రంబున్ బొనరింప నేర్చె నది నీ ♦ జీర్ణాశయ భ్రాంతిలో
భద్రాకారముఁ జూపు నా యమృతసా ♦ మ్రాజ్యంబు సామాన్యమే.

ఉ. నాకు యతీంద్ర పంక్తియొక ♦ నాఁ డెదురైజని వారి వారి నా
నా కలనాదవాదకల ♦ నంబున స్రుచ్చిలు ప్రేమతత్త్వ మం
దేకరువెట్టి పాపభవ మీ ♦ శ్వరునందొక రాగమంచు నీ
లోకము వృత్తిభేదముల ♦ లోఁ జెడిపోయె మతాల పేరిటన్. 48

శా. ఈ సంసార మసారమైనను మహా ♦ ఘోచ్ఛ్వాస విహారక్రియా
వాసంబుల్ విడనాఁడ వెప్పటికి తే ♦ వఁ బ్రహ్మ జిజ్ఞాసచే
నా సంస్కారము బోవు గాని యది యూ ♦ హా మాత్రచైతన్య వి
న్యాసంబందు లభింపఁబోవము జడా ♦ ధ్యాహార పర్యంతమున్. 49

శా. రోళ్ళంబాడీరొ నీ నిజంబు సము దీ ♦ ర్ణోదగ్ర భావాల నా
కళ్ళన్ బెట్టిరొ రంగవల్లికల ము ♦ క్కారుల్ విడంబించి యా
కళ్ళాపుంచిన మీఁద నీ తెరఁగు వ్యా ♦ ఖ్యానాల తెంపేమి మీ
యిళ్ళక పూజలుసల్పుఁడీ యమృత స ♦ ద్భక్తిక ముముక్షాప్తికై.

ఉ. ఏటినిఁదేలి యీ పడవ ♦ యేకడనుండి యెవండుఁదెచ్చె మి
న్నేటికిఁ బోవుదారి యిది ♦ యెన్నఁడు గాదు తదీయయత్న మా
పాటిదిగాదు నీ సుడిని ♦ బడ్డ విధంబది నేరకున్న దీ
పాటికి నింటిమార్గమునుఁ ♦ బట్టుటకర్జ మగైన సాధ్యమే. 51

ఉ. ఓ వెదురా ! మహాగరిమ ♦ నున్న ద్వాదాత్మకు వేణుకూపమే
లా వరియించెదో సె? భవ ♦ లాలసబుద్ధి జడావభావ మం
డే విలపించు రంధ్రముల ♦ నింపి నఖంబుల నోటనొంపి నీ
లావును సన్నగిల్ల, నబ ♦ లత్వముఁ గూర్తురు పోకుపాటకై. 52

శా. ఆశాంతంబుల నుండి యీ వెలుఁగున ♦ వ్యక్తధ్వనుల్ ప్రేమసం
దేశంబుల్ జలదంబులక మెఱసి దో ♦ తెంచుక సమాధిన్ జడా
దేశంబుల్ దిగజారు నీమరుగు ను ♦ ద్దీపించి నీ స్వాంత మా
యాశన్ బుచ్చిన మోక్షలక్ష్మి యెదుకై ♦ యర్థించు విశ్వాకృతిక

సీ. ఆకాశమేది ని ♦ రాకారమేది నీ
శూన్యభాండంబులు ♦ జూచు నీకు
రసమేది రవసుధా ♦ రస మేది రాగాలు
యండమావులజాడ ♦ నిరుకు నీకు
మతియేది విబుధసం ♦ మతి యేది చదువులో
సాహిత్యవీధుల ♦ జనెడు నీకు
ప్రియమేది మనసులో ♦ బ్రియమేది శుష్కవా
హిని సైకతముల వ ♦ సించు నీకు

తే. ఇదిగో సెలయేళ్ళు హృదయ వా ♦ కిళ్ళ ముందు
పాతి మోసులెత్తినో బ్రేమ ♦ పాథములను
నేర్పుచున్నవి తరగల ♦ నెపముచేత
వాసనలమీరి నత్తపో ♦ వసతి కోరి. 54

ఉ. ఈకథకుండు మాకు విని ♦ పించిన సత్యము మోహనాటక
ప్రాకటపుంచు నెంచితిమి ♦ పాపము మోసముఁజేయునట్టి యీ
వ్యాకరణాంక మీగతిర ♦ హస్యములన్ విడఁజెప్పి నిట్టి య
స్తోకమనీష కేవలముఁ ♦ జూడఁగరాదు ప్రవక్తలందొగిన్. 55

ఉ. క్రుంకునినుండు సీనిశల ♦ కున్ దెగ్గ్రతెంపులులేవు నిద్రలం
దుంకువఁజేసి యీరజని ♦ యూసులుఁ జెప్పుచునున్నదా రహ
స్యాంకముఁ నాలకించు మన ♦ సంయమిలోకము వెల్లడించలే
దింక జనాపవాద ముద ♦ యించె నిసీ! విను నెవ్వఁడాడినన్. 56

ఉ. పట్టి జలాంజలిన్ విడిచి ♦ పాడెము హారతిపాటలోన నీ
కెట్టి స్వతంత్రతున్నదో యి ♦ సీ! విధియందు నిషేధమందు మీ
కట్టి స్వతంత్రతున్నది మ ♦ హోమహితంబగు ప్రేమపాథ మీ
కట్టడితత్త్వవేత్తలకుఁ ♦ గాదు తపస్సున త్యాగశూరయన్. 57

చ. విధియు నిషేధముల్ విడిచి ♦ పెట్టితివేల స్వతంత్రజీవిత
ప్రథితవిలాసముల్ పడయ ♦ వచ్చితివా! యవి నిష్ఠకంటె న
త్యధికతరంబు కష్టముసు ♦ మీ! యపకీర్తి శిరానఁబెట్టి యీ
పృథివి తృణంబుకంటె కడు ♦ హీనునిగాఁ దలపోయనేర్తువే. 58

శా. పాడైపోతివి చోటుబాసితివి యీ ♦ పాషండవేదాంతమం
దాడన్ గల్లలుబొల్లులల్లి మృషలన్ ♦ వ్యామోహాముల్ పెట్టి మై
నాడన్ జీవసమాధిగన్నవిచల ♦ న్నాదంబు మోక్షంబుగా
పాడన్ నేర్చితివేమి మోకథకుఁడా! ♦ బాఁతుది దోతెంచగన్. 59

చ. ఒరు లపచారములొ బడెడు ♦ నూసులు నేకరుఁబెట్టెదేల నీ
తెరఁగున గాథగాథలను ♦ దించుకుఁబోయెదుఁగాని లేవఁగా
నెఱుగవు తెల్లవారునిఁక ♦ నేటికి నాటకపాత్ర గానమా
థురి జెడకున్న యందమిడ ♦ దోయి యదేపసిగా ధ్వనించినఁ. 60

ఉ. శూన్యముఁజూచి నీవు నగ ♦ శోభిత దివ్యసరిత్తటాది ప్రా
వీణ్య రమావినోదఫల ♦ విశ్రుతి సేర్పడఁగాంచుచుంటి వా
వవ్యము మాకుఁజూపెదవె! ♦ బొయసిగూర్మిని నిన్నుఁ గొల్తుమో
మాన్యుఁడ! రొమ్మొగుద్దిజను ♦ మార్గముమంచిదిగాదుచూడుమీ. 61

ఉ. మాకు సుషస్సు సంధ్య లను ♦ మాటలువచ్చునుఁగాని వానిలో
లోకముఁజూచుభేదముల ♦ లో నొకటైనను గానుపించ దా
రాకయుపోకయుఁగృహము ♦ ప్రాంగణముక్తకవాటమట్లు తా
మై కనుపించు నీసొగసు ♦ నందు రహస్యము లెల్లకన్పడున్. 62

శా. ఏదో చెప్పఁగవచ్చుచుంటి పది ♦ నీకేరాదు మాకుమ్మడిన్
వాదంబుల్ పచరించు నీసుసుఁగులో ♦ వాయెత్తితే యర్థముల్
భేదించుఁ బదుమాసవాసరము మై ♦ రేయంబుదుష్కర్తి యా
పాదింపఁ లలనాప్రసంగముల వి ♦ శ్వాసంబు వేదాంతమే. 63

ఉ. ఆ పరసిన్ సరోజములు ♦ నప్పటినుండియు బొయలే దదే
వాసము తేటి పెట్టుకుని ♦ పాడుచునున్నదిగాని నీకు స
న్న్యాసమునచ్చెనేల యది ♦ యైనను పూర్తిగవచ్చినట్లు వి
శ్వాసము లేదు కారడవి ♦ వాసము వాసనలఁ వెలార్చునే. 64

ఉ. ఆసవమందు నీకుపరి ♦ హాసము మాటలయందు బ్రహ్మజి
జ్ఞాసనిషేధముల్ విధులుఁ ♦ గాదనలే వలభావదాస్యమం
దే సముపాసితంబు నిటు ♦ లేమిటి దాఁకుమూఁత లీ యుప
న్యాసములందు తాత్త్వికమహా ♦ శయముల్ ఘటియింపవెంతయున్. 65

ఉ. దేవుఁడొకండు నాత్మకునుఁ ♦ దిక్కొకటేయనుచో జగంబు నే
ద్రోవకులాగెదోయ్యియి ♦ తోఁచినతోఁచని యెండమావులం
చేవో పచించినావు మతి ♦ హీనుల సామెత లంతరిక్ష సం
భావితముల్ విదుండు నిజ ♦ వస్తువులం గను రెండు వేరుగన్. 66

శా. ఊహామాత్రములన్ బ్రసంగముల నే ♦ వోవచ్చు దృశ్యాలు సం
దేహంబుల్ పచరించువస్తువులలో ♦ దీపించు తార్కాణముల్
మోహావేశములన్ సతంబులనుచున్ ♦ బోధించు నీసూత్రముల్
దేహభ్రాంతిని బాపలేవు నిజసం ♦ దేశంబు మైజూపుమా. 67

ఉ. కాలెడుకష్టి దగ్ధమయి ♦ కాష్టములన్ జితిబడ్డధూళితోఁ
బోలి నశించుచుండ మతి ♦ బోయినజీవికిఁదావు స్వర్గపా
తాళము లుండునన్న మతి ♦ తార్కికుఁడా! యొకటన్న వాదమిం
కేలనిజంబు బోర్లఁబడె ♦ నేగద! దీనికి దారియున్న దే. 68

గీ. ఈరహస్యంబు మాటల ♦ నెఱుఁకఁబడదు
ఈముడిని విప్పువారు లే ♦ రేమినేతు
మాదిమధ్యాంతరహిత మై ♦ నట్టి యాత్మ
కేదినిజమైన తావు నిం ♦ కేది తెరవు. 69

గీ. వాదభేదాలలో తత్త్వ ♦ గాధ తేల
లేదు యతియు ఫకీరు మ ♦ ర్యాదలందు
తార్కికులనోళ్లుగట్టించి ♦ తాళములను
వేసి రనుభవమందు జూ ♦ పించి నిజము. 70

చ. యతికథకుండుఁగాఁడు యతి ♦ యాకథకుండనిఁ గొందరందు రా
యతి మతిమంతుఁడన్నిట న ♦ జాండముఁజూచు నిపాఁదీపమ
ట్లుతులిత సత్కళాకలిత ♦ మైన నినాదమునాలకించి యా
గతి శ్రుతిఁబెట్టిపాడుఁ దన ♦ కన్నను స్వర్గములేనికైవడిన్. 71

చ. జపములు సంధ్యాలుఁ సలిపి ♦ సాకి "నఖండము" బట్టుకొన్న ని
ష్కపటుఁడు సాధకుండు నరి ♦ షట్కముఁబాసి కళాప్రపంచమం
దుపకృతిబోయిపోయి విభ ♦ ఓజ్జ్వలమైనదశన్గడించు దా
నవుడు సదూర్ధ్వగామియయి ♦ యాత్మనెఱుంగునుఁదన్ను తానుగఁ.

కం. నేను వరబ్రహ్మం బది
దానంచు నెఱింగి తఁకుఁ ♦ దానై దపమం
దానంద మొందువానికి
గానఁగఁబడు తత్త్వగాధ ♦ గాథలు తోలఁగన్. 73

మ. భగవద్భక్తిగతించువారల మహా ♦ భాగ్యంబు లైశ్వర్యముల్
నెగడంబోవు లయాంతసన్నిభరణా ♦ గ్నిజ్వాల లే తెంచి యా
యుగమేకాల్చు తదీయభూరజము ♦ నుద్యోగించి యాయీశ్వరున్
బొగడఁ గ్రమ్మర తజ్జనాగమము లా ♦ మోదింప రేకెత్తెడున్ 74

సీ. రణదుందుభులు మ్రోయు ♦ రాలును చుక్కలు
శరవాహినులుపొంగి ♦ పొరలు పెద్ద
ప్రళయకాలానల ♦ జ్వాలలువీచు ఘూ
ర్ణిల్లునుభూమి ము ♦ న్నీటమునిఁగి
ఆకాశవీథుల ♦ నర్కబింబంబు ము
క్కలుముక్కలై కాంతి ♦ తొలఁగిపోవు
కొండలుపగిలి బ్ర ♦ హ్మాండంబు బ్రద్దలై
పాతాళగంగ యే ♦ పాఱు పోరు

తే. నెత్తుటేరులు పొంగు ♦ నువ్వెత్తుగాగ
కలిమహారౌద్రమునను ది ♦ క్కులకు బొఱు
జ్ఞానసభ్యుడ! నీతపో ♦ సాధనమున
వాని మడియించి నిజము కా ♦ పాడుమయ్య. 75

హాఫిజ్

౧

జయ మిూవెజ్జునిరాక నాడిని పరీ ♦ ఘున్ జేయు జీసస్సు ధు
ర్జయ దుఃఖాల వెలార్సు కశ్రువుల; జో ♦ స్యంబొడుచుంటిన్ ద ఢ
క్కయ తేజస్సున కేనెకా దవసి "మూ ♦ సా" వచ్చి యాచించు ని
శ్చయ మిూవీటికి వచ్చునారలు నిరా ♦ శన్ ఓయిరే యెవ్వరేన్.

౨

గమ్యస్థాన మెఱుంగ రెవ్వ; రటులే ♦ ఘంటానినాదాగమా
దేమ్యంబుల్ తెగిమ్రోగు; నాసవము ♦ తెమ్మా యెల్ల రేయాసకో
సామ్యత్వంబు ఘటింతు; రీవనఘగ్గా ♦ క్రుయ్యంబు ప్రశ్నింప కా
సామ్యం బే నొక యార్తనాదమున వి ♦ స్పష్టంబుగా గాంచితిన్.

౩

వ్యాసనరుజాభరత్వమును ♦ వాకొన నేరికినైన దోచినగా
శ్వాసనము ముక్కునున్న నదె ♦ సంతసమం చని యెంచుకోమ్మా; ఓ
రసికుడ! నీవు హఫిజుని ♦ రాయిడి వేట మరల్ప వచ్చితో
పసచెడి డేగ యీాగలను ♦ బట్టగ వచ్చినయట్లు గాదొకో!

౪

ఉ. ఓచెలి! భద్ర మిూచపక ♦ మొండు నొసంగుము; పంచిపెట్టు మీ
కాచగతాసవంబు కుతు ♦ కంబని తోచెనుగాని యిప్పు డా
లోచన సేయగా నిది య ♦ లోక మహాకఠినావశేషమై
దోచెడుఁ జూచితే గడప ♦ దుస్తర మింకెవ రెన్ని చెప్పినన్.

---

* పారసీకమహాకవి హాఫిజ్ పద్యముల కనువాదము.

౪

ఉ. ఒంటిను నెక్కిపోవు నిత ♦ డొంకు సుషస్సునఁ జల్లగాలి వెన్క
వెంటఁ గుళాయికుచ్చు కడు ♦ విహ్వలలీలను విప్పి విప్పి త
న్నంటిన బ్రేగుపీఠి మృగ ♦ నాభి సువాసనలఁ బెలార్చు నొం
డొంటి పిలాసజూటకుల ♦ నుండి ప్రియోహ్వదయాలు త్రుంపగఁ.

౫

ఉ. నీ నిజచూర్ణగామి ప్రియు ♦ నిఁ నిరసింపకు ; నీతపస్సులో
నీ నిరవద్యమైన జప ♦ సిద్ధి నీధువ ముంచుచున్న వి
న్నాణముఁ జూపి కాదనకు ♦ నాథునిమించిన మూఁడులోకముల్
గానగరావ ; యీ నిజము ♦ గానని వారు దరిద్రులేగదా !

౭

ఉ. ఆ ప్రియురాలికై చనెదు ♦ యానమునఁ వెత లేదు ; సంతత
శ్రీప్రద మైనవైభవము ♦ శ్రేయముగూర్చు సతంబు ఘంటికా
స్వప్రతిపాదకధ్వనులు ♦ సందడి సుంత యెఱుంగనయ్యె వి
ద్యాప్రతిపత్తి నానెలవు ♦ దాక ప్రయాణముఁ జేసితీరెదఁ.

౯

ఉ. చీఁకటిరాత్రి పెద్దనది ♦ చెంగట తుంగతరంగమాలికా
లోకనఁ జేసి దూఁకి చను ♦ లోపల సంక్షుభితంబు నోపఁగా
లేకను నొడ్డునుండి యన ♦ లీలను వ్రేల్మిడి మేలమూడి చీ
కాకిడుకూళ వ్రేమగల ♦ క్రైపు నొకింత యెఱుంగనేర్చునే.

తారా శశాంకము

సీ. ఇంటింటికిని భిక్ష ♦ కేడైన నొకడు
యన్న మిమ్మని ముష్టి ♦ నడుగునాఁడు
వైరాగులనుగూడి ♦ మసలుచు సుఖ దుఃఖ
ములు పంచుకొని ప్రొద్దు ♦ పుచ్చునాఁడు
చినిఁగి జీర్ణంబయి ♦ చెన్నారు చేలంబు
చుట్టి నేలను బడి ♦ జోగునాఁడు
పస్తులు సేయుచు ♦ పాటలు పాడుచు
పుడమిని దిట్టుచు ♦ పోపునాఁడు

తే. ఒక్క నాపొట్టకై దుఃఖి ♦ ముఁడేఁ గాని
నేఁడు దినమెల్ల జనుల కా ♦ పాడి వారి
జీవనోపాధికై సేవఁ ♦ జేయనలసె
నకట! రాజ్యంబు దుఃఖ భో ♦ జ్యంబు గాదే.

తే. సౌధముల పంక్తి, కాల్బల ♦ సాధనములు
డాబుడీబులు, మిసిమిసిపా ♦ టూ బడాయి
బూటకపు వేషభాషల ♦ పొలుపె గాని
యకట! రాజ్యంబు దుఃఖ భో ♦ జ్యంబు గాదే.

తే. అవనిరాజ్యంబు చేఁజిక్కి ♦ నైన నాకు
నిది మహాదుఃఖజలధి; యిం ♦ దీదవలసె
నిది మహారాగరసము నా ♦ కిదియె శోక
భరిత దావాగ్నిగాఁ జిక్కి ♦ వలసి వచ్చె.

తే. లేమికంటెను కల్మియే ♦ లెస్సయైనఁ
గాని, వేదనా దోదూయు ♦ మూన మూన
సమున కే కల్మి హేతువో ♦ సహజముగను
నదియె నరకంబు వేఱు లే ♦ దవనియందు.

తే. అభిలషింపకు ధనము సౌ ♦ ఖ్యంబుకొఱకు
అభిలషింపుము సహనంబు ♦ నహరహంబు
అదియె నీకు మహాభాగ్య ♦ మగును గాని
రాజ్యభారంబు భారంబు ♦ ప్రణుతచరిత.

తే. రాజ్యపద్ధము లేకుంటచే ♦ రాజ వగుట
అభిలషించెదు గాని రా ♦ జ్యంబె యున్న
దుఃఖభోజ్యం బటంచును ♦ దూఱఁగలవు
లేనిదానిపై కడుప్రీతి ♦ మానవులకు.

తే. ధనము భౌన్యంబు జ్ఞానంబు ♦ త్యాగభోగ
కారణం బని తలపోయఁ ♦ గలవు గాని,
ఆ యధార్థంబు విన్న నీ ♦ యాత్మయందె
బోధ పుట్టును ధనికుల ♦ రీతిఁ గన్న.

చ. ధనికుఁడు సేయుదానము య ♦ థార్థముగా నది పుణ్యమిచ్చు నం
చనుకొనఁబోల దాతని ను ♦ ద్ధార్థమె యర్థ మొసంగుఁ గాని, స
జ్జన సహకారదీక్షమెయి ♦ సాకఁడు, చూడఁడు వానివేడఁగాఁ
జనియెడుకంటె పస్తుపడి ♦ చచ్చుటయే పదిరెట్లు మే లగున్.

తే. ఇట్టి హీనమైన ♦ యీ రాజ్యమును ధన
కనక వస్తునిచయ ♦ కాంక్ష జేసి
విఱ్ఱవీగి పాప ♦ భీతి విసర్జించి
చెడుటకన్న వేఱె ♦ చెడుగు గలదే.

ఉ. కావున, నాకు రాజ్యమును ♦ గౌరవమున్, యశమున్, ధనంబు, భో
గావలిచిత్తవృత్తి వల ♦ దంచును వేడితి మున్ను; గాని యీ
దేవుఁడు నాలకింప కిటు ♦ దీనత మాన్పు నెపంబు బెట్టి మి
థ్యావిభవంబు గూర్చి కడు ♦ దైన్యదవాగ్నిని బెట్టె నామదిన్.

తే. రా జనుచు ప్రజలన్న బై ♦ రాగి నేను
నే కిరీటంబు పెట్టిన ♦ నాకు చియగు
చేడకన్న ఘనం బని ♦ చెప్పఁబోను.
అధికములు స్వల్పములు మన ♦ స్సుండె కలవు.

*జీవగీతము

ప్రణుతమై, యుభేదమయి, నీ ♦ రంధ్రమైన
వెదురుపొదయందు నానంద ♦ విలసనముల
సహచరులఁ గూడి తల యూక ♦ సమున కెత్తి
సహజ తేజఁబుతో విలా ♦ సములఁ దేలి
కాలవశమున ముక్కలై ♦ కత్తికోతఁ
బడి జలంబుల లుప్తమై ♦ పైకి మరల
వచ్చి వికలాంగకములతోఁ ♦ బరగునట్టి
మురళి యేమేమొ కథలు చె ♦ ప్పుసు వినుండు-
వెదురుబిడిసుండి ననుఁ గోసి ♦ వెతల డించి
చెక్కి బహురంధ్రములు చేసి ♦ నొక్కి నొక్కి
యూపుచున్నారు ఇటు నటు ♦ నూపి యూపి ;
దాన నాకేమి సౌఖ్యప్ర ♦ దంబు గాని,
అవని యూనందమున నోల ♦ లాడవచ్చు
ననుఁ గైకొని యూమచు ♦ పొన్న నెక్కి-
జగము చక్కిరతో నింపఁ ♦ జాలె నొకఁడు
గోవు లశనంబు మానెనో ♦ గొల్లచేడె
లట్టి నిర్వాణమైరో యే ♦ మైనఁ గాని-
చారు యమునాతరంగిణీ ♦ సలిలమింక
పాడుచున్నది ఆనాటి ♦ పాటలెల్ల,
వినుము నేనందు మూర్తీభ ♦ వించి యుందు
నాకొఱకు వాఁడు వెదకి వె ♦ న్నాడుచుండు
అపుడె ముగియఁగలేదు నా ♦ యాత్మచరిత

---

* మసనవీ అను పారశీక తత్వగ్రంథమునుండి.

మురళిగా నంట నాకెంత ♦ పరు వటన్న
నేను నా నిజవాసంబె ♦ యేగుకొఱకు
చూచుచున్నాను నాబుద్ధి ♦ సొబగ దేమొ
పరల నావంశమునఁ జేరి ♦ వఱలుకొఱకె.

వ్యసనపడఁచుంటిఁ గాని భ్రా ♦ వ్యాప్రదీప్త
గానమని మీరు భ్రమపడ ♦ వలదసుండు
భ్రమము వర్జించి నా పరి ♦ భ్రమణవిధము
తెలిసికొనఁగోరువా ♦ రున్నఁ దీరుబడిగ
వినుఁడు మీ స్వీయచరిత్రమే ♦ కనెద రందు
మీరు నావలె వ్యసనమే ♦ కోరుకొంద్రు
వీరు వా రనుభేదంబె ♦ విడుచుకొంద్రు
జారిపోయిన భాగ్యంబె ♦ సంగ్రహింత్రు
మఱచిపోయిన స్వపదంబు ♦ తిరిగి కొంద్రు
కడచిపోయినకాలంబు ♦ గడన నేర్తు
నట్టితత్వంబు వెన్నతో ♦ బెట్టుచుంటి
నేను వగచెడి దేమున్న ♦ నింక నాకు
పరగ నాతొంటిరూప వై ♦ భవము తిరిగి
రాదనెడు బెంగ హృదయాంత ♦ రాళమందు
జీర్ణమై, దాని భిన్నంబు ♦ జేసి విడువ
రంధ్రములు వక్షమునఁ బడె ♦ రాలుపడగ
చిక్కి సగమయి దుర్బవస్థఁ ♦ జెందవలసె
యేది యెటులైనఁగాని నా ♦ యాదిరూపు
రావలయుననన్న ప్రేమాగ్ని ♦ ప్రజ్వరిల్లి
కాల్చివైచెను దానిలోఁ ♦ గలియునట్లు
చేయునెడ నేను మఱికొన్ని ♦ ఛిద్రములను

పేసికొని పాట్లపాడెద ♦ దోసిలొగ్గి
ఆ విషాదాంతగానంబు ♦ నస్మ దాప్త
విమల వంశాభివర్ణనా ♦ విలసనముల
పరిణమించును నింపు సొం ♦ పారినట్లు
నే ననేకులతోఁ గూడి ♦ యేగినాను
మంచిచెడ్డలవారితో ♦ మసలినాను-
కాని, నాకొక్కఁడును మిత్రుఁ ♦ డైనవాఁడు
గానరాలేదు తన యను ♦ మానమండె
నిలిచి యెవరును నా గుట్టు ♦ తెలియలేరు
నా రహస్యము నా యత్నపు ♦ ధారలకును
వేరుగా లేదు గాని నా ♦ విధమెఱుంగు
వారు గనరారు; అందఱి ♦ వల్ల కాదు
అంజురపుకాయ ప్రతిపక్షి ♦ కథనమగునె
యేది యెవ్వారు వచియింప ♦ నెంతవారు
భ్రాంతులకు నాత్మ స్వాతంత్ర్య ♦ భావ మేది!
కంధి యెఱుఁగదు తనలోని ♦ కల్మషంబు
వృక్ష మెఱుఁగదు తన పుష్ప ♦ విభవభరము
ఎట్లొగియుండినవారి వై ♦ ఖరులె వేరు.

సంకేతనము

ఎవరు చెప్పేది కాదు వి ♦ నేది కాదు
చూచుటకు రాదు చూపించు ♦ చోటుకాదు
ఈ జగన్నాథశాలల ♦ నేతరంబు
లైన ప్రాగభావంబుల ♦ నవలద్రోసి
బోదసికుహారాల వి ♦ చ్ఛిన్నదగ్ధ
కాండపటముల పెక్కు బ్ర ♦ హ్మాండజీవి
తములఁ బొర్లించి శూన్యధా ♦ మములకేసి
దృష్టి మరలించె దాన నిం ♦ కేమి కలదో ?
ఈ యగాధ సత్యంబులో ♦ నేమి కలదో ?
ఈ యహస్సుల సంధ్యల ♦ నేమి గలదో ?
ఈ రహస్య మెందుండి యీ ♦ తీరు తీరి
తోరణాలు గట్టుచుండె వా ♦ గ్తోరణులకు
బారుగా నిందపాలయి ♦ పట్టువడ్డ
నన్నుఁ బోలుమురళి యొక ♦ టున్న దదిగో
ఈ మురళి గుండెతూట్లు న ♦ న్నెన్నొన్నె పెట్టు
కొని మహాబాధ నెల్లెత్తి ♦ కొసరి యేడ్చి
చెప్పవచ్చు నందెన్నెన్నొ ♦ ముప్పులుండ
వచ్చుఁ గాని, దానివియోగ ♦ వాసరములు
పెద్దగాధగా జడలల్లి ♦ పెరిగిపోయె
జిలుగుచ్ఛిద్రాలు మైనిండ ♦ నలముకొనియె
" పెక్కుచేతుల నోళ్ళలోఁ ♦ జిక్కిపోతి
నింక నాకేది శాంతి యిం ♦ కేమి కాంతి
వంతల నితాంతచింత లా ♦ క్రాంత మయ్యె "
నని గతించినజన్మ జ ♦ న్మాంతరముల
నేకరువు పెట్టు తనగుట్టు ♦ నాకళింప

ఆరవాభంబు కన్నీళ్ళ ♦ యనఁగ కురియ
నాకణాంబులు మీరుమ ♦ త్యాలఁబోలె
నెంచుచున్నారు కావని ♦ యింగలములు ॥ ఎవరు ॥

ఈప్రభాతాల నిశల భే ♦ రీలపైని
వేణుపుకు పెట్టి వాయించి ♦ విహ్వాలంబు
లైన రాగాల రేకెత్తి ♦ యూలపించు
నీ యధోముఖ పాషాణ ♦ మృణ్మయిని ద
లంచుకొన్న దీనిని వల ♦ పిచు చంద్ర
రేఖ కాసారతీరాన ♦ రేల మెఱసి
పోవు, ఖద్యోతలవలీ ల ♦ తా వసంతి
యూసులాడుచు నువ్విళ్ళు ♦ లూరుకనుల
చూచి నవ్వుల హాస్యాల ♦ సొక్కిపోయి
మధురసాస్వారసముల మా ♦ మాటలాడి
వెక్కిరించుచునున్నారు ♦ వేవిధాల
ఈ మహాదృశ్యమందు నే ♦ మేమి గలదో
ఈ మహాప్రేమ విశ్వమున ♦ మేమి కలదో ॥ ఎవరు ॥

ఈ యతుకుమారిజీవిత ♦ మీ బ్రతుకు ర
వంత విశ్రాంతిలేని వి ♦ హ్వాల దృగంచ
లంబు ! భావదాస్యంబు, వి ♦ లాసవిసర
మైనరోదసీకుహర లా ♦ స్యంబు, దగ్ధ
ప్రణయపథముల నగచాట్లు ♦ వడ్డ నశని
పాతములమోల ఈనేల ♦ పాతుకొన్న
కాల పాశాలఁ జిక్కి ము ♦ క్కలయి పోయి
వేల జీవింపవలయు నిం ♦ కేమి యాశ
లతల జీర్ణాడవలయునో ♦ వెతలఁ దగిని ? ॥ ఎవరు ॥

భ్రాంతి

వెడదలై స్వచ్ఛమైన నీ ♦ బెదురు కనులు
కులుకు జవ్వన మొయ్యార ♦ ములుసు సుధలు
జిలుకుపలుకులు రత్నాల ♦ తళుకులీను
చిన్నిపొన్నారి! నన్నేల ♦ చేరినావు
లీల నిద్రించు న న్నేల ♦ లేపినావు
జేపు మాపనకుండ నీ ♦ రూప మవని
ధూళిధూసరతలమున ♦ దొర్లి దొర్లి
ప్రొద్దుపోడుచుట క్రుంకు టే ♦ ప్రొద్దు చూచి
యెఱుగ నీలోక మెట్టిదో ♦ యెఱుగనట్టి
ప్రాణు నన్నేల కరమునఁ ♦ దట్టినావు
భస్మధారుని నన్నేల ♦ పట్టినావు
కరకురాలను తాకునే ♦ గాజుదివ్వె
అనలమును నాశ్రయించునే ♦ యంబుజంబు
యెఱిగి నాచులో చిక్కునే ♦ యీతగాడు
పాముకలుగునఁ జొత్తురే ♦ బ్రతుకువారు
నారి, యీలీల నన్నేల ♦ కోరె దీవు
ప్రేమలో నాకు పాండిత్య ♦ మేమి గలదు
సొగసులోఁ జూడ నాకేమి ♦ చోటు గలదు
రాగమునఁ దేల నాకేమి ♦ రసము దెలియు
తెలియ కీ లీల నన్నేల ♦ పిలిచినావు
పిలిచి నన్నేల యీరవ్వ ♦ పెట్టినావు
వలపులవలంతి మరుని ప్రాం ♦ జిలులబంతి

యింతి రత్నాలదొంతి చే ♦ మంతి కుసుమ
కాంతు లీను సీతాంత శృం ♦ గారమైన
మేను దొలకాడ మేఘాల ♦ లోన మెఱపు
మెఱసినట్టుల ముత్యాలు ♦ కురిసినటుల
స్వర్గతేజంబు భువి దిగి ♦ వచ్చినటుల
నీవు నడుచేయి యిట్లు రా ♦ నేల బ్రాల
గేలిసేయఁగ నన్ను నీ ♦ కేమి తోఁచె
మేలమూడఁగ నిట్లు నీ ♦ కేల తోఁచె
నేల చేబవ లీ లీల ♦ నిద్రవోవు
జడగృహస్థుడ నగు నన్ను ♦ పడఁతి నీవు
గోరఁజెల్లునె యో సుకు ♦ మార చారు
పూర్ణచంద్రనిభాస్య నీ ♦ బోటి బోటి
నెందరు తపోధనులు గోర ♦ కుందురొకో
వారి వరియించి మించి ప్ర ♦ పంచసుఖము
లందఁగారాదె నీచంద ♦ మందకత్తె
లీడు జోడయి నినుఁ గొని ♦ యూమచుండ
వాని వర్జించి నిర్జిత ♦ వైభవుండ
నైన నన్నేల కదిసెద ♦ వతివ నీవు
ముండ్లపై బండ వచ్చితే ♦ ముదిత నీవు
పస్తుపడి యుండ వచ్చితే ♦ భామ నీవు
అనిన నాలేమ సవ్వి యూ ♦ నో నటించు
మెఱుపు మెఱసినరీతి సుం ♦ దరవిలాస
భాసమాన మనోల్లాస ♦ భరిత యగుచు

పులకితశరీరయై కర ♦ పుండరీక
ముసఁ గల గులాబిపూదండ ♦ పొదలుచుండ
మెడను వేసి నమస్కార ♦ మిడి మృదూక్తి
నినయె కన్నీళ్లు కాల్వలై ♦ యాననమున
పారుచుండ ప్రేమరస మే ♦ పాఱుచుండ
శశివి నీవైన నేనొక ♦ నిశిని గానో
శరధి నీవైన నేను ని ♦ ర్ఝరిని గానో
భవుఁడ వీవైన నేను పా ♦ ర్వతిని గానో
ఇంక నర్ధాంగ మియ్యవో ♦ యేమొ చెప్పుమ .
ఇంక నెడఁబాటు బాయవో ♦ యేమొ చెప్పుమ
అనిన తేజంబు రసమున ♦ నైక్యమైన
తెరఁగు దోఁచె నచ్చట వధూ ♦ వరుల తెరఁగు
మబ్బు విడిపోయె కడు శాంత ♦ మబ్బె నంత
నిదుర తొరగెను కథ నిఁగి ♦ నిలిచిపోయె.

బంతి

అదిగో పగటెండ సిన్నెత్తి ♦ నాకళించె
ఆయుషస్సు తిరోధాన ♦ మయ్యో ననలు
వాడె ఖగములు పొలములు ♦ నైపులరచె
ఆట కట్టేయు రేమి యీ ♦ పాటికయిన
కందిపోయెను బంతి యీ ♦ క్రందనమున
కాలనిహతిని బూడిద ♦ పాలయి తన
సోయగము చెడ నిందల ♦ సొమ్మసిల్లి
యుల్లమును తలక్రిందయి ♦ యుద్ధతి చెడి
మాసిపోవని మచ్చలు ♦ మానసమున
పెట్టుకొన్నది యతుకులు ♦ పెట్టుకొన్న
దింక చెరఁబట్టి దాసి నే ♦ డ్సించనేల
పట్టుకో నేల నేలపైఁ ♦ గొట్టనేల
గోడు గని చెంపపెట్టును ♦ గోడపెట్టు
తిన్న దీబంతి కెంతటి ♦ తెలివిలేదో
నేల మోదువారలవంక ♦ నే ప్రియాన
వచ్చుచున్నది నిను వీడు ♦ నిచ్చలేదు
చూచితే దాని యభిమాన ♦ సూచనంబు
అట్టిప్రియురాలి నేలను గొట్టు ♦ చుంటి
వకట! దయలేనివారి చ ♦ ర్యలు నిషేధు
బంతి కెంతటిప్రేమయో ♦ పలుక లేము
ప్రేమ యేకపక్షంబు గా ♦ వింపరాదు
ప్రేమపాశాలు నేర్పిడు ♦ ధామమేది
స్వార్థ మీలోక మెన్నాళ్ళు ♦ పట్టుకొన్న
దొరక దీమాయ నాటకాం ♦ తరవినూత్న

శోభల నెపాలజ్జలశల ♦ స్రుక్కి సొక్కి
నాటకం బాడి జీవిత ♦ నాటకమును
మురిగియ నీబంతి యత్మించు ♦ మూర్ఖ యగుచు.
అగ్ని కబళింప నీబంతి ♦ యరుగుచున్న
దాహవంబులు వెన్నాడ ♦ నభిలషించు.
పైకి క్రిందికి నిది పోవ ♦ పగువులెత్తు
బంతి! నీకధోలోకమే ♦ వాసభూమి
గానగెద్దుకు బోలె నే ♦ గానికైన
కాక, తిరిగిన నిండేమి ♦ కలదునీకు?
ఆడి యాడి విన్నట్లుతే ♦ తోడివారి
వెంట నేమూలకో నిన్ను ♦ విసరివేసి
పోయెదరునుమ్ము విసిగి వా ♦ పోవవలదు
నీకు నీ తోల్లిరూపు రా ♦ నేరదింక
నీవు నీ వాసనావాసి ♦ తేతరంబు
లైన యాసలనుడివి ఆ ♦ యాపపడదు
నీవు నిమ్న సోపానాల ♦ కేగెదేల
ఏళ్ళు పాఱును, వెనుకకు ♦ మళ్ళవెపుడు
పూలు రాలినచెట్లను ♦ ముట్టుకోవు
నీవు నిను మోదువానికై ♦ పోవుచుంటి
వతని సోయగమును చూడ ♦ నరుగుచుంటి
వతనిచేతిని విడువ గా ♦ దంటి పకట
ఏమి నీవెట్టి నీవు పో ♦ వేమి నేరు
గా రసాతలమునకు నీ ♦ దారి దూరి?
ఈవు నేనును నొక చోట ♦ నిరికి పోయి
పోల్చుకొందాము జీవిత ♦ మూల విధాలు,

ఉండిపోయేదేమి?

౧

ఉండిపోయేదేమి?
నిండివచ్చేదేమి?
రెండురెండేవాటి
నుండితేలేదేమి?

౨

బ్రహ్మాండమందులో
పాతివేసిన మీవ
బ్రహ్మావమని ముక్కు
మూసికూర్చోచాలా?

౩

ఆదర్శములుకొన్ని
అద్భుతంబులెకాని
పాదాలుమోపేటి
పాటిచోటేముంది?

౪

ఎవరికెవరులేరు;
ఎవరికేదీరాదు;
చవిలేనియీపాట
చాలించరాదా?

ఓ

ప్రొద్దు పొడిచేవేళ
ప్రొద్దు కుంకేవేళ
పద్దన్న రాగాలు
వాలి పోతాయా?

ఓ

ప్రేమలో లేనట్టి
పేరుసొగ సేముంది?
ఆపూట యీపూట
లో మనసు పెట్టునా?

ఓ

పిచ్చి రాలేపువ్వు,
వచ్చి వాలేపిట్ట
మెచ్చి చూచే దేరు?
ముచ్చట్లు మూన్నాళ్ళు

ఓ

పారాణి పెట్టినా
పాదాల మెట్టినా
దారిలో ముంగుర్లు
జారి పోతాయా?

౯

బుగ్గపై చేర్చుకొ
పొడిచి నవ్వేనవ్వు
యెగ్గులగ్గుల నెంచ
నెవరితర మానో?

౧౦

ముసుగులో కేరింత
రసికతకు సింగార
మొసగు నెన్నొసటి బా
సటలు చూపించాయి.

౧౧

ఊడల్లో ఊయ్యాల
ఊగుచుండే ఊసు
పాడల్లో చెప్పితే
అర్థ మవుతుందా?

౧౨

కడుపులో కదిలేటి
కబురు కాస్తే కాని
అడిగితే ఆకొంప
లంటుకొని పోవా?

౧౩

ఈ ముళ్ళదారిలో,
ఈ మాపు ముసుగులో
ఏమాట చెప్పినా
ఏమి లాభము లేదు.

వాణి

నింపుజవ్వనమునఁ దూఁగు ♦ చుండుదాని
చారు సౌందర్య సకల ల ♦ క్షణముదాని
ధవళ కేతకీకుసుమగా ♦ త్రంబుదాని
జిగినగవు వెన్నెలలఁ బర్వఁ ♦ జేయుదాని
తరళనయనాంబుజంబులఁ ♦ దనగుదాని
కలిత రత్ననూపుర ఝళం ♦ ఝళలదాని
లలిత నవపల్లవాధర ♦ మలరుదాని
కరము ఘనసారగంధ వి ♦ గ్రహముదాని
అవఘళించెడు కంకణా ♦ రవముదాని
అలరులను మించు కోమల ♦ మైనదాని
కాంచనము దెచ్చి కరఁగి వి ♦ గ్రహము బోసి
నవమణిప్రోత వివిధావ ♦ యవము లుంచి
మెఱుఁగువెట్టిన పాంచాలి ♦ కరణి మెరయు
పాటవము గల శృంగార ♦ వల్లి యనఁగ
నొప్పుదానిని నొయ్యార ♦ మొప్పుదాని
నొక్కవంకను, కవితను ♦ నొక్కవంక
చూచినార మాలోచించి ♦ చూచినార ;
మాతొడవు లీతొడవులకు ♦ భాతిగావు ;
ఆసొగసు లీసొగసునకు ♦ వాసిగావు ;
ఆవిలాస మీవిలాసాన ♦ కలఁటి యయ్యె ;
అది త్రికాలసబాధ్య మి ♦ య్యది యబాధ్య
మది ప్రకృతిబద్ధమలీన మి ♦ య్యది యమలీన

మది యనేక పరిగ్రహా ♦ మిది యనేక
జనపరిగ్రహా సాహిత్య ♦ జన్మభూమి
వివిధపుష్పాసవంబుల ♦ వెలయు సీమ
అఖిల సౌగంధముల నెల ♦ వైనతావు
ఏదియును దీనిసాటి రా ♦ లేదు మాకు
మామనోహర కాలంబు ♦ మాప్రతిజ్ఞ
మాజవంబుయు సత్వంబు ♦ మావివేక
మంతయును సాహితీనదీ ♦ ప్రాంతమందు
కామ్యకర్మనో నిష్కామ ♦ కర్మముననో
దగిలి సదసద్వివేచబు ♦ ధములు వదలి
ఈ తనూయాత్రగడప నూ ♦ హించినాము
ఈ శరీరసుఖంబు వ ♦ ర్జించినాము
ఈశ్వరుఁడు వచ్చి మాప్రేమాల ♦ నివిగోయుచు
సర్థరాసులు పోసిన ♦ స్వార్థబుద్ధి
వదలి కవితకై యంజలి ♦ ఘట్టువార
మంటియే గాని యొండేది ♦ చింతలేదు
కలిమిలేములు నిలువెల్ల ♦ గాల్చుచున్న
క్షుత్పిపాసలు మావెంటఁ ♦ జొచ్చుచున్న
తిండి లేదని బంధువుల్ ♦ తెగడుచున్న
తిండులంబులకై భామ ♦ తడవుచున్న
దేహాయని కానువీసంబు ♦ దీనమతిని
కోరఁబోము మా కవితా కు ♦ మారి దెచ్చు
కార్థిధనమున్న చాలు మా ♦ కార్తిలేదు

కలము మాచేత్త నన్న దుఃఖంబు లేదు
రసము గ్రహియించు వారున్న ♦ రట్టు లేదు
కాల మొకరీతి నిలువదు ♦ గడచి పోవు
ఇదియె మాతపస్సని నివే ♦ దించినాము
ప్రకృతి పువ్వులలో దిద్దు ♦ రంగులట్లు
కోకిలము కంఠమును విప్పి ♦ కూయునపుడు
వరలు నవ్యక్తమధుర ర ♦ వంబులట్లు
వాణి మాకావ్యమున కట్టి ♦ వన్నెబెట్టి
మమ్ము చరితార్థులను జేసి ♦ మనుచుగాత.

సగర్భవృత్తి

జగము మాయాప్రధానమో ♦ స్వప్రకాశ
కమొ చిదాభాసరూపమో ♦ కాంచలేము
సాగసులసు దీసి వరించి ♦ చూపలేము
శాప మిడి దీని యుద్ధతిఁ ♦ జంపలేము
ద్వాదశార్కులు కబళించి ♦ నై చుటకును
పదునొకండు రుద్రులఁ ♦ దినివై చుటకును
వెస నవబ్రహ్మాలను మ్రింగి ♦ వేయుటకును
యుగయుగాంతరముల ♦ మార్చి నెగడుటకును
కాలమున కిది తోడ్పడుఁ ♦ గాదె మఱియు
ధూమకేతుసిపాత ని ♦ ర్ఘాతములకు
ప్రళయమేఘౌఘ నిర్ఘాత ♦ పతనములకు
చండ హాలాహలానల ♦ జ్వాలలకును
రాక్షసామర సంగ్రామ ♦ రంగములకు
నోర్చి యెప్పటి కప్పుడు ♦ నుదయశిఖరి
బొడము భాస్కర తేజఃప్ర ♦ పూర్ణకళల
నైక్యమై వింతగాఁ దోచు ♦ నట్టి జగము
నీ కరాశ్వతపదవి రా ♦ నేర్చు నెట్లు?
ఒకట నీలోన నీశ్వరుఁ ♦ డున్నవాఁడో
ఈశ్వరునిలోన నొకట నీ ♦ విమిడినావో
చెప్పఁగాలేము, మాకది ♦ చేతఁగాదు
నీవిచిత్రచరిత్రంబు ♦ నీప్రసంగ
మభీమతార్థంబు లీజాలి ♦ నట్టి వగుట
గీతమును గూర్చి పాడెదఁ ♦ గేలు మోడ్చి
మంచి చేయుట కర్హమో ♦ మాను టొప్పో

తెలియు దాశాప్రధాన భూ ♦ వలయమందు
చూరగొనబడుచుండె క ♦ స్తూరి యుంట
పాపమెఱుంగని హరిణ శా ♦ బకము కంపె
తగులములు నొందుచుండె దం ♦ తములు నుంట
తత మహాభీల మత్తదం ♦ తావళంబు
తొలసబడుచుండె ఘంచిము ♦ త్తెపులు నుంట
సభి డాగిన యూణి ము ♦ త్యాలచిప్ప
త్రుంపఁబడుచుండె వాసనల్ ♦ దోఁగుచుంట
బంతి చేమంతి మల్లికా ♦ ప్రసవచయము
వీనిబట్టి విచారించి ♦ తేని గుణము
హానికారణ మయ్యె నే ♦ మనఁగవచ్చు
సృష్టియంతయు నీరీతి ♦ చెలఁగుచుండె
మేలు చేసినవాఁడనే ♦ మ్రింగు జగము
చెలిమికానిని మోసంబు ♦ చేయు జగము
జగము తప్పన్నదే ♦ వృత్తి నలుపుచుండె
కోకిలము గ్రుడ్లు పొదుగంగ ♦ కాకిచేల?
జుంటితేనెను మానవుల్ ♦ జుఱ్ఱినేల?
వృకమునకు మాంస మశనంబు ♦ బెట్టనేల?
తరుణి గర్భాంతమున బిడ్డ ♦ దాఁచనేల?
మనుజరక్తంబుచే నల్లి ♦ మనుచు లేల?
ఏల యంచు విచారింప ♦ నేల జగము
ఏమిచేసిన సాగ దీ ♦ యిహమునందు
ఓషధీశుని మ్రింగు రా ♦ హువు కడంగి
అప్పుగొనువాని యిలు మ్రింగు ♦ నసలు వడ్డి
అన్ని భాగ్యంబులను మ్రింగు ♦ నల్సుహితము
హితము వలసినఁ గల్ల ద్దె ♦ హితమునందు.

ప్రేమ గానము

అగచయంబుల స్రోతస్సు ♦ లరుగుదారి
శాద్వలంబుల సురభిళ ♦ శ్వసనములను
చిగురుజొంపాల రాలెడు ♦ నిగురులందు
సాంధ్యరాగంబు రాగాన ♦ సమయునట్లు
ఇంపుసొంపార వీణ వా ♦ యించుచున్న
వెలఁదిప్రేళ్ళలో జీవంబు ♦ వోయునొక్కొ
తంత్రులే పాడుచున్నవో ♦ తలఁపరాదు
పాట్ల కేకినోరె కా ♦ వలయునొక్కొ
పరభృతాంగనాగళమె కా ♦ వలయునొక్కొ
మ్రోడు వీణగ మార్చి యా ♦ మోహనాంగి
పాడుచున్నది నేల మ్రా ♦ న్నడిన జీవ
కోటి ప్రేమరసాబ్ధిలో ♦ గ్రుంకిపోవ
పాటలోపలి సాహిత్య ♦ పంక్తులందు
అక్కరాలను రాలు నీ ♦ రై వధూటి
దానిలో ప్రతిబింబిత ♦ మైనపగిది
తోఁచుచున్నది కాంతి దో ♦ బూచు లాడ
తూగు నయనాబ్జముల కాంతి ♦ తొణకులాడ
గానవాహిని జగము శ ♦ ర్కరను నింప
దంపతులు మోదవార్ధి య ♦ ర్థింప వేడ్కఁ
జూచుచున్నవి చుక్కలు ♦ చూట్కొ లలర
మబ్బు తెరలను దీసి, ప్రే ♦ మ యెదమోసి

నే ననంత మహేశ్వరేశ ♦ నిరతవిరహా
దుర్ని మిత్తాల మొత్తాలు ♦ దూరగి తూరగి
పొంగి పొరలెను దుఃఖ న ♦ ముద్రమందు
నిలుపు నీరయిపోవ త ♦ జ్జలధిలోన
నావయై యేగుచున్నది ♦ నా మనంబు
దానిపై నెక్కి యింతి కుం ♦ తలము లూరగ
బోసికొనుచున్న దెలుగొ వి ♦ కాస మొప్ప
రాగ మానందవనులకు ♦ లాగుచుండ
వీణ నావను నడుపు చు ♦ క్కానినీలి
పంచుచున్నది నాద ప్ర ♦ పంచమునకు
నాదపంజరితాగ్ని చే ♦ నావ దగ్ధ
మై మహా తేజమున లీన ♦ మయ్యె తుదకు.

౧

తే. గీ. నగలకంటెను శీలమే ♦ భాగసు సతికి
సతికిపతికంటె వేరె దై ♦ వతము లేదు
సతి పతివ్రత గల్గునం ♦ దారమరయ
స్వర్గ మగునంచు నార్యోక్తి ♦ చాటుసతము

౨

తే. గీ. రమ్యకమనీయ యౌవనా ♦ రంభవేళ
రవికలోనున్న పైటలో ♦ గ్రాలుచున్న
ఒత్తుకొని వచ్చునట్టి యా ♦ యువిదచనుల
చూచుకంబులు తలలూపి ♦ చూపుచుండె.

జాతీయవిద్య

పొలముల గింజ లేరితిని ♦ పోయి కులాయములన్ వసించు ప
క్షులు మధుపానమత్తమతి ♦ జొక్కెడు తేటకొలంబు, వన్యభూ
ములఁ దిరుగాడుసత్త్వములు ; ♦ భూజములున్, సచరాచరంబు లే
వలనను జాతివిద్య కుల ♦ పాఠముగాఁ బఠియించు నిత్యమున్.

మ. జననీవర్గము జన్మభూమిచయమున్ ♦ జాతీయవిద్యానమా
ర్చనముల్ సేయఁ బ్రపంచమంతయు నము ♦ త్సాహంబుతో నందు మా
తెనుఁగుం బాస రసానుమోదమున నెం ♦ తే నింపు సొంపారు దీ
నిని పూజించెడువారిభాగ్య మిఁక వ ♦ ర్ణింపంగ సామాన్యమే.

మ. అరయన్ గోవిదకోటి లోకమునఁ గ ♦ ల్యాణంబు చేకూరఁ బ్రే
మరసోత్పాదిత జాతిగీతములు ర ♦ మ్యంబొప్పఁగాఁ బాడి సో
మరసాస్వాదనమత్త చిత్తు లెలుగం ♦ గారాని మాధుర్య ధు
ర్యరసోత్సాహము నింప నింపొసఁగు కా ♦ వ్యంబన్న సామాన్యమే.

చ. వనము రసాలసాలమునఁ ♦ బాడెడుకోకిలగానభక్తి యిం
పునను మఱి సొంపునింపు నవ ♦ మోహనగీతము కోవిదుండు పా
డును సిదురించుసంఘము క ♦ డుంగడు భావరస ప్రపూర్ణమై
కనులను విచ్చి మూసి రవి ♦ గాంచినపద్మచయంబుకై వడిన్.

శా. జాతీయప్రతిభా విభాసగుణ వి ♦ జ్ఞానప్రదంబైన వి
ద్యాతేజస్సముదాయ మజ్జులు దినాం ♦ తఃప్రాయులౌ వారికిన్
ప్రీతిన్ గూర్పక పోవఁగాక నిజ మా ♦ తృప్రేమతో పాటు స
చ్ఛ్రేయంబుల్ వికసించు నానస బ్రకా ♦ శించున్ స్వసః ఘాఘుముల్.

సీ. గగనవీథిని సుధా ♦ కరుణఁ బెన్నెలఁగాసి
భూమి సానందాబ్ధి ♦ ముంచినట్లు
మొల్లమల్లెలు గులా ♦ బులు నొత్తుఁగాఁ బూసి
వెలలేనిచెలువు గా ♦ వించినట్లు
మధుమాస సంధ్యా స ♦ మయ రాగరుచి రాగ
రుచి ప్రజావతియందు ♦ సుసిచినట్లు
జంత్రపాంచాలికా ♦ చయము సుధాముధు
రసము పాత్రలఁబోసి ♦ యొసఁగినట్లు

తే. నేత్రపర్వంబు పులకిత ♦ గాత్రమహిత
మానసికసమారాధన ♦ మండితంబు
దివ్యసౌఖ్యంబు నిచ్చు జా ♦ తీయవిద్య
అట్టివిద్యను సంఘంబు ♦ లాశ్రయించు.

తే. దేశభాషలఁ దెల్లట్లు ♦ దిసినారో
లేక సహజమాధుర్య ♦ శ్లోకరంబు
గలదో గీర్వాణవా ♦ ణిని నొ గాదనంగ
జేయుదున్నది యొండేది ♦ సేయలేదు.

తే. అఖిలభోగ్యాలవాలమై ♦ యలరుమాకు
సీమ్ని కార్థము లేవేళ ♦ నిచ్చు మాకు
అట్టి జాతీయవిద్య మా ♦ యాత్మలందు
నిలుచుఁగావుత తేజంబు ♦ నిలిచునట్లు.

సంశయము

ఈ మంచు కొండల్లో
ఈ మిట్ట పల్లాల
ఈ మబ్బు యీ మాపు
ఈ మాడ్కి నేనుండిపోనా
ఈ మానుగులో నేకలిసిపోనా

ఈ చెట్టు ఈ తీగ
లీ చేల ఈపూల
ఈ చిత్ర చిత్రాల
జూచి నే నాగిపోనా
పేచి నేనై కలిసిపోనా

ఈ గొడ్డు గుహలలో
ఈ గోగు పొదలలో
ఈ గోరువంకల
మూగి నే నుండిపోనా
ఈలాగు నేసం దాగిపోనా

ర

ఈ యేటి దారుల్లో
ఈ యెల్లు లీ పుల్లు
లీ యిసుక పుంతల్లో
నాయంత నే దూరిపోనా
నాయంత నేనై యుండిపోనా

గ

ఈ చదు మూగల్లో
ఈ చిమ్మ చీకట్లో
ఈ చట్టు బండల్లో
నాచిత్తో నుండిపోనా
దాచిత్తో నుండిపోనా

ఙ

ఈ యేరు గాలిలో
ఈ యడవి వీధుల్లో
ఈ యాకు పొదలలో
నే యొంటిగా నిల్చిపోనా
నే రాయినై కలిసిపోనా

చ

ఈ కారు మేఘాలలో
ఈ కొండ పొంతల్లో
ఈ కోదు కొంపలా
నాక మంచెంచుకోనా
యేకమై నే యుండిపోనా

౫

ఈ పక్షి పాటల్లో
ఈ పూల చెట్లల్లో
ఏపూట కాపూట
నే పాడుకొని నిల్చిపోనా
ఈ పాటలో నే కలిసిపోనా

౬

ఈ తిప్పలీ తిన్నె
ని తీరు సెలయేరు
ని తోట లో పిట
లే తావులని చూచుకొనా
నా శ్రోవలనె నే వెళ్ళిపోనా

౧౦

ఈ పుణ్య భూముల్లో
నా పూజ సలుపుచూ
ఈ పండు ఫలములా
నా పొట్ట నింపుకోలేనా
నా ప్రొద్దు నేగడపుకోలేనా

౧౧

ఈ పంట కోలతో
ఈ పొలము పండించి
నా పాటచే జగము
నే పాలనము చేయలేనా
నేనా అలీషా నౌన కాన.

విరహము

చ. అసువులు నోటవచ్చినవి ♦ యక్కట నీకయి నిల్చియుండె నో
బిసరుహనేత్ర నీచరిత ♦ వెన్కను వచ్చిన లాభమేమి నిన్
కసిమస వీడునే పలపు ♦ నన్ గలశక్తి నినున్ దహింపఁగా
నసియని రాకపోయిన శ్ల ♦ శాపమునొందక రాకపోదువే.

జీవగీతము ౫

1. మురళిచే వినుకథ కట్టు ♦ మొదలుపెట్టి
తన వియోగార్తి వెలిఁబోసి ♦ కొనగడంగి
వెదురుబిడెమున నను గోసి ♦ నదియె మొదలు
అస్మదాప్తవిషాద స్ప ♦ రాప్తిచలన
నశ్రువులు రాల్చుచున్నవా ♦ రాలుమగలు
ఏను కోరిన దేమంచె ♦ యీయురమ్మ
విరహమున ముక్కముక్కలై ♦ వెలసెనేని
అస్మదాప్తవిషాదంబు ♦ నన్నయింతు
ఎవఁడు నిజనివాసమును బాసి ♦ యేగునొక్కొ
వాఁడదేచోటు తిరిగి పో ♦ వఁగఁ దలంచు ॥మురళి॥

2. నే నసేకులతోఁ గూడి ♦ యేఁడ్చినాను
మంచిచెడ్డలవారితో ♦ మసలినాను
గాని నాకొక్కఁడును మిత్రు ♦ డైనవాఁడు
గానరాలేదు తన యను ♦ మానమండె
నిలిచి యెవరును నాగుట్టు ♦ తెలియలేదు
నారహస్యము నాయశ్రు ♦ ధారలకును

వేరుగాలేదుగ్గాని యీ ♦ వీక్షణములు
శ్రోత్రముల కది సిగ్గయిం ♦ చుటకు రాదు
తనువునకుఁ బ్రాణమును బ్రాణ ♦ మునకు తనువు
దాగి లేను గాని కనెడు ♦ దారి యెవరి
వాడుతన లేదు చూచిన ♦ వారు లేరు ॥ముర॥

3. ఈ మురళినాద మసురు గా ♦ దింగలఁబు
ఎవఁడియొద్దను నీయగ్ని ♦ యెసఁగఁబోదో
వాఁ డధోగతిఁ బడి చెడ ♦ నలసి వచ్చు
కూర్మిగల యగ్ని మురళిలోఁ ♦ గూర్పఁబడియె
ప్రేమఁగలనుత్త సురలోనఁ ♦ బెట్టఁబడియె
ప్రియుని బాసినవారి కీ ♦ వేణు వాప్త
శరణమగు దీని తెరలు మా ♦ తెరలుచించె
మురళివంటి విషాగ్ని యె ♦ వ్వారును గనరు
మురళివంటి కృతజ్ఞ నె ♦ వ్వారును గనరు
మురళి తెరవున రుధిరోక్తి ♦ ముచ్చటించు
"మజును" పేరుచ్చరితంబు ♦ మాటలాడు ॥ముర॥

4. మురళివలెఁ బల్కువాని మే ♦ మిరుకుగంబు
లున్నవని యెంతు మొకటూదు ♦ చున్నవాని
నోట దాఁగె రెండవకొన ♦ పాటనిపను
బాష్పములు రాల్చుచున్నది ♦ బయలునందు
దీని నాదృష్టిగలవారె ♦ తెలియఁగలరు
దీనిమర్మ మామర్మము ♦ లోనఁ గలదు
దీనిరవ మాతఁ డూదుట ♦ లోనఁ గలదు

నిస్పృహుఁడు గాని యాస్పృహ ♦ నేరఁ డెపుడు
పలుకు వెలఁబెట్టి చెవిగాక ♦ గలరె యెపుడు
ఈ మురళినాదమున ఖేద ♦ మెసఁగకున్న
జగతి చక్కిరతో నింపఁ ♦ జాలకున్నె ॥మురళి॥

5. మాధవగను పెక్కుదినములు ♦ మాసిపోయె
మావిపత్తులఁ బెక్కిండ్లు ♦ మరలిపోయె
ఎన్నినా ళ్లేగినను భయ ♦ మెఱుఁగవైతి
వీవు భూతుఁడ వని మది ♦ నెంచుకొనుము
బంధము త్యజించి స్వాతంత్ర్య ♦ పదవి గనుము
ధనమునకు దాసుఁడై యెన్ని ♦ దినములుండు
వబ్ధి గాజుపాత్రను నింప ♦ నదియునొక్క-
దినము సరిపోవు వ్యయము జేసి ♦ నను నీవు
ఆశయను పాత్ర నిండఁబో ♦ దరయ శక్తి
యందు తలమున్నఁగాని ము ♦ త్యములు గావు
ప్రేమచే వేనిదుస్తులు ♦ పిగులునొక్కొ-
యతని కాశామలీమస ♦ మడఁగిపోవు
సుఖివగును ప్రేమ మాయాత్మఁ ♦ జొచ్చి నీవు ॥మురళి॥

నా కేటి సిగ్గు

ఆచికొంటిని ప్రణయ ర ♦ త్నాలగసుల
కొల్లగొట్టితి ప్రేమ ని ♦ గూఢసీమ
దోచుకొంటిని విరహా ♦ ణాచీ జూచి
సంగ్రహించితి రాగ ర ♦ సంబుడంబు
పాలుగూడితి ప్రణయ ర ♦ త్నాలగసుల
నింక నస్తేయ మేది నా ♦ కేటిసిగ్గు
ఇంక వ్రతభీతి యేది నా ♦ కేటియెగ్గు
మేఘముల తొంగిచూచెము ♦ మెఱపుపసిడి
కుసుమసతు లిచ్చు పుప్పొడి ♦ కుంకుమంబు
కులుకు బేడిసమిూల క్రొం ♦ దళుకు వెండి
శర్వరీకన్య తలమిూది ♦ చంద్రవంక
నెచ్చెలీ ! నీవని యెఱింగి ♦ నెమకినెమకి
దోచుకొనిపోయి దాచుకో ♦ జూచినాను
ఇంక నస్తేయ మేది నా ♦ కేటిసిగ్గు
ప్రకృతిజనరాలి కేదార ♦ రాగరసము
రిక్కగము లంటి రాచు గో ♦ రింట కెంపు
కలువ వగకాని తేట వె ♦ న్నెలలసుధలు
అబ్జసన్నిభ విహృతవే ♦ ణ్యంబకములు
నెచ్చెలీ నీవని యెఱింగి ♦ నిలిచి నిలిచి
దోచుకొని పోయి దాచుకో ♦ జూచినాను
ఇంక నస్తేయ మేది నా ♦ కేటిసిగ్గు
ఇంక వ్రతభీతి యేది నా ♦ కేటి యెగ్గు.

పాతివ్రత్యము

చ. సతులు వివేకవంతులును ♦ సాధ్వులు గావలెఁ గాని విద్యయే
గతి యవరాదు గృహ్యమగు ♦ కార్య మటుశ్రుత మభ్యసించి స
చ్చతురతతోఁ బనుల్ సలిపి ♦ చారుయశంబును పొంది మించి సం
తతి గనుచుండగా భరత ♦ భూత్రి కొఱంతల నెంచనేటికిన్.

క. మీతల్లి మీవిధంబున
వ్రాతయు విద్యయు కవిత్వ ♦ పద్ధతి గనియే
ఖ్యాతిగ మిము గన్నదొ సతి
యై తనతల్లివలె గన్న ♦ దారయవలదే.

తే. విద్యలేనట్టి యువతులు ♦ విధవలనుట
సభ్యమే నాతిజాతికి ♦ సరస మెఱుఁగ
కూరకే చేతికొలఁది వ్రా ♦ యుటకు జంకు
వలదె కోవిదతతి లేరె ♦ వసుధయందు.

తే. స్త్రీ కవస్యంబు చదువని ♦ చెప్పనలయు
చదువు వలదని వారించు ♦ సారమతులు
లేరు మనధాత్రి నిప్పుడు ♦ భారతాఖ్య
భూమి క్రమముగ నభివృద్ధి ♦ బొందుచుండె.

క. చదివియు నజ్ఞానముబడి
పదపడి భ్రష్టైన స్త్రీలు ♦ వారాంగనలన్
పదుగురఁ గాంచగలేదే
చదువు వివేకంబు వలయు ♦ సత్సంతతికిన్.

ఆ. చిలుక చదువగలదు ♦ చిన్నారిశారిక
శాస్త్రచర్చ సేయు ♦ సాహసించు
ముద్దుపళని మున్ను ♦ ముద్దరాండ్రును పిద్దె
నేర్చియున్న గుణము ♦ నేర్చినారె.

క. నీతికి విద్యకు పరిచయ
మేతీరునైన లేదు ♦ హీనాత్ములు దు
ర్జాతులకు విద్య యుండిన
నీతి యలవడదు విరించి ♦ నేర్పినైననొ.

క. పుట్టుకనుండి వివేకము
పుట్టగవలెగాని మధ్య ♦ పుట్టదు విద్యల్
దుట్టతుదకు చదివిన ని
ప్పట్టున వాదించువారి ♦ వాదము చదురే.

క. తెలియని యంశంబులలో
తెలిసినయట్లుల్ నటింప ♦ ధీరగుణంబే
మలకలు తగులంబెట్టిన
బలుగోశాగార మేదొ ♦ బలుకగవలదే.

తే. ధనము దేశంబు విజయ సౌ ♦ ధనము చేత
తురక లార్యులయట్లు సం ♦ గరమునందు
బడసిరే గాని గ్రంథముల్ ♦ బల్మిగాల్పి
లేదు నిజ మింకను తెలియ ♦ లేదు మీకు.

క. సతి సభకేగుట లజ్జా
వతి కది సంగతముగాదు ♦ భరతావనిలో
పతియన్న గౌరవము స
ద్వ్రతము ననుశ్రుతముగాను ♦ పచ్చటకతనన్.

తే. గార్హ్యకృత్యముల్ కులకాంత ♦ గాక యొరులు
చేయఁజాలరు సద్విద్య ♦ చిన్ననాఁడె
తల్లినేర్పును నదియెపో ♦ తరుణులకును
భూషితం బగు సభ కెక్క ♦ దూషితంబు.

క. ఏనాటిసతులు సభలను
న్యూనాధికఫక్కి గదిరి ♦ నుడివిరొ మనకున్
జ్ఞానోదయకాలం బపు
డేనాఁడో వదలిపోయె ♦ నే లీ యుబుసుల్.

సీ. ఆ నాటి యజ్ఞంబు ♦ లీ నాఁడు నున్నవా
వానియర్థము మన ♦ వల్లగాదు
ఆ నాటి పెండ్లిండు ♦ లీ నాఁడు నున్నవా
వానిచ్ఛేదము మన ♦ వల్లగాదు
ఆ నాటి రణవిద్య ♦ లీ నాఁడు నున్నవా
వానివైఖరి మన ♦ వల్లగాదు
ఆ నాటి జాత్యైక్య ♦ మీ నాఁడు నున్నదా
వానిసంగతి మన ♦ వల్లగాదు

తే. నాటిరాజ్యాంగ నీతియు ♦ నాటిఫక్కి
యేదియును మనవల్ల కా ♦ బోదు గాన
ఆ దినంబు లా కాలంబు ♦ లరిగె నిపుడు
ప్రస్తుతపురీతి సవరింప ♦ వలయు జాతి.

క. శ్వేతముఖాంగన్నవలె మన
శాతేక్షణకున్ హితంబు ♦ పలిపిన నది వి
ఖ్యాతయశం బిడ దిల నే
జాతిఖగం బట్లు పలుక ♦ శ్లాఘ్యముగా దే.

ఆ. కోయ కొండజాతి ♦ కోమలు లాత్మనా
థులును పరులు నృత్య ♦ ములు నొనర్చు
నట్లె శ్వేతముఖులు ♦ నల్లారుమ·ద్దుల
నాట్యమూడుము రడె ♦ నాగరికత-

శా. గోషాపద్ధతి మంచిదంచు వడి మీ ♦ రనకే జెప్పగాలేము నం
తోషంబార విపేక్షులైన తమతో ♦ తుల్యోన్నతిన్ బొందు స
ద్యోషారత్న సభాంతరంబు నరుగన్ ♦ యుక్తంబు కాదేని దు
ర్దోషం బన్యులతో సయూటము సదు ♦ ద్యోగంబు గా దింతికిన్.

ఆ. గర్భధారణంబు ♦ కడుకష్టమునకాన్పు
పాలు నీరు పోయు ♦ పసుల నింటి
కష్టపడఁగ నింతి ♦ నోష్ట్రప్రాసిన స్రష్ట
సృష్టి తెగడవలయుఁ ♦ జేడెలార-

తే. బ్రహ్మచర్యంబు వనితకు ♦ బనికిరాక
కాదు బ్రహ్మచారిణియైన ♦ కాంత లితర
దేశమున నెట్టులున్నారొ ♦ తెలియవలదె
వలదు మనకట్టి యగచాట్లు ♦ కలలన్నైన.

క. సతి యతికావచ్చును దు
ర్మతు లామెను బట్టి బల్మి ♦ మానము జెరుపన్
గతియేమి పురుషయతి కా
గతి పట్ట దరాజకంపు ♦ కానలనైనన్-

తే. కడుపులోపల చల్లైన ♦ గదలకుండ
హాయిగా నాంగ్ల రాజ్యాన ♦ నలరుకతన
నన్ని యేనియు సవరణల్ ♦ వన్నవచ్చు
కాని కాలధర్మము: జూచి ♦ కడఁగవలయు.

తే. మీ కవిత్వంబు మీ విద్య ♦ మీ ప్రబోధ
మందముగ దోచె మాకు నా ♦ నందమయ్యె
నందులోపల మీ హిత ♦ మరయుటకును
వ్రాసియుంటిమి గాని దూ ♦ రగను గాదు.

పాపు

౧

మాకు ఇచ్చేదేమి?
మాకు నచ్చేదేమి?
మాకు వచ్చేదేమి?
మాకు బిచ్చంబేమి?
పెట్టబోతారా? లేక
కట్టవస్తార?

౨

మాది మాకుండేది
మాసొత్తు మాసొమ్ము
మాసొంత పొలములు
మాది మాకిచ్చేది
మాకు చెప్పాలా? లేక
మీకు చెప్పాల?

౩

మావారి రక్తంబు
మావారి కండలు
మావారి ప్రాణాలు
ఈనేల బలివేసి
ఈభూమి తెగకోసి
ఈపొలములో దోసి
మేము గడియించి; ఇట

మేము నివసించి
పండించినాము ఈ
ఎండిపోయిన బీళ్ళు
ఖండించినాము దో
ర్దండరక్కసి రాళ్ళు
నిండించితిమి ప్రేమ
రసవాహినులనేల
స్వర్గలక్ష్మిని దింపి
పూజించినాము. అట్లు
రూపించినామ.

ధ

మా నెత్తురేరులు
మా కండపడవలు
మా యుద్ధభూముల్లో
మేము నడిపించి
మేము సాగించి
మేము లంఘించి
మా జన్మహక్కును
మేము గడియించి
మాకున్న తేజంబు
మేము చూపించి
మాకున్న శౌర్యంబు
మేము నడిపించి
మా యెఱ్ఱజెండాను

మేము ఎగశేసి
మా శక్తి మూర్తి
మేము కనపర్చి
మా జన్మహక్కును
మేము గొన్నాము
మా జన్మసార్థ్యము
మేము గొన్నాము

గ

దివి నున్న గంగను
నేల దింపాము
మందిరము సావేలు
మలిపించి నాము
వాసుకిని కవ్వంబు
గా గొట్టినాము.
రాకాసిమూకల
కడతేర్చినాము
మిన్నంటిపోవగ
మెట్లు గట్టాము
వింధ్య హిమాలయా
లెక్క ఏలాము
హాలాహాలంబులా
ద్రావి చూచాము
సప్తసముద్రాల
దాటివెళ్లాము

లంక యిూలంక
కలచివేశాము
సామగానంబుల
చేసి విన్నాము
సోమకాద్యసురుల
చూరగొన్నాము
త్రిపురాసురుల మట్టి
పాతేసినాము
శరవాహినుల నీడ
మేము పెరిగాము
అరిశతఘ్నులు రొమ్మ్ల
ఎసరొడ్డినాము
మమ్మ్ల నేలంచేసి
మా సారు కడతేర్చి
మా సంగతిని మార్చి
మా పైని ప్రళయాలు
మా పైని ఘోరాలు
అగ్ని కురిపించి
మము పరీక్షించి
చూచితివి కాలంబు
ఏచితివి బాణాలు
రాచితివి నేలంట
ఆ చిత్రచిత్రాలు
ఆ అష్టకష్టాలు
అనాటినుండి మూ

ప్రాణాలపై పిడుగు
లెన్నిటినో తాల్చి మా
చెమ్మ కడతేర్చినా
మాపేరు మాడదు
మాజాతి మాయింప
గా లేక పోయావు
నీవల్ల కా దింక
నీశక్తి లే దింక
మేము మా రాజ్యంబు
నేలుకొంటాము
మే ము మా స్వారాజ్య
మేలు కొంటాము
జగ మాచికొంటాము.

౬

కొనఊపి రుంటేను,
కొనచూపు లుంటేను,
వినుఓపికుంటేను,
డబ్బంత మీాయింట
యబ్బంత మాయింట
బెట్టుకొంటామా
తినబిచ్చ మడిగెదమా?

౭

రాట మెత్తిననాడె
ఆరాలు మెత్తెను మీాకు
కాటకం బానాడి
తోక ఝూడించి

మిమ్మల్ని చూడగానే
మీ చెంత చేరింది
ఆదెబ్బతో మీరు
దొబ్బి వేసారు
ఆదెబ్బతో మీరు
సాగిపోయారు

ఓ

దినవెత్త ముంచేను
తినకూడు కనబడితె
ఇనువెంట బోవుచు
ఘనచూచు మాపల్లె
జనము కాపాడెటం
ఘనశోశనంబేది ?
గావించినారే మమ్ము
వీక్షించినారే.

ఈ

ఆ కంచురథములు
ఆ కారుమెకములు
నల్లేరుపై బళ్లే
నడిపించినారు
పాలేరులను బట్టి
పీడించినారు.

౧౦

రాగలలో నున్న
రాగాలు మీగుండె
లాగేటి పికెట్టి
నాగేటిచాలల్లో
మాగొంతుకల కోత
క్రొన్నెత్తురుల మ్రోత
లో దాగియున్నట్టి
యోగ మాయశక్తి
మీగొంతుకల పట్టి
సాగి దీసేకోజు
వేగిపోయె ఛాజు
లాగివేసి రాజు
మీరు గంటూరా?
మీరు వింటూరా!

౧౧

నెలవంక నుదురుబొ
వలి గ్రాలు చెవులు చే
రలగొల్చు కనులు చూ
రలగొల్చు కురులు ఆ
తిలకంబు నుదిటిపై
నలుసంత చేర్చుకొ
నలుపుతో చెక్కిళ్లు

పెలయించు సింగారు
గేల కాటుకల సారు
తులలేని బొరు న
వ్వులపారు రస సము
జ్వలమైన సెలయేరు
ఎలజవ్వనపుతీరు
కలిగెడు బంగారు
పొలముల కాచు
కాపుల తెలుగునేల
వెలలేని వెలయాలి
తెల తెల్ల బోయేటి
తులువల కలకట్టి
కలగూరగంపలో
పలనుంచి దుగ్గాని
పెలకమ్మి అంగళ్ల
గల సోయగముజూపి
పెలయించు కాలంబు
తలచేవు చూచేవు.
ఆలీషా పాటలో
నైక్యమై పోయి
ఆనందవశమయి పోయి.

ఉ. పూజితమై దిగంతముల ♦ మోహ సహాయ విదూరచారు వి
భ్రాజితపుణ్యమార్గము స్వ ♦ రాజ్యరథంబున గాంధి యొక్క రం
డో జనులార! యంచును న ♦ మజ్జ్యలనైలిని బిల్చుచుండె మీ
రా జనకున్ మహాత్మకుని ♦ వెంట పదండి కరంబు మేలగున్.

శా. ఇంద్రుం డప్పుడు గొల్లపల్లెపయి రా ♦ యిన్ రప్పలున్ రువ్వ ని
స్తంద్రుండైనముకారి కొండ తన తే ♦ ర్జన్యగ్రము న్ దెత్తి ధీ
సాంద్రుండై ప్రజ గాచినట్టుల కరమ్ ♦ చంద్రాంధి మిమ్మెల్ల నా
చంద్రార్కంబు సముద్ధరించును స్వరా ♦ జ్యంబున్ ప్రతిష్ఠించియున్.

సీ. హిందూముసల్మాను ♦ లేకమైనా రన్న
గాంధీమహాత్ముని ♦ కతనగాడె
మధుమాంసములు మెక్క ♦ మానివేసి రటన్న
గాంధీమహాత్ముని ♦ కతనగాడె
అన్యదేశపుబట్ట ♦ లంట మాని రటన్న
గాంధీమహాత్ముని ♦ కతనగాడె
దాస్యశృంఖలత్రెంచి ♦ తల్లిగాచి రటన్న
గాంధీమహాత్ముని ♦ కతనగాడె
సత్యమున జయంబు ♦ శాంతిజగంబున
సర్వసోదరత్వ ♦ సౌహృదంబు
సర్వతోముఖముగఁ ♦ బ్రవర్ధిలెనన్న
కర్మచంద్రగాంధి ♦ కతనఁగాడె!

ప్రకృతివిలసనము

చ. సలలిత శక్రనీలమణి ♦ సన్నిభమైన సభంబునందుఁ దా
రల మఱపించి మించు తిమి ♦ రంబుపు రూపడఁగించి కాంచనో
జ్జ్వల జలజాత పుంజముల ♦ ప్రజ్వలతన్ దొలఁగించి వేడ్కతో
గలువలఱేఁడు వెన్నెలలఁ ♦ గాయుచు మోదముతోడ నైక్యమై.

చ. జలకములాడు తామరల ♦ చామ్పునఁ బ్రేక్షణమూలికామనో
జ్ఞ లసితమండలంబులు భృ ♦ శంబుగఁ దన్నిజనాథుపైఁ దమిఁ
జిలుకుచుఁ జంచలేక్షణలు ♦ చిత్రలస త్పరిరంభసంభ్రమం
బులను వెలార్చునప్పుడు ప్ర ♦ మోదము లీనము జెందు కాంతితోఁ.

ఉ. వారనిరీక్షణంబులు వనీ ♦ వాటికలన్ జెలువారు చారు కా
సారములన్ మృణాళములు ♦ సాగి సరోజములన్ వెలార్చు సిం
గారము మీరునప్పు డవి ♦ గానము సేయుచు నున్న యప్పు డిం
పారురసంబు మోదమున ♦ నైక్యము నొందు విలాస మేర్పడన్.

చ. అరవిరులందు సూర్యకిర ♦ ణావళి బంగరుమేలిపూఁతలన్
బరపి నవీనసౌరభము ♦ పాదుకొనన్ బచరించి సంధ్యలన్
దరుణ విలాస కాంతులఁ న ♦ జాడము ముంచి ప్రచండదీధితుల్
తొరగి మనోహరం బగుచు ♦ దోచు రసం బెసఁగుచుఁ గాంతితోఁ.

చ. అలిగి లతాంగి వెండియు ద ♦ యారస ముప్పతిలంగ నాథుపైఁ
గలిగినప్రేమఁ బట్టక వి ♦ కాసముఖాబ్జమునందు లేత న
వ్వాలయ నొయ్యారమున్ వెలికి ♦ నుమ్మలికంబుగ సంచరించి క
న్నీలుకుల నీరు నించుతరి ♦ గూర్మిని హర్షముతోడఁ దేజమున్.

ఎవరు?

ఎవరు నవ్వారి? ముత్యాల ♦ నెవరు రాల్చి
నారు దోఁగు నీ యెల జన్వ ♦ నంబు ధవళ
కేతకీధూళి నెనసి యీ ♦ రీతి సొగసు
సాంధ్యరాగాల రాగాల ♦ సంతరించి
ఎగురుచున్నది వాసనా ♦ హ్నిక సుషుప్తి
మైమఱచిపోయె భ్రమర మిం ♦ కేమిపాడు.
కీటకం బిది దగ్ధ సం ♦ కీర్ణరాగ
రససముజ్జ్వలమైన యీ ♦ రజని తమసు
హస్తములు చాచి యెలుఁగెత్తి ♦ స్వస్తి చెప్పె
నింక ప్రేమపాఠాలు కో ♦ యిలకు నేర్పి
పంపె నెవ్వారు? ఈ నవ్వు ♦ పట్టరాని
అట్టహాసాల దోయిళ్ళఁ ♦ బెట్టి లాజ
లవె తలంబ్రాలు జల్లు ♦ నీలవలినూత్న
పుష్పలావిక కేసి యే ♦ మోముదెట్టి
పళ్ళ నికిలించు నొకరేయి ♦ పట్టు గ్రహణ
కాలమని యెంచదేమి? శృం ♦ గారరవ సు
ధా సముత్సవ మెద ముద్రి ♦ తంబులైన
మచ్చలను మూపఁగలదె యే ♦ మాపుకైన
నవ్వు ముత్యాలు నొడులంచు ♦ నివ్వటిలఁగ
వీరు ద్వారాలు విప్పి రా ♦ రేమిచెప్ప.

కావ్యము

చ. కచ కుచ వర్ణనాలసిత ♦ కావ్యము లెన్ని తెలుంగు బాసలో
ప్రచురములై వెలార్చుచు ప్ర ♦ పంచమునందు చికాకు సేయ వా
ప్రచురము వ్రాతదప్పడము ♦ భ్రాంతిని దెచ్చియు క్రొత్తకుండలో
పచనము జేసిన ట్లగు సె ♦ బాసన నొప్పు చరిత్ర లారయన్.

చ. కవియుఁ జరిత్రకారుఁడు యు ♦ గంబును దేశము కాలభేదముల్
దవిలి విమర్శఁ జేసి తన ♦ దారికి వచ్చు ప్రమాణవాక్యముల్
సవరణఁ జేసి వ్రాయు స్తన ♦ శల్యపరీక్షలఁ జేసిచేసి యా
జవమును లేఖినీలసిత ♦ సంగతి గాంచి నుతింత్రు సత్కవుల్.

మ. ఘను లౌనాసన నొక్కపూతమగు న ♦ త్కావ్యంబు సిద్ధాత్రిఁ జా
లున్, పెక్కేల! నుశక్కి పాత్తములు వే ♦ లున్ వందలున్ బోసి
యచ్చున గ్రుద్దించెను కౌలుకట్ట లవి బూ ♦ జుల్ పుర్వులున్ బట్టిపో
వును కాలంబె విమర్శసేయు సదస ♦ త్పూజ్యప్రకారంబులన్.

పాచకుని చీపు రిది శుభ్ర ♦ వస్త్రములకు
వెల్ల వేయు పచ్చెను నిలు ♦ వెల్ల నదిగొ
గాలిచే ప్రచలితమై వి ♦ కాస వికచ
మైన నెమలి పించముతో స ♦ మాన మనుచు
పోల్చు హాస్యగాని వచస్సు ♦ పోలె నీ వి
మర్శకుని చేతికలము క్రు ♦ మ్మరెడుగంటె
ఈ యుషస్సు సంధ్యారాగ ♦ మిరుల నెనసి
వెలుగు చీట్లు పురుడించు ♦ వేగు చుక్క
చక్కగా నొప్పనిడుకొన్న ♦ సోయగంబు
నవ్వులో పెట్టి యొగతాళి ♦ నివ్వటిల్గ
ఈ యజాడంబు మేబ్రిసుఁ ♦ గో యనంగ
దాల్చి పలికెను నీ ప్రేమ ♦ పాశములను
కుంచెతో రాగరసము నే ♦ కొంచెమైన
పూయఁగలవారు గలరె యే ♦ ప్రొద్దుకైన
ఖిదిగొ మైరేయ భాండంబు ♦ ఇది ప్రశాంత
మైన మధుశాల యిందు వే ♦ దాంతు లుండు
కోలువు కూటంబు జవరాండ్ర ♦ కుసుల రాలు
కుసుమ సౌరభ మదె ♦ నొప్ప కుంకుమంబు
పదములను గ్రాలు పారాణి ♦ పట్టి పగ్గ
ములు వేలార్చెడు జివ్వన ♦ ముల విలాస
లాలసంబు తొల్కాడు మే ♦ ఘూల మెఱపు
తీగ రతనాల కమ్మల ♦ వేగు లందు
గుల్కు ప్రణయిని పెట్టిన ♦ కోపరసము

సీరసము సేయుదగునె యె ♦ వ్వారికైన
ఈయమోహ జీవిత స్పృ ♦ రీయ సుప్ర
శాంతి నష్టపు పారి బా ♦ హ్యాంతరముల
పొంగి పొర్లి పొలాల వా ♦ పోవుపట్లు
జేరి కేదారముల నెట్టి ♦ జీర లొలయ
తిరిగి వెన్నాడి యావేడి ♦ తిన్నెలందు
పారుచున్నది తన పూర్వ ♦ వాసనా ప్ర
సక్తి వదలక యీ నసు ♦ త్సాహమందు
వీదో ప్రళయంబు రూపించు ♦ నేదో గొప్ప
నాశసంబున్న దీ రహ ♦ శ్యాశయమున
ఎన్ని నేర్చినఁ దెలియ లే ♦ కున్నగాని,

శుష్క పుష్పాలు

నేల రాలిన శుష్క పు ♦ ష్పాల వంక
నెవరు చూతురు? దోయిళ్ళ ♦ నెవరు గొందు?
రీ మహీతపదగ్ధార్త ♦ భూమి గ్రాగి
నమసి పోవలసినదె జం ♦ ఝూలాన
నెగిరి పోవలసినదె వా ♦ హినుల దోగి
చనవలసినదె సాగర ♦ సంగమముల
కింక గత్యంతరంబు వే ♦ ఱేమి కలదు?
ఖింక మార్గాంతరంబు వే ♦ ఱేమి కలదు?
వాసనల జిమ్మి లతలంటి ♦ వాలుగొమ్మ
లందిఖొని చల్లగాలి క ♦ ల్లారు ముద్దు
లొలుక నుయ్యాల లూగి న ♦ వ్వాలయ వికసి
తాక్షులను నెత్తి విశ్వ సౌం ♦ దర్య గరిమ
నీసడించుచు కేరి ♦ చేసి చేసి
కాలహతి రాలినట్టి యీ ♦ పూల నెవరు
దీసికొందురు తొంటి యు ♦ దీర్ణభావ
భావరస వాహినులఁ దేలి ♦ పోవు నట్టి
సొగసు దిద్దగ లతనంటి ♦ నెగడు గనఁగ
నిమ్న సోపానములఁ బడీ ♦ నిద్రవోవు
ఈ పరాగా వరోహ ను ♦ మాప జియను
వాసనలఁ గూర్చి తనము సం ♦ దేశ మీ యి
ఖండమునఁ బెట్టి పోవఁ గూ ♦ ర్చుండె కాని
గుణము గ్రహీయించు వారు నె ♦ క్కుడుగ లేరు
పతనహతి పోవు వారిభా ♦ వముల యందు

పెద్దపెద్ద కోర్కులు తాండ ♦ వింత సంతె
కాని కొనసాగ దందు నా ♦ కటియుఁ గూడ
ఈ పరాగంబు పుష్పో ప ♦ వృత్తి జేసి
వాసనల దోఁగి పరిణామ ♦ వాసరముల
దాగి తద్దీక్ష మృత్తికా ♦ రాగములను
మూర్చుకొన్నది పూజ్యత ♦ గూర్చుకొన్న
దిదియె జన్మాంతరంబు ము ♦ క్తిత్వ మిదియె
ఇదియ వస్తువు ; వస్తువౌ ♦ టిదియె తుసిగి
రాలినట్టి పువ్వు లవె ప ♦ రాగ రూప
మున సుధాకలశంబులై ♦ పువ్వు బోండ్లు
మస్తకము లెక్కి సొంపారు ♦ మధుసమృద్ధి.

ఎదుటివానిపచ్చను జూచి ♦ యేచ్చుచెనఁటి
వానికంపెను మతిపగ ♦ వాఁడు లేఁడు.
ఎదుటివానిపచ్చను సహి ♦ యించునట్టి
వానికంపె హితుండగు ♦ వాఁడు లేఁడు.
యోగ్యతయు విద్యయును గల్గి ♦ యొప్పునట్టి
వారల నసూయపడునట్టి ♦ వారు చూచి
యేడ్చెదరు; వారిసొమ్ము పో ♦ యినవిధాన
గాన వారినిఁ జేరఁగఁ ♦ గడఁగవలదు.
సొగసుగానుండు వువ్వును ♦ జూడలేని
కూళలకు కంటకమ రీతిఁ ♦ గూర్చుచుండు
కరమువెలుఁగొందు సూర్యునిఁ ♦ గాంచలేని
గబ్బిలముతీట్టు రవి కర్మ ♦ సాక్షి గాదె.
ఎండమావులయందు నీ ♦ రుండవచ్చు
కటికవానిమనస్సులోఁ ♦ గనికరంబు
గలుగవచ్చు నసూయను ♦ గ్రాగువాని
హృదయసీమ దయాలేశ ♦ మెసఁగఁబోదు.
ఎవఁడు కష్టాలు పడి పడి ♦ యెప్పుడో యొ
కప్పు డనుకొనకుండ ♦ సుఖానుభూతి
కలిగెనేని వానికి దాని ♦ విలువ తెలియు
కూటిరుచిఁ గాంచు నాకలిఁ ♦ గొన్నవాఁడె.
ప్రేయసిని జెంత గూర్చుండ ♦ బెట్టుకొనిన
వానికిని, ప్రియావిరహంబు ♦ వలసఁ బరిత
పించుచును నామెరాక వీ ♦ క్షించువాని

కరయఁ గొండంత తారత ♦ మ్యంబు గలదు.
జ్ఞానధనము గడించిన ♦ వాని కరయ
దుర్లభంబులు లేవు పా ♦ ధోధిముంచి
పైకి తెచ్చిన బుద్ధి యె ♦ వ్వనికిఁ దోఁచు
విద్య మూఁడవకన్ను భా ♦ వించెనేని.
ధనికులగృహాంగణములు భూ ♦ తలమునుండి
పడి నశించు; విద్వాంసుని ♦ వాణీ దిన ది
న ప్రవర్ధమానము గాంచు ♦ సుప్రసిద్ధ
శుక్లపక్షపాకరు ♦ శోభఁ దనరి.

౧౦

కరిణి యుగచాల్లు వడుటకై ♦ ధరణిధరము
నెక్కిపోవగఁ గరినాథుఁ ♦ డెఱుఁగఁడయ్యె;
గండములవ్రాలు తుమ్మెద ♦ దిండు రేఁపి
పోవునేకాని సహచరిఁ ♦ బొక్కఁ వినఁడు.

౧౧

భానుబింబంబు చెడదు స్వ ♦ ర్భానువలన;
చంద్రుఁ డుడుగఁడు నీరదా ♦ చ్ఛాదనమున;
అహము లాఁగవు గడియూర ♦ మూఁగియున్న;
భస్మ మలఁదిన నుదిటిపై ♦ వ్రాత పోదు.

భారతమాతకాలము

ఉ. భారతమాత! నీ స్వపద ♦ భాగ్య మనంత మగాధమీహృదా
గారము పాఠశాలవలెఁ ♦ గ్రాలి మహోమహిమాస్పదంబునై
ధారుణి నెల్లవిద్యలకుఁ ♦ దావలమై విలసిల్లి "సైన్సు" కా
ధారము నై జగద్ధిత వి ♦ ధానము దెచ్చె సుధాప్రవాహమై.

ఉ. భారతమాత! నిన్నుఁ బరి ♦ పాలనఁ జేసినవారు కీర్తి గ
న్నారు; విలాస మేర్పడ న ♦ నంతశుభంబులు గాంచి స్వర్ణ దీ
నారములన్ గడించి చని ♦ నారు; వసుంధరలందు మేటి వ
న్నారుగదమ్మ నిన్ ధరణి ♦ నాథులు యోధులు చిత్రమేర్పడన్.

ఉ. భారతయుద్ధవీరు లెవి ♦ వాడిరొ ఆ నిశితాస్త్రశస్త్ర వి
స్తారమె నేటికిన్ విజయ ♦ సాధనమై విలసిల్లు; వారి దు
ర్వార తపస్సమాధియె ప్ర ♦ పంచవిధానపదార్థవాద సం
స్కారము; ధాత్రి నిప్పు డడె ♦ శాంతిని నేర్పుచునున్న దారయన్.

ఉ. ఆ యమునానదీ పరిస ♦ రావని వేణువుఁ బూని యా సుధా
మేయమునోజ్ఞగానరవ ♦ మిశ్రితగీతము లేవి పాడెనో
ఆ యపురూపరాగరస ♦ మందు యథార్థమె గీతయుం దుపా
ధ్యాయునిరీతిఁ గృష్ణుఁ డమ్మ ♦ తాకృతిఁ జెప్పె జగంబు మెచ్చగన్.

సీ. ఈ త్రేసు జగములు ♦ వీరులై గెల్చి ఘం
టా పథంబులు చేసి♦ చూపునాఁడు
దివ్యుల మెప్పించి ♦ దివ్యాపగను బట్టి
దివినుండి నేలకు ♦ దింపునాఁడు

రక్కసులను బోర్ల ♦ రక్తములో పాటించి,
శరవాహినుల మ్రోల ♦ బెరుగునాడు
సామగానంబులు ♦ సవనంబు లొనరించి,
సర్పాల నాహుతి ♦ సలుపునాడు

తే. భారతీయ యశఃకాంత ♦ ప్రణుత గీతి
కలను దిక్కుంభికుంభాల ♦ నిలిచిపాడి
నాటి జాతీయగీతి యే ♦ నాటికైన
మఱపగాలేవు కాలమూ ♦ చెఱుపలేవు.

శా. నీకున్ జ్ఞాపకముండవచ్చు నిశిఖా ♦ నీకంబు వర్షించి ము
ల్లోకంబుల్ తెగమూడ్చునాడు దనుజుల్ ♦ పుత్తెంచి విశ్వంబు దా
మాకర్షించెదునాడు కాలయవనుల్ ♦ మారొక్కొన్న యుద్ధాల సి
స్నీ కాలంబ జయాంకదుందుభు లవే ♦ మ్రోయింపగాలేదొకో.

శా. వీడీ మాయలచాటసారి హృదయం ♦ బేనాఁడొ గొంపోయి యా
వాడే త్రొక్కఁడు రాఁడు మాయుబుసులన్ ♦ వర్జించి మాజోక్యమే
తేఁడే యీవిసుఁ గేల యీముసుఁగు లో ♦ దింపఁ గతం బేమి హా
నేఁడీ యశ్రువు లేఱులై యరిగి వా ♦ నిన్ దోడి తేకుండునే.

శా. లేమో దొంగిలిపోవు సొమ్ములు ధరన్ ♦ లేమో హిరణ్యాంబులున్
లేమో మానస మిట్లు దొంగిలిన గే ♦ లిన్ సేయు రే లోకు లెం
తే విశ్వాసిగఁ బ్రేమపాఠములు చె ♦ ప్పేవానిగా వచ్చి యా
త్రోవే మానితి వాసఁబెట్టితివి స్వా ♦ ర్థల్ మైత్రి నూహింతు రే.

శా. పాటల్ పాడిన, నాటలాడిన ప్రగ ♦ ల్భంబొర వర్ణించి మా
మాటం బేమియు లేక వెంటఁ దిరుగన్ ♦ మావాడలన్ ద్రొక్కి మా
మాటేయె త్తఁడు నేఁడుమాహృదయముల్ ♦ మానుండి కొంపోయి యె
చ్చోటో పెట్టెను జీవహీనులగు మా ♦ జోక్యంబు లేకుండగన్.

శా. ఏమో వచ్చును మోసగించఁడు మహా ♦ స్వేచ్ఛా విహారక్రియా
సామర్థ్యంబున ప్రేమపాఠకలనా ♦ సాహిత్య సర్వస్వ వి
ద్యా మాహాత్మ్యము లిచ్చిపోవునను మి ♦ థ్యాభ్రాంతి నాస్వాంత మ
మ్మో మాటాడక నిచ్చివేసితి గృత ♦ ఘ్నోద్యోగ మూహింపఁ కే.

శా. బోసన్ జేసితి వాసఁబెట్టితివి మా ♦ భావంబులోఁ బ్రేమలక్
బూసల్ గ్రుచ్చినయట్లు పేర్చితివి యా ♦ మోదంబు రాగంబు మా
కోసంబో భవదీయవంచన కళా ♦ గారాంతరప్రాభవా
భ్యాసంబో మము వీడి పోతి విటు మా ♦ యా నాటకం బుండునే.

శా. ఆహా యీ మురళీనినాద మిడె సం ♦ ధ్యారాగమం దైక్యమై
ఊహాతీతగనైక మాధురి నదే ♦ యూరించు నీతీరు వ్యా
మోహం బేటికిఁ బెట్టు మాధవుఁడు నా ♦ ముందేల రాబోవఁ డీ
దేహం బాతని పాటకై యిడితి సం ♦ దేహించునే కైకొనన్.

శా. నీకై సీమహనీయమైన మురళీ ♦ నిర్వ్యాజగానామృతా
స్వాకైకోక్త్యనురాగ రాగ నటనా ♦ శోభావిలాసంబు నెం
తే కన్నారగఁ జూచి జీవితము తృ ♦ ప్తి బుచ్చి నీ కిచ్చు మా
పై కారుణ్యము లేదె లేదె యెవ వి ♦ శ్వాసంబు విశ్వాత్మకా!

కాలము

కాలమా! నిన్ను వర్ణింపఁ ♦ గా తరంబె
ఎవరు నీ నా వివాదము ♦ లెఱుఁగువారు
ఏది రేయుంబవళ్లచే ♦ నెఱుగఁబడెనొ
ఏది పరిణామకలితమై ♦ యెలమి గలదొ
ఏది రవితారకలచేత ♦ నిముడనిదియె
ఏది నేను కొలిచి చెప్ప ♦ నీయనిదియె
ఏది క్షణికంపు మోపుల ♦ నెనయనిదియె
ఏది వలుకంగ వేనోళ్ల ♦ కేని గాదొ
ఏది యూహింపరాదొ వే ♦ దాది యేదొ
ఏది బ్రహ్మాకంటెను పూర్వ ♦ మేది నిజము
అదియె సదసత్పదార్థమా ♦ నదియె సీవు.

అల సురాలయములు పిచి ♦ క్రొత్తగమన
వేగమున మేఘసూలలు ♦ విరిసి విరిసి
యెగసి వినువీధి కాల వా ♦ హినుల విజయు
గీతములు పాడు వింటివే ♦ కేలు మోడ్చి
గాలికెరటాల ఘన శిఖ ♦ రాలు కదలి
ప్రకృతిలోపల సౌందర్య ♦ భాగ్యములకు
వలనులాగినరీతి న ♦ భంబు పంచ
రంగులతివాసి పరచు తె ♦ రంగు దోపి
దిక్తటంబుల జలదములో ♦ దిమ్మరించె
వానవరదల ప్రాకారలు ♦ నంగి వంగి
ప్రేమహృదయాల తెరలెత్తి ♦ వేసె; యుపక
యువతిహృత్పథచిత్త న ♦ ముత్సనంబు
లందు తొలకాడువలపు వి ♦ లాస భాస
మాన మహనీయ సౌందర్య ♦ మహితమైన
లజ్జ కెంగేల దిద్దు నీ ♦ లాలకముల
గురియు దేజంబు; మెరపుల ♦ మెఱసి యమృత
కలశములను బొర్లించు ము ♦ క్కారుసొగసు
బొంగి పొరలునీయందు నీ ♦ పులినసీమ
లూచికొనుచున్న పదిగొ ము ♦ ధ్వాసవముగ
ఆ మనోహర యవని కా ♦ భ్యంతరముల
నాటకాంకంబు లీ వన ♦ వాటియందు
ప్రణయగానాల వినిపించు ♦ రాగరస వీ
చూత్నపదముల గోరింట ♦ నులిమి వ్రేళ్లు
మీటు సీవీణ పారాణి ♦ మెసపి హృదయ
వీథిఁ జిత్రించె నే యలి ♦ వేణి యదుగు
జాడలో యవి వచియింపఁ ♦ జాలనంతే
వింతసింగారు గూర్చు ర ♦ వంత దనరి.

ప్రభాతకిన్నెర

కిన్నెర కంఠ మెత్తి తన ♦ గీతిక దిక్తటకుంభికుంభముల్
తన్నుచుఁ బొడు ; నా స్వర సు ♦ ధారసధారల మోసులెత్తు రా
గోన్నతి విశ్వభారతికి ♦ నుచ్ఛ్వసులూరు నివాళిగూర్చు న
ట్లున్నది దేశదాస్య విప ♦ దోదధిబాడబ మీప్రభాతమున్.

కాదంబరిని నొక్క ♦ కణమైన మూఁడు లో
కములను జూపించు ♦ కాణాచి ;
యురాలు వేడుక ♦ పీఁకెపాడిన ప్రేమ
గీతాక్షరంబు స్వ ♦ ర్గీయవృష్టి ;
న్నెల బయలులోఁ ♦ గవ్వ ప్రేయసి సోయ
గము సుధాంశునిచేతి ♦ కలశసమితి ;
రూఢచునకు నిం ♦ ద్యాభాసమైన య
వ్వేలఁది దృగంచల ♦ విలసనంబు

ఎవరుకొలుతురు రాగ ర ♦ సేతరంబు
లైన బొఱలఁ జేరల ♦ కందరాని
ప్రేమపాతాల నవసిన ♦ వీధులందు
వాసనలదోఁగు మధుమాస ♦ వాసరముల.

గనముశూన్యవీధి నుడి ♦ గాలి మలీమసధూళిధూసరం
ఎగునొక వ్యక్తి దాల్చి విల ♦ యాలయ మేగుచు దగ్ధకాష్ఠమ
గపడు నంచు జీవితము ♦ నందు మరీచికఁ బోలు విశ్వమం
గపడుచున్న దీప్రళయ ♦ మందు నుషస్సగు ప్రేమకిన్నెరన్.

చదువు - కవిత

మానసరస్వతి శుభ్ర వ ♦ స్త్రీ సనమున
తెల్లని సరోజ వుంజాల ♦ దీర్చి కూరు
చున్న దడె చేతిలో కల ♦ మున్న దదిగొ
ప్రాతకొత్తలు కలుపు పా ♦ త్రలు రచింప
ఒకట పాలును, నొకట నీ ♦ ళ్ళున్న వదిగొ
ఒకటబాణంబు నొకట వి ♦ ల్లున్న దదిగొ
ఒకట నుసిరిక యొకట ను ♦ ప్పున్న దదిగొ.
రుచులభేదాల కలిసి వా ♦ గ్రచితదివ్య
భవ్యకవితా విలాసంబు ♦ బయలుదేర
జీవములుపోసి నడిపించి ♦ జీర్ణమైన
కళలు లేవనెత్తెడుకోర్కె ♦ కలిగి వాణి
చూచుచున్న ది దేశాన ♦ సొగసులుంచ
పెద్దమార్పు భాషను తెచ్చి ♦ పెట్టగోరి
ఇంక రాద్ధాంతములకు తా ♦ వేమి గలదు
ఇంక నభివాదములకు జో ♦ కేమి కలదు
ఒకడు రచియించు గణముల ♦ నూసుపోక
ఒకడు గణములు తీసి వే ♦ యును కడంగి
ఒకడు వ్యాకరణంబు లే ♦ కుండ జేయు
నొకడు కొత్త సమాసంబు ♦ లుంపఁజూచు
ఇట్లె యర్థాలు విపరీత ♦ మెసఁగఁగూర్తు
రిట్లె భావాలు వివిధార్థ ♦ మెసఁగఁగూర్తు
కీ తుపానులఁ బడి కవి ♦ తాతనూజ
మానమేషాలు లెక్కించు ♦ వానకారు
చదువు సాహిత్యమునకు సా ♦ గదని తెలిసి.

పరిషత్ప్రశంస

మ. పరమాత్ముండు జగన్నియంత భువన ♦ బ్రహ్మాండము న్నాటకాం
తరకూలంకషసూత్రధారి తనప్ర ♦ స్తావంబున న్నాంది సు
స్థిరనీరాజనగానమున్ జలుపుతన్ ♦ శ్రీయాంధ్రసాహిత్య స
త్పరిషత్కన్యక మాకుఁ గూర్చుటకు సం ♦ భావించి యర్థించుచున్.

శా. ప్రాచీనాంధ్ర మహాప్రబంధముల సం ♦ పాదించి సత్సత్కళల్
ప్రాచుర్యం బొనరించి తద్విషయభా ♦ వవ్యక్తి గల్పించి వి
ద్యాచిత్రంబుల మూట విప్పి తెలుఁగం ♦ దం బందుఁ జూపించి యెం
తేచాతుర్యముఁ గంటి వాంధ్రపరిష ♦ ద్వి వ్యాంగనారత్న మూ.

మ. ధనవంతుల్ యువపంతులౌ నృపులు వి ♦ ద్యావంతులౌ పండితుల్
నిను నర్థించిరి గాని నీ వెవరి క్కై ♦ నీరాజనం బిచ్చి పో
యినజాడ న్వినలేదు నీ యశము నే ♦ డీ రేడులోకంబులం
జనె నీ భాగ్యమె భాగ్యమమ్మ పరిష ♦ త్స్వర్గాంగనారత్న మూ.

ఉ. వేలకు వేలు వెచ్చమును ♦ బెట్టి తెలుంగు నిఘుంటు సూర్యభూ
పాలునిపేర భారతి కృ ♦ పామతికిం దొలికాన్కగాఁగ నీఁ
జాలెదవంచు నాంధ్రపరి ♦ షల్లలనా నినుఁ జూచుచుంటి మే
వేళను జాతకంబు వినుఁ ♦ వీధిని వానకుఁ జూచు కైవడిన్.

ఉ. నీవు తెలుంగుభూమిని జ ♦ నించితి వాంధ్రులపాలి కల్పకం
బై విలసిల్లినావు మహిఁ ♦ మాస్పదమైన తెలుంగుబాసకున్
జీవముఁ బోసినావు చెడి ♦ జీర్ణమునై చను వాఙ్మయంబు నీ
వీవలఁ దీసినావు గను ♦ లేఖిన రత్నచయంబు పోలికన్.

సీ. గోదావరీదేవి ♦ గొంగువట్టిన దివి
నుండి చంగున వచ్చి ♦ యుఱికినావు
నెల్లూరి నెఱిజాణ ♦ నెత్తమ్ములాడఁ బి
ల్చిన తోడనే పోయి ♦ చేరినావు
పలనాటివీరప ♦ త్నులు పాడు జాతి గీ
తములకు శ్రుతివేయఁ ♦ దరలినావు
ఏకశిలాశైల ♦ మెక్కి తీఁగలఁదూఁగు
టుయ్యాలలోఁ బండి ♦ యూఁగినావు

తుంగభద్రాజలంబొనఁ ♦ దూఁచినావు
కృష్ణవేణమ్మచెలిమి హా ♦ ర్షించినావు.
తెనుఁగుకవితామతల్లి యీ ♦ ఋణము పిలువఁ
దెలిసి పరిషత్తుతోడ నే ♦ తెంచినావు.

అకాపట్యము

1. బీరుపోసిది మిగుల సిం ♦ గారుగలది
స్వర్గతేజంబుతో నెన ♦ వచ్చునడియు
ప్రేమచే స్వచ్ఛమైనది ♦ విమల లసిత
మగు నకాపట్యపదము నే ♦ నాశ్రయింతు ॥బీరు॥

2. క్షణికమైనది జీవ ల ♦ క్షణము క్షితిని
మెఱపుపంటిది బ్రతుకు సం ♦ బరము ధరణి
ప్రాప్త మప్రాప్తముల కాల ♦ వాల మగుచు
బంధమోక్షంబులకును సం ♦ బంధ మగుచు
చెలఁగుఁ గాన దీనిని విశ్వ ♦ సింపలేము ॥బీరు॥

3. ఎండమావుల జలము నీ ♦ కుండునెడల
శశవిషాణంబు మొలిపింప ♦ జాలునెడల
గగనకుసుమముల్ నీపు తే ♦ గలుగునెడల
కలగనినదంతి వాకిటఁ ♦ గట్టునెడల
కాలచక్రంబు నీ వాపఁ ♦ గలవు గాన
నుదయమధ్యాహ్నసంధ్య లా ♦ పెదవు గాన
నీకు నలవడఁ నేమొ చీ ♦ కాకులేని
మహిత దేహంబు మాకు న ♦ మ్మకము లేదు ॥బీరు॥

4. ఇంద్రియంబులు నొకమూల ♦ నేచుచుండు
నీషణత్రయ మొకమూల ♦ నీసడించు
కామషట్కము నొకమూలఁ ♦ గలఁచుచుండు
రాగ సంస్కారముల మది ♦ రగులుచుండు
కలిమిలేములు నిలువెల్లఁ ♦ గాల్చుచుండు
క్షుత్పిపాసలు నిరతంబు ♦ గోయుచుండు ॥బీరు॥

5. ఎవనికి స్వతంత్ర మున్నదీ ♦ యిహమునందు
ఎవనికి భవాబ్ధితరింగె నీ ♦ యిహమునందు
ఎవడు సర్వజ్ఞాముఁ డీ ♦ యిహమునందు
ఎవఁడు కాలనిర్జేత యీ ♦ యిహమునందు
ఎవని కెవ్వఁడు కర్త యీ ♦ యిహమునందు ॥బీకు॥

6. ఇహము నిత్యమొ కాదొ మే ♦ మెఱుఁగలేము
ఇహము మిథ్యయొ నిజమొ మే ♦ మెఱుఁగలేము
ఇహము భ్రాంతియొ వస్తువో ♦ యెఱుఁగలేము
ఇహము మహిమాస్వరూపమై ♦ యెసఁగుచుంట
గగనముల కాశ్రయం బని ♦ తెగడలేము
మయమరీచిక యని సిర ♦ పరచలేము
నిన్న నేఁడును నొకరీతి ♦ నెగడుకతన ॥బీరు॥

7. దేనిపై నది మోసి యీ ♦ తీరు మనకు
ద్వంద్వములఁ బెట్టి తాను న ♦ ద్వంద్వముగుచు
బవలు రే యన నొకరీతి ♦ బరఁగు నదియొ
ఆ పరాత్పరు నిత్యు న ♦ త్యస్వరూపు
నా పరబ్రహ్మ మా తేజ ♦ మభినుతించి
దానిపై దీనిభారంబు ♦ వైవఁగలము
వానికై మేము నిరతంబు ♦ బొడఁగలము
వాఁడు మాకోర్కె లిడ ♦ వచ్చువాఁడు గాన
వానికై మే ముపాసింప ♦ వలయుఁగాన
వాని వెవకఁగ మేముండ ♦ వలయుఁగాన ॥బీరు॥

8. కపట మనునది యెంతటి ♦ కానిపలుకో
కపట మనునదీ యెంతటి ♦ కఠినపద మొ

కపటమున జగ మంత యము ♦ కరఁగిపోయె
కపటమున జన మంతయు ♦ కాంతిదతిగె
కపట మనునది జాణ ర ♦ క్కసి పిశాచి
ప్రకృతితొలిచూలు మాయకు ♦ ప్రథమపుత్రి
కలికి ప్రియురాలు వలపువా ♦ కలికి యిక్క ॥బీరు॥

9. పంచభూతంబు లిల సృజి ♦ యించినపుడె
జీవరాసుల నడయాడ ♦ జేయునపుడె
సూర్యచంద్రుల మింటిపై ♦ జూపునపుడె
పచ్చనొమ్మ యెట్టినిపువ్వు ♦ పట్టినపుడె
లతలు పెనఁగొని చెట్లు వ్రే ♦ లాడునపుడె
నెమిలి పురి విప్పి యాడఁగా ♦ నేర్చినపుడె
పంచమరవంబు పిక మభ్య ♦ సించినపుడె
పంచబాణుఁడు చెఱుకువిల్ ♦ వంచినపుడె
వికచకుసుమంబు లళిపం క్తి ♦ వెనకునపుడె
మిథునములు రాగములఁ దేలి ♦ మెలఁగునపుడె
పడతి ప్రియునిపై క్రోఁగన్ను ♦ పరపినపుడె
ప్రకృతిపాడినకృతి వినఁ ♦ బడియె మాకు
ప్రకృతిపాడినరుతి వినఁ ♦ బడియె మాకు
దానితో సరిపచ్చు మం ♦ త్రంబు లేదు
దానితో సరిపచ్చు హి ♦ తంబులేదు
అది సుధామధురోక్తుల ♦ నలరునదియు
అది కళాలసితాత్మయై ♦ యలరునదియు
నది గభీరభావంబుల ♦ నలరునదియు
నాలకింపగ నింపు సొం ♦ పారునదియు

పాతకులకెల్ల నూహింప ♦ వలసి దియు
జగము నాకర్షణము జేయఁ ♦ జాలినదియు
చిత్రపర్ణబుగలదాని ♦ జెప్పుచుంటి
సృష్టియందు రహస్యంబుఁ ♦ జెప్పుచుంటి
సృష్టియందు జడత్వంబుఁ ♦ జెప్పుచుంటి
సృష్టి సకలంబు "కపటంబు" ♦ చేత నయ్యె ॥బీరు॥

10. కపటనాటకమే యీ జ ♦ గంబు గాన
దైవమే దీనికిని సూత్ర ♦ ధారి గాన
గోచరము గాక వెలిఁ దోఁచి ♦ తోఁచకుండ
బూచివాఁడయి జగములఁ ♦ బూరుఁ డగుచు
మేఘమాలికలను దోఁచు ♦ మెఱపులట్లు
భిన్నహృదయులకోరిక ♦ లున్నయట్లు
కాంచనోదయసౌగంధ ♦ కలనమట్లు
చంచలాక్ష్మీవిలోచనాం ♦ చలములట్లు
ప్రకటితముగాక దేనిచేఁ ♦ బట్టువడని
వానిసారూప్య మందిన ♦ వస్తువేది
వానిచైతన్యమున సాటి ♦ వస్తువేది
వాని కవ్వలనైనట్టి ♦ వస్తువేది
వాని గమ్యమానముజేయు ♦ వస్తువేది
వాని రూపరఁజేసిన ♦ వస్తువేది
అదియెపో "కపటంబు" మా ♦ యన్న వించు ॥బీరు॥

11. కపటమున కోకరూపంబు ♦ గాంచలేము
కపటమున కోకకలచోటు ♦ గాంచలేము
కపటమున కోకత్రోవని ♦ కాంచలేము
చంద్రుఁ డుదయింపఁ జుక్కలు ♦ చనఁగనేల

భానుఁ డుదయింప శశి తెల్ల ♦ బారఁజేల
కలువ కినుఁ డేమిచేసె తా ♦ వెలయ దేల
అలచకోరము లగచాటు ♦ లందనేల
నళిని తోగఁ గాంచి పక్కొన ♦ నవ్వనేల
చంద్రసూర్యుల రాహు వే ♦ చంగనేల
అమృత మసురుల కిడకుండ ♦ నరుగుటేల
శ్వపచు నంటినఁ బాపంబు ♦ వచ్చుటేల
ఎఱిఁగి న్యూనాధికంబుల ♦ నెంచనేల
కపట కారణమునఁజేసి ♦ కాడె సఖుఁడ ॥బీయ॥

2. చాతకమునకు ద్యోధునీ ♦ జలమొగాని
కుటిలజల మానవమునిష ♦ కుసురుకొనియె
కుసుమమునె గాని వింటను ♦ గూర్పననుచు
మదనుఁ డొకమేటి నియమంబు ♦ వెదకికొనియె
వరునిగాని మరెవ్వరి ♦ నరయ ననుచు
లేమ సూర్యాగ్ని సాక్షిగా ♦ నోముపట్టె
ఘన వసంతాగమంబున ♦ గాని పికము
గాన మొనరింప నని మడి ♦ గట్టుకొనియె
కాంచన సుగంధములకు నా ♦ శించ ననుచు
బంభరం బొకజన్మ్య ♦ బట్టుకొనియె
తాడిచెట్టును జువ్వి పా ♦ దపము మిగుల
రాగమున గౌఁగిలించెడు ♦ వ్రతముపట్టె
నిట్టి నియమప్రకాండంబు ♦ లెంచిచూడ
కపటతత్వకలాపంబు ♦ గానఁబడును
కపటలోకవిలాసంబె ♦ కానఁబడును ॥బీరు॥

13. కపటమునుగ్రూర్చి పుట్టియొక్క ♦ కథగలాదు
కపట మనునది లేకున్న ♦ కథయె లేదు
కపట మూర్తిభవంబె లో ♦ కంబు జూడ
కపటమునఁజేసి యెందరో ♦ కడలఁబడిరి
కపటమూలంబె సంగ్రామ ♦ కారణంబు
కపటహేతువె జనవధ ♦ కారణంబు
కపట ముడిగినఁ గలహంబె ♦ కానరాదు
కపట ముడిగిన మోక్షంబు ♦ గానవచ్చు ॥బీక॥

14. కపట తత్వ విచారంబు ♦ గడవఁదలఁచి
క్షీరనీర విభాగఁబు ♦ జేయఁదలచి
విశ్వబుద్ధిని మొదలంట ♦ విమువఁదలఁచి
బాహ్యపరివర్తనంబును ♦ బలుక మింక ॥బీరు॥

15. జీవచైతన్యమును విమ ♦ ర్శించి చూచి
కేవలాభాసములజోలి ♦ బోవ మఱచి
నిజకళామధురంబుల ♦ నేర్వఁదలఁచి
సహజసౌందర్య మగువ్యక్తి ♦ చాటఁదలచి
చూచినారము కాపట్య ♦ శూన్యమైన
యునికి యెందున్నదో యని ♦ యుబుసుపోక ॥బీకు॥

16. నవనవారంభయౌవన ♦ ప్రవిమలోజ్జ్వ
లాంగిబంగారువన్నె సా ♦ రంగలోల
లోచనంబుల బెళుకుల ♦ లోనఁగొంత
ముగ్ధమురిపెంపుముద్దుల ♦ మోహనాంగి
వరుని ప్రథమ సందర్శన ♦ వాసరమున

హృదయవావన్న లటునిటు ♦ చెదరి విదుర
బోయినప్పుడు వెన్నెల ♦ రాయఁ డొమె
మోమువో నైక్యమైన య ♦ ప్పుడును గొంత ॥బీకు॥

17. తనదు ప్రియురాలికై యాత్మఁ ♦ దలఁచి తలఁచి
యామె సోయగమున కంగ ♦ లార్చియార్చి
ఆమె ఋజుమార్గమున కెంతో ♦ యులరియలరి
ఆమె యెడబాటును సహింప ♦ ననుచుఁ ద ద్వి
యోగ సంతప్తమానసుఁ ♦ డురువిలాసుఁ
డాకసంబునఁ జుక్కల ♦ యందు తనదు
కాంత లభియించునో లేక ♦ కానఁగలదో
యనుచుఁ దలపోసి తలపోసి ♦ యా ప్రశాంత
మా నిశాంత సమయమందు ♦ వ్యక్తమైన
సైకతనదీతటంబున ♦ శాద్వలమున
విహగ కూజితములవంక ♦ వీను లొగ్గి
ధారగా నశ్రువులు గార్చు ♦ తలఁపులోన
వానిప్రియురాలు ప్రత్యక్ష ♦ మైన నామె
తేజమును పరమేశ్వర ♦ తేజ మనుచు
మననమును జేసి విషయ త ♦ మంబుఁ బొసి
తెలివి గాంచిన పురుషుని ♦ తెలివిలోన
జూడఁబడె నకాపట్యంపు ♦ సోయగంబు.

పతంగము

పశ్చిమదిశాంగనా గృహ ♦ ద్వారమందు
పాదమును మోపె బక్షినీ ♦ బాంధవుండు
నవమణి స్థాపితంబైన ♦ భవనమందు
చక్కనై యొప్పు బంగారు ♦ సౌధమందు
దీపమును బెట్టి క్రొయ్యిక్కు ♦ ద్దియ చనంగ
యామినీకాంత యామెతో ♦ ననుగమించె
సొగసుగా వెల్గుదీపంబు ♦ జూచి చూచి
మిమత లేచెను స్వాగత ♦ మిడుట కొఱకు
తనదు పూర్వసదాచార ♦ మని యొజ్జెంగి
తనదు వంశానుగతమైన ♦ పనిగ నెంచి
స్వర్గసన్నిభమైన శా ♦ ద్వలమునందు
అలరు జొంపములందు హి ♦ మాంబుపూర
పూరితములై న చల్లని ♦ పొదలయందు
గడ్డిగసురులు పూసి వి ♦ కాసమొందు
నట్టి రమణీయ వనసీమ ♦ లందు నిరత
మాత్మనాయికతోడ వి ♦ హారగరిమ
నొప్పుశలభమా ! మండెడు ♦ నిప్పు నెత్తి
పైని వాల్చినదీపంబు ♦ వంక జూచి
యేల సంతోషపడెద వీ ♦ వేల తెలివి
మాలి తెక్కల నార్చి ర ♦ మ్యంబులైన
గీతములఁ గూర్చి పాడెదు ♦ జీర్తబత్తె
ముల నెఱుంగని కవివలె ♦ మోసపోయి !
కాని, దీపంబు కడుకృత ♦ ఘ్నుతను గలది
దాని కిసుమంత విశ్వాస ♦ మైన లేదు

సాకు నని ముద్దు లిడిన మీ ♦ సములు గాల్చు
ఇంటిదీపంబు చూరున ♦ కంటెనేని
కాల్చినై చు నగ్ని కె లేదు ♦ కనికరంబు
ఆహి తాగ్ని నిరంతర ♦ మగ్ని గొలిచి
అగ్నిలో జారిపడిన దే ♦ హంబుమాడ్చు
నట్టిదానితో నీకు స్నే ♦ హంబు పలదు
ప్రాణహాని తెచ్చును నస ♦ మాసమైత్రి
తెలియకున్నావు అజ్ఞాన ♦ తిమిర మాత్మ
యండు గల దింక నది పో ♦ నప్పుడె గాని
తేజమున లీనమైపోవు ♦ తెరువు లేదు
గడ్డిలోపల నివసించు ♦ కారణంబొ
గడ్డితో నతిమైత్రిని ♦ గలుగుకతమొ
గడ్డికసురులు తినియున్న ♦ కాంక్షవలనో
గడ్డిచే జీవములు నిల్పి ♦ కాలమంత
పెళ్ళబుచ్చిన హేతువో ♦ విడువకుండ
వాసనారూపమున నిన్ను ♦ బసుపుఁజేసెఁ
గాక దీపంబుపై నీకు ♦ కాంక్ష యేల
దీపకళికపై నేకాగ్ర ♦ దృష్టి యేల
దీపమును మోహమునఁ జూచు ♦ దీట దేల
దీపమును గాంచి వలపు సం ♦ ధించు టేల
దీప మశనిపాతము భవ ♦ దీయజీవి
తాసువులఁ గాల్చు తీవ్ర దా ♦ వానలంబు
నీదుదృఢతరగర్భ ని ♦ ర్భేదనంబు
సేయునట్టి యాగ్నేయాస్త్ర ♦ మాయుదహన
కారణంబైన వజ్ర మా ♦ ర్గణచయంబు

చలితవిషదావదవము చం ♦ చలనిభంబు
దీనిపై నింతనీకభి ♦ మాన మేల
మరణహేతు వటన్నను ♦ మాన వేల
ఎఱిగి యెఱిగియు నిప్పుల ♦ నురుక నేల
ఇంత వైరాగ్యమునకు నీ ♦ కేమి వచ్చె
ఇంత ప్రాణాశ వీడ నీ ♦ కేమిపచ్చె
ఇనుఁడు వాసినమోఁద నీ ♦ హీనజన్మ
మేల యని నీకు విసుఁగు జ ♦ నించె నేమొ
లేక దీపంబు సౌమ్య క ♦ ళాకలాప
ప్రథిత తేజః ప్రపంచ మా ♦ ర్గముగ దాని
నించితో యదియైన వ ♦ చింపవైతి
వెఱిఁగి బడబౌనలముఁ దాక ♦ నేగుచుంటి
వకట ! విషవహ్ని ప్రింగుట ♦ కరుగుచుంటి
వేమిపాపంబు బ్రతుకుపై ♦ నిచ్చ లేదె
ఏదిపోయినఁ దిరిగి గ ♦ డింపవచ్చు
ప్రాణ ముూడిన గడియించు ♦ వారు లేరు
గాన నామూట విని దీప ♦ కాంతిఁ జూచి
సంభ్రమింపకు నీకది ♦ శత్రువుసుమి !
ప్రక్క లున్నవటంచును ♦ చేలుగూడ
ఎగిరిపడి పోకు మెల్లెడ ♦ సుగమ మిడదు
దీప మిది యగ్ని బాణంబు ♦ దీనిఁ దాకి
నిలువఁగలవారు లేరు మా ♦ కులమునందు
అనుచుఁ బలుకుచు నున్నంత ♦ ననలశిఖను
దాకి శలభంబుఁ ♦ కలభంబు దాకినటుల
చుట్టుమునే గడ్పు చుమ్మలు ♦ చుట్టుకొనియె

ఱెక్క లరముక్క లయ్యె మ ♦ ఱొక్కమారు
ధనువు విడిచిన బాణ వి ♦ ధంబు దోఁప
కలియఁబడె దీపకళికతో ♦ శలభరాజ
మంత నేలను గూలి వి ♦ శ్రాంతినొంది
కవి వచించిన హితము ని ♦ క్క మని తెలిసి
దీప మన నట్టిదో ప్రభో ♦ ఛించుకొనియెఁ
గాని వెంటనె మఱచి దీ ♦ నాననమునఁ
దిరిగి యెగిరి దీపంబుపై ♦ నురుకఁబోయె
మెదడు కడు చిన్నదగుటచే ♦ మేలు, కీడు
జ్ఞాపకము నుంచుకొనుశ క్తి ♦ చాలదొక్క!
అసలు మేదస్సులేదో నీ ♦ కజ్జభవుఁడు
దీపమునఁ జూవు మని పట్టి ♦ తీర్చి మూడు
పంక్తులుగ నీనుదుట వ్రాసి ♦ పంపె నేమొ
ఎండమావులకై పారు ♦ సిట్టిపగిది
జూదమున డబ్బు గడియింపఁ ♦ జూచునట్లు
అకట! సుస్వార్థనీజల ♦ మానఁబోయి
కరకమును చాతకము నోటఁ ♦ గొఱికినటులు
మావికీసలయ మనుచును ♦ వ్రాకుఁగొఱుకు
కోకిలమురీతి నీవును ♦ దాకినావు
దీపమని దీసి దెలియవై ♦ తివి కరంబు
తినెడు వస్తువుగా నీకుఁ । దెలిసె నేమొ
ఫలములను దిను నలవాటు ♦ గలదె నీకు
క్రొత్తగా నేఁడు తిన నేర్చి ♦ కొంటివొక్కొ
దీని దిని యమరత్వ సి ♦ ద్ధిని వహించి
స్వర్గమును జూరగొన నీకు ♦ వాంఛ గలదో

లోక మోహనకాంతిఁ దా ♦ ల్చుటకుఁ జనెదో
అనుచు నున్నంత శలభంబు ♦ నట్టె యెగిరి
దీపమునఁబడి తత్తీవ్ర ♦ దీప్తి నెనసి
భస్మమైపోయె నెవరితోఁ ♦ బలుకకుండ
హారునికంటను మాటిన ♦ మరునిపగిది
మిళితమైపోయె భాసుగో ♦ న్మీలనమున
ముసిఁగిపోయెను శాంతి స ♦ ముద్రమందు
పంచఁబడిపోయెఁ దేజఃప్ర ♦ పంచమంను
లీనమైపోయె దాని మ ♦ లీమసత్వయు
భూతములు నైదు బూడిదై ♦ పోయె నచట
ఆరహస్యంబు, ఆప్రేమ, ♦ మామశ్రేంబు,
ఆపలపు, ఆ వికార, మా ♦ భావపక్ష్మ
మెవరి కర్థంబు గాదు మా ♦ కేఱుకపడదు
కాని, శలభంబు మాకు మా ♦ ర్గమును జూపె
పెక్కుపాఠంబులను నేర్చి ♦ విడిచె దాని
తనువు విడచిన జ్ఞానిం ♦ తనము విడువ
లే దుషఃకాలమందున ♦ లేచి కోడి
పెద్దతప మాచరించెడు ♦ విధము గొంతు
కెత్తి కూయును గాని లో ♦ కోత్తర మగు
ఆ పరబ్రహ్మ తేజస్సు ♦ నరయలేదు
ఆ పతంగంబు చనుత్రోవఁ ♦ జనఁగలేదు
అద్వితీయ, మనిర్వాచ్య ♦ మైన నీదు
పథము నజ్ఞానులకుఁ దోఁచఁ ♦ బడదు నిజము
ప్రతిసుమంబును సంపెంగ ♦ పాటిగాదు
ప్రతిఖగంబును జీవులఁ ♦ బట్టి తినదు

ఆలిచిప్ప లన్నిట్టిను ము ♦ త్యాలు రావు
ప్రతిమృగంబున గస్తూరి ♦ పరఁగఁబోదు
ఎల్లమక్షికములు తేనె ♦ నియ్యఁబోవు
ప్రతిపతంగఁబు నీవలెఁ ♦ జితిని బడదు
నిన్నుఁ జూచి దయారస ♦ మున్న వారు
కరఁగి నీకొంచు నుండి రీ ♦ కరణి ధరణి
నెవరు ప్రియునకై ప్రాణంబు ♦ లియ్యఁగలరు
ఎవరు స్వార్థపరిత్యాగ ♦ మీవిధంబు
నేయునోప్పదు రని చాల ♦ నేపు వగచి
పోయి రంతట నీ ధర్మ ♦ జాయగూడ
సహగమనదీక్షఁ బూని నీ ♦ చన్నఁ గోవఁ
జూచుచున్నది కడుఁ బ్రేమఁ ♦ జూపిక్ర సశ్రు
కణ పరంపర ధారలై ♦ కారుచుండ
శాంతిగీతికను బ్రకృతి ♦ కాంత పాడె.

భ్రాంతి ౨

భ్రాంతియన నేమొ మేమును ♦ బలుక లేము
భ్రాంతియన నేమొ మేము ను ♦ ద్భ్రాంతలీలఁ
బటము్పై దాని మేమును ♦ వ్రాయలేము
భ్రాంతి నైసర్గికఁబు స్వ ♦ భావ మనుచు
పొల్లుమాటలతో మసి ♦ పూయలేము.
ధరణి పరమాణువులు నము ♦ ద్రంబు జలము
బిందువులు తారకలు లెక్క ♦ బెట్టవచ్చు
సూర్యచంద్రాగ్ని లోకముల్ ♦ చూడవచ్చు
వచ్చు నన్నియు వివరింప ♦ వచ్చుఁగాని
భ్రాంతికలనంబు వివరింప ♦ వశముగాదు
ఎటుల నీచూడ్కి ద్రిప్పిన ♦ నేది గనిన
నేది కాక్షించుచున్నను ♦ నేదివినిన
భ్రాంతిగాక మఱేదియుఁ ♦ బడయలేము
సొగసు గాక మఱేదియుఁ ♦ జూడలేము
కాంతి గాక మఱేదియుఁ ♦ గాంచలేము
మానసాక్షుల నలుదెసల్ ♦ మలపినపుడు
భావ మాకాశమునకంపెఁ ♦ బైకిఁ బోవ
నిచ్చినపుడు క్రిందయి ♦ వచ్చినపుడు
భ్రాంతియే చుట్టి విభ్రాంతి ♦ పాలుజేసి
నింగి వెలుఁగొందు వెన్నెల ♦ నిశలయందు
తతమనోహరస్థైకత ♦ తలమునందు
హరిణకుణకముల్ చెరలాట ♦ లాడునపుడు
ఏ మనోజ్ఞ విలాసంబు ♦ లెన్నయుఁగలవో

యందులోపల భ్రాంతినే ♦ యరయగలము.
యభ్రశకలంబు లీయవాగు ♦ లైనయపుడు
మింటఁ దెరలట్లు మెల్లన ♦ మెలఁగునపుడు
అస్తమిత సూర్యబింబ మా ♦ యపరవార్ధి
కభిముఖంబయి పోయి మే ♦ ఘాంచలముల
వర్ణ వర్ణంబులను దిద్ది ♦ వరలునపుడు
సాంధ్యరాగంబు పర్వత ♦ సానువులను
జారుసెలయేళ్ళ నైక్యమై ♦ చన్నయపుడు
కాంతి మోదఁబుతోడ నై ♦ క్యంబునొందు
సందులోపల భ్రాంతినే ♦ యరయగలము.
భ్రాంతి నానాముఖంబుల ♦ వరలుచుండు
నైన మేమిరు వాగుల ♦ యందు దాని
జూచుచున్నాము మొదటిది ♦ సుదతిమోహు
మహిత నవయౌవనవికాస ♦ మంజులంబు
లలిత లావణ్యమైన గు ♦ లాబిపూల
సౌరభంబులఁ దోఁగు శ ♦ రీరకాంతి
వెడదకన్నులు బారెడు ♦ పొడవు కురులు
దానిబెడఁగునఁ బురుషుని ♦ మానసంబు
సలిల బింబిత సూర్య మం ♦ డలముభాతి
సతత సంచలితంబు భా ♦ స్వంతమగుచు
వింతమార్పులఁ జెందుచు ♦ నంతకంత
కతిశయించి మహాభ్రాంతి ♦ నతిశయించి
మోహవారాశి తుద కది ♦ ముంచివేయు
మోహబడబాగ్ని తుదకది ♦ బూదిసేయు
మోహ మనునది యెంతటి ♦ ముద్దుపలుకొ

మోహదేవత యెంత నై ♦ పుణ్య వతియె
మోహమున లోక మంతయు ♦ మునిఁగిపోయె
మోహమున లోకజాలంబు ♦ మూర్ఛిలోయె
యువతిరత్నాల చేరున ♦ కొదవెనొక్కొ
తండులంబులు కాశించి ♦ తరలెనొక్కొ
రంగుచీరల కొఱకు జీ ♦ రాడెనొక్కొ
భర్తృహృదయంబుబట్టి నం ♦ భ్రమముతోడ
ఘల్లుఘల్లున నందెల ♦ కలరవంబు
మ్రోయఁజేయుచుఁ దిరుగు న ♦ మ్మోహనాంగి
మానసమునందు మోహ బం ♦ ధమ్ము గలదో
ఆశయే యున్నదో యది ♦ యటుగరాదు
గాన్ని, సతి యామె యని చెప్పఁ ♦ గలముమేము
ఊహిగంబులు సేయఁగా ♦ నుంచినారో
తెచ్చిన ధనంబు దాచఁగాఁ ♦ దెచ్చినారో
బాహ్యకామేచ్ఛలను దీర్పఁ ♦ బడసినారో
కాయలనుగాయు సాల వృ ♦ క్షాలలీల
నింట సంతతసంతాన ♦ మీనుకొఱిగో ?
నిలువఁబెట్టినపురుషుని ♦ నెమ్మనమునఁ
బ్రేమయున్నదో లేక ప ♦ విత్రమైన
కులసతీగౌరవమె యంచుఁ ♦ గలదో యేమొ
ఎవరు చెప్పఁగనేర్తు రా ♦ ప్రవిమలంపు
మైత్రి యెయ్యొక్కచోట వి ♦ చిత్రలీల
గంటి మాపధూవనుల క్రీఁ ♦ గంటిచూపు
లందు మోహానురాగ రా ♦ గాచ్ఛవ్యక్తి
వ్యక్తిగతమైన మహనీయ ♦ మైభవంబు.

విభుని నొకలేమ దాచెను ♦ వీక్షణముల
నొకతె సంగోరుచీరచే ♦ నొడలు గప్పి
నొకతె యుశనాంబువులు మాని ♦ యోలలాడె
నొకతె జీర్ణాంబరంబులు ♦ నొప్పియుండె
నొకతె యుక్షుయవసనంబు ♦ లొలిది యిచ్చె
వారితలఁపున నేప్రేము ♦ వార్ధి గలదో
వారిసర్వావయవము లే ♦ పాశబంధు
గట్టఁబడి దుర్నిరీక్ష్యమై ♦ గ్రాలునవియె
అదియె మోహనమంత్ర మూ ♦ ధ్యాత్మికంబు
అదియె యనురాగరస మహో ♦ ధ్యానగరిమ.
గానలోలుఁడు కృష్ణుఁడు ♦ కానలోన
జారుయమునానదీ పరి ♦ సరములందు
వేణునాదంబు పూరించి ♦ విమలచారు
గీతికలు నింప వల్లవీ ♦ కీరవాణు
లోలమందలతోఁ గూడి ♦ యోలకించి
మోహమున ముస్గి రపుడు మ ♦ నోహరత్వ
మేమితక్కునో వారి కం ♦ దేమి శక్తి
వెలువడెనో మేము చెప్పగా ♦ వెఱచుచుంటి
మూరహాస్యము విప్పగా ♦ నేరకుంటి
మది కలుషితము గాఁజాల ♦ దది నిజంబు
అది రసస్వరూపమును ది ♦ వ్యామృతంబు
దానిలో దాఁగియున్న యు ♦ ర్థములు నెల్ల
చెప్పగాలేము మాకది ♦ చేతకాదు
మాకలము ప్రాయ దందున్న ♦ మహిమయే మొ
మాకలము ప్రాయ దందున్న ♦ మర్మ మేమొ.

యెట్టిగీయుండియు మాటాడ ♦ దెలుఁగనట్లు
తెలిసియుండియు పలుకదు ♦ తెలియనట్లు
కవి యెఱుంగని యర్థంబు ♦ కల మదెట్లు
తెలుపు నని మీరు లోలోనఁ ♦ దలఁపవచ్చు
జడమునకుఁ దెల్వి లేదని ♦ నుడువవచ్చు
నిజమె యది గాని వాసనా ♦ నియతిచేత
సాహసించును నొక్కప్డు ♦ సహజబుద్ధి
ఉవ్విళుల నూరుచుండును ♦ నుబుసుపోక
మురిపియును మాకలంబును ♦ మున్నొకప్డు
కానలోఁ గట్టులగుట శ్రీ ♦ కాంతుఁ డచటఁ
బొడి మోల్లఁ జిగిర్పించుఁ ♦ బట్టరాని
మోదమున రాగరసముతోఁ ♦ బోల్చి పోల్చి
యమ్మహావాసన కుల క్ర ♦ మాగతముగ
వచ్చి యావేశమునఁ జెప్ప ♦ వచ్చుచుండు
చెప్ప నని చెప్పి పెంటనే ♦ చెప్పుచుండు.
ఆ చరిత్రంబు లా కాల ♦ మా విలాస
మా వినోదపుచర్య లీ ♦ యక్ష్యులకును
గట్టినట్టుల రూపింపఁ ♦ గడఁగినపుడు
ఎవని స్మరియించునో యది ♦ యెవనిమూర్తి
లీలఁ బరికించునో చెప్పఁ ♦ జాల దైన
నాలుకనుబోలు తన రెండు ♦ నాలుకలను
విప్పి బ్రహ్మాండభాండముల్ ♦ విప్పినట్లు
వ్రాయఁగల దది ప్రజల హృ ♦ త్పలకములను

వ్రాసి చూపించు నది ప్రేమ ♦ పాఠములను
ఈ మహాసృష్టి ప్రకృతి వ ♦ ర్ణించునట్లు
ఈ మహాసృష్టి భ్రాంతి ♦ నిర్మించినట్లు
తేలిపో దింత అంత వా ♦ గ్జాలమంపు
ఆగిపో దింత యంత ద ♦ వ్వైనచోట
అమల ప్రత్యూషసమయ శీ ♦ తానిలంబు
లురలు తటినీతటపు బరి ♦ సరమునందు
పులినసీమ గూర్చుండి ♦ విలస దభ్ర
గోళమందున దృక్కులు ♦ గొలిపి కొలిపి
చాతకము రెక్క లల్లార్చి ♦ చాలసేపు
వినువకుండగ నెగురుచు ♦ మనక లోన
కరిగి తిరిగి క్రిందకు వచ్చు ♦ నట్లు చూచి
శిల్పనాటకరంగ ప్ర ♦ వేశమైన
భ్రాంతి నిజసతీ ప్రేమాళి ♦ రములయందు
తొలగి నిర్వాణపదముతో ♦ గలసిపోయె.

గాలిపాట

౧

గాలింగోన మేడ గట్టీ
గాలిపడవ యెక్కిపోయీ
గాలిలోనే లంగ రేసితినీ
గాలితోనే పోరజూచితినీ
గాలిబాణము వేయదలచితినీ

౨

గాలికెరటా లందుకోగా
ఓడచాపలు ఎత్తినాను
గాలి ధూళిని రేపివేసినదీ
గగనమంతా కప్పివేసినదీ

౩

మిన్నుపున్నున కలిసిపోగా
మేఘమాలిక లందుదాగీ
ఉన్నచుక్కల చూడలేనయితీ
నావ తెన్నున నడపలేనైతీ

౪

నుడులబడియెను పడవలంగరు
ముడిని విప్పే తెలివి తెలియక
భుడమిపై కే కూలిపోయినదీ
పడవ రెండుగ పగిలిపోయినదీ

౪

ఉదయశిఖరిని ప్రొద్దుపొడిచెను
ఊహలన్నీ విచ్చిపోయెను
హృదయమంతా చెదరిపోయినదీ
ఇహము శూన్యముగాగ దోచినదీ

౬

కంటినీరూ కంటిలోనే
కారి కారీ నమసిపోయేనూ
మింటివువ్వలు తెంపబోయితినీ
మంట లెగసేచోటు చేరితినీ

౭

అంతులేనీ క్రిందిమెట్లకు
ఆలిషాకవి వలెను నడచిన
సుంతచింతయు గల్గబోదుగదా
వంతలేమియు నుండబోవుగదా

నిర్వాణము

1. ఏదియో వెల్లు నాకం గ ♦ న్పించుచున్న
ఏదియో కాంతి నా కగు ♦ పించుచున్న
ఏదియో జ్యోతి నాకు యా ♦ పించుచున్న
ఏదో పైనుండి ఈ వెల్లు ♦ ఇప్పుడిపుడె
వచ్చుచున్నది నాముందు ♦ వచ్చుచున్న
ది మహాదీప్తితో తుల్య ♦ మేది గాదు
ఈ మహాజ్యోత్స్నతో సామ్య ♦ మేదిగాదు
ఇది మహాకాశపటము చే ♦ డించినై చె
ఇది మహావాయుపథము స్థం ♦ భించినై చె
ఇది నవద్యోధునీనూర్గ ♦ మేనడంచె
నదిగో అమృతాభము ప్రశాంత ♦ మైన వెలుంగు ॥ఏది॥

2. ఇందులో నాకు నీశ్వరు ♦ డెసగుచుండె
ఇందులో నాకు నా రూప ♦ మిమిడి యుండె
ఇందులో నాకు నా గురు ♦ డెట్టికపడియె
ఇందులో నాకు సురలెల్ల ♦ నెమరుపడిరి
ఇందులో ముక్తులెల్ల నా ♦ ముందు వచ్చి
మాటలాడుచు నున్నారు ♦ మనుజులట్లు
మూడుకాలాలు ముల్లోక ♦ ములు నెసంగు
వారి హృదయరహస్యాలు ♦ పలుకుచున్న
వెన్నో మేఘాలు గర్జించు ♦ చున్నయట్టి
దెంతో దూరాన ఈవెలుం ♦ గంతో ఇంతో
అనుచున్నది ఆహహా ♦ అనుచున్న

దిండులో గొప్ప మైకంబు ♦ నొందుచుంటి
దిండులో జాల స్వాతంత్ర్య ♦ మొందుచుంటి
దిండులో బెద్ద తెలివి వ ♦ హించుచుంటి
నిధి సభోపేధి సంకెల్లు ♦ కదిపివైచి
ఖది మహోవహ్ని శిఖల గ్ర ♦ సించివైచి
ఖది మహోపృధ్వి పాతాళ ♦ మదిమివైచి
కవ్యదికుంభీకుంభాల ♦ నాట్యమూడి
దిక్కులను ప్రోవులుగ జూపు ♦ దృక్కులకును
ప్రణవగానంబు వినిపించు ♦ శ్రోవ్యముగను ॥ఏది॥

ఏది యీశర్వరీకన్య ♦ నూదివైచె
ఏది యీధ్వాంతశకము ♦ దింపగలిగె
నేది యీతమోరాశి వా ♦ రింపనేర్చె
నేది యీచీకటిని నిట్టి ♦ యెగురగొట్టె ॥ఏది॥

తారకల కడ్డుదూరి బృం ♦ దారకాది
నాకలోకాల దాగి వి ♦ న్యస్తమైన
పెద్దశిఖిశిఖాజ్వాల లే ♦ వీటినుడి
వచ్చుచున్నవో యే మొ ఆ ♦ స్వచ్ఛమైన
రాగరసమిశ్రితములగు ♦ ప్రభలు కుప్ప
తిప్పలై వచ్చి మెఱపుల ♦ తీరు సుధలు
పొంగి పొరలు తరంగాల ♦ బోలె దనరి
భూనభోంతరాళంబులు ♦ ముంచివైచె
శూన్యహృదయాలలో జ్యోతి ♦ జొనిపివైచె
జగము చక్కార్తతో నింపి ♦ యెగసివైచె ॥ఏది॥

5. ఇది యనంతప్రభాభాన ♦ మిది త్రిలోక
పూజితంబు చరాచర ♦ భూతకోటి
నెనసి నడిపించి తోడయి ♦ యీప్సితార్థ
సిద్ధి గలిగించునట్టి జే ♦ జేల వెలుఁగు
జిలుగురత్నాలతళుకులు ♦ గలుగువెలుఁగు
వెలుఁగులకు వన్నెపెట్టు నె ♦ న్నెలవెలుంగు ||ఏది||

6. ప్రేమచే బద్ధమగు నీ ప ♦ విత్రకాంతి
తపసుచే సాంద్రమైన యీ ♦ ధవళదీప్తి
కేది యవరోధ మేది మా ♦ యింపఁగలదు
ఏది చీకటి దీని ని ♦ ర్జింపఁగలదు ||ఏది||

7. ఇది యభౌతిక మిదియు న ♦ తీంద్రియంబు
ఇది యుపాధిరాహిత్య మ ♦ ధ్యాత్మికంబు
ఇది యవాఙ్మనసంబు బ్ర ♦ హ్మస్వరూప
మిది యదార్థ మగోచర ♦ మిది నిజంబు
ఇది యలోకాతిసుందర ♦ మిది పరంబు ||ఏది||

8. ఆమహాదృశ్య మెంత ద ♦ వ్యైనదో కో. (లోతు)
ఆకళారూప మెంత సొం ♦ పైనదో కో
ఆప్రభారాశియందు దుః ♦ ఖానుషంగ
మైనసంగతి యీసున ♦ కైన లేదు
భయము సంక్షుభితంబు ల ♦ వంబు లేదు
వంతయు కృతాంతమలిన మా ♦ వంత లేదు ||ఏది||

9. సాంద్రవిభ్రమ మాయా ప్ర ♦ సక్తసక్త
బంధరహితంబు విజ్ఞాన ♦ బంధురంబు

అనుపమానంబు నాద్యంబ ♦ మవ్యయంబు
ద్వంద్వరహితంబు నగ్ర్య ♦ మంజవంబు
నైన దీని మిమగ్నించి ♦ దీనిలోతు
దీసి శూన్యంబులోనున్న ♦ నీనిదగు న
గాధగాధను మీపరించ ♦ గలుగు కొటులు
దీని మీమముంచూ దెచ్చి బం ♦ ధించు కొటులు
దీని మీకర్థమట్లు బో ♦ ధించు కొటులు ॥వని॥

10. గాలి నెవరేని మూటగా ♦ గట్టిరేని
వెలుతు రెపరేని గాదిలో ♦ వేసిరేని
కాలమాహినికిని గట్టు ♦ కట్టిరేని
సాంధ్యరాగాల నొడిబట్టి ♦ జాలిరేని
మొఱపుతీళ్ళుకులు దోసిళ్ళ ♦ నెఱపిరేని
వారి కేమైన నిది చెప్ప ♦ వచ్చునేము !
వారి కేమైన నిది చూవ ♦ వచ్చునేము ॥వది॥

11. ఈమహోసభ్య మెనయు గ్ర ♦ హింపఁగలరు
ఈమహాశక్తి యెనయు చ ♦ ర్చింపఁగలరు
ఈమహాకాంతి యెనయు ద ♦ ర్శింపఁగలరు
మెసవునే పక్షులెల్ల మా ♦ మిడి చిగుళ్లు ॥వది॥

12. ఎన్ని చెప్పిదు ప్రాన్నటి ♦ యున్న నేను (మూర్ఛలి)
ఎన్ని చెప్పిను నుగ్ధమై ♦ యున్న నేను
అగ్ని కొవాలిమై పోవు ♦ నాజ్ఞ చుట్టు
నీళ్ళు గరఁగిపోయిన యుప్పు ♦ గల్లువగి
గాలి నెగిరిపోయిన మట్టి ♦ కణముతీతి

ఎవనిదే హేంద్రియంబు లై ♦ హీకము మాఱుచు
ఎవనిజీవాణువ్రులును స్తం ♦ భించిపోవు
ఎవనిచైతన్య మిట్టి ని ♦ ర్జింపఁబడుఁను
ఎవనిరక్తంబు పొంగి వే ♦ డెక్కు-నొక్కొ
ఎవనికన్నీళ్ళు నానాటి ♦ కేఱులగునొ
ఎవనికంఠంబు నేడ్చుచే ♦ వివశమగునొ
వాని కోకాంతి కన్నులఁ ♦ గానఁబడును
వాని కోవెల్లు ముందట ♦ వచ్చి నిలుచు ॥వీడ॥

13. నేను నీవెల్లులో నింక ♦ నిలిచిపోదు
నేను నీకాంతిలో నింక ♦ లీన మగుదు
నేను నీజ్యోతిలో నింక ♦ నెనసి యుందు
నేను రానింక నిది వీడి ♦ రాను రాను
నేను నీపుణ్యభూమిని ♦ మూని రాను
నేను రానింక నెన్నాళ్ళ ♦ కైనఁగాని
ద్వారములు మూసికొండు నఁట ♦ దలఁపఁబలదు
పిలువఁబోకుఁడు నన్నింక ♦ బిలువఁబోకుఁ
డాగిపోయెద నీయను ♦ రాగమందు
నిలిచిపోయెద నీశాంతి ♦ నిలయమందు
నాది యీశాంతిసదనమే ♦ అదియందు
నాది యీస్వర్గధామమే ♦ అదియందు
నాది యీమోక్షభవనమే ♦ అదియందు ॥వీది॥

14. నాకు ఈమాయప్రజలతో ♦ శోక మేల
నాకు ఈదుర్మదాంధుల ♦ జోక యేల
విడిచి పొండీక నన్నింక ♦ విడిచి పొండు

మఱచి పొండీక నన్నిక ♦ మఱచిపొండు
వెక్కిరించుచు నన్నిక ♦ నెడలిపొండు
బూది గొనివచ్చి నాపైని ♦ పోసిపోడు
చూచి నిందించి నాయొద్ద ♦ లేడపొండు
నాకు మిత్రోడ బనేమి యే ♦ నాటికైన
మీ రధోలోకగామి లై ♦ జారిపొండు
మీరు పాపాలు పల్కుచు ♦ పారిపొండు ॥పది॥

సిద్ధులు శకీరు లాత్మ నీ ♦ క్ష్మించిసట్టి
దిదియె నిర్వాణమనియెడు ♦ ఈ మెలుంగు
ఖట్టు లుంరాలిషాకవి ♦ యొఱుగజెప్పి.

ప్రేమ నర్తకి

తలఁపంగానింప ఆచల ♦ చ్ఛృంచలాక్ష
ఆ మహాప్రేమనర్తకి ♦ ఆ వధూటి
ఎచట దాగెనో యేజాడ ♦ నేగెనొకొ
చూడఁగా నింప ఆమె వె ♦ న్నాడనిండు
అహా ! ప్రియోదంత మీ జగ ♦ దంతరాళ
ములఁ బ్రదీపించు ; గను లెట్లు ♦ మలపుకొన్న
ఆమెయే తోఁచునట్లుండు ♦ నేమొగాని
ఆ శుద్ధప్రియైక సం ♦ భావితార్థి
ప్రేమనాట్యంబు జాతీయ ♦ భూమి కీన్న
జీవితాంకంబు సార సం ♦ జీవ సుషమ
మేఘమూలల మెఱుపులు ♦ మెఱసినట్లు
వానచినుకుల సెలయేళ్లు ♦ పారినట్లు
వనముల విలాసములవెంట ♦ పరుగునట్లు
పక్షులు కహూరుతంబులు ♦ పరఁగినట్లు
పెన్నెలబయళ్ల నాడుకో ♦ వెళ్లినట్లు
పువ్వుల సువాసనలవెంటఁ ♦ బోయినట్లు
ఏళ్ల సైకతసీమల ♦ నెసఁగునట్లు
పొడుచున్నది దిక్కుల ♦ పరిధిపట్లు
తోఁచుచున్నది యామె దో ♦ బూచులాడి
ఆ విలాసంబు విశ్వమ ♦ యాకృతి నడె
ముగ్గుగాఁ జేసె ఆమె వి ♦ ద్గవిభవ
ప్రేమ శృంగారరస నమూ ♦ నృత్త విశేష
మీయజాండంబు నిండి యెం ♦ తే ప్రసన్న

తను నిరూపించు నీ యువ ♦ తరణవిధము
దీనిలో నాకు శాంతి సం ♦ ధిల్లుచుండు
దీనిలో నాకు శాంతి వ ♦ ర్ధిల్లుచుండు
దీనిలో నాయనస్సు ♦ స్థిరత్వగాంచు
దీనిలో నాయనస్సు భ్రాం ♦ తినిదహించు
నేను ప్రకృతి కతీతమై ♦ ఏగుచుంటి
వీను విశ్వజీవిత మేవ ♦ గించుచుంటి
వీను శూన్యాలయంబుల ♦ నేదో గలద
టంచు నా ప్రేమమూర్తి కా ♦ సించుచుంటి
ఆ మహాప్రేమ ప్రళయాల ♦ నాచికొంటి
ఇంక నాయాట మీకు న ♦ హింపబోదు
ఇంక నాయనుమాను మీకు భ ♦ ర్జించబోకు.

ప్రకృతి

ప్రకృతి సత్య మిథ్యా స్వరూ ♦ పములఁ దెలిసి
భావి పరిణామ భాగ్య సం ♦ పదలఁ దెలిసి
కాలచక్ర పరిభ్రమ ♦ కారణంబు
కాలపరిణామ సంస్కార ♦ కారణంబు
తెలిసి తెలిపెడు తెలివిని ♦ దెలిసి ప్రజల
కెపుడు నీచాధికంబుల ♦ నిచ్చుచుండు
ప్రకృతి తేజస్స్వరూప సం ♦ పదలనీను
ప్రకృతిలో తేజ మైక్యమై ♦ పరగుచుండు
నంతె కాని యవ్యక్త మ ♦ సాంధకార
బంధుకంబయి లేదు ఈ ♦ శ్వరుని ప్రకృతి
ప్రకృతి పరమేశ్వరులకు నం ♦ బంధ మెుకటె
ప్రకృతి జడ మని కొందఱు ♦ పలికినారు
ప్రకృతి యసదని కొందఱు ♦ పలికినారు
పలుకులకు నందరాని యీ ♦ ప్రకృతిఁ జూచి
ప్రకృతి పరతూత్ర్య మని మేము ♦ పలికినాము
ప్రకృతి యోగసిద్ధిని గాంచి ♦ పలికినాము
ప్రకృతి కధ్యాత్మతత్వ భా ♦ నములు గలవు
ప్రకృతి సకలార్థసిద్ధికిఁ ♦ బట్టుకొమ్మ
ప్రకృతిపురుషులె లోక సం ♦ గ్రహమును, ప్రజను
వికృతరూపులు అత్మ యే ♦ విషయముండు
నప్రమత్త బాధక ♦ మై వెలార్చు
కపిలుఁ డిది తెల్పఁబెట్టి సాం ♦ ఖ్య మని ప్రాసెఁ
గాని స్వాతంత్ర్య మూత్మకు ♦ గలుగు ననుచు

నెఱుఁగఁ డయ్యెను మాయను ♦ నెఱుఁగఁ డయ్యె
జడునిపగిది భవాంబుధి ♦ నుడుగఁడయ్యె
కొమ్మ చిగురించు ; కోయిల ♦ కూయనేర్చు ;
కాకి యరచును ; పురి విప్పి ♦ కేకి యాడు ;
పద్మిని ప్రభాతవాత పం ♦ పదను జూచి
నవ్వునో యన వికసించు ; ♦ జవ్వనంబు
ప్రేమపూరిత కలశమై ♦ వెలయు నిక్లి
ప్రకృతి బహుభంగులై కానఁ ♦ బడుచుండుఁ
నీవు గుణముల నరికట్టి ♦ నెనరు గల్గి
విశ్వమానవలోకంబు ♦ వెదకితేని
సత్వసంపన్నుఁడే ప్రపం ♦ చమున యోగ్యు
డతనిప్రేమాలనె ప్రకృతి జో ♦ హాడు సేయు
నతనియెదుట తృణప్రాయ ♦ మై వెలార్చు
అతని బూజింత్రు విబుధు ల ♦ త్యంత మతఁడు
బ్రాహ్మణుండైనఁ గడజాతి ♦ శ్వపచుఁడైన
పూజ్యుఁడగు గాని సద్గుణ ♦ పూజ్యుఁడైన
వాఁ డుదగ్రపీఠం బెక్కి ♦ వాగుచున్న
వేదవేదాంగములు నేర్చి ♦ వెలయుచున్న
నిష్ప్రయోజన మన్నిట ♦ నింద్యుఁ డతఁడు.

ప్రార్థన

గీ. జ్ఞాన మజ్ఞానములమధ్య ♦ గ్రాలు నన్ను
అన్న పానాలకై యంగ ♦ లార్చు నన్ను
బవులళ తాపత్రయంబులఁ ♦ బడయు నన్ను
దుఃఖచితి కింధనంబునై ♦ దొరలు నన్ను
ఎటులఁ గాచెదో నీలోన ♦ నెటులఁ జేర్చి
కొందువో దేవ నేనునీ ♦ యండె భార
మాని యర్థించుచుందు రే ♦ యంబగళ్ళు
నిన్నె వీక్షించుచుందు నే ♦ తెన్ను కన్ను
మలిపి చూచిన నీ రూపె ♦ తెలియుచుండు
నిలిచి కాంచిన నీ కాంతి ♦ వెలుఁగుచుండు
పిలిచి చూచిన నీ పేరె ♦ పలుకుచుండు
నీవె సకలంబు నీయండె ♦ నేను గలను.

వెడలఁ జాలని పాతాళ ♦ వీధులందు
చేరనేరని యాకాశ ♦ సీమలందు
ప్రాకనోపని జలధి గ ♦ ర్భములయందు
నీవె యున్నావు నాయందు ♦ నీవు లేవె.

సాంధ్యరాగములందు ను ♦ షస్సులందు
కీసలయంబుల నెట్టని ♦ ప్రసవములను
సానువులఁ బాఱెడు నదీ ♦ సలిలమందు
తరుచు నాగుండెలోని ర ♦ క్తమును పిండి
పూత పూసితివా లేద ♦ పుడమి నన్ను

బెట్టు కష్టాల నే లెక్క♦ బెట్టునెడల
పది విశ్రాంతి నీ ధ్యాన ♦ మేసమాధి
పది యవధి నీ పూజె ♦ యభీష్టసిద్ధి
వేరు గత్యంతరము లేదు ♦ వెదుకగాదు.

శాంతిగీతాలు పాడు శ ♦ కుంతలములు
ప్రకృతిసతి రిక్కలను తలఁ ♦ బ్రాలుజల్లు
నగములొగి లేచి నీ మహూ ♦ న్నతికిమ్రొక్కు
ఎల్లలోకాలు నీ యిండు ♦ లేను నీదు
పాదసేవకునైనను ♦ పనికిరాన్నె,
వెఱచి కాపాడుమనుట క ♦ క్కఱకురాన
చూడుమీ న న్ననుటకు నో ♦ చుళొనలేదె
రమ్ము నాలో వసింపు మూ ♦ లస్య మేల
రమ్ము నా యెట్టయెదుట కూ ♦ హ్యమ్ము లేల
తే పనునది లేనే లేదు ♦ లేదు తండ్రి.

జన్మభూమి

మహితమాణిక్య కలధౌత ♦ మయసమున్న
తంబులై నట్టి హిమవన్న ♦ గంబు లుదిశ్ర
కుధరములు మాకు పెట్టని ♦ కోట లవిగో
ఫలములును పూలు కేదార ♦ ములు రచించు
క్షేత్రముల చారుజాహ్నవీ ♦ సింధునర్మ
దాది గోదావరీకృష్ణ ♦ యమున వాహ్ని
పూరపూరిత పుణ్యాస ♦ వంతులెన్నో
గలవు మానేల రత్నాల ♦ గర్భయనఁగ
ఇదియె నాజన్మభూమి నా ♦ కిదియె తల్లి.

శాంతమతిని కల్లోలినీ ♦ స్వామి రెండు
హస్తములు చాచి యక్కున ♦ నద్ది యమ్మ్రి
కడుపులోపల జల్లెనఁ ♦ గదలకుండ
హాయిగాఁ బూవుతొట్టెల ♦ యందుఁ బెట్టి
యూపుచున్నది జోకొట్టి ♦ రేపుమాపు
సాకుచున్నట్టి భరత వ ♦ ర్షమ్ము సతము
ఇదియె నాజన్మభూమి నా ♦ కిదియెతల్లి.

వాఙ్మయంబున కీది తొల్లి ♦ వాసభూమి
తత్వగానంబునకు నిది ♦ తల్లినేల
పూతచరితలు సాధ్వీల ♦ పుట్టినిల్లు
కవులకును వీరులకు నిది ♦ కాణయాచి
ఇదియె నాజన్మభూమి నా ♦ కిదియెతల్లి.

తతయుగాలంకృతుండను మాం ♦ ధాత యెచట
తొల్లిరాజ్యలక్ష్మికిఁ గురుల్ ♦ దువ్వినాఁడో

జన్మభూమి

ఎందుమ్రొక్కుల్ చిగుర్వ శ్రీ ♦ కృష్ణుఁ డెచట
ప్రకృతి కంపింప మురళి వా ♦ యించినాఁడో
అతిమహాశాంతిఁ బొదుపా ♦ అగ్గ రెచట
భ్రాతృస్వాగతగీతముల్ ♦ పాడినాఁడో
ఇదియె నాజన్మభూమి నా ♦ కిదియెతల్లి.

జీససు కబీరు బుద్ధస ♦ న్నాన్యులెచట
పచ్చిరక్తంబు స్వాతంత్ర్య ♦ పట్టమునకు
నేరులై పార నందెడు ♦ రీది రెచట
వెన్నెముక విల్లుకై యిచ్చి ♦ వేసె నెచట
కవచకుండలముల నియ్యఁ ♦ గలిగి రెచట
అఖిలజగముల కేది వి ♦ ద్యల నొసంగె
అఖిలలోకములకు నేది ♦ యన్న మిడియె
అఖిలజాతుల కేది యు ♦ పాధి యయ్యె
మట్టిలో దేసి బంగారు ♦ మహిమగలదో
పాడిపంటలు ఖ్యాతిలేక ♦ పండునేదో
అదియె నా జన్మభూమి నా ♦ కదియె తల్లి.

పారసీకనభంబునఁ ♦ బొసినట్టి
చుక్క లేచోట తిరిగి త ♦ ళుక్కు మనెనో
అవనియం దే పురాన న ♦ ధ్యాత్మగీతి
మురళిలో వినుభాగ్యంబు ♦ పరగెనోకొక్కొ
ఎచటఁ గాళిందిఫణముల ♦ నెక్కిత్రొక్కు
గజ్జెలరవంబులను వినఁ ♦ గలిగినారో
శ్రీమహమ్మద్రసూల్ స్వామి ♦ సేదదీర్చ
చల్లనగుగాలి యేధాత్రి ♦ చల్లెనోకొక్కొ
రామ చంద్రునివంటి పీ ♦ రప్రతాప
శాలిశూలికి నేధాత్రి ♦ జన్మభూమి

పశుగణంబుల పచ్చిక ♦ పట్టు నేది
వసువు లెచ్చోట నుండు రే ♦ బవలుఁ విడక
ధర్మసాక్షి నెచ్చోట ♦ ఘనతగలదో
ధర్మవీరుల కెచ్చోట ♦ కాపురంబో
అదియె నా జన్మభూమి నా ♦ కదియె తల్లి.

ఎచటి భక్తులు మూసాను ♦ నెనయువారో
ఎచటి నగములు సీసాను ♦ నెనయునొక్క
నూహబునోక ప్రయాణమై ♦ యేహమూల
యమున నిలిచె జలప్రళ ♦ యాంతవేళ
ఏది స్వర్గసౌధమునకు ♦ నెక్కిపోవు
పూజ్యసోపానమై యొప్పు ♦ పుణ్యతల ము
ఏప్రదేశమున వసంత ♦ ఋతువునందు
కాపురము సేయ స్వర్గ సం ♦ కాశమగునో
అదియె నాజన్మభూమి నా ♦ కదియెతల్లి.

బౌద్ధమని యిల్లు, జూపాను ♦ వారి కాశీ,
క్రీస్తు భక్తుల చిన్ని "జ ♦ రోసలేము"
అవనిలోఁ ప్రాభవడిన మ ♦ హమ్మదీయు
వైభవంబుల కేది ని ♦ వాసభూమి
పుణ్యసతులకు నరులకు ♦ పుణ్యమిచ్చు
క్షేత్రములకు పవిత్ర చ ♦ రిత్రములకు
నేది కాణాచి ఋషులకు ♦ నేది యిల్లు
ప్రతిసుమంబును నేదేశ ♦ వసుధయందు
స్వర్గసుమములఁ బోలు వా ♦ సనలువీయు
నదియె నా జన్మభూమి నా ♦ కదియె తల్లి.

రాటము

ఉ. రాటము సాంఖ్యరూపము వి ♦ రాట్పురుషాకృతి చూచినన్ జగ
న్నాటకసూత్రధారి యిది ♦ నాఁడును నేఁడును కల్పనృష్టమై
కాటక మన్ పిశాచమును ♦ గాల్చు పిరంగి; పరంగిపాలికిన్
చేటులమూట; మా ప్రజలు ♦ చేసినపుణ్యము గణ్య మన్నిటన్.

సీ. గ్రామదేవత తోక ♦ జాడించి పార నా
రాట మెత్తించిన ♦ రాట మిదియె
కలి ఖిలాధమునిఁ డొ ♦ క్కలు వాలికలుజేసి
యోడయెక్కించిన ♦ ప్రోడ యిదియె
రాలట్ పిశాచ మహా ♦ రణహోమమును జేసి
దండింపఁగల మంత్ర ♦ పిండ మిదియె
దాస్యశృంఖల త్రెంపి ♦ తల్లికిఁ జెఱ విడి
పించి స్వరాజ్యమి ♦ ప్పించె నిదియె

తే. భారతీయగౌరవము కా ♦ పాడు నిదియె
చెడుగు ప్రజలకు రాకుండఁ ♦ జేయునిదియె
మద్యపానాదికృత్యముల్ ♦ మాన్పు నిదియె
చరపదంబు విరాట్స్వరూ ♦ పంబు నిదియె.

శా. హిందూముసలిమానులొక్కటయి యా♦ హిందూమహారాజ్యమం
దెందుఁ వైరిపిశాచమండలము రా ♦ నీకుండఁగాఁ జేసి ని
స్సందేహంబుగ రాజ్యలక్ష్మిని ధ్రువ ♦ స్థానంబుగావించి యా
నందంబీయఁగఁజాలు రాటమునకున్ ♦ గై మ్రొక్కులర్పింపుఁడీ!

పాంధుఁడు

చ. ఇది ప్రియురాలు పూర్వము వ ♦ సించెడు సౌధము విన్నఁబోయియు
న్నది యిట నామె లేదు విపి ♦ నంబునఁ బూపొదఁబాసి తేటి పో
వదు; పిక మ్రూరసాలమునఁ ♦ బాయదు నా ప్రియ బాసి దుఃఖమన్
హ్రాదమున నన్నుడించె నక ♦ టా! యిట నశ్రులు రాల్చుచుండెదన్.

ఉ. చల్లని పిల్లగాలి తెర ♦ చాటున వచ్చి వసంబు సొచ్చి సం
ఫుల్లసుమాళితోఁ గలసి ♦ పోవుచుఁ గొన్నిటి రాల్చినట్లు నా
పల్లవపాణినిన్ గుసుమ ♦ బాణుఁడు గూల్చెనొ శీధుపాత్రమ
ట్లుల్లము తల్లడిల్లు నది ♦ గో కనుఁగొంటివె వాని నెచ్చెలీ!

తే. సూర్యుఁ డపరాద్రి గ్రుంకెను; ♦ నూనబాణుఁ
డడవిమల్లెల నేఁకో ♦ నరుగుదెంచె
కాలకన్య నల్లనిచీర ♦ గట్టుకొనియె·
ఉడుగణంబులు నింగిపై ♦ బొడవుసూపె.

వ. నాచెలి యింకేకక్కడిది? ఇది నెలవంక.

తే. దర్పకుఁడు వచ్చి వంచిన ♦ ధనువువలెను
పాలకడలిలోపలి వెండి ♦ పడవవలెను
ప్రకృతికన్య ప్రాగెడు పాన ♦ పాత్రవలెను
నభముపైఁ దోఁచె రెండవ ♦ నాటి విధుఁడు.

వ. సౌధమువంక జూచి

తే. ఎవ్వతో దీపమును బెట్టి ♦ యేగె నింట
దానిగని పతంగంబు సం ♦ తసముతోడ
వలచి ప్రాణంబు లర్పించి ♦ వైచె నేను
నామనోహరి కేల యీ ♦ నోమనైతి.

తే. మిమున్నపై దీపమున కెట్టి ♦ మిమువరాని
ప్రేమయో గాని యొక్క రా ♦ త్రియునుగూడ
బ్రతుకనియ్యదు మిముతో దా ♦ వలచిపడిన
తానుబడి యారిపోవు నం ♦ తసముతోడ.

చ. మిడుతయు దీప మొక్కొడ శ ♦ మించెనుగాని పతంగమాశకై
విడిచెను ప్రాణముల్ విసిగి ♦ వేదన గాలుచు దీప మారె ని
ట్లుడరు వియోగభార వివ ♦ శాత్మలసంగతి నవ్వు చొక్కడున్
బుడమిని నేడ్చుచొక్కడును ♦ బోవు ప్రియావిరహాగ్ని ప్రగ్గుచున్.

ద

ప్రాణములు నీను పాదాల ♦ పైని విడిచి
మట్టినై నీవు త్రొక్కొడి ♦ పూర్ణమందు
నుండ నూహింతు జీవిత ♦ ముండునటకు
నేడ్చుచుందును నిన్ను వీ ♦ క్షించు కొఱకు.

రా ధ

ఏల యేడ్చెదు కన్నీళ్లు ♦ నేలకార్చె
దబల ! ప్రతిబొప్పుకణము నీ ♦ యంతరంగ
వేదనారూపదందహ్య ♦ విషరహస్య
పేటికనువిప్పుతాళమై ♦ వెలయుఁగాదే
ప్రేమలోపలి జ్వాలయై ♦ పెరుఁగు గాదే ॥ ఏల ॥

ఏల తెలియవు బాలనీ ♦ కాలిక్రీడ
కేలవ్రాసెదు వ్యసనగీ ♦ తాల నడుగు
బొడలను దీసి విరహు లీ ♦ నాఁడు మురిసి
చదువుచున్నారు తనుకళా ♦ శాలలందు
వెదకుచున్నారు తమమనో ♦ వీథులందు ॥ ఏల ॥

ఏల తెలియవు నీగుట్టు ♦ లింకబాఁగి
యున్న వనుకోకు పికము నూ ♦ రూరుప్రజలఁ
బిలిచి నీయూసె యేకరు ♦ వెట్టుచుండు
నిలిచి నీపేరె యెలుఁగెత్తి ♦ పలుకుచుండు
మబ్బు తెరఁ దీసి చీకట్ల ♦ మాటు విడిచి
చూచుచున్నవి నీవంకఁ ♦ జుక్క లవిగొ
చూచుచున్నవి ప్రకృతిలో ♦ సొగసు లవిగొ ॥ ఏల ॥

కొసరియింటింటఁ గలసు నీ ♦ గోడు వించె
విరిసి ప్రతినోటఁ గలదు నీ ♦ వింతఁ గంచె
రవ్వపాలైతి వింక నీ ♦ ప్రాయమెల్ల
ఎనరికై పెట్టితివొ యతఁ ♦ డిచట లేఁడు
లేఁడు మఱి రాఁడు నీ ♦ తోడ మాట
లాడఁడీకఁ గలనాటి స ♦ ల్యాట విడిచి
పొమ్ము యమునా తరంగిణీ ♦ పులినసీమ
లందె వెదకుము మురళివా ♦ ద్యమ్ములోఁ ద్వ
దాఖ్య వినవచ్చునేమొ రా ♦ ధావధూటి !

ఆలకింపు

ఈ నిషిద్ధ దురాగత ♦ మైన జీవి
తంబు; ఆశామలీమ ♦ సాధ్వాస్న మైన
ఈ తమోరాశి, యీ పరి ♦ ధూత శిత వి
ఖిన్న సంఛిన్నవర్తన ♦ మెన్నినాళ్లు
గడపెదో శాంతిలేని యీ ♦ పుడమిపైని
నడపెదో పేర్మిలేని యీ ♦ యెడద పూని
అలప్రభాతంబు గడచి సం ♦ ధ్యాప్రదోష
మిట ప్రయాణంబు సలుపు టిం ♦ కేమిఫలము
తోట పువుపూయు కాలంబు ♦ తొలఁగిపోయె
ఇచట ముళ్లేరుకొంట నీ ♦ కేమిఫలము.
పక్షులన్నియు గూళ్లల్లి ♦ పవ్వళించె
ఇపుడు పుల్లలు త్రెంప నీ ♦ కేమిఫలము
గుట్టలు పండెములు గెల్చు ♦ కొన్న వపుడే
ఇపుడు లాయంబు విప్పి దిం ♦ కేమిఫలము
తోడివారలు చదివి యు ♦ ద్యోగులైరి
ఇపుడు నీయక్షరాభ్యాస ♦ మేమిఫలము
పొలము పండించి కోసుకు ♦ పోయినారు
ఇట్లు పరగేరుకొనుట నీ ♦ కేమిఫలము
మూడుజాములు నాటక ♦ మాడినారు
ఇపుడు టిక్కెట్లు కొనెద పిం ♦ కేమిఫలము
వలపువాకిట వయసెల్ల ♦ వెడలిపోయె
ఇంక నెఱసినతలను పూ ♦ లేమిఫలము.

ప్రభావ

భారతదేశమం దెప్పుడు ♦ భాషను వృద్ధికిదెచ్చుమార్గ మే
వ్వారు నొనర్పరైరి కవి ♦ వర్గము వేదరికాననున్న దా
మే రచియించినా మని ని ♦ జేచ్చ మహాకవితావిశేష వి
స్తార రసాస్పదంబయిన ♦ సంగతి రాజులు బిత్తరోయిసన్.

భాష నశించిపోయినది ♦ భాషను నుద్ధరణం బొనర్చునో
పోషకుడైన లేడు మరి ♦ పోయిన రాజ్యము రాదుగాని ఈ
భాషలు వచ్చుగాన పరి ♦ పాటిగ వాని సముద్ధరింప సం
తోషముతోడ రండు మన ♦ తో చనుదెంచును రాణి రాణియై.

పూర్వమహాకవీంద్రులీ మహా ♦ ముంగగజనీకుల మీనిజాము లా
పూర్వమహాప్రబంధముల ♦ బోధలు గాదులఁద్రవ్విపోయుచున్
నిర్వహణం బొనర్చి రవి ♦ నేడును దోచెడుఁ గాని భారతిన్
బర్వఁడొకండు పాత్రములు ♦ వ్రాయుట కూత్త నొసంగు దాతయై.

ఏల నిఘంటు వీ తెనుఁగు ♦ కెన్ని ప్రబంధములున్న వీ మహా
భీల దురావగాహ పరి ♦ విశ్రుత దివ్యపదావలోకనో
ద్వేల లసత్ప్రయోగములఁ ♦ దెల్పఁగ; మున్ను కవిత్వసంపదల్
తేలగనిండు అర్థములు ♦ దేల్చుట కవ్వలఁ జూడఁగూడదా?

కవి

మోళ్ళు చిగురింప, నెండిన ♦ బీళ్ళు పచ్చ
బాఱు, రాళ్ళు స్రవింపగా, ♦ పతనమైన
జాతి కేకెత్త, ప్రేమైక ♦ గీతికలను
పాడి పాడి రసావేశ ♦ భరితుఁడై య
జాండ మలరించు కవి యిప్పు ♦ డుండవలయు.

ఆంధ్రయువకుల శౌర్యాల ♦ యండు గలుగు
నగ్నిబీజాలు మొలిచి యం ♦ తంతలైన
పూర్వచారిత్రములు గాన ♦ పూర్వకమున
పాడి ప్రకటించి వైరి గ ♦ ర్భములనుండి
మండి యెగసెడి దారుణా ♦ ఖండ ఖండ
మండితానలచండహ్యా ♦ మానములగు
జ్వాలలైనను చల్లార్పఁ ♦ జాలునట్టి
ప్రేమరసవాహినులు భావ ♦ వీధులందు
పొంగి పొరల వియద్గంగఁ ♦ బోలె దనరు
చుండు శ్రుతిఁ బాడుకవి యిప్పు ♦ డుండవలయు.

మతమతాంతర వైషమ్య ♦ మహితమేఘు
మాలికలు విచ్చిపోవ రో ♦ చూంచమములను
బొడమ భేదసందేశ త ♦ మోవిపృత్తి
వాయు వాయెత్తి ముగ్ధ భా ♦ వములతోడ
ప్రౌఢహృదయాలు కరగి సీ ♦ రములుగాగ
ముక్తకంఠాన దశదిశల్ ♦ ప్రమోయమునట్లు
విమలమగు మైత్రియనెడి గీ ♦ తమునుప్రాసి
స్వారసుధారసపూర్ణమా ♦ మురళి నెఱపి
నిండుమతిఁ బాడుకవి యిప్పు ♦ డుండవలయు.

వేది మఱపించె మానవ ♦ త్వాది సకల
విశ్వజాలంబు నేది హృ ♦ ద్భేదకంబు
నగుచు వారుల నింకించి ♦ గగనమునకుఁ
బాకి వేలకు దూకి చీ ♦ కాకు సేయఁ
గలిగెనో యట్టి భాపాత్ర ♦ గాఢమైన
పట్టుదల నీర్ష్య యిసుమంత ♦ పట్టకుండ
సర్వసమభావమును భ్రాతృ ♦ సమితికుండు
సహజమగు శాంతి సౌచితి ♦ సహనమనెడు
కంచుఢక్కను గొట్టి వా ♦ యించి మతులు
మార్చి భ్రమరంబు పురుగును ♦ మార్చునట్లు
లమల విజ్ఞానతత్వ మ ♦ ధ్మాత్మశక్తి
స్తోలుక రచియించు కవి యిప్పు ♦ డుండవలయు.

జననియును, జన్మభూమియు ♦ స్వర్గమునకు
మించినవి యని యెదసు బూ ♦ జించి యాత్మ
దేశదాస్యంబు దారిద్ర్య ♦ ధీనమైన
బంధములఁ ద్రెంపి సౌభాగ్య ♦ భవనసీమ
జయజయధ్వానములఁ గీర్తి ♦ సతి పతాక
మెత్తి దిక్కుంభికుంభాల ♦ నృత్యమాడ
నెండవానల జనపద ♦ మండలములఁ
గలయదిరిగెడు నాది భి ♦ క్షుకునివంటి
స్వార్థలోభ పరిత్యాగి ♦ యాత్మగాన
మొందు గొని పాడు కవి యిప్పు ♦ డుండవలయు.

అడవి పాట

తెల్లపువ్వులు పాపట ♦ నల్లకొనుచు
గొజ్జగులదండ జేత గై ♦ కొని విలాస
మడర గర్వారపనటి పు ♦ ప్పొడులదొగి
వచ్చి యొకకోన గానలో ♦ బాటపాడు
నట్టి కాపులపిల్ల యే ♦ మనెను వినుము
ప్రియుడ! యెందేగినావు నన్ ♦ విడిచి యిచట
గానగారావు కానలో ♦ గానలోల
బాల గోలను నను గేలి ♦ పాలుజేసి
వెడల జెల్లునె? వికచార ♦ విందనేత్ర
రమ్ము ఈదండ నిదుదు వ ♦ క్షమ్మునందు. ॥ తెల్లు ॥

గానపాండిత్యగరిమ లో ♦ కము జయించి
పంచమరవాబ్ధి జగమును ♦ ముంచివైచి
మధురగంభీరరవమున ♦ పురలనెత్తు
కోకిలముకన్న వింతగా ♦ నీకు నచ్చు
పాట పాడెద రావయ్య ♦ ప్రాణసఖుడ
ఆట లాడెద రావయ్య ♦ ప్రాణసఖుడ. ॥ తెల్లు ॥

తేనెసోనలకంచెను ♦ దివ్యమైన
ఇక్షురసమునకంచెను ♦ నెక్కువైన
సోమపాసంబుకంచెను ♦ జొక్కమైన
చక్కెరకు మించి యమృతంబు ♦ ధిక్కరించి
మధుర తేజంబునకుం జూడ్క ♦ మలపునట్టి
రచనములం బ్రొద్దుపుచ్చెద ♦ రమ్ము రమ్ము
వచనముల వేడ్కం గూర్చెద ♦ వడిగరమ్ము. ॥ తెల్లు ॥

పువ్వుఁబువ్వును జూచింపఁ ♦ బోవ్వనట్టి
మధుపమును జూడు సహచరి ♦ మఱచెనేమొ
గొమ్మగొమ్మకుఁ దిరుగుచుఁ ♦ గూయుచుండు
పికవరముఁ జూడు సహచరి ♦ విడిచెనేమొ
మదనుకొలువున భృతికయి ♦ కుదురుశుకము
వంకఁ జూడుము సహచరిఁ ♦ బాసెనేమొ
మిన్ను మన్నెఱుఁగకయుండు ♦ మేఘజలము
గొటుకు నెలుగెత్తి చను వాన ♦ కోయిలంబు
కలువతూండ్లకుఁ గొలఁకులఁ ♦ గాలికొలఁది
బారు రాయుంచపిండుల ♦ దారిఁ జూడు
సహచరులఁ బాసి యెండైన ♦ సాగునేమొ
ఈవు నను వీడిపోవంగ ♦ నేమికతము
ఈవు నాముద్దు దీర్పవ ♦ దేమికతము॥ పల్లు ॥

ఆకు తొడిగిన దెల మావి ♦ మ్రాకు గంచె
పువ్వు పూచెను మల్లికా ♦ మోహనాంగి
పెనఁగొనియె జాజిలత గురు ♦ విందతీఁగ
గెలవిడిచెఁ బోకబోది, వా ♦ గుల మృణాళి
పువ్వువిడిచె ప్రకృతికాంత ♦ నవ్వుచుండ
వరలుచున్నవి మధుమాస ♦ వాసరములు
వెలయుచున్నవి మణిదీప ♦ విలసనములు
సొగసుగల యీవనమువంకఁ ♦ జూడవేమి
సొగసుమీఱెడి నావంకఁ ♦ జూడవేమి
జవ్వనంబును, కుసుమ వా ♦ సనయు, గ్రహణ
కాల మెంతకాలంబుండఁ ♦ గలవో చెపుమ
నుచుఁ గన్నీళ్లు రాల్చె నా ♦ యతివమిన్న॥ పల్లు ॥

తేఖిని

కలము సతాఁకవ్యాకలన ని ♦ క్కవము సరస్వా
తీ స్వారూపంబు సముపాస్యా ♦ దివ్యభవ్య
వైభవ మహోమహంబు ఖా ♦ శ్వేతవదంబు
ఈ ప్రభాతాల సాంధ్యరా ♦ గప్రసార
శాద్వలంబుల సెలయేళ్ల ♦ సైకతాల
అలల తీరుగళ్లఁ బడెడు వె ♦ న్నెలబయళ్లు
గళ్లుదీర్చిన మేఘాల ♦ గగనమందు
తరలు శృంగార రాగ సాం ♦ దర్యాజలధి
నావవలె నాకలంబు వె ♦ న్నాడిపోవు
చాపవలె నాతలంపుకై ♦ చోపులెత్తు
ఊహ లను గాలివీస నే ♦ దో తటాన
కరుగుచున్నది స్వేచ్ఛా వి ♦ హారసీమ
వేగుచున్నది యానంద ♦ విభవవీథి
కాసవము ద్రావి మైకాన ♦ నాలపించు
వాని సురభాండ వర్ణనా ♦ పాటవంబు
నేర్చినట్టుల కవితలు ♦ గూర్చినటుల
దోగుచున్నది వివిధ పా ♦ ధోధులకును
నిట్లు శరవేగము రస వా ♦ హినుల నెనసి
తేలిపోయెడు నావకు ♦ తెడ్డు కలమె
కదలిపోయెడు నావ చు ♦ క్కాని కలమె
అన్నియును తానె యై రూప ♦ మున్నియెడల
మార్చుచున్నది కవితలఁ ♦ గూర్చుచున్న
దిది, నడుపువార లెవ్వరో ♦ యెఱుకపడదు

ఇది గడుపువార లెవ్వరో ♦ యొఱుకపడదు
నావ నడిచినత్రోవలో ♦ తీవలును ప్ర
ఫుల్ల హల్లకములు, తెలి ♦ ముత్తెముల రా
టార్లు జాళువా పసిడి రొం ♦ డల చిపళ్లు
నీలమణిమంటపముల ర ♦ త్నాల దీప
ముల తటంబుల రాజిల్లు ♦ ముదితలార్చు
కురులఁ దురిమిన మల్లె ♦ పూసరులు, వరుస
సంజకెంజాయతోటి ♦ నిశావధూటి
నల్లవలువలు ముసుగిడి ♦ నాట్యమాడు
సొంపు, నిద్దంపు పక్షుల ♦ గుంపు గూళ్ళ
వైపు నభిముఖమై ప్రణి ♦ పాతమైన
దినము వీక్షించి విలపించు ♦ దీనమైన
గానములఁ దోచు వివిధ వి ♦ జ్ఞానగరిమ
తిమిరమును మాన్పి రాగ ల ♦ తికల వినోద
బాష్పముల నించి ఆలించి ♦ పడవ నిలిచి
పోయె కల మదే దారులై ♦ పోయె; ప్రకృతి
సాగరమునందు హర్షాప్తి ♦ సన్నగిల్లె
విశ్వాసదనంబు ముంగట ♦ వెలవెలార్చి
నేను నాకల మొకసారె ♦ నిలిచినాము
చలనమును దక్కి యొకసారె ♦ నిలిచినాము
శబ్ద మొక్కటు నిలిచి నీ ♦ జాడ నీ యు
జాండమం దుండుటకు శబ్ద ♦ జాల మందు
చోటు లేదయ్యె గూఢ క ♦ వాటములను
తెరచుచున్నది బీగంబు ♦ తెరచునట్లు
ప్రేమస్రోతస్సు వెడల బా ♦ టించుకొఱకు.

రుజ

ఈ రుజాజ్వాల లార్ప నె ♦ వ్వారుకలరు?,
దీనికిఁ జికిత్స లేదు, శాం ♦ తియును లేదు.
వ్యసన దోదూయమూన మూ ♦ నసముసందు
ఈ విచిత్రంబు నీప్రేమ ♦ యీవిషాషు
మీమహారాగరసముఁ చో ♦ ర్గించిపోయి
రెవ్వ రీజాడ? చెప్ప రిం ♦ కేమిదారి?
దూరి వగఁగూరి కోరి యె ♦ వ్వారి జీరి
వీడ్చి నిట్టూర్పు లేకరు ♦ వెట్టి తీట్టి
వ్రాత తుడువఁగ నెవ్వారు ♦ వత్తు రెవరు
కలరు? ఇది సైకతపు తిన్నె ♦ గాదు చదలఁ
బరువుమేఘాల రేఖల ♦ పంక్తిగాదు.
మెటివుతీఁగల క్రొందళ్ళు ♦ కిరుల నెనసి
శూన్య మైపోవుటకు దివం ♦ జ్యోతిగాదు
ఈరుజా జ్వాలఁగార్ప నె ♦ వ్వారు కలరు.

ప్రణయుపాశాల విరసరూ ♦ పముల నొగిలి
ముంగురుల జారు బంగారు ♦ రంగులీను
మేల్ముసుంగుల కొంగుల ♦ మేలమూడు
సొగసువాసనా వేశిత ♦ స్ఫురితమైన
దృశ్య మిదమిత్థమని యేరు ♦ దిద్దఁగలరు?
ఎవరు వర్ణింపఁగలరు? ఇం ♦ కేమి కలదు?
ఈ మహాగాధ సత్యంబు ♦ లీ రహస్య
మెవ రెఱుంగుదు రీవ్యాధి ♦ యెటులపోవు?

భైషజం బేది భిషగుల ♦ వల్లఁగాదు.
ఏదిమూర్ఖంబు ఈ మనో ♦ న్మాదమైన
మచ్చ లెవరికిఁ దోఁచు? స ♦ ముత్సవంబు
లై నదినములు రోగాల ♦ యందుఁ గలసి
సమసిపోయెను నేఁడు వ ♦ సావికాత
మైనకష్టను, ప్రాణంబు ♦ నంటియున్న
దిది శశవిషాణసన్నిభ ♦ మిది మృషా ప్ర
వృత్తి, దీనికి నవధి యిం ♦ కేమికలదు
ఈరుజాజ్వాలలార్ప నె ♦ వ్వారు కలరు.

మూషికము - ముని

ఒకమహనీయుఁ డార్యసుతుఁ ♦ డుగ్రతపంబును చేయుచుండగా
నొకయెలు కార్తి గ్రద్ద తను ♦ నొంచుటఁ జూచి శరణ్య మంచునూ
రక బ్రతిమాలగాఁ దపసి ♦ రాజు దయామతి గాంచి దాని నో
ర్తుక సొగసైన ప్రోడగవ ♦ ధూటిగఁ జేసెఁ దపోబలంబునన్.

ఆమెను సూర్యసంతటి మ ♦ హామహురాజ్ఞి నొపర్వఁబూని నీ
వీమెను బెండ్లియాడు మని ♦ యిచ్చిన నాతఁడు చూచి. యిట్లనెన్
"ఓ మహనీయ నేనొక మ ♦ హోజ్జ్వలమూర్తిని గాని నాకళా
గ్రామము మేఘుఁ డాచికొనుఁ ♦ గావున మీఘున కిమ్ము ఈసతిన్."

"ఘనుఁడను నేను లోకము న ♦ ఖండముగా జలరాశిఁ జేయ నే
ర్తును సరిగాని, గాలి వడి ♦ రువ్విన నిల్వఁగలేను గాన నా
యనిలుఁడు గొప్పవాఁ"డన మ ♦ హర్షి నిజం బని యెంచి పిల్వఁబం
చెను; శ్వాసనుండు వచ్చి తన ♦ శీర్షము నేలకు వంచి నిల్చినన్.

వ. వానిని తాపసి ప్రీగంటి వీక్షించి జగత్ప్రాణమహాశయుఁడ వైన
నీవు నాకూతు నీమూషికరాజజాతను పెండ్లియాడు మన నాతండు
నతవదనుఁడై, "స్వామీ!

ఏను సమీరుఁడన్ జగతి ♦ కెల్లను బ్రాణము పోయు టేఁడ నే
నీ నిఖలావనీతలము ♦ నెంతయు నూపెదఁగాని కొండ నిం
తేనిఁ గదల్పలే నచలుఁడే ♦ నను మించును గానఁ గొండ మా
మానిని నియ్య మేలగు న ♦ మానులె చుట్టుకొన కర్హ్యాలున్".

వ. అని సమీరుఁ డన్నమాటకు మని హిమవంతుని బిలిచి "ఓ పర్వత
వరేణ్య! ఈ యెలజవ్వనిని బెండ్లియాడు మన నాతఁడు ఆమె తనకు
దగదని తలపోసి తపసికి జంకి మఱుకుళిత కర్కశములుండై యిట్లనియె.

"ఓ మహనీయమూర్తి భవ ♦ దుజ్జ్వలకీర్తి జగత్త్రయంబులన్
దామనియై వెలుంగు భవ ♦ దాజ్ఞకు భద్ధుఁడఁగాని నేను నీ
కేమని చెప్ప నేర్తు నెలు ♦ కేదయిసన్ ననుఁ బట్టుకొన్న నా
ధామము గుద్దలించును య ♦ థార్థము వాని కొసంగు మీసతిఁ."

వ. అని చెప్ప నాతపసిరేఁడు మిగుల వగచి తనయ తుదకు ఎలుక
యైనది అని ఆఎలుకసాని మూసిసిరూపు మార్చి ఎలుకను చేసి
కలుగులోనికి పంపివేసెను.

ఎలుకను రాజ్ఞిఁ జేసి విమ ♦ లేచ్ఛ జగత్త్రయమందు మేటిగా
నిలిపెద మన్న నాగిసదె ♦ నీచుల కోప్పుడు గొప్పసద్గుణం
బులు సమకూడఁబో వినుము ♦ పుత్తడి కానివిధానఁ జెల్మి దా
మెలమి ఘటింపరాదు కుల ♦ హీనులతో తెలివైనవారలుఁ.

మల్లెపువ్వులు లేకున్న ♦ నుల్లిపూలు
ముడువఁగారాదు తలసు ♦ ఏ వడువునైన
మంచివారి హితంబు ల ♦ భించనియెడ
చెడ్డవారి హితంబులో ♦ చేరఁదగదు.

శృంగారపద్యములు

క. ముంగురు లుంగరాలు నెల ♦ బోలు మొగంబును చేరెడేసి క
న్నుంగవ బారెడేసి సుమ ♦ నోజ్జ కచంబులు పైటచాటులో
తొంగిలిచూచు చన్గవలు ♦ తోట్రిల గాజుల నిక్వణంబుతో
నంగజరాజ్యలక్ష్మివలె ♦ నంగన వచ్చెను గౌఁగిలింపఁగన్.

క. ఆ నళినీదళాయతము ♦ లైన కనుంగవ మేనితావి యా
జాను విలంబమౌ కురులు, ♦ చారుపయోరుహాముల్, మనోహరం
బైన తనూవిలాసము బ ♦ యల్పడ గాజులు గజ్జెలండెలున్
వీణియఁబోలె ప్రేమోసె నలి ♦ వేణి ప్రియున్ ముదమార ముద్దిడన్.

చ. నిగనిగలాడు నీతనువు ♦ నీకనుదమ్ములు నీయొయ్యారమ్ము
సొగసగు నీదుతీవి కడు ♦ సొంపులునింపు పయోరుహంబులుఁ
నగుమొగమున్ విలాసము ఘ ♦ నాఘుననన్ని భకుంతలంబులున్
మగువల మేలిబంతి వని ♦ మూటికిఁ దోఁచెద వీవు కోమలీ.

చ. అలికులవేణి వీణను గ ♦ రాజ్ఞములఁ గొని ప్రేమగీతి వె
న్నెలబయలందు పాడుచు వ ♦ నిఁ సుమశయ్యల శాద్వలంబులన్
వలపుసుధారసమ్ము మధు ♦ పాత్రలఁ బోసి యొసంగి వల్లభుఁ
బిలుచుఁ జకోరదంపతులు ♦ వేడుక చూచి రసప్రపూర్ణయై.

తే. నెమిలిపించంబు నాణెము ♦ త్తెములసరులు
వరలు కుల్లాయి ధరియించి ♦ వనవసంతుఁ
డనఁగఁ బ్రత్యక్ష మయ్యె న ♦ య్యవసరమున
వన్నె వగకాఁడు మురళిని ♦ బాడుకొనుచు.

సీ. నివసింతునా నట ♦ న్నీ రోజనయన ప
క్రాలకమ్ములనీడఁ ♦ గాచికాచి
వగతునా పగలాడి ♦ బాలమృగీదృగం
చల విలాసంబులఁ ♦ దలఁచి తలఁచి
నిల్చుదునా ప్రాణి ♦ నేలఁతనెమోమ్ము నుం
దరహాసచంద్రిక ♦ లరసి యరసి
వీక్షింతునా ప్రేమ ♦ వెలఁది వాగమృత వా
హినులందు రసమునై ♦ యేగి యేగి

తే. పాటపాడెదనా నాతి ♦ ప్రణయగీతి
తో సుధాధారలను దొప్ప ♦ దోఁగితోఁగి
మోహవారిని వేసారి ♦ మునిఁగిమునిఁగి
కరగిపోయెద నానాతి ♦ కొఱకు వలచి.

తే. నీవు ప్రాసిన మోహంబు ♦ నింపులేఖ
చదివినాఁడ తిరిగి నదే ♦ చదివినాఁడ
యెంతచదివిన చవులూరు ♦ నింతియేమొ.

సీ. ప్రణయినీ! నీప్రేము ♦ వార్ధి వీచికలందు
సొక్కి సోలుచునున్నఁ ♦ జూడవేమి
ప్రేయసీ! నీరాగ ♦ వీథిలో తెగి రక్త
సిక్తమై యుండ వీ ♦ క్షింపవేమి
నెచ్చెలీ! నీమోహ ♦ నివహ దావాగ్నిలో
నిలువు నీరైనఁ జిం ♦ తింపవేమి
మానినీ! నీవచో ♦ మాధుర్యవాహిని
కనువు లర్పించిన ♦ నరయ వేమి

గీ. చుట్టలుగఁ జుట్టి యురులట్లు ♦ సోలుచున్న
ముంగురుల నామహృదయ వి ♦ హంగ మట్లె
చిక్కువడి వియోగాబ్ధి వీ ♦ చికలఁ దోఁగి
యశ్రువుల రాల్చుచున్న న ♦ న్నరయ వేమి.

గీ. కురు లురులలీల ననుఁ జుట్టు ♦ కొనియె నేను
వెట్టినై పోయితిని మోహ ♦ వీచికలను
దొప్పదోగియు నాదు చే ♦ దోయి కతివ
నీవె సంకెళ్లు వేయు మీ ♦ కేమి వలను.

గీ. ఈ వియోగాగ్ని చేత నీ ♦ యింటిలోని
దీపములు వెలిఁగించి నీ ♦ రూపమందు
చూడనెంచితిఁ గాని నీ ♦ జాడ దెలుపు
వారు గనరాదు వచ్చెదు ♦ దారిలేదు.

గీ. ఎద వియోగాగ్ని రవిలించి ♦ యింధనముగ
తనువు గాల్చుచునుండ లో ♦ చనయుగంబు
అశ్రువులఁ జాల గురిసి చ ♦ ల్లార్చుచుండె
నీవిచిత్రంబుఁ జూడ రా ♦ వేమి యువిద.

గీ. ప్రియుని యసువులు నీవన ♦ వీథివీచు
వాయువులఁ బోలుటకు నైనఁ ♦ బనికిరావె
ప్రియునివిరహాగ్ని నీయింట ♦ వెలుఁగు దీప
పంక్తులను బోలుటకునైన ♦ పనికిరాదె.

గీ. కారుమొయిళుల చిమ్మ చీ ♦ కటులఁ బోలు
నీదుకురు లంధకారంబు ♦ నింపుచుండె
నీమనోహరవదనంబు ♦ నిండుచంద్ర
బింబమును బోలె వెలిఁగించు ♦ విశ్వమెల్ల.

ఉ. గాలములట్లు గ్రాలి తమ ♦ కంబున నెందఱేమానసంబుల్
గాలిచి కారుచీకటుల ♦ కైవడి నీకురు లొప్పుచున్న మో
బాలకురంగలోచన భ ♦ వత్పరిపుల్లముఖాబ్జ మెందఱిన్
దేలిచి నవ్వువెన్నెలలు దీర్చుచు ♦ నున్నదో చెప్పగూడదా?

గీతము ౧

నీ వియోగంబుసకు నశ్రు ♦ లీవిధాన
కారు-చీకట్లు క్రమ్మి ము ♦ క్కారువాన
కురియు; హృదయాంతరాళసం ♦ కుచితదగ్ధ
కాష్ఠమున వేగి మచ్చలై ♦ కరఁగిపోయి
నట్టి తమను విశీర్ణమై ♦ నట్టి సొగసు
మండి మసియయి నీకంట ♦ మసలుచుండు
వేఱె కాటుక నీవిఁకఁ ♦ బెట్టవలదు.
నీదుప్రేమను రాగైక ♦ నిర్ఘృణ శ
తంబు శరవేగమున పాఱి ♦ నెమ్మనమ్మి
చింపుకొని వచ్చి సాంధ్య రా ♦ గంపుకెంపు
సొంపునింప సంపాదించి ♦ యొంపుచున్న
మద్యచషకంబు లావణ్య ♦ మంజులంబు
గైకొని ప్రశాంత వేళ సిం ♦ గారుకళల
నీను నీ మోమువా తెర ♦ నానవచ్చె
వేఱె తాంబూలరాగంబు ♦ బెట్టవలదు.

ఆదిత్వము

గ్రహములేచూనపుని త్రిప్పఁ ♦ గలుగు నొక్కొ-
మానవుఁడె గ్రహగతులను ♦ మార్చునొక్కొ-
ఆరహస్యంబు మనకు గ్రా ♦ హ్యంబుగాదు
స్థావరము లొక్క-టేపుట్టు ♦ తలమునందు
జీవములు పోసికొను గాని ♦ జీవులకును
గ్రాసము లభించు చోటి కే ♦ గంగవలయు
పశువు జలమున్న చోటికి ♦ పరువు వెట్టు
చీమ కలకండగల తావు ♦ చేరుచుండు
కోకిలము మావిచిగురులఁ ♦ గూర్చి పోవు
మధుపరాజంబు తేనెకై ♦ మసలుచుండు
ఉదర మెవరినైనను వీడి ♦ యున్నదొక్కొ-
పిండివంటలు సంసారి ♦ వండితినిన
ఆకలంబులు సన్న్యాసి ♦ యూరగించు
త్కృత్తునకు నిర్వి రొక్క-టి జ ♦ గత్తునందు.

పాంథనిశిథిలపుర ప్రవేశము

చ. ఇది శిథిలావశేష పుర ♦ మే యసుకొమ్మ్ము; కథాకలాప సం
పద చెడి వాసిఁ బాసి తన ♦ ప్రాతలు క్రొత్తలఁ బెట్టి నూపఁగా
మొపలిడెనంచు నించుము; ప్ర ♦ మోదపదంబున మోరలెత్తియూ
కదుములు చెప్పవచ్చు కథ ♦ కాదనలేరు చరిత్రకారకుల్.

చ. వెలగలదే యిదే వినఁగ ♦ వీథుల బెట్టినఁ బ్రేమపాఠ మీ
యిల కెవరిచ్చిరన్న మఱి ♦ యేమిటి యుత్తర మూమనస్సులోఁ
గల యనురాగవీచికలఁ ♦ గ్రాలెడు సోమరసంబు సీధు పా
త్రలనిడదేని యాప్రణయ ♦ ధామము నాదని చెప్పకుందునే.

చ. కళ యిది సోమనస్యము ప్ర ♦ కాశకమైనమహోపచార్థ మీ
లలితవిశాలహాస్పురిత ♦ లాస్యమునందు జగత్త్రయైక సం
చలితవినూత్న కార్యకల ♦ సంబులు ప్రేమజనించు నీసుధా
కలశము బోర్లవడ్డ దొడి ♦ కంబునఁ బట్టఁగనౌనె యేరికిన్.

చ. ఇది యొకప్రేమబొప్పుల ♦ నెత్తి ప్రతీద్యుతిఁ జెందు నీమహా
సదనమునందు వ్యక్తిగత ♦ స్వార్థము లొక్కటియేనిలేవు; త
న్మోదము రసానుషంగములు ♦ భూమికి రాలిన శిల్పమందు దో
చుఁ దదను రాగవాహినులఁ ♦ జూడుము పోయినవిశ్వరూపమున్.

చ. ఇదినిశ ఇందువెన్నెల లి ♦ వేయుదయాద్రినితొంగిచూచు కో
ముది ముదితాసురాగముల ♦ మోసినదోయన జీర్ణకుడ్యయం
దుదయమునొందునీకళల ♦ నువ్విళ్ళులూరుచు గ్రుక్కతిప్పుకో
దది ప్రతిభావిభాసమని ♦ నాడిన నాడమునుగాకప్రేముడిన్.

చ. ఇది ధ్వజమెత్తి ప్రేమకొక ♦ యేకతయున్నదిగాఁగ చాటి నీ
మది యనురాగపూరితము ♦ మాటున మచ్చలువడ్డమాటకై
కదల దొకింతయూను మఱి ♦ కాల్పనికంబులుపెక్కులున్నఁ దా
మొదటితుపాను కొట్టుకొని ♦ పోయెను ప్రేళ్ళపెకల్చి నెచ్చెలీ !

శా. ఈదృశ్యంబులచాటుమాటులమహా ♦ శృంగార శృంగాటకా
పాదంబైన జనానుషంగము భవ ♦ త్ప్రత్యేకతన్ గేంద్రమై
యీదారిన్ జనుఁ గ్రిందిమెట్లకు మహాం ♦ ధీభూతమై యుందు నే
నాదిత్యేందుభగోళమారసితి బ్ర ♦ హ్మానందమేపారఁగన్.

ఎ

ఆ. వె. వేషభాష లరసి ♦ వివరింపరా దంత
రంగ మెట్టిదో యె ♦ ఱుంగరాదు
సంచిలోనిలేఖ ♦ సంగతి తెలియునే
పైకిఁజూడ ; ప్రాయు ♦ వాఁడెగాని.

ఏ

తే. గీ. కావి వస్త్రంబులను వేసి ♦ కానఁబడిన
జగము యతి యని చెప్పు వే ♦ షమునుబట్టి
గానవేషభాషలు నెట్టి ♦ వైనఁగాని
యంతరంగము తపసులో ♦ నలరవలయు.

ఐ

తే. గీ. తల కిరీటంబు భుజముప్పై ♦ ధ్వజము చాల్చి
యున్న తేప్పేమి జ్ఞానియై ♦ యున్నయపుడు
బాహ్యసన్యాసి బ్రహ్మ వి ♦ ద్వరుఁడు గాఁడు
కామషట్కము మొదలంట ♦ గడవవలయు.

తెలుగు భాష - దాని దురవస్థ

(ఉత్పలమాలిక)

"క్రొత్త తెలుం"గ టంచు నొక ♦ క్రొత్తపథంబును దీసి వాసి ను
న్నత్తపు వ్యాఘ్రవృత్తమున ♦ మాలిక వ్రాసె నృసింహుఁ డోలి నా
సత్తముఁ డేమినోచెనొ వి ♦ చార్యముగా దలచేత లల్లవో
తత్తకబుత్తశబ్దముల ♦ తొమర తంపరలట్లు చేసి వి
ద్వత్తని సాటుచున్ దెలుగు ♦ పాండితి నేరనివారిమ్రోల నె
గ్గెత్తియు వృత్తమాలికల ♦ నీడ్చి వెసన్ గణబద్ధమైన యా
చెత్తను శ్రోత్రపేయముగఁ జేయఁ ♦ బఠించిన వారు మెచ్చి మీ
చిత్తమురీతి మే మదియ ♦ చేతుమటంచును సాయపడ్డ గ్రీక్
మిత్తును "సొడ్డ" గమ్ములను ♦ మేలి ప్రబంధముల్గా రచించి వా
రత్తరి గ్రామ్యభాష యను ♦ నండజయానముసుంగు దీసి రా
బిత్తరి చంచలాక్షులను ♦ విప్పి వివేక విశాలలోక ము
న్వెత్తుగఁ జూడసాగె నల ♦ వెఱ్ఱికటాక్ష విలోకనంబులున్
మొత్తముమీద నాంధ్రజన ♦ ముఖ్యులకున్ విపరీతచేష్టగా
నొత్తెను సంత మేల్కని స ♦ మున్నతి వాని విమర్శఁజేసి లో
ఘోత్తరమైన హాని సమ ♦ కూడె నటంచు విభీతభావులై
చిత్తరి వ్యావహారికపు ♦ టింతి ప్రబంధపుసౌధ మెక్కఁ గా
చిత్తె నటంచు నెంచి గతి ♦ యించినదానికి చింత సేయ కా
విత్తును వ్రేళ్ళతోఁ బెఱికి ♦ వేయుట కున్ముఖులైరి యీశ్వరుం
డత్తునొ యత్తఁడో తెలియ ♦ దైన ప్రయత్నము కర్జమాట వి
ద్వత్తములార! నానుడులు ♦ స్వచ్ఛమనస్కులరై వినుండు సం
పత్తో విపత్తొ భాష కిది ♦ పల్కఁడు "అమ్మకు" "లమ్మ" ఇంక మే
నత్తకు "లత్త" "నేను" నకు ♦ నానను వర్గవికారపముల్ మఱికా

"వత్తును" బోతి, "నిస్తు" నను ♦ వర్ణవిలి ప్తపదంబు లొక్కచో
బొత్తునఁ గూర్చి కావ్యముల ♦ బుద్ధికి వచ్చినరీతిఁ జేర్చి పె
న్వ్రిత్తములన్ గడింపఁ బడి ♦ పిల్లలచే చదివింప నుంచి రా
పొ త్తము లక్కటా! చదువ ♦ పోయెను వ్యాకరణంబు మూసె యా
వత్తును, మాతృభావను "శ ♦ వంబు" గఁ బోల్చి గళంబులోపలఁ
గ్రొత్తగ పుస్తె గట్టకుఁడు ♦ కోవిదులార యిదేమిపాపమో
చిత్తరువయ్యె నార్చుల వి ♦ చిత్రచరిత్ర లడంగె నాంధ్ర రా
ష్ట్రోత్తర సత్ప్రియత్నములు ♦ నూరకపోయె వికోధభావముల్
పొత్తమసాధువేదొ యెని ♦ పూజ్యమొ తోచక తన్నులాడి సం
విత్తు దొలంగి పాఠకుల ♦ వేసటపా లొనరించుఁ గాన నీ
క్రొత్త తెలుంగుబాస "దిన ♦ క్రొత్తగ" మారుచు నద్భుతంబుగాఁ
దత్తరమొంది వేశలసు ♦ ధామధుగోక్తుల నీనఁబోవ ధ
ర్మోత్తమమైనదే కవిత ♦ నూరక పామరపాళిచేత "చె
ప్పిత్త" మటన్న సాగ దది ♦ వెట్టితలంపగు కుక్కతోకతో
సత్తటినీ తటంబులను ♦ చల్లఁగ దాఁటఁగగోరునట్లు మీ
రిత్త్రప్రయత్నముల్ విఫల ♦ రీతిని దాల్చును చేమకూర పూ
ర్వోత్తరకోవిదుల్ విబుధు ♦ లుండిననాడె యపప్రయోగముల్
మెత్తఁగలేదె యన్న నది ♦ మేలము కొక్కటిరెండుమాత్రమే ;
పొత్తమునిండ బూతులను ♦ పూరణసేయగలేము ; చేసినఁ
గత్తములీల నింద్యమయి ♦ కావ్యవధూటి మశూచివడ్డలా
గుత్తకురూపియై చెడదె ♦ యుజ్జ్వలకాంతి వహింపనేర్చునే
ముత్తెము లగ్నివ్రేల్చుటయు ♦ భూరజమందు పటీరవారి జా
గ్రత్త దొలంగి వేయుటయు ♦ కార్యపటం చనుకొన్న మీకు మే
ముత్తర మీయనేరము స ♦ మున్నతి ముజ్జగముల్ జయించియే
వత్తురు, గోత్రభిత్తయిన ♦ వందనముల్ పచరించిపోవు మీ

కత్తికి రెండువైపుల ని ♦ గారవువాడి గలాడు; భూపతుల్
బత్తులు మీకు గ్రామ్యములు ♦ వాడినవారని బొంకజంక రీ
ఱుత్తురు బట్టు నప్పకవి ♦ ముఖ్యుల లాక్షణికాగ్రగణ్యులన్
గుత్తకు గొన్నయట్లు నిది ♦ గో యది యేమిప్రయోజనంబుఁ దో
షోత్తరణంబు జెంది వర ♦ మోన్నతివై ఖరి గల్గుకావ్యమే
యుత్తమమై చెలంగు ♦ కవి యుండిన పోయిన కావ్యముండు సీ!
బొత్తిగ నీచసూచకపు ♦ బొంతసుడీ! వ్యవహారభాష యే
యెత్తున దానికుట్టి నిల ♦ యెత్తిన కుక్కయె గంగగోవునా
నొత్తదు దేశభేదముల ♦ నొంది జనుల్ పఠియింపనోప రా
పత్తు ఘటించు రూపముల ♦ పద్ధతిమార్చిన నత్తిబాస వ్యా
వృత్తము వచ్చు భ్రంశమయి ♦ యీల్లు దరిద్రము వచ్చు వాణి రే
కెత్తదు సత్ప్రబంధముల ♦ కేమి రుచింపదు హాస్యనాటకా
యత్తవిదూషవాక్యముల ♦ కై పనిసేయునో యేమొగాని యీ
వృత్తి తరంబుగాదు; బుధు ♦ లెవ్వరు నవ్వరు? వాఙ్మయంబునం
దొత్తిడిగాని గల్గుఫల ♦ మొక్కరవంతయు లేదు; తొల్లి యే
పత్తనశాసనంబు లుప ♦ పత్తిపహించెనో గ్రాహ్యబాసచే
లత్తయెగాని యర్థబహు ♦ళంబున నింపొనరింపనేర దే
త్తెత్తి కరంగిపోసినను ♦ నిత్తడి బంగరు గానిరీతి నీ
జిత్తులలోనఁ గూలక వి ♦ శీర్ణత నొందక తల్లి బాసిపై
నెత్తము సేయ కెంతయును ♦ నేరిచిసూత్రము త్రెంపకుండఁగా —

పరిణామము

సంధ్యలు నుషస్సులట్లు న ♦ జాండ రేఖ
ప్రాతఃక్రొత్తలు బండి చ ♦ క్రములఁ బోలె
కలిసి విడిపోవుచున్న వో ♦ క్కటియు కంటి
నీరు కార్చక పోలేదు ♦ నేటిదాక
ప్రకృతి కలహించు భౌతిక ♦ రంగమందు
విశ్వశైలూషి తెరగు ని ♦ వ్వెరగుగూర్చు
కళల యంత్రాలపేటిక ♦ కప్పివై చె;
పెన్నిలబయళ్ళ విద్యుత్తు ♦ వెడలజేసె;
నాటకాల సినీమాల ♦ నణఁచివై చె;
యానములు వ్యోమయానాల ♦ నంతరించె.
ప్రాణులు శతఘ్నికలకు ని ♦ స్త్రాణమయ్యె;
ప్రకృతి మారిపోయినది ప్ర ♦ వాహవేగ
మున జలాఘాతములు మారి ♦ పోవునట్లు.
క్రొత్తప్రాతల కలయిక ♦ నెత్తుచేరు
వచ్చి వరదల ముంచి రా ♦ పడక మున్నె
మేలుకోవయ్య తమ్ముఁడా ♦ మేలుకొమ్ము
నీవులే విప్లు నీనేల ♦ నీది కాదు
నీకుటీరంబు కుడ్యంబు ♦ నీది కాదు
నీది యనునది అనాడె ♦ నీటఁ గలిసె
నీవు వ్యక్తిగ గర్వించి ♦ పోవుచుంటి
వాత్మపను బాపువారి ద ♦ వ్వయ్యె నీకు
నీవు రాగాలఁ దేలి యే ♦ వేవో పాడి
పాడి ప్రకటించుచున్నావు ♦ ప్రాలుమాలి
పల్లెటూరుల పొలముల ♦ బయలుదేఱి.

॥ తత ॥

నాగరీకరథంబు వి ♦ న్నాణమైన
మేల్కుసుంగులు ఘంటలు ♦ మేళవింప
లీల నేతెంచు రంగవ ♦ ల్లికల దాటి
గోటగోడల మీటు శ్రీం ♦ గాటకముల
ద్వారములు నెట్టి తూర్చు ది ♦ వాణమెగ్గ ; ॥ తత ॥

ఒక్కతృటిలో జగంబు న ♦ వోధ యగుచు
నాట్య శైలూషియై నయ ♦ నంబులార
కాటుకను దిద్ది నేడు క ♦ ర్నాటఫక్కి
భరత మొనరించు తత్ప్రీతి ♦ పదమునందు
నీనిగారంబు నీరీతి ♦ నీ విలాస
భాసమాన మహానంద ♦ వైభవంబు
గాన మొనరించు నీయందు ♦ గానబడవు
నీవు నాటి ప్రభాతాల ♦ నీవు నీక
వోష్ణరక్తంబు చల్లారి ♦ పోయె నేమొ
నీవు పందలమాటున ♦ నిరికినావు
నీవు బేరుల వణిజుల ♦ నిలిచినావు
నీవు కడుపుకకూర్కి ♦ నీల్గినావు
నీవు చావన్న భయపడి ♦ పోవుచుంటి
వకట ! మూన్నాళ్లు నీబతు ♦ కగునొ కాదొ
నీ కళాధ్వాంతమందు ♦ వినిశ్చితంబు
నైన తేజస్సులేదు ; నీ ♦ యంత నీవు
లేచునట్టి మనోబలం ♦ బాచికొన్న
వారి కాణాచి నీకు ని ♦ వాసభూమి
గాగ దోచెను; తమ్ముడా ! ♦ వీగిపోయి

నావు భావదాస్యను • న్నాచు భైటి
కంబు నైసట్టి స్వర్గంబు • గట్టుచుంటి
విది విషాదంబు వదలు మూ • ద్ధృష్ఠంబు.
వింద్రబాలకుని కరాన • నలయసట్టి
కుంచె విశ్వారూపంబుఁ జూ • పించి సీకు
సీవు నిలువెల్ల విశ్వ రూ • పావసథము
గాగ నందఱు నీవుగాఁ • గాంచవేమి!
అస్థిపంజరమున ప్రోగు • లైన రేణు
కా నికాయమె కాయంబు • గాన నీ స్వో
మాత్మపుత్రుల గర్వింప • మానుకొమ్ము
నీ కులాచారములు నీవు • నిశ్చయించు
కొన్న వనుకోకు; ప్రాతవి • క్రొత్త లండు
గలఁప జూడకు; నీదు స్వ • ధ్గమును నీవు
కట్టుకొమ్ము వివాదాల • నెట్టుకొమ్ము
నీవు జగతి కాదర్శమై • నిలిచి నీదు
విజయము చరాచరాల దీ • పింపనిమ్ము
తమ్ముఁడా! నీ పదమ్ము వ • క్రమ్ముసేయ
కిదె సురాసవ మిదె బహు • శ్వేప్సితార్థి
మైన మహనీయజీవిత • మిదె స్వరాజ్య
పీఠి; యిట్టి జాతీయ జీ • వితమునందు
వెన్నెముక జారనీక నీ • మేరుదండ
మును ప్రతిష్ఠించు దేశాస • మోసులెత్తి
కీర్తి రేకెత్త తమ్ముఁడా! • కినుక మాను.

దేశమాతదండకము

శ్రీమన్మహాభారతాంబా ప్రపూర్ణ ప్రభాభాసురోదీర్ణ సౌవర్ణ వర్ణావలంబా నిరాలంబ దంచాద్యనంతప్రలంబా లసత్ చారు శృంగార సంపత్కదంబా భవచ్చిత్రచారిత్ర్యముల్ స్తోత్రపాత్రంబులై మిత్రసంపత్సదారామచైత్రంబులై లోకకల్యాణ సూత్రంబులై జన్మ జన్మాంతరాదర్శపాత్రంబులై యెన్న నెన్నం బవిత్రప్రధానంబులై క్షేత్రమున్ క్షౌత్రముక గల్గి వెల్గొందు; నీరూపు నీ మోజ నీశక్తి నీకీర్తి యెవ్వారు వర్ణింపశక్యంబు తల్లీ ! జగత్కల్పవల్లీ ! మతల్లీ ! సముల్లాసహాసాసనా వాసవాదిప్రభావందితా హిందుమాతా కనత్కాంతిపూతా గుణ ఖ్యాత సత్కశ్యపబ్రహ్మసంజాత నీశీర్ష మాచంద్రసూర్యాది తారగ్రహ నీకములో సప్తలోకంబులన్ దాటి భాసిల్లు నీపాద మాసప్త పాతాళ లోకంబులఁ మీరి రాజిల్లు నీయిల్లు ముక్కోటివేల్పుల్ మహాజీవ జీవాణువుల్ జంగమస్థావరంబైన యీసర్వ విశ్వప్రపంచంబు నించన్ గళావాస్తమై యెప్పు నొప్పుల్ ఘటించున్ భవన్మస్తకన్యస్తమై వెల్గు చాబిల్లి విన్నాణముల్ సొంపునింపారు మేల్రత్నవైడూర్యగోమేధికా మూల్య మాణిక్యసంస్థాపితంబై ప్రకాశించు నామేల్కిరీటంబు దీపించు, నీరూప మోంకారమేమో నిరాకారమో లేక సాకారమో పంచ తన్మాత్రలన్ గల్గియున్ సత్యమిథ్యాది సంకల్పముల్ గల్గి, నీనాధ్వనుల్ చెప్పలేనట్టి నీయట్టిదివ్యావతారంబు ఘోరార్తి సంహారమమ్మా! శుభా కార నీకొప్పుపై వెండిచామంతిపూవోయనన్ జెల్లు కైలాసమున్ చంద్ర చూడాకలాపంబుతోనాఁపు గంగాధరుం డెంతయున్ నాగరంబై ప్రవీ పించు నీనీలపుంగుంతలంబుల్ హిమాద్రి ప్రభాభాసితంబుల్ వియద్గంగ యున్ బ్రహ్మపుత్రాతనయుల్ నీకు రత్నాలహారాలుగా నీవెడన్ వేడ్క

ప్రవేలాడుచున్ లోకకల్యాణముల్ చేయుచున్ ప్రాయికంబై సదా
పారుచున్ గేరుచున్ నీరు మున్నీరుగాఁ జేసి వాసిన్ వెసన్ భూము
లన్ బుట్టలక్ పైరుపంటల్ ఫలింపంగ మాగాణిగాఁ జేసి కేదారముల్
రాజనాలన్ విరాజిల్లగా నీకవే పచ్చలున్ ముత్యముల్ దాపియున్నట్టి
మఖ్మల్ బులేదారు చొక్కట్లు రంగార సింగారమై రంగురంగుల్ పిసాళించు
చున్ కంచుకంబోయనన్ వింధ్య యొడ్డాణమై కృష్ణ గోదావరీ భూరి పుణ్య
ప్రవంతుల్ నితాంతప్రమోదంబులై మేఖలన్ బోలు నయ్యంగవంగల్
కళింగంబు కాశ్మీర సౌవీర సౌరాష్ట్ర కేరాళ పాంచాల కర్ణాట చప్పన్న
దేశంబులే గళ్ళచీరల్ బిరాన్ దగన్ దాల్చి యొయ్యార మేపారగా
బంధురంబైన సౌందర్యమున్ గల్గి త్రింశ న్మహాకోటిసంతానమున్
తన్ను నిత్యంబు పూజింప భావింప నర్థింప నర్థిన్ ప్రదీపించు నీ వెన్నో
విన్నాణముల్ గల్గి యెన్నో మహావిద్యలన్ తంత్రమంత్రంబులన్ పెద్ద
యంత్రంబులుక్ సల్పి శిల్పాది బల్కర్మనిర్మాణ నిర్వాచ్య నిర్ద్వంద్వ
నిర్మాణ నిస్తంద్ర సాంద్రప్రభాగారముల్ గల్గి వెల్గొందుచున్ సర్వ
ప్రపంచంబు తన్నెంతయున్ దేహి దేహీ యటంచుక్ కరాబ్జంబులన్
సాచి యాచింపగా కుక్షి నిండారగాఁ బోసి పోషించుచున్ లోకమాతా
కృతిన్ దాల్చి కర్ణాదివిఖ్యాత తేజస్వులో మేటి దానప్రవీణుల్ (పురాణ
ప్రసిద్ధంబులౌ దివ్యచారిత్రముల్ గల్గి), వీరారులన్ జీల్చి చెండాడు
నుద్దండకోదండపాండిత్యముల్ గల్గు శూరుల్, మహావీరులుక్ సాహా
సోదారులున్ గల్గి సావిత్రి సీతాసతీ పార్వతీ భారతీ ముఖ్యసాధ్వీమణుల్
నీయుశోగౌరవంబుల్ ప్రపంచింపగాఁ గాళిదాసుండు వ్యాసుండు వాల్మీకి
భౌముండు నన్నయ్య తిక్కన్న సోముండు శ్రీనాథుడున్ భట్టు పోతన్న
సూరన్న నీకీర్తినిన్ బాడి నీఖ్యాతినిన్ ప్రాసి నీవన్నె వాసిక్ ప్రతిష్ఠించి
రా బౌద్ధచార్వాకకాపాలికానీక శాక్తేయ సిద్ధేశ్వ రాద్వైత ద్వైత
ప్రజాపత్య-మై రాళదారాళ విశ్వేశ్వ రానేక పాషండ ప్రబ్రహ్మాండ

మాయా మతాచార్యసంకీర్ణమై నీమనోవీధి ధారాళమార్గంబునన్ బోయి యెంతో స్వతంత్రించి రూపించి దీపించుదీపాకృతిన్ ప్రాకృతిన్ వైకృతిన్ సంస్కృతంబై నసీయాన మత్యంతచోద్యం బభేద్యం బవేద్యం బసాధ్యంబు నైయున్న నెన్నో అభిప్రాయభేదంబులన్ గల్గి నీపుత్రు లాత్మైక్యమత్యంబు వర్జించి నిర్జించి దుర్జేయులై యొండునొండున్ విత ర్కించుచున్ విద్య గోల్పోయి వెంటన్ విదేశీయులన్ జేరి అవ్వారిగా వారికారుణ్యముల్ గోరి యాత్మీయ రక్తంబుచే భూమి సిక్తంబుగా జేసి పేరుల్ ప్రతిష్ఠల్ నశింపన్ గృశింపంగ ఈ ప్రాజ్యరాజ్యంబు పూజ్యం బుగా నుండిపోవక ముసల్మానులుక వచ్చి నిచ్చన్ స్వరాజ్యంబు స్థాపిం చినా రంతటక దానిసత్యంబు ప్రారంభమై వారియాస్థానసీమన్ వహాల్దారు సర్దార్ జమాదార్ సుబేదారు లన్ పేర నుద్యోగముల్ పూని ప్రేమన్ అదే మోక్షమున్ స్వర్గముక శాంతముక దాంతముక గాగ భావించి వెయ్యేడు లున్నారు ఆకాల మారీతి యాతీరు లాపద్ధతుల్ శాంతికిక ఆలవాలంబులై జాతికిక మిక్కిలిక పొందికక దెచ్చి యిచ్చానిల - సంబులక కాలముకబుచ్చి రాదారి వేరయ్యె నయ్యో యయో మార్గముక లేదు.

నీతి పద్యములు

ఆ. వె. ఈశ్వరుండు మనల ♦ నేనాఁడు కాపాడు
మనము నీశ్వరు నెద ♦ మాపు తేపు
వేఁడుకొనఁగవలయు ♦ తోడునీడై యుండ
దాన జయము లెన్నో ♦ కానఁగలము.

ఆ. వె. నిజము చెప్పువారె ♦ ప్రజలలోఁ బెద్దలు
విద్య చెప్పువారె ♦ విబుధు లనఁగ
నీతి చెప్పువారె ♦ నిజముగాఁ జుట్టాలు
మంచి నెపుడు గోర ♦ వించవలయు.

తే. గీ. దయయు ధర్మంబు సత్య శౌం ♦ తములు గలుగు
సుగుణసంపద గలవారె ♦ సూరిజనులు
విద్య యున్న వివేకంబు ♦ వెలయకున్న
వారి చదు వేల వట్టి ని ♦ ష్ఫలము సుమ్ము.

తే. గీ. విద్యచే వివేకంబు వి ♦ వేకమునను
మంచిదశ వచ్చు దానిచే ♦ మానవుండు
పూజ్యుఁ డగుఁ గాని, ధనముచే ♦ పూజ్యుఁడగునె
కాంతిగలరాళ్ళె రత్నాలు ♦ గాఁ దలంత్రు.

తే. గీ. పాపములు చేయువారి కా ♦ పదలువచ్చు
కోపమున మండిపడువారి ♦ కొంప మునుఁగు
కడుమొరటు గర్గినవారె ♦ చెడెద రెపుడు
మంచివారికి నివి కూడ ♦ వెంచి చూడ.

తే. గీ. ప్రజలఁ గాచెడుకొఱకు నీ ♦ శ్వరుఁడు గలఁడు
ఈశ్వరుని ప్రజ లెప్పుడు ప్రా ♦ ర్థింపవలయు
కోరికలు దాన మనకు నీ ♦ డేరుఁగాన
నింతకన్న మహాభాగ్య ♦ మేది గలదు.

తే. గీ. ఉదయమున తూర్పుదిశ సూర్యుఁ ♦ డుదయమగును
పక్షు లాసంగతినె పాట ♦ పాడుచుండు
పూలు వికసించు పొగమంచు ♦ రాలుచుండు
అట్టిసమయాలు గనుట భా ♦ గ్యంబు గాదె.

తే. గీ. పక్షు లెన్నెన్నొ చెట్లపై ♦ పాట పాడి
వనమహాలక్ష్మి కయ్యదే ♦ స్వాగతంబు
లిచ్చుచున్నవి హారతు ♦ లిచ్చుచున్న
వదిగొ యెట్టిగల్వలు చెర్వు ♦ లనెడు మిషను

తే. గీ. చదువు వచ్చిన లోని నీ ♦ చత్వబుద్ధి
మూరపలయును లేకున్న ♦ మానవుండు
ఘనమహాకార్యములు సేయ ♦ పనికిరాఁడు
గాన చదువు నుదారత ♦ గలుగవలయు.

తే. గీ. నీచులకు పెద్దభావాలు ♦ తోచ వెపుడు
హీను లెప్పుడు పరుల నిం ♦ దించు చుందు
రాతతాయులు దుష్కృతు ♦ లాచరింతు
రట్టివారలవిహితంబు ♦ పట్టరాదు.

తే. గీ. పరులధనములు హరియింప ♦ నరుగవలదు
పరుల నిందించి నేరాల ♦ పన్నవలదు
పరుల చెఱిచెడునుగులను ♦ తెఱవరాదు
మంచిమార్గాన నడుచుట ♦ కెంచవలయు.

తే. గీ. దానధర్మాలు చేసెను ♦ మానవుండె
మంచిపేరును కీర్తి గ ♦ డించఁగలఁడు
తనకుఁ గలిగినదితరుల ♦ పనికి నిమట
యన్న నెంతకష్టము దాత ♦ యన్న నతఁడె.

తే. గీ. కనికరము లేనివాఁడు దుఃఖములఁ బొందు
పరులదుఃఖాలు గని జాలి ♦ పడెడువాఁడు
మంచిమార్గంబు ప్రజకు భో ♦ ధించఁగలఁడు
చేరి ప్రజలెల్ల వాని పూ ♦ జింపఁగలరు.

తే. గీ. ప్రభువుతోడను ప్రజలను ♦ బ్రజలతోడ
ప్రభువు కలహింపరా దెట్టి ♦ పనుల నైన
ప్రభువు ప్రజలును దేశంబు ♦ బాగుసేయ
వలయుఁగాని రక్తము చిమ్మ ♦ వలను పడదు.

తే. గీ. తెలివి గలిగిన తనమేలు ♦ తెలియువలయు
తనదు మేలుకై యెట్టి ♦ తప్పునైన
చేయఁగారాదు హింసలు ♦ చేయరాదు
మంచిమర్గాన నిప్పుడు ♦ మసలవలయు.

తే. గీ. పెద్దలను జూచునెడ గౌర ♦ వింపవలయు
మంచి చెప్పిన విని ప్రవ ♦ ర్తించవలయు
చెడ్డవారలమైత్రి వ ♦ ర్జింపవలయు
నీతిగా రాజకీయాల ♦ నెగ్గవలయు.

తే. గీ. తనదులోతును గుట్టు నె ♦ వ్వనికిఁగూడ
చెప్పగారాదు చెప్పిన ♦ ముప్పు వచ్చు
ఏ రహస్యంబునైనను ♦ ఏ నిగూఢ
తత్త్వమైనను యోచించి ♦ పలుకవలయు.

తే. గీ. చాటునను గూడ పాపంబు ♦ సలుపరాదు
నవ్వులకునైన కల్లల ♦ నాడవలదు
హానివచ్చిన శాంతంబు ♦ మానరాదు
కాలమును వట్టిపూటలఁ ♦ గడపరాదు.

తే. గీ. గడియగడియలుగా మారి ♦ నడచిపోవు
కాల మెప్పుడు చెడి వృథా ♦ గడపవలదు
నడచునట్టి కాలమును ప ♦ గ్గములు పెట్టి
లాగినను రాదు తెలియుమీ ♦ లాగునైన.

తే. గీ. మందబుద్ధికి తిండి యూ ♦ నంద మగునొ
నీచునకు గౌరవంబులు ♦ తోచ వెపుడు
అల్పుఁ డధిపతియైన క ♦ య్యములు బెట్టు
సతి పతివ్రత కానిచో ♦ చావు దెచ్చు.

తే. గీ. ధనము గలిగిన యంతనే ♦ ఘనత రాదు
ఘనత కావలె నన్న యో ♦ గ్యతయు వలయు
యోగ్యతనునది జన్మలో ♦ నుండు నిజము
జన్మ మంచిది కావలె ♦ జనుల కెపుడు.

తే. గీ. ఆపదలయం దధైర్యంబు ♦ నందవలదు
నిందఁ జేసిన మదిలోన ♦ నుందవలదు
ఫలము గనుదాఁక యత్నంబు ♦ వదలవలదు
చెనటివారలస్నేహంబు ♦ చేయవలదు.

తే. గీ. కాల మెప్పుడు నొకరీతి ♦ గడుపబోదు
కష్టసుఖములు వచ్చుచుఁ ♦ గడచుచుండు
మంచిచెడ్డలు నిలుచు ప్ర ♦ పంచమందు
కలిమిలేములు రెండును ♦ కలుగుచుండు.

తే. గీ. ధనము వచ్చును పోవును ♦ దానికొఱకు
ఏడ్చినను రాదు నవ్విన ♦ ఎగిరిపోదు
కాలమునుబట్టి భాగ్యంబు ♦ కలుగుచుండు
కాన కాలంబు బండి చ ♦ క్రంబుఁబోలు.

తే. గీ. విద్య నేర్చిన జగమెల్ల ♦ విశద మగును
జగములోపల నున్నవి ♦ భోగసు లెన్నో
కన్నులకుఁ దోచు వస్తువు ♦ కన్న చనువు
వలన దోచువస్తువులనే ♦ తెలియపలయు.

తే. గీ. కోకిలరవంబునకు కాకి ♦ కూఁతలకును
భేదమున్న ట్లై జనులలో ♦ భేద ముండు
వంశమునుబట్టి మాటలు ♦ వచ్చుచుండు
మాటయే చెప్పు మనుజుని ♦ పాటవంబు.

తే. గీ. చెప్పినట్టుల సుజనులు ♦ చేయుచుంద్రు
చెప్పి చేయగఁజాలరు ♦ చెనటిప్రజలు
చెప్పుటన్నది తేనెయంశ ♦ నొప్పు నందు
దాని ఖండింప నాశ్న్మ హా ♦ త్యాగఁదనర్చు.

కం. ఆడినమాటలు తప్పిదు
వాఁడు మహోపపాతకులను ♦ బడయుయును నీచుం
డాడినది తప్పు సుజనుం
డాడిన మఱి తప్పఁబోవఁ ♦ డవి గావించున్.

తే. గీ. ఉన్న దున్నట్లు చెప్పును ♦ నుత్తముండు
ఉన్న దానిని మూని నీ ♦ చుండు చెప్పి
నిజము చెప్పిన కలహాంబు ♦ నిరపవలసు
భ్రాతలుగ నెంచవలయు ప్ర ♦ పంచజనుల.

తే. గీ. కలిసికట్టుతనంబులో♦ గలదుమేలు
కలహామున సుంతలాభంబు ♦ కలుగఁబోదు
కలహా మజ్ఞానగాఢాంధ ♦ కార మందు
మానవులు గ్రుడ్డివారలై ♦ మసలరాదు.

ఆ. పర్వతంబు లెత్తి ♦ పడవేయవచ్చును
సంద్ర మీదియీది ♦ సాగవచ్చు
గాని సేవవృత్తి ♦ గావింపఁగారాదు
యెట్టివాసికైన ♦ హీన మదియు.

తే. గీ. ప్రాణమునకన్న ఘనము మ ♦ ర్యాద గాన
ప్రాణ మేగిన మర్యాద ♦ బాయరాదు
నీతి గలవాఁడె మర్యాద ♦ నిలుపఁగలఁడు
నీతి లేనివానికి పాప ♦ భీతి లేదు.

ఆ. వంగుకోలఁది ధనువు ♦ బొణంబుకడునాటు
నీచుఁడట్లు వంగఁ ♦ జూచునెడల
హానిసేయ మదిని ♦ ఆలోచనము సేయు
గాన నమ్మరాదు ♦ హీను నెపుడు.

ఆ. చెడ్డకాల మన్న ♦ చీకటివంటిది
బాంధవుండె కాని ♦ ఒడఁడు సుండు
ధనము దంధనమని ♦ తర్కించుమానవ
కోటి బానిసలుగ ♦ కూల్చివేసె.

తే. గీ. ధనమునకు దాసు లీధరా ♦ స్థలమునందు
ధనము లేకున్న మనుజుఁ ♦ వనము లేదు
ధనము సకలార్థధర్మసా ♦ ధకముగాన
ధనము గడియింపవలెనండ్రు ♦ ధర్మవిదులు.

తే. గీ. బొప్పి గట్టినఁగాని యే ♦ పురుషుఁడైన
తెలివి నొందఁడు లోకంబు ♦ తెలియఁబోఁడు
రాళ్లదెబ్బల గోరింట ♦ రంగొసంగు
మనుజుఁడగచాటులనె గాని ♦ మాఱుఁడెపుడు.

ఆ. ఋణము సేయరాదు ♦ ఋణదాతలగువారి
పొందు సేయరాదు ♦ మందుకైన
వడ్డి గొనెడువాఁడు ♦ పరమపాపాత్ముఁడు
కటికవానికన్న ♦ కఠినతముఁడు.

ఆ. బండి తోలువాఁడు ♦ పశుపుల హింసించు
పూటకూండ్రు డబ్బు ♦ పుచ్చుకుండ్రు
పాపమన్న నివియె ♦ లోపభూయిష్ఠముల్
తంతుతిలలఘూత ♦ తప్పులేదు.

ఆ. జపము సేయువాఁడు ♦ పరమేశ్వరునిభక్తి
సలుపువాఁడు దీక్ష ♦ నిలుపువాఁడు
సద్గుణంబు లుండి ♦ సాగింపవలె; లేని
యెడల వాఁడు నేల ♦ మడియఁ గలఁడు.

సూర్యుఁడు

ఆ. మంటవలెను పెద్ద ♦ మహతాబుకైవడి
ఆకసమున సూర్యుఁ ♦ డదిగొ పొడమె
నింత పెద్దవెలుఁగు ♦ నెవరు గావించిరో
యేమొ యెఱుకఁ జెప్ప ♦ నెవరితరము.

ఆ. సూర్యుఁ డుదయమైన ♦ చుక్కలు దాగెను
చందమామ మోము ♦ చాటువై చె
పక్షు లవిగొ చెట్ల ♦ పాటలు పాడుచు
సంతసించు మనము ♦ సంతసింప.

ఆ. సూర్యుఁ డొక్కఁడున్న ♦ చుక్కలు దీపాలు
ఉండగా నగత్య ♦ ముండఁబోదు
మనము బ్రతుకునట్టి ♦ మార్గంబు లన్నియు
సూర్యునందు మనము ♦ చూడఁగలము.

కొ క్రి

ఆ. కాకి మెతుకు లేరి ♦ కడు కష్టమున మన
దెబ్బలు పడకుండ ♦ తేరి తేరి
లేచి పరువులెత్తి ♦ రెక్క లల్లార్చుచు
జీవములను బుచ్చు ♦ వేవిధాల.

ఆ. కాకి కష్టజీవి ♦ కోకిల సుఖజీవి
కోకిలంబుగ్రుడ్లు ♦ కాకి పొదుగు
కాకికోకిలంబు ♦ కయ్యంబు లాడును
తప్పు దేనిదన్న ♦ ముప్పువచ్చు.

ఆ. కాకి దొంగ యనుచు ♦ లోకంబు పలుకును
దొంగతనము దాని ♦ తోడఁగూడి
యెవరు నేర్పినారో ♦ యెవ్వరుచెప్పరు
తిండిదొంగ కాకి ♦ తెలియవలయు.

కోతి

౧. కొండమీఁద కోతి ♦ కూర్చుండి నేను బ్ర
హ్మండనాయకుండ ♦ ననుచు జెప్పి
క్రింద దిగినకోతి ♦ కందమా చందమా
వెక్కిరించు మాఁతి ♦ కిక్కిరించు.

౨. పాలు నీరు పోసి ♦ పవళింపఁజేసి చి
న్నారిబిడ్డ తల్లి ♦ విడుచుఁగాని
కోతి బిడ్డ విడువ ♦ దేతీరునైనను
ప్రేమ యన్న నెఱుఁగు ♦ నాఁకు యొకటె.

బంతి

ఆ. బంతి చిన్నదైన ♦ బొగుగా నున్నది
పైకి నెగురవేసి ♦ పట్టుకొందు
దొరకకున్న దాని ♦ పరు గెత్తికొనిదెత్తు
ఎవ్వ రెంతడిగిన ♦ నియ్య నింక.

ఆ. పెట్టియందు నాన్న ♦ పెట్టినబట్టలు
తీసివేసి బంతి ♦ వేసికొందు
బంతి బడికిపోవు ♦ నంతదాఁకను నాడి
దాచుకొందు వెనుక ♦ చూచుకొందు.

ఆ. బంతికన్న మంచి ♦ వస్తువు లేదు నా
బంతి చెడదు చెడును ♦ బంతిపూలు
పండ్లకంటె మరియు ♦ బంగారమునకంటె
బంతి మేలు నన్నుఁ ♦ బాయ దెపుడు.

పు వ్వు

ఆ. చెట్లపూలు కోసి, ♦ చెల్లెలు జడయందు
పెట్టుకొనియె నేను ♦ పెట్టుకొనుట
కేది జడయటంచు ♦ వాదించు మాయమ్మ
యేమిచెప్పఁగలదొ ♦ యేమొ యిపుడు.

ఆ. పువ్వులను గులాబి ♦ పూచిననాఁడె మా
యమ్మ నన్ను చూచి ♦ అదిగొ అనియె
నేను దానితీరు ♦ దానిసౌందర్యంబు
దానితావి గనఁగఁ ♦ దలఁతు నెపుడు.

బొ మ్మ లు

గీ. చెల్లె లెప్పుడు నాతోడఁ ♦ జెప్పకుండ
లక్కపిడతలతోడ పె ♦ ద్దక్కఁగూడి
యాడుకొను బొమ్మలపెండ్లిండ్ల ♦ నల్లె వేగ
అన్నమును తిని వెళ్లి నే ♦ నాడుకొందు.

ఆ. వె. బొమ్మలన్న నాకు ♦ బొత్తిగా తెలియవు
పెండ్లియన్న నెవరి ♦ పేరుబెట్టి
చేయుచుందు రదియు ♦ చెల్లెకే చెప్పను
చెప్పకున్న అక్క ♦ చెప్పఁగలదు.

ఆ. ఆటలందు నాకు ♦ అలవాటు లేకున్న
ఆటలన్న నెంతొ ♦ యాస ; గాని
తొడివారు నన్ను ♦ తోడ్కొనిపోవరు
వెళ్ల లేను నేను ♦ వీధులందు.

ఆశీర్వాదపద్యములు

కా. శ్రీలీజాలగ నేర్చుసర్వజగముల్ ♦ సేవింపగానోర్చు నే
పేళన్ బొంసువిమిశ్రితాంబుకణమున్ ♦ విశ్వంబుగా మార్చు మా
యాలంకారము లార్చు నేసహజ మ ♦ బ్జాతోద్భవాండంబుగా
లీలం దీర్చినొ యాస్వభావబల మో ♦ లిన్ శాంతచైతన్యమై
చాలన్ గూర్చుత మీవధూవరులకున్ ♦ సౌభాగ్యమారోగ్యమున్.

సీ. సీతాపతివ్రత ♦ చెలఁగిరాఘవునకు
మించువేడుక నల ♦ రించునట్లు
రుక్మిణీరమణిపా ♦ రున నొప్పి శ్రీకృష్ణు
మది కనురాగంబు ♦ మలపినట్లు
దమయంతియింతి స్వాం ♦ తములోన నలుని నా
రాధించి కరము గ ♦ రంచినట్లు
ఆర్యామహాదేవి ♦ యమలశీలముచేత
స్థాణుని వలపించి ♦ తనరినట్లు

గీ వినయసౌశీల్యచారు వి ♦ వేకములను
విభుని నలరించుఁగాత స ♦ ద్వ్యధులచేత
లలితవిమలానురాగవ ♦ ల్లరులచేత
వనిత నలరించుఁగాత యీ ♦ వరగుణుండు.

తే. లతలయందు కపోతదం ♦ పతులయందు
దినములందున చంద్రచం ♦ ద్రికలయందు
నెడతెగనిమైత్రి మీలోన ♦ నెగడుఁగాక
పటములను గానబడు వధూ ♦ వరులలీల.

తే. కోకిలముజంట మావిపై ♦ గూరుచుండి
మధుసమయగీతికలు సుధా ♦ మధుర మొలుక
బాడిప్రకటించు ననురాగ ♦ పాటవంబు
లాశ్రయించుత మిమ్ము న ♦ న్యోన్యమైత్రి.

తే. హల్లకములందు నవపల్ల ♦ వాళియందు
కలితకల్లోలినీజల ♦ కణములందు
రాగమలరారు నది యస్థి ♦ రంబుజేసి
మీమురాగంబు స్థిరము గా ♦ వింపవలయు

మ. ప్రతిరాగంబున తేజమున్నది సుధా ♦ వారాశితో దాని సం
ప్రతిసేయన్; వలదంచుఁ జెప్పి నొకస ♦ ద్రాగప్రవిష్టుండు మా
కితరం బేదియుఁ బోల్పఁ దోఁప దిక మీ ♦ యిచ్చన్ బ్రదీపించునం
చిత రాగంబె యెసంగు మీయుభయ హృ ♦ త్సీమావకాశంబులన్.

సీ. ఉరముపై నెక్కించె ♦ నువిద నొక్కవిభుండు,
సగచీర నిడె నొక్క ♦ సదయహృదయ
అర్ధాంగిగాఁ జేసె ♦ నతివ నొక్కవరుండు
అమ్మగాఁబడె నొక్క ♦ యుతివమిన్న
ప్రాణార్ధములు నిచ్చె ♦ బడఁతికొక్క ప్రభుండు
తలమోసె పతినొక్క ♦ తలిరుబోణి
రణములు భేదించె ♦ రమణికి యొకభర్త
వలువ లిచ్చెను నొక్క ♦ వనజగంధి

తే. ఇట్లు లన్యోన్యప్రేమచే ♦ నెందఱెంద
రవనియందుఁ బుణ్యశ్లోకు ♦ లైనవారొ
అట్లు మీమిథునంబు మో ♦ హానురాగ
రాగసంయుక్తమై ♦ ధాత్రిగాలుగాక.

సీ. హవ్యానధూమణి ♦ యాదంప్రవక్తకు
మించువేడుక నల ♦ రించునట్లు
సతియైన కతదానొ ♦ చతురతశ్రీహుసేన్
మది కనురాగంబు ♦ మలపినట్లు
లల జులీఖాసుంద ♦ రాంగి యూసూఫునా
రాధించి కరముగ ♦ రంచినట్లు
శ్రీయూయెసాదేవి ♦ చెలగిమహమ్మద్ర
సూలును వలపించి ♦ చొక్కినట్లు

తే. వెలయు నీ వధూవరులకు ♦ నెలమి నిత్య
మంగళము గూడ, జయము డే ♦ వాంగనాళి
దివిని బొడగనాశీర్వ ♦ దించి వేడ్క
గ్రాలు నుంరాలిషాయను ♦ కవి యొకండు.

శ్రీ పంచమజార్జి రాజరాజేంద్రుని హిందూదేశాగమనము

ఉ. ఆయత హిందుదేశమున ♦ కంతకు ద్వారముగాగ నొప్పు బొం
బాయిపురంబులో మొదటఁ ♦ బాదము మోపిన చక్రవర్తి జా
ర్జి యఖిలావనీపతికిఁ ♦ జెన్నలరారెడు మేరిరాణికిన్
శ్రీయును సౌఖ్య మాయువును. ♦ నేమము సప్పరమేశుఁ డీవుతన్.

ఉ. ఆర్గురిచే బ్రతిష్ఠితము ♦ హైందవ రాజ్యరమావధూటి దు
ర్వార్గుల చేతిలోఁ బడి శ్ర ♦ మంపడి యశ్రులు రాల్పగా దయా
భర్గుఁడు లండనాధిపులఁ ♦ బంపి హితంబిడి సంస్కరింపఁగా
స్వర్గమునుండి దూతగను ♦ బంపిన జార్జికి మంగళంబగున్.

సీ. ఎవని రాజ్యంబున ♦ నినుఁ డస్తమింపక
గలకాల మొకరీతి ♦ గాచునొక్కొ
ఎవని పాలనమున ♦ గువలయప్రియుఁ డింత
పక్షభేదము లేక ♦ పరగునొక్కొ
ఎవని వీక్షణమున ♦ నెనయు దయాపార్థి
వరదలై దేశాన ♦ బారునొక్కొ
ఎవని తేజంబున ♦ నెల్ల సత్సంతతు
లంతకంతకు కళా ♦ భ్యాసులైరొ

గీ. అట్టి కల్యాణసీపుణుఁ డై ♦ నట్టి ధైర్య
శౌర్య విస్ఫూర్తి జూ జార్జి ♦ చక్రవర్తి
సకల విద్వేషసమవర్తి ♦ శాంతమూర్తి
వచ్చె భరతవర్షస్య తపః ♦ ఫలముచేత.

ఉ. ఎప్పుడు వచ్చునో ప్రభువు ♦ నెప్పుడు చూచెదమో హృదబ్జముల్
విప్పగ మూయిసుం డెప్పుడు ♦ వేడుక వచ్చునో యంచు నింపు సొం
పొప్పగఁ జూచు కన్నులకు ♦ నుజ్జ్వలమైన వికాస మిచ్చి రా
నొప్పిన జార్జికిన్ శత జ ♦ యోదయముల్ పరమేశుఁ డీవుతన్.

సీ. సూర్యచంద్రులు గ్రుంకఁ ♦ జూడ నంతటి రాజ్య
మేలురా జీదేశ ♦ మెప్పుడు జూచె
జాతివైషమ్యంబు ♦ నేతీరు నెఱుగని
నృపవర్యుఁ డీభూమి ♦ నెప్పుడు ద్రొక్కి
ప్రజలహితంబె నా ♦ నిజమైన హితమని
యెంచురే డీపీత ♦ మెప్పుడెక్కి
నాగరికత్వంబు ♦ నాటి సింగారించు
నినచంద్రుఁ డా ఢిల్లి ♦ కెప్పుడేగి

గీ. కరబదరమట్టు లీమహా ♦ ధరణిరాజ్య
భారము వహించు విభుఁ డెప్పు ♦ డచ్చె నిటకు
నేఁడు వీతెంచె మూజార్జి ♦ నేలఁజేఁడు
మేరిరాజ్ఞి సహిత పరి ♦ వారుఁ డగుచు.

ఆ. ధరణిజాని లేని ♦ దర్బారు లెన్నైన
పతిఁడులేని పెండ్లి ♦ పగిది నయ్యె
నేఁడు రాజ్యరమణి ♦ నిను వరించియు ఢిల్లి
పీఠమున నభీష్ట ♦ విభవమొందుఁ.

సీ. అర్ధాంగియై పతి ♦ నంటివచ్చెను మేరి
మంగళాంగికి శుభ ♦ మంగళంబు
భరతవర్షపు రాజ్య ♦ భామిని కై సేయ
జనుదెంచు జార్జికి ♦ జయము జయము
పరమప్రీతిని ప్రజా ♦ పాలనం బొనరించు
పార్లమెంట్వారికి ♦ స్వాగతంబు
హిందూమహాదేశ ♦ మీక్షింపవచ్చు రా
చుట్టాల కెప్పుడు ♦ శుభము శుభము

గీ. ధర్మసంస్థాపకుండు వి ♦ ద్యావిదుండు
నైన నృపతి వరించిన ♦ యార్యవర్త
దేశలక్ష్మికి విజయు మ ♦ ద్దేవదేవు
డుజ్జ్వలిత తేజు యువరాజు ♦ నోముగాత.

సీ. ఢిల్లీపీఠంబెక్క ♦ వెళ్లకా దిపుడని
చెప్పుమాటలు పెడ ♦ చెవినిబెట్టి
అవ్యయు జనకుండు ♦ నధిపుతై పాలించు
నట్టి దేశం బేగ ♦ నవసరమని
ముద్దారుబిడ్డల ♦ మురిపెంపు తల్లిని
నొప్పించి శ్రమలకు ♦ నోర్చియోర్చి
బహుయోజనంబులు ♦ పడరానిశ్రమల సం
ద్రము దాటివచ్చిన ♦ ధైర్యశాలి

గీ. శౌర్యలక్షణ లక్ష్మితో ♦ డార్యధర్మ
విదుడు విద్వానవద్యప్ర ♦ వీణుడైన
శ్రీ మహాజార్జిచక్రవ ♦ ర్తికిని మేరి
రాజ్ఞికి జయంబు భరత ప ♦ ర్షంబునెల్ల.

చ. కనిన యనుంగుబిడ్డలను ♦ గారవ ముంచుచు మానుఖంబులున్
దన సుఖమంచు మాశ్రమకు ♦ దానె నిమిత్తమటంచు నెంచు నా
జనని గతించె విక్టోరియ ♦ సాధ్విని; యాయమపుత్రు డెడ్వ్యరుం
డినుమడిఁ బ్రోచి తల్లి నఘ ♦ డే మరపించెఁ గృపాబ్ధినించుచున్.

గీ. మున్ను యువరాజువై వచ్చి ♦ ముద్దులొలుక
నలఘుసంప్రీతి బ్రోచెద ♦ ననుచు బలికి
ఆ దయామృతవృష్టి మా ♦ యందు గురుప
శ్రమయనక వచ్చితివి జార్జి ♦ చక్రవర్తి.

సీ. ఆ తల్లిశుఁ బాయక ♦ ర్థాంగివై ప్రభుభక్తి
ప్రజలకు బోధించు ♦ పరమసాధ్వి
తరుణు లందరికి నా ♦ భరణమై సుగుణ ర
త్నాకరమై యొప్పు ♦ సతివమిన్న
ప్రీతితో నార్గురు ♦ బిడ్డలఁ గని యెన్నో
సిరిసంపదల దూగు ♦ తరళనయన
శాంతాది శమదమ ♦ స్వాంతవై విక్టోరి
యారాణి మరపించు ♦ నమలచరిత

అఖిల లక్షణలక్షిత ♦ యైన లేమ
లలిత కళ్యాణగుణగణ ♦ ములకు దీవి
జారిజికి రాణి యలివేణి ♦ మేరిరాణి
సన్నుతింపగ దరమె వా ♦ గ్జానికైన.

మ. చిరకాలంబున కార్యసోదరులు వి ♦ చ్ఛిన్నంబు గాకుండగా
మరలన్ గూడిరి హిందుదేశమున స ♦ న్మానింప నానామతాం
తరులై యుండిన గాక యింగ్లిషుప్రభు ♦ త్వం బీధరామండలిన్
ధరణీచంద్రులతోడ నిల్చి మము ని ♦ త్యం బేలు నిచ్ఛారతిన్.

ఉ. భారతదేశ మంతయుఁ గృ ♦ పాణము పట్టి జయించినాము నే
డాతయ దాని వీడవల ♦ దంచు వచించిన వల్వదంటి వీ
ధారుణి భీముడున్ గెలువ ♦ ధర్మజుఁ జేలినయట్లు లీవు వి
స్తారవినీతి ఛత్రమును ♦ చాటిడి ప్రోవుము జార్జిభూవరా!

ఉ. హైందవదేశ నాకకు భ ♦ యంబిక లే దధికార మంత నీ
యందున మోసి యున్నది ప్ర ♦ యాణికులన్ బ్రజ నీయనుజ్ఞ సాం
పంద సిరానఁ దాల్చు నిపు ♦ డంతట నిర్మల రాజభక్తి రూ
పొందెడు గాలియున్ విసరు ♦ చున్నది మమ్ము తరింప జేయుమా.

ఆ. పార్లమెంటు మారు ♦ ప్రభువులు మారెద
రఖిలమంత్రివర్గ ♦ మపుడె మారు
కాని నీవు మార్పు ♦ గాబోవు స్వర్గతే
జంబ వగుచు ప్రజల ♦ సాకెదీవు.

ఉ. ఎన్నో వరప్రదావముల ♦ నెందరొ కోరుచునున్నవారు నీ
వన్నిటి నిత్తునన్న నిడ ♦ నన్నను, మాకొకదాన మీయగా
సన్నుతిసేతు మోధరణి ♦ జాని, యదే మనహిందుదేశ మీ
వెన్నటికిన్ మదిన్మరువ ♦ కెప్పటియట్లు హితంబు గూర్పుమా.

ఉ. తల్లుల కెల్లఁదల్లివయి ♦ తండ్రుల కెల్లను దండ్రివయ్యు మా
కెల్ల నభీష్టసంపదల ♦ నీయఁగ రాజులకెల్ల రాజువై
చల్లనిచూపులన్ మనుచు ♦ సామివి మాయపరాధ మున్న నీ
యుల్లమునన్ దలంపక స ♦ మున్నతిఁ బ్రోవుము జార్జిభూవరా.

మ. భవదీయం బగుపాదపంకజములన్ ♦ బల్మారు రారాజులున్
నవమాణిక్యకిరీటపంక్తులొరగన్ ♦ నందింతు రింద్రుండవో
యవనీచంద్రుఁడవో దయామృతము మా ♦ యందిప్పు డర్పింపగాఁ
జనవేపారగ నేగుదెంచితి వహో ♦ జార్జీ నృపాలాగ్రణీ!

తే. రాజదంపతు లనురాగ ♦ రాశిఁ గ్రుంకి
ప్రజలఁ గాపాడుఁగావుత ♦ ప్రజయు రాజు
భక్తి భజియించుభాగ్యంబుఁ ♦ బడయుగాత,
దేశమంత సుభిక్షమై ♦ తేలుగాత.

తే. ప్రభువు జార్జిని జూడ బ్రాం ♦ బాయవచ్చి
వాని దర్శించి వేడుక ♦ బట్టలేక
ఆశుధార నీపద్యంబు ♦ లల్లి నా కృ
తజ్ఞతను దెల్పినాఁడ సో ♦ దరులయెమ్మట్ల.

౧

గీ. గాలిచే మింట మేఘముల్ ♦ కలిసికొనిన
మెరు పదేటికి రావలె ♦ నెఱుఁగరాదు
యువక యువతీ సమాగమం ♦ బొదవెనేని
విరహ మేటికి వచ్చెనో ♦ యెఱుఁగరాదు.

౨

గీ. మండు దీపపుకళికను ♦ మాయకాని
జేరి శలభంబువలె సంత ♦ సించుచుంటి;
వకట! నీచామరూప వ ♦ ర్ణాళినెల్ల
రూపడఁచునో! యిడునో! స్వస్వ ♦ రూపమహిమ.

౩

గీ. ఆకసంబున మబ్బులు ♦ నావరించు
వంటిమీద రుజాభార ♦ మంటుచుండు
పేరుపై మచ్చలును వచ్చు ♦ నేర్పైన
కర్మతప్పదు మూఁడు లో ♦ కములు గన్న.

శ్రీ శ్రీ బికనీర్ మహారాజా స్వర్ణోత్సవ
ధ్యానశ్లోక పంచకం

శ్లో. నానారాజ కిరీటకోటి విలుఠత్ విభ్రాజ పాదాంబుజా
విశ్వజ్ఞేయ కళాకలాప విలసద్విజ్ఞాన విద్యానిధీ
సాహృద్యాద్యభినందితాఖిల జగత్ సామ్రాజ్య తేజోజితా
శ్రీ బిక్కీనేర్ ప్రభు తే సదా విజయతాం స్వర్ణోత్సవం మంగళం.

శ్లో. పాశ్చాత్యామర పూజ్యపాద విబుధాః సంపర్కితాలంకృతా
వేదాద్యాగమ శాస్త్రపారగ మహా విద్వత్సభాపూజితా
ఆర్యావర్త వసుంధరాభరణ సత్ సింహాసనాధిష్ఠితా.

శ్లో. విద్వత్కోటి చకోరచంద్ర కృషికాకల్పాగమా ఆగమా
దారిద్ర్యాంధత మోర్కబింబ సుజనక్షేత్రాంబుదా కోవిదా
ధర్మస్థాపక భారతీసుతహితా సంవర్ధితా సంస్తుతా.

శ్లో. బ్రహ్మానంద సముజ్జ్వలైకముదితా సంపత్కళాశోభితా
సర్వే బంధుజనో సముత్సుకహితా శాతాన్వితా పూజితా
ఆర్షాభిష్ఠిత శౌచశీల కవితా సమ్యక్కళాపోషితా.

శ్లో. ఆపద్బాంధవ దీనరక్షక దయా సర్వస్వ సంవాసితా
సర్వజ్ఞ స్వకపోల కల్పిత కవిత్వాదర్శ విద్వన్మతీ
సత్యాన్వేషణ సద్విభూషణ సమాశ్రిత్యాభిసంరక్షణా.

శ్రీ పంచమ జార్జి సార్వభౌముని నిర్యాణము

ఉ. భారతదేశ మంతయును ♦ భానునికైవడి రాజ్యమేలి దు
ర్వారవిచార ఘోరమగు ♦ ధ్వాంతము దిక్కుల నావరించు స
ట్లూరయ ధాత్రిబాసి చని ♦ నాఁడపు పంచమ జార్జి చక్రవ
ర్తి రమణీయకీర్తిరమ ♦ నెల్లెడ నిల్పి జగద్ధితంబుగన్.

ఉ. ఎందఱో రాజ్యములఁ బడసి ♦ యెన్నో విధంబుల నేలినాడు వా
రందఱు కాలగర్భమునఁ ♦ గ్రాలిన నీవలెఁ గీర్తిచంద్రికల్
సుందరలీల లోకమున ♦ శోభిలఁజేయఁగఁ జాలరైరి నీ
చందము లోకవంద్యము ని ♦ జంబుగ పంచమ జార్జి సత్ప్రభూ.

మ. పృథివిన్నేలిన నీ పితామహీ మహా ♦ విక్టోరియారాజ్ఞి య
ద్విధి నెడ్వర్డు ప్రభుండు నీ జనకునిఁ ♦ బొప్పించిన ట్లీవు వే
విధులఁ గాచితివయ్య జార్జినృప యీ ♦ విశ్వంభరాదేవి నీ
పృథు హస్తంబులఁ దాల్చి నీ మహిమ ♦ వర్ణింపంగ సామాన్యమే.

శ్రీ తుమురాడ సంగమేశ్వరశాస్త్రిగారు

ఉ. భారతమాత దివ్యశత ♦ వర్షములన్ దప మాచరించి యీ
భూరివిలాసు వైణికుని ♦ పుణ్యాసుమూర్తిని జ్ఞానవర్తినిన్
సారవిచారునిన్ విమల ♦ స త్తుమురాడకులాబ్ధిచంద్రు నే
పారగ సంగమేశ్వరుని ♦ పార్థునికై వగగుండె ప్రేముడిన్.

ఉ. కాలవధూటి యెొకొ్కక యు ♦ గంబున నొకొ్కమహాత్మ నొకొ్కభూ
పాలుని గాయకున్ కవిని ♦ పండితునిన్ సృజియించి లోకమున్
జాలగ సంతరించు నని ♦ చాటెడువాక్యము రిత్తగాదు మా
పాలికి సంగమేశ్వరుని ♦ వైణికుఁ జేసి తరింపజేసెడున్.

సీ. పంచమస్వర మభ్య ♦ సించె కోకిల కష్ట
పడి యెంతో మధుమాస ♦ వాసరముల
బంభరస్వరములు ♦ పాడనేర్చెను భృంగి
పుష్పాసవము పొట్ట ♦ పోసికొనఁగ
కీకారవంబు ష ♦ డ్జాకారమన కేకి
ప్రావృట్పయోదముల్ ♦ పడయుగొఱకు
జిలిబిలిపలుకులు ♦ పలుకనేర్చెను శుక
మవ్యక్తనాదంబు ♦ లలమికొనఁగ

గీ. అట్టు లొకొ్కక్కరాగంబు ♦ నాశ్రయించి
సృష్టిని నలంకరించె నీ ♦ ఖగచయంబు
గాని, తుమురాడవంశ రా ♦ కాసుధాంశ!
నీవు నిఖిలరాగంబులు ♦ నేర్చినావు
వందనంబయ్య స్వాగత ♦ వందనములు.

శా. వీణారూపిణి వాణి నీ కరమునన్ ♦ విశ్రాంతమున్ జెంది బ్ర
హ్మానందాంబుధి నోలలార్చి సభ మో ♦ హాస్త్రంబునన్ దేల్చి మూ
ర్ఛానారాచములన్ మనోమలినముల్ ♦ సర్వంబు బోకార్చి నా
వౌనా సంగమశాస్త్రి స్వాగతము మీ ♦ కత్యంత మీతీరునన్.

ప్రణవనాదంబు పలికించి ♦ వాణి వీణ
యందు నిజనాథుఁ గాంచి కృ ♦ తార్థయయ్యె
మేము నీవీణ గాన సు ♦ ధామయాప్తి
మునిఁగి చరితార్థులైనార ♦ మనఘచరిత.

శ్రీ మౌలనా షౌకత్ అలీ నిర్యాణము

శ్లో. భారతీయ స్వరాజ్యార్థం
త్యక్త్వా సర్వస్వ మీదృశం
తమసా భాస నిర్వృత్యా
షౌకతాలీ దివంగతః.

ఉ. భారతదేశ దాస్యమును ♦ బాపుటకై చెరసాలలందు దు
ర్వార దురంత ఘోర విష ♦ వాహినులందు వసించి మించి సా
కార ప్రభుత్వవర్గ పరి ♦ కంపిత శాసనసభ్యతా మహా
వారధి సీది షౌకతలి ♦ స్వర్గము స్వాగతమియ్య నేగెడున్.

మ. కవియెగ్గాబలు నృపుండు కామిలు జగ ♦ త్కల్యాంతరోదంచితో
ద్భవ రాజ్యాంగవినేత షౌకతలి యీ ♦ దాస్యాబ్ధి మర్దించి భా
రవుతై కృంకిరి ముస్లిమావని కటా ♦ రాత్రించరావాసమం
దవగాహాబ్ధిని బోవు నౌక నిక ♦ గమ్యస్థానమున్ జేర్తురో.

శ్రీ కొమరరాజు లక్ష్మణరాయ నిర్యాణము

చ. తెలుఁగను నాట్యరంగమున ♦ దివ్యులు మెచ్చ ప్రధానపాత్రయై
నిలిచి విమర్శగీతముల ♦ నీతికథావళి పాడి పాడి చం
చలవలె నిష్క్రమించితి వ ♦ జాండము చీకటినార; ఉన్న వా
రలు గననేర్తురే కొమర ♦ రాజకులాగ్రణి లక్ష్మణాగ్రణీ.

గీ. పలుకువెలఁదికి చరితల ♦ తలపుఁ బెట్టి
స్వర్గపాతాళములు మెట్టి ♦ వచ్చినట్లు
పూర్వపురుషుల ప్రతిభల ♦ పొలుపు దెలిపి
రా కొమర్రాజు లక్ష్మణ ♦ రావుగారు.

గీ తెలుఁగుపలుకుల చరితల ♦ తెలివి దేర్చి
చదువుసర్వస్వమున వన్నె ♦ సంతరించి
మెరపువలె దోచి యుక్కటా ♦ మింట దాఁగి
రా కొమర్రాజు లక్ష్మణా ♦ రాయవరులు.

ఆ. తేట తెలుఁగువారి ♦ పాటల పలుకుల
నిన్ను చూచుచుందు ♦ మన్ని యెడల
నీవు అమృతరూపి ♦ వై వాసి మా వెంట
మాటలాడుచున్న ♦ మాట నిజము.

మ. ప్రతిభాసాహృదయాంతరంగము కొమ ♦ ర్రాజాన్వయా! ల్లక్ష్మణ
స్తుతి మాకున్ వినవచ్చు దేశమున నీ ♦ తో మేము వెన్నాడి నీ
ప్రతివ్యక్తిన్ సమకూర్చి అర్పితమహో ♦ ప్రాపీణ్య మేపార సం
గతిగా విద్యకు వన్నె బెట్టుటకు సం ♦ కల్పింపఁగాఁజేయఁగఁ.

శ్రీ ఎ. వి. దాసు పంతులుగారి నిర్యాణము

[ఈ మహాశయుడు పిఠాపుర నివాసి. లండను నగరముఁజెళ్ళి బారిస్టర్ పరీక్ష ప్యాసయి వచ్చెను. ది. 4-6-1916 వ తేదీ ఆదివారం రాత్రి స్వర్గ మలంకరించెను. వీరి కప్పటికి 33 సంవత్సరముల వయస్సుండెను.]

శా. హా! యావంచకులాబ్ధిచంద్ర గుణధ ♦ న్యా దాస విద్వన్మణీ
నీ యాఖ్యానము నేటితో ముగిసెనే ♦ నీ రేజగర్భుండు నీ
ప్రాయం బింతయె వ్రాసెనే కట కృపా ♦ రాహిత్యుఁడై చెల్లపో
మాయాలోకము స్వప్నదీపముల సా ♦ మ్యంబై విడంబింపఁగన్.

ఉ. పుట్టిననాఁటగోలె చెడు ♦ బుద్ధు లెఱుంగవు సద్గుణంబులన్
బెట్టిన వేరు పుణ్యములు ♦ పేర్చినసారు నుతింపరాదు తో
ల్పట్టులకైన 'దాస' వర ♦ భూసుర నీ సుకుమారసత్కళల్
మట్టిని నెట్టి పోయెనె స ♦ మస్తము నస్తమయంబు నొందఁగన్.

సీ. పరసీమలకుఁ బోయి ♦ బారిస్టరీ పరీ
క్షను నారితేరిన ♦ ఘనుఁడ వీవు
ఆంగ్లభాషను చాల ♦ నభ్యసించి యువన్య
సింపనేర్చిన వచ ♦ స్థిరుఁడ వీవు
అన్యదారల కల ♦ నైనను దలపోయ
నట్టి ప్రజ్ఞాశాలి ♦ వగుదు వీవు
సత్యమునకు ప్రేమ ♦ శాంతంబునకు హితా
దరణబుద్ధికిని ని ♦ దాన మీవు

తే. చారుసుందరమూర్తి యోం ♦ కారవర్తి
దాస సుగుణనివాస వి ♦ ద్యావిలాస
హాససల్లాపముల మమ్ము ♦ బాసి రోసి
పరగఁబోయితె స్వర్గ సో ♦ పానమెక్కి.

నీయాత్మకు నీజీవికి, నీయంశకు స్వర్గతేజ ♦ నివహము ప్రాప్తం
బై యలరుగాత వర మహా, నీయ గుణోల్లాస దాస ♦ నిర్జరవినుతా.

గ్రామ్య భాష

తే. పౌరుషము వోయె భారత ♦ వర్ష రాజ్య
లక్ష్మి వోయెను సౌభాగ్య ♦ లక్ష్మివోయె
భాషయును బోవనున్న దీ ♦ ఫక్కిచూడ
దీనినైనఁ గావరె యభి ♦ జ్ఞానులార.

మ. తొలుతన్ సంస్కృతభానుడూర్జితకళన్ ♦ ద్యోవీధికిన్ బ్రాకుచున్
తలపై కెక్కియె యస్తమించె నిల త ♦ త్ప్రాగల్భ్యముల్ వీడుచో
తెలుఁగో పాడ్యమినాటి చంద్రునివలెన్ ♦ దీపించి రూపించకే
విలయంబౌటకు వేచియుండె నకటా ♦ వీక్షింపరే పండితుల్.

కం. నెలకైన నడిమి వెన్నెల
గలదని యూహించు ♦ మూట కలదు తెలుంగున్
నెల నెత్తికెక్కు టెఱుఁగము
విలయంబయి పోవనున్న ♦ విభము జనించెన్.

సీ. సలితాలంకార ♦ ములను బెట్టగలేదు
తొడవులు కళలార ♦ తొడగలేదు
అతులితాకార ప ♦ ద్ధతు లేర్పరచలేదు
తిలకింప సొగసులు ♦ దిద్దలేదు
వచనంబులకు నైన ♦ వన్నెఁ బెట్టఁగలేదు
పదముల రాగంబు ♦ పర్వలేదు
దోషంబులకుఁబోని ♦ త్రోవ చూపఁగలేదు
ప్రౌఢభావములకుఁ ♦ బ్రాకలేదు

ఆంధ్ర సారస్వత ప్రశంస

సీ. తేటతెల్లంబులై ♦ తేనెసోనలు నయి
పొలుపారునుడువుల ♦ పొదలి పొదలి
ముత్యాలపేటలై ♦ మురిపెంపు నీటులై
విలసిల్లుపాటల ♦ వెలసి వెలసి
వలపులబరిణలై ♦ తొలకుసోయగములై
కులికించుపదముల ♦ నలరి యలరి
సిరులకు నెలవులై ♦ విరులనెత్తావులై
తులలేనిరసముల ♦ దూగి తూగి

తే. దేశభాషావధూటుల ♦ దేటి తేటి
కావ్యమాధుర్యములు చాల ♦ గాంచి కాంచి
తెలుఁగు తియ్యనిపలుకులు ♦ పలికినావు
రసగుణకదంబ యాంధ్ర సా ♦ రస్వతాంబ.

సీ. ఏలపాటలు తీగ ♦ లై లీలఁ జెలువొందఁ
నయ్యెలలుగఁజేసి ♦ యూగియూగి
భావగీతిక లేరు ♦ లైపారి సొంపార
దెలిసీట జలకేళి ♦ దేలి తేలి
సొగసుకైతలు తేన ♦ సోనలై దిగజార
సొక్కి చేరలఁ దీసి ♦ జుట్టిజుట్టి
అలకావ్యములు కృత ♦ కాద్రులై విలసిల్ల
సంధ్యావిహారంబు ♦ సలిపి సలిపి

తే. చారుతైర్నిలింగ మధ్య దే ♦ శమున నడుగు
లుంచి బంగారమును గురి ♦ పించి మించి
దెసల గీర్తిగడించిన ♦ దివ్యవాణి
రసగుణకదంబ యాంధ్ర సా ♦ రస్వతాంబ.

సీ. పున్నమచంద్రుని ♦ బురుడించు నెలంత నె
మ్మోమ్ముతో నొకమారు ♦ పోలె దీవు
గంగారుూరీ సము ♦ త్తుంగతరంగ సం
గతులతో నొకమారు ♦ గలిసె దీవు
అణిముత్తెపుసరు ♦ లలరుల దండల
తోసరి యొకతరి ♦ తూగె దీవు
కీర శారీ కోకి ♦ లారవములతోడ
కలనిస్వనము గూర్చి ♦ వెలసె దీవు

గీ. సాంధ్యరాగాళితో తోడి ♦ స్వరము గూర్చి
ప్రకృతిపాడెడు కృతితోడ ♦ పరగె దీవు
ఇట్టు లెన్నని నిన్ను వ ♦ ర్ణింపఁగలను
రసగుణకదంబ యాంధ్ర సా ♦ రస్వతాంబ.

సీ. కవియెంత కవిచేతి ♦ కలమెంత యుల మషి
జల మెంత నిను వ్రాసి ♦ తెలుసుకొనఁగ
వనమెంత వనము లో ♦ పలి రసాలం బెంత
పికమెంత నిను పాడి ♦ పిలుచుటకును
చెఱకెంత చెఱకు చ ♦ క్కెర యెంత తేనెంత
మధువెంత నీ స్వాదు ♦ మహిమఁ గనఁగ
సుమమెంత కుసుమంపు ♦ సొగసెంత జాళువా
పసిడెంత నీకాంతి ♦ బఱగుటకును

తే. ప్రకృతియే నీవో నీవె యీ ♦ ప్రకృతి వేమొ
ఎవరు కాదనగలరు నీ ♦ కీవె సాటి
రూఢిగల శుద్ధప్రణవ స్వ ♦ రూప మీవు
రసగుణకదంబ యాంధ్ర సా ♦ రస్వతాంబ.

సీ. కోయ చెంచు కిరాత ♦ కులములో నడుగుంచి
యేల పాటలను పా ♦ డించినావు
జనపదంబులు ద్రొక్కి ♦ చని ముద్దుపదముల
పలికించి తేనెలు ♦ జిలికినావు
నగరంబులకు మెట్టి ♦ నగి యాలుమగలకు
ప్రేమగీతలు విని ♦ పించినావు
దేశదేశంబుల ♦ దిరిగి జాతీయ గా
నముల నేర్పి రసాబ్ధి ♦ నమరినావు

గీ. భారతమువంటి సంహిత ♦ బడసినావు
కవులు పండితు లార్యులఁ ♦ గాంచినావు
ఇంట పొరుగింట పసిడి వ ♦ ర్షించినావు
రసగుణకదంబ యాంధ్ర సా ♦ రస్వతాంబ.

భారతమాత

చ. తినుటకుకూడు కట్టుటకు ♦ తెల్లనివస్త్రము వాసయోగ్యమై
దనరు గృహంబుమానె తల ♦ దాచికొనంగ కుటీరమైన లే
కనయము దీనభావమున ♦ నన్యులపంచనుజేరి యూరకే
కనులనుబాష్పధార లొలు ♦ కన్ విలపించు గతంబుజెప్పుచున్.

ఉ. ధారుణి నెల్ల దేశములు ♦ దైన్యదవానలమందు జిక్కినన్
జేరి క్షుధార్తిదీర్చుకొని ♦ చేరలతో ధనధాన్యరాసులన్
గోరికమీఱజుట్టి నిను ♦ గొల్చుచుఁ బోయెడువారెగాని నా
కూరిమిమాని నీయురము ♦ గ్రుద్దుటకున్ గమకింపరెప్పుడున్.

ఉ. నిర్ధనులెందరో చదువు ♦ నేరని మోరకులెందరో మహా
నర్థపరంపరన్దవిలి ♦ అమ్మవసుంధర రత్నగర్భ మా
ప్రార్థనమూలకించి మము ♦ పాలనసేయుమటంచుగొల్తు రా
యర్థములేని పూర్వబిరు ♦ దావళులున్నవి మొత్తుకొంటకున్.

ఉ. పేరుప్రతిష్ఠ లూడినవి ♦ పేదరికంబు ఘటించె కాసు కా
ధారములేదు నేటి ఋణ ♦ దాతలు నెత్తురుగూడబీల్చి నా
బోరనుగ్రుద్దినారు పడి ♦ పోవగ బానిసయంచుదిట్టి నో
రారగ నొవ్వనాడిరి దు ♦ రాత్ములసంగతి చెప్పశక్యమే.

చ. కలుములుజిమ్మచున్ పయిఁడి ♦ కంబములన్నిలబెట్టి కోట పే
టలు గుడిగోపురంబులు క ♦ డానిముదంబున గట్టినట్టి నె
చ్చెలి తలదాచుకొంట కొక ♦ చిన్నకుటీరము జాతిసంఘమం
దలవడదయ్యె ధాత్రిపరు ♦ వన్నదియుండునె పేదరాలికిన్.

ఉ. ముప్పదిమూఁడుకోట్లు తన ♦ పుత్రకులుక్ నవరత్న పుంగనుల్
కుప్పలుతిప్పలై యెసఁగు ♦ కొండలు పైడికొటార్లు సస్యముల్
జెప్పుటకేమి చారువన ♦ సీమలుశోభిలు నెన్ని యేని యీ
గొప్పలు ముప్పుతిప్పలయి ♦ గోడుచెడన్ చెడిపోయెనెంతయున్.

శా. ఆ పాంచాలికి జన్మభూమి సమర ♦ వ్యాపారపారాయణుం
డై పేర్గన్నకిరీటికొండు విలువి ♦ ద్యారంగమై దేళ్ళు దా
మే పట్నాంగనకంతహారములు నెం ♦ తే తీవిరాణించునో
ఆపాంచాలము నేఁడు వాసిచెడి దుఃఖాక్రాంతమైయొప్పెడిన్.

ఉ. యూరపుదేశ మట్టిటుల ♦ నూఁగఁగ శౌర్యపరాక్రమంబునన్
భారతవీరకోటి రణ ♦ పాండితి వైరులఁజీల్చి రక్తసి
క్తారుణమూర్తులై నిజ జ ♦ యధ్వజముల్ నెలకొల్పినప్పుడే
ధారుణిమెచ్చెఁ దద్రుధిర ♦ ధారలు భోరున పొర్లి పారగన్.

ఉ. భారతమాత యిప్పుడు ప్ర ♦ భాత శకుంతకదంబగీత శృం
గారములాలకించి చిర ♦ కాలము పండిననిద్రనుండి సొం
పారగ మేలుగాంచె మఱి ♦ పండదు లాలిపదంబుపాడి సం
స్కారము లెన్ని జేసినను ♦ సాగదుమాయ నిరంతరాయమై.

స్త్రీ స్వాతంత్ర్యము

ఉ. కాంతలఁ బూజ్యులం చరయఁ ♦ గావలెఁ గాని, స్వతంత్రవృత్తి యొ
క్కింత యొసంగనే నది య ♦ నేకవిపర్యయముల్ ఘటించి హా
కాంతులకున్ సుఖం బిడరు ♦ ధాత్రికి మంత్రి స్వతంత్రుఁడైన భూ
కాంతుఁడు గాజు లుంచుకొని ♦ కానల డాగునె ముష్టి యెత్తునే.

చ. ఇరువ్వురకున్ స్వతంత్ర మది ♦ యెన్నఁడుఁ జెల్లదు స్త్రీలకో మఱిన్
బురుషులకో స్వతంత్ర మిడఁ ♦ బోలు స్వతంత్రులు నస్వతంత్రులన్
పరువునఁ బెంపఁగావలయు ♦ బాపురె! స్త్రీకి స్వతంత్రమున్న నే
పురుషునికీర్తి నిల్చు నిజ ♦ బుద్ధి వితర్కము జేసి చూడినన్.

సీ. పెండ్లికి బంధులఁ ♦ బిల్వఁగావలె నన్న
వ్రూఁబోడు లేయూరు ♦ పోవఁగలరు
పరులకు నుపకార ♦ మొనరింపవలె నన్న
చేడె లేయేపనుల్ ♦ చేయఁగలరు
సంఘాభివృద్ధిని ♦ సలుపఁగావలె నన్న
నారు లేయేఫక్కి ♦ నడువఁగలరు
జారచోరులవృత్తి ♦ సమఁచుంపవలె నన్న
సాధ్వు లేయేరీతి ♦ సాగఁగలరు

అట్టి యబలాస్వతంత్ర మే ♦ మవసరంబు
దేశమే యుద్ధరింతు రు ♦ ద్దేశ మేమి
చెడిన దేమున్న దిప్పుడు ♦ చెడున దేమి
ధీరవరులార సంఘ సం ♦ స్కారులార!

సీ. భిల్లపుళిందు ల ♦ త్యుల్లసనం బొప్ప
నువిదల స్వాతంత్ర్య ♦ మెసఁగలేదె
ప్రాచీనసంస్కార ♦ పరులెల్ల దాస్యంపు
టువిదలస్వాతంత్ర్య ♦ మెసఁగలేదె
సభలందు నృత్యంబు ♦ సలుపుచు జీవించు
నువిదలస్వాతంత్ర్య ♦ మెసఁగలేదె
పెండ్లియాడక స్వేచ్ఛ ♦ విహరించుచుండెడు
నువిదలస్వాతంత్ర్య ♦ మెసఁగలేదె

అదియె వీరి కధోగతి ♦ నందఁజేసె
నస్వతంత్రలు నబలలై ♦ యాత్మభర్త
నింట నర్చించుసతులతో ♦ నెసఁగఁగలరె
ధీరవరులార సంఘసం ♦ స్కారులార.

సీ. ఆంగ్లేయు లిప్పుడు ♦ ననుభవించుచునుండి
రతివలస్వాతంత్ర్య ♦ మతికియతికి
పారసీకులు నిప్పు ♦ డారసి దుఃఖింతు
రతివలస్వాతంత్ర్య ♦ మతికియతికి
హిందువు లిపుడు నూ ♦ హింతురు నాట్యంపు
టతివలస్వాతంత్ర్య ♦ మతికియతికి
ఇతరపాశ్చాత్యు లెం ♦ తేనిచింతించెద
రతివలస్వాతంత్ర్య ♦ మతికియతికి

స్త్రీలకు స్వతంత్రమనునది ♦ చీడపురుగు
తగదు సంస్కారులకు స్వతం ♦ త్రంపుమాట
దాని పురికొల్పినను బొపఁ ♦ దరముగాదు
ధీరవరులార సంఘు ♦ సంస్కారులార.

సీ. మొగవారితోఁగూడి ♦ ముచ్చటలాడుచుఁ
బోవుట సాధ్వికిఁ ♦ బోలదెపుడు
పొరుగిండ్లకును బర ♦ పురుషులతోఁ గూడి
పోవుట సాధ్వికిఁ ♦ బోలదెపుడు
సభలలోనికి వచ్చి ♦ సయ్యాటలాడుచుఁ
బోవుట సాధ్వికిఁ ♦ బోలదెపుడు
మానాభిమానముల్ ♦ మాని వర్తింపుచుఁ
బోవుట సాధ్వికిఁ ♦ బోలదెపుడు

గీ. పోలదని మేము చెప్పెడు ♦ బుద్ధిగాదు
వరయువతి చారుసుస్వభా ♦ వంబు సాక్ష్మి
ధీరగాక స్వతంత్రంబు ♦ ఘోరఁగలదె
ధీరగుణులార సంఘ సం ♦ స్కారులార.

చ. పరపురుషాళిఁ గాంచి తన ♦ వైఖరి యింకొకరీతి మార్చి సం
బరమున లేతనవ్వాలయఁ ♦ బైఁటను మాటికి లేపనెత్తుచున్
సరసవచోవిలాసములు ♦ సారెకుఁ గూరిమిఁ జూపుచుంట మేల్
తరమె కులాంగనామణికిఁ ♦ దద్గతి జారలతాంగిమార్గముల్.

ప్రేమ గీతము

అకట విరహాగ్ని యెన్నినా ♦ శ్లాఘవలయు
దగ్ధ మగుచున్న దీమేను ♦ దాఁగి యుంట
అశ్రుధారలు బొణంబు ♦ లట్లు లురము
నాటి ప్రయ్యలుసేసె నీ ♦ నాఁటి కబల
కాఁగిలింతలు ప్రేమాను ♦ రాగవచన
వైభవంబులు జ్ఞప్తికి ♦ వచ్చినపుడు
అసువులా పోవు బ్రతుకాశ ♦ యెసఁగఁబోదు
నీవు రాలేవు నన్ను రా ♦ నీయ శబల
వలదు..మానసమా! చెలిఁ ♦ దలఁపవలదు
ఆ స్థితిని నాగిపొమ్ము; రా ♦ జ్యాంగకముల
కవులకలములు మొక్కఁవో ♦ గడచినట్లు
పొరలువాగునీటికి గట్టు ♦ పోసినట్లు
అతివపై నీకు నిజ విర ♦ హానలంబు
దగిలియుండిన లోలోనె ♦ దగ్ధమగుము
గాని యాలేమ కపకీర్తి ♦ గలుగునట్లు
వెలువరింపకు మిసుమంత ♦ విరహచింత
ఆశ లన్నియు పందిరి ♦ యట్టు లమరె
నీవనెడుతీగ దానిపై ♦ నెక్కి తుదకు
జీర్ణమై పోవునో వయ ♦ శ్శ్రీవహించి
కాంతిని వెలార్చునో సుమా ♦ క్రాంత మగుచు.

గ్రాంథ్యము

అస్తోక ప్రతిభావిభాసము మహో ♦ ద్యత్తేజ మవ్యాజవి
ద్యాస్తోమంబున కగ్రగణ్యము కళా ♦ ధ్యాయంబు సర్వంసహా
విస్తీర్ణప్రజకైన యీ తెఱుఁగు తీ ♦ ఱిన్ భావి నర్థింపకే
న్యస్తంబైన వికాససూచకకథా ♦ ధ్యాహార మీరీతి వ్య
త్యస్తంబైన యపార్థముల్ గలుగు వ్యా ♦ ఖ్యానంబు లోకానిక
భ్యస్తంబున్ బొనరింప నేమి తెలివో ♦ ప్రత్యక్షమూబుద్ధి లో
కస్తుత్యంబగు తేటు పోదుడిచి ధి ♦ క్కారించి యీగ్రామ్యపుం
రస్తా దీసిరి వామమార్గులవలెన్ ♦ రమ్యం బిదే యందు రే
చేస్తా మీకలికాలధర్మములవై ♦ చిత్ర్యంబు చిత్రింప ప్ర
శస్తంబైన తెలుంగుబాస మనకున్ ♦ సర్వస్వమై తల్లియై
ప్రస్తావింపగఁ బోలునట్టిది తృణ ♦ ప్రాయంబుగాఁ జేసి వి
స్వస్తాయంబును ప్రౌఢు ప్రౌఢిఁపి తుదకున్ ♦ జూడించి ప్రాకట్టకున్
పుస్తిన్‌గట్టకుఁడంచు "ఢం" అనుచు రం♦డోల్గట్టి చాటించుతూ
వస్తూవుండి రయూరె గ్రామ్య లహహా ♦ వ్యాకర్ణ సూత్రాలనే
పస్తాయించియు దిద్దుతారట బలే ♦ బంట్రోతులే వీరు మేం
చూస్తాంగాదది క్రొత్తయున్నపుడు వ్రా ♦ స్తూ క్రొత్తగాదిద్ది భా
షిస్తున్నట్లు ప్రయోగమేర్పడియెనం ♦ చేమేమొ చేస్తా ర్సరే
వాస్తంగా నొకదారి లేనపుడు స ♦ భ్యత్వంబు శాసింపఁగా
వస్తుందా వడి కావడుల్ నుడుల సౌ ♦ భాగ్యంబు రూపింపఁగా
వస్తుందాయమకంబు వ్యంగ్యముల సౌ♦మ్యత్వంబు సౌందర్యమున్
వస్తుందా కవితావిలాసవిలస ♦ త్ప్రాచీనశృంగారమున్
వస్తాయూ స్వపదంబు నానుడుల నా ♦ నారూపభేదంబు లీ
కోస్తా క్రొత్తది ప్రాతలన్ గలపు సం ♦ కోచంబు వర్జించి యీ

వస్తారంబులు దిద్ది మొద్దులకు సం ♦ భావించి సూచింపఁగా
వస్తారా సరి మంచిదే వివిధ వి ♦ ద్వద్భాష లూహింపఁగా
వ్రాస్తే యిస్తరపిస్లియేమగరుమా ♦ ఫఖ్ భేష్ చమక్కించు నో
యెస్తే మిష్టరు మైడియర్ మొదలునాం♦ గ్లేయంబు పై శాచిహిం
దుస్తానీ కలగూరగంప విపరీ ♦ తోక్కుల్ విడంబింప చూ
పిస్తారా కవిశిల్పకల్పన కథా ♦ విస్రంభ సంరంభముల్
దస్తూరిన్ దిలకింప కంపిత వచో ♦ దంతంబు లెంతే ప్రయో
గిస్తారో పరగేరుచేల నిరులన్ ♦ గీలించి నాగళ్ళ వ్రో
యిస్తూ తద్రచనాకలాపముల నెం ♦ తే రాగమాధుర్య మా
లిస్తూ పల్లెల పాట పాడి ప్రజలన్ ♦ లీలాసమూహూఢ స
ద్వ్యస్తంబైన స్వరాజ్యగానకలనా ♦ ద్వైతంబు సిద్ధింపఁగా
చేస్తారా సముపాసితంబయిన యీ ♦ సిద్ధాంత మద్ధ్వాన్నమై
ప్రస్తావింపఁగరాదు లాక్షణిక వి ♦ ద్వద్రాత మీపక్షమే
దస్తాలెన్నియొ వ్రాసి పెట్టిరట కా ♦ దా పెక్కు ప్రామాణ్యముల్
వస్తాదుల్ బలె చూపి పెద్దసభలన్ ♦ వాదించి శోధించి ఈ
బస్తీమీద సవాలు కొట్టిరి మహా ♦ బాహాబలాఢ్యుల్ జబర్
దస్తీమీరహటాహటిన్ వెడలిశా♦ స్త్రుంబుల్ మహాభాష్యముల్
వ్రాస్తూ గ్రంథచయంబు లక్ష్యములుగా ♦ వాకట్టి వాయించుత
ద్బస్తిన్ బ్రద్దలుకొట్టనేర్చునెడ రా ♦ వాలంబు డుర్రుచ్చి పి
ల్విస్తున్నారు శబాసు మీయశము నై ♦ లింపుల్ నగారాలు వా
యిస్తున్నారు వినీలనీరదము లెం ♦ తే వారి వర్షింప పం
డిస్తే నల్ల పెసల్ పసందయిన ప ♦ ప్పే బెల్ల మల్లంబు పో
పిస్తే వచ్చెడుఘూటు తేప్ప రుచి యే ♦ మిచ్చున్ నిగారించు నీ
మోస్తర్ ఖాయమె యైన దేశములలో ♦ పోట్లూట వస్తుంది ఆ
బెస్తల్ మాలలు హిందూరబ్బులు మహా♦ విద్వాంసులై కావ్యముల్

వ్రాస్తా రందలిపెద్దభావములు మీ ♦ వంటోరు వింటారు వి
న్యస్తంబైన ప్రపంచవర్తన కళా ♦ ఖ్యానంబు కైతారసం
నుస్తా చేస్తురు జోడుశాలువులు నా ♦ నా సత్క్రియార్థంబులున్
వస్తుల్ వాహనముల్ సువర్ణములు తాం ♦ బూలంబులెంతే సమ
ర్పిస్తారో కుసుమాంజలిన్ బొగడి పం ♦ పిస్తారో విద్వాంసు లీ
శాస్త్రిక బోదురు మన్ను గొట్టుకొని మా ♦ శాస్త్రార్థవేదాలతో
కుస్తీపట్ట పనేదిలేదు ప్రతి డొ ♦ క్కున్ చెప్పు కైత్వంబు లా
భిస్తే బాపనవోళ్ళబాస మనదే ♦ బిచ్చంబ యిన్నాళ్ళకున్
దోస్తీ వొచ్చెను తెల్గుబాస మనకున్ ♦ దొడ్డోసదే యింక మా
దుస్తుల్ కోకలు చుట్టబెట్టి కడు సం ♦ తోషంబుతో తద్దికిన్
మస్తాబున్ బొనరింతుమంచు కుకవుల్ ♦ మోరెత్తి భాషింతు రే
మిస్తే నేమి కవీ త్వదాశయము లి ♦ ట్లేవీట నాలించు నీ
నిస్తంద్రంబుగ ద్రిప్పునప్డె తెలియున్ ♦ జీరాడు మూరాడఁగన్.

ఁ

ఆ. చదువు మానవులను ♦ మొదలంట మార్చును
చదువుచేత నరులు ♦ చతురులగుదు
రందు పెద్దచదువు ♦ లఖిలార్థములు గూర్చు
చదువుతోటి వేర ♦ సాటిగలదె.

౭

గీ. ధనముకన్నను విద్యయే ♦ ఘనము గాన
విద్య గడియించవలె నరుఁ ♦ డుద్యమించి
ధనము నశియించు విద్య ని ♦ ధనముగాదు
ఐహికాముష్మికమ్ముల ♦ కదియె త్రోవ.

గీతము ౫

అనుమాన మేమిటి ♦ ఆపాటిదైతే
ఆదర్శ మేమిటి ♦ ఆపూటకైతే
ఉపమానముల జను ♦ లూకొట్టుతార
పాఠాలలో పెట్టి ♦ పాడుకొంటార
చినిచిన్న ఊళ్ళలో ♦ చెప్పుకొంటార
ఆ నింపుమనసులు ♦ ఆ నవ్వుమోము
లా ప్రేమహృదయాలు ♦ ఆ విశ్వరూపు
లా మహావిశ్వాస ♦ మూకళాకలన
మాత్మనమర్పణ ♦ మందు జూపించి
లేచిపోయిన మధు ♦ కాచపాత్రలను
చూచి వగచెదవే ♦ సొంపువాటిల్ల

కన్నీళ్ళు కాల్వలై ♦ కారుజొచ్చినవి
కాననసీమల ♦ గడ్డిమొల్చినది
కసపిన త్రొక్కి పో ♦ గల్లు చేగాని
వానిరహస్య మె ♦ వ్వారికి తెలియు
వానిలో నగ్ని యె ♦ వ్వారికి తెలియు
వీడ్పుచే బ్రద్దలై ♦ హృదయ మీనేల
రుధిరంబు పారించి ♦ రూఢిమై కటిక
నేలను మొలిపించె ♦ నే గాని విభుని
రాతిగుండెను రెండు ♦ వ్రక్కలొనర్ప
జాలదయ్యెను శక్తి ♦ చాలనేలేదు
ఆలపించిన భక్తి ♦ అంటనేలేదు
రాగాలధోరిణి ♦ రాలేదు ; పశుల

కాపరి పాడగా ♦ కాపాలిక విని
ఏమి నేర్చినదన్న ♦ నెవ రేమిచెప్ప
నేర్త రానిజ మామె ♦ నేర్చునే కాని

ఎనసిననెనరులో ♦ నే యున్నదంత
ఆనాడు చెప్పిన ♦ దీనాడు చూచి
శివజటాజూటాల ♦ శివమెక్కి-గంగ
కరగి నీరై యేళ్ళు ♦ గా మారిపోయె
కొండను బోర్లించి ♦ కూర్చుండి మురళి
మోహిత్తి విశ్వంబు ♦ ముందర నిలిపి
కాననేమాటలో ♦ తనలోనిపాట
వెన్నాడ చీకట్లు ♦ విచ్చిపోయినవి
ద్వారాలువిప్పి సాం ♦ దర్య రేఖలను
మేఘాలపట్టి మా ♦ మీదనర్షించి
నేత్రాలు విప్పి మా ♦ నిద్ర మేల్కొల్పి
చూపించెనే గాని ♦ చూడలేదేమి
రూపించెనే గాని ♦ రూఢిలే దేమి
ఆపరంజ్యోతిలో ♦ ఆసూత్రనగరి
శూన్యాలయాలలో ♦ శోభిల్లువెలుగు
ఎవరుచూచారట ♦ కెవరువెళ్లారు

చదలేటిగట్ల నం ♦ చలు పై డియిసుక
తిన్నెల చరియించు ♦ తీరువుచూచి
తాకట్లబడి జీవి ♦ తావధినున్న
భావదాస్యములోని ♦ బంధంబువదలు

మార్గంబు వీక్షించి ♦ మమతవెలార్చి
వచ్చిన దీ సము ♦ పాసనాబలము

ఇందేనిఫల మున్న ♦ దీదారి నెనసి
ఎందేగవలయునో ♦ ఏమి కానున్న
దో ఏమి చెప్పగా ♦ దోచ దెవ్వరికి
ఆలోచనలయందె ♦ అశనిపాతాలు
ఆలోకనలయందె ♦ అగ్నివర్షాలు
కలధ్ధాతమయ సౌధ ♦ కలనంబునందు
మలయమారుత సుధా ♦ మార్గంబులందు
ఆనందమేమిటి ♦ యనురాగమేమి
టది యతీతము వీని ♦ కాయుషస్సులను
ఆసంధ్యలను మహా ♦ త్మ్యాల మధ్యాల
మనసుమళ్ళించి సం ♦ భవము బోర్లించి
భావాలలోపలే ♦ స్వర్గంబుగట్టి
చూచేటివారికే ♦ చోటుందిగాని
సంశయాలకు బోయి ♦ సాగేటివారి
కేమున్న దీ మరు ♦ భూమివాకిళ్ళ

స్రోతస్సు లెక్కడ ♦ సాగసెక్కడిచట,
దాహమా రేదారి ♦ తలపోయవలద
చీకట్లు నిర్జించి ♦ చేరగావలద
చిత్రచిత్రా లన్ని ♦ చెప్పగావలద
మనసులో మూటలు ♦ మనసులోనేవుండి
మంటలై చల్లారి ♦ మణగిపోయినవి.

జాతీయగీతము*

సీ. సైనాయకేబియా ♦ సర్వాదిగంత భా
రతదేశములు స్థావ ♦ రంబు మాకు
ఏధాత్రి యేయూరి ♦ కేగిన నిస్లాము
వీరశూరు లటన్న ♦ వేరు మాకు
వరఖడ్గములనీడ ♦ పెరిగినారము, చంద్ర
రేఖాధ్వజము తేజ ♦ రిల్లు మాకు
అవని తొల్తటి యూల ♦ యమున కర్చకులము
పరమేశ్వరుఁడు కాచు ♦ వాఁడు మాకు

గీ. చెడువృథాలాపముల భయ ♦ పడెడునట్టి
కాతరుల మెంతమాత్రంబు ♦ కాము మేము
కాలమా మమ్మ్ పలుసార్లు ♦ గాంచినావు
పెఱుక నేరవు ధరణి మా ♦ వేరు నూరు.

సీ. హూణజాతులకెల్ల ♦ ప్రాణంబు లసియాడ
మాజయధ్వానముల్ ♦ మలయునాడు
పాశ్చాత్యదేశముల్ ♦ భయమున ఘూర్ణిల్ల
మాశస్త్రములు గతి ♦ మాన్చునాడు
వైరివీరులు సైవ ♦ నేరని మాసైన్య
వాహినీకుల మిల ♦ వలచునాడు
జిబ్రాల్టరాదిగా ♦ జితమహీధరముల
మా ధ్వజాంకము లూడి ♦ మసలునాడు

---

* ఎగ్బాల్ కవి వ్రాసిన ముస్లిం జాతీయగీతమునకు అనువాదము.

గీ. ఒక్క ఈశ్వరుఁడను భక్తి ♦ యొలయు మాకు
ఘనత లేన్లామువై ప్రేమ ♦ గలదు మాకు
కాలమా మమ్ము పలుసార్లు ♦ గాంచినావు
పెఱుక నేరవు ధరణి మా ♦ పేరు నూరు.

సీ. స్వర్గసన్నిభమైన ♦ సైనుదేశమ! నీకు
నా దినంబులు జ్ఞప్తి ♦ యందు గలవ
నీవనాంతపుదీవ ♦ తావుల మా కులా
యము లలంకారమై ♦ యలరుచుండె
శ్రీగీసు జాన్హవీ ♦ యుగ్రనదీతరం
గము లింక మాకీర్తి ♦ గానములను
నలుపుచున్నవి జరూ ♦ సలమానరక్షణా
కోఱకు మారక్తంబు ♦ వఱదలట్లు
పాఱించినార మా ♦ యేరు తన్నాడుల
స్ఫురియించు పచ్చి నె ♦ త్తురులఁ దడిసి

గీ. ఆరనూలుని పేరు మా ♦ యాత్మ తేజ
రిల్లునందాఁక చేటు వా ♦ టిల్లఁబోదు
కాలమా మమ్ము పలుసార్లు ♦ గాంచినావు
పెఱుక నేరవు ధరణి మా ♦ పేరు నూరు.

నిశి-నిశి*

మ. "బగదా" దన్న ప్రసిద్ధపట్టణము సాం ♦ పారున్ ధరిత్రీవధూ
టి గళాలంకృత రత్నహారనిభమై ♦ శోవిన్ యశోద్ధారుఁ డా
నగరంబున్ బరిపాలనంబు సలుపున్ ♦ నానాప్రకారంబులన్
బొగడన్ గోవిదకోటి ; మేటిమగఁడై ♦ భూరిప్రభావాఢ్యుఁడై.

ఉ. ఆతని కొక్కకూఁతురు మ ♦ హాసుగుణాన్విత పూతభద్ర సం
జాత యశస్సమావృత ని ♦ శా యన గల్గెను తండ్రి నామె సం
ప్రీతిని బాఠశాల నిడి ♦ విద్యల నేర్పుచునుండఁ దోడివా
రాతతశబ్దశాసనము ♦ లారఁ బఠింపుచు నుండి రెంతయున్.

మ. నిశికంచెన్ గడునల్లనై వెలయు నా ♦ నీరేజపత్రేక్షణా
నిశియంచున్ ముదమార వేరిడిరి ని ♦ ర్నిద్రప్రభాభాసమా
న శతానీకసమానులైన పితరుల్ ♦ నైజాఖ్యమే మేటికాం
తి శిరోభూషణమైన మేల్నగ పురం ♦ ధ్రీరత్నముల్ దాల్పగన్.

చ. శశియను బాలకుం డమర ♦ సంగ్రహకోశము వల్లెవేయుచుఁ
నిశకు సమార్థనామముల ♦ నేర్చి పఠించుచునుండ నా నిశా
శశిముఖి యాలకించి తన ♦ సంగతియే యని భ్రాంతయై తమో
వశమున రాత్రివుంగనులు ♦ వాల్పక చూచుచు వాని కిట్లనున్.

చ. నిశి యని మాటి మాటి కిటు ♦ నిర్భయవృత్తి పఠింతువేల యో
శశి నసు రవ్వచేయుటకు ♦ జాలినవాఁడవె నేను ధారుణీ
భృశునకుఁ బుత్రికన్ జెనఁటి ♦ పేదవు నీవు శఠుండ ! నాదు కా
ప శిఖికి నగ్గమై వెతల ♦ పాలగుటేటికి మందబుద్ధివై.

---

* లైలామజ్ఞు గాథను ప్రబంధముగా వ్రాయుచు విడచినది.

వ. అనిన నిశి —

క. నాపాశము నేచదువుట
నాపని నాకితరమేల ♦ నాపై నీవున్
గోపించెద వపరాధము
జూపింపఁగవలదె రాజ ♦ సుతవైన సరే.

వ. అంత నిశి —

మ. అపరాధం బిఁక వేర కావలెనె యా ♦ హా! యామినీయంచు నన్
గపటం బేర్పడ నుచ్చరించెదవు ధి ♦ క్కారంబుతోఁ జెల్లరే
నృపసూనల్ దగ నెల్లిదంబయితిమే ♦ యిస్సీ తృణప్రాయ జా
న పదావాసుని కింతపాటివిలు వై ♦ సం జెల్లదే మాయెడన్.

మ. అని కోపించిన యామినీలలన మా ♦ ధ్యం బొత్మనూహించి యే
మనలే కాశని బాష్పముల్ విడిచి కాం ♦ తా! నీవు నాపాశముల్
గొని వల్లించెదు నీదువచ్చినపు డే ♦ గోడుఁ విమర్శించి న
న్ననుమానించుట మానుగొందు వీక వి ♦ ద్యన్ నేను జాలించెదన్.

మ. అని పొత్తంబులు నేలమోది వికలుం ♦ డై యెంతో దుఃఖించుచున్
జనె ఘోరాటవి కీకటాళికి నిశా ♦ సంస్కార హృత్పద్మ సం
జనితాఖండవివేక మెల్ల యెడలన్ ♦ సంధానమున్ జేయుచున్
దనలోఁ దాను నిశాస్వరూపమును సం ♦ దర్శించుచున్ మోహియై.

ఉ. యామిని కోలవాహినిఁ బ్ర ♦ యాణము చేయుచు నేర్చె పెక్కు వి
ద్యామహితంబులైన కళ ♦ లంతట కోశము వల్లె వేయుచున్
యామినిశబ్దముల్ జదువు ♦ నప్పుడు బాల్యమునాటిమాట యెం
తే మది జ్ఞప్తికిన్ దగిలి ♦ యేఁడి విధుండని పృచ్ఛసేయఁగన్.

చ. చదువుట మాని కానలకు ♦ సాగె భయంపడి నీదుకోప మా
పదలకుఁ దావలంబనుచు ♦ బాలవిధుండు నిశావధూటి నీ
వది యిసుమంతయున్ దెలియ ♦ వై తివి పేదలపాటు భాగ్యసం
పద గలవా, తెరుంగ రతి ♦ బాధలఁ గూలి నశించిపోయినన్.

మ. అనఁ జింతించి నిశావధూటి తన వి ♦ ద్యారాజ్యగర్వంబు గ
ప్పినకండ్లన్ నిజతత్వనిర్వచన ని ♦ ర్వృత్తిన్ విలోకింపకా
దని శైవాలనిరుద్ధనీరము లవి ♦ ద్యాభ్రాంతి వర్జించు న
ట్లనుమానంబుల వక్రమార్గముల ద ♦ ళ్యంబౌదు రీమానవుల్.

మ. అని చింతించి గతంబుకై వగచి నా ♦ యజ్ఞానమున్ జేసి వి
ద్యను మాన్పించితి నాశశిన్ వినుత ధూ ♦ ర్తాశిన్ సుధారాశినా
శిని నానాగమవాసి భాసురకళా ♦ శ్రీసంతతోల్లాసునిన్ ;
నను నేనే సమయించుకొంటినని సం ♦ తాపంబుచే మూర్ఛిలెన్.

ఁ

మట్టిలో కల్సినావు నా ♦ మాట యెత్తి
బోవు నాచితి పేర్చి యీ ♦ త్రోవవెంట
నెచట బోయెదవోయి యీ ♦ యింధనములు
కాల్చి బూడిదచేసి యీ ♦ గాలి కెగుర
వేసి మరి పొమ్ము నీవెంట ♦ విసరునట్టి
ఆపరాగారుణాహతి ♦ నైన నీదు
వెంట వచ్చెదనోయి న ♦ న్నొంటిచేసి
విడిచిపోవకు నీదాన ♦ విపినసీమ —

నైరాశ్యము

కురిసి మేఘాలు మెఱపులు ♦ మెఱసి పోయె
వీళ్లు తెగఁబాఱి బీళ్లుగా ♦ నెండిపోయె
కాని, కన్నీళ్లకాల్వలు ♦ కట్టలేదు
ఆమె తలఁ పను దారి ర ♦ వ్వంతయైన
తరగలే దింక యోజనాం ♦ తరవిశీర్ణ
నిమ్ననోపానపంక్తుల ♦ నిలిచిపోయె
ఊర్ధ్వలోకాల యాస నీ ♦ కున్నదో ప
రాత్పరా పరాగమన మి ♦ థ్యాపదల నిషిద్ధ
జీవనము పొంత నేడ్చెదో ♦ చెప్పవేమి ?
తావళము త్రిప్పు తపసిచం ♦ దమున నీవు
బాష్పముల రాల్చుచున్నావు ♦ పగలురేలు
క్రాలు హరి యాతనికి, ♦ ప్రియురాలు నీకు
దొరకెద రనెడుమాట ♦ లేదోయి – లేదు
ఎండమావుల నీరును ♦ ఎండ పశుల
పాలుఁ ద్రావఁబోకుము కొఱ ♦ మాలి డూహ
రథము లేగెడు బయళులఁ ♦ బ్రాయికముగఁ
బోయి బోరలఁ బడి లేవఁ ♦ బోవు, కాల
వాహినులనుళ్ల నిరికి వి ♦ హ్వలములైన
ప్రేమపాశాల నెమరులు ♦ వేసి వేసి
వగచి నిట్టూర్పు విడిచి పో ♦ వలదు; వెలుఁగు
చీఁకటులమధ్య వాపోయి ♦ చేయు దేమి ?
చినుకులటు రాలి పురుగు చా ♦ డ్పునను ప్రాకి
లేళ్లవలెఁ బరువెత్తుచు ♦ రాళ్లవలెను
నిద్రపోయెదవోయి ! ♦ యుపద్రవముల

దాఁటి చుక్కల కెగసి నీ ♦ పాట పాడి
లోకమును ద్రిప్పికొనుము నీ ♦ లోఁ బ్రపంచ
మున్న దనుమాట మఱవ కో ♦ యన్న ! యెన్ని
రంగముల దాఁటినావో ప్ర ♦ సంగవశము
చేత; నైనను తెలిసి నీ ♦ చిత్తమందు
ఆమె మొదలంట తుడిచి వె ♦ న్నాడి పోయి
పూడ్చి యేడ్చిన నీట నీ ♦ పొలఁతి మేను
మొలిచి రేకెత్తు టెఱిఁగి ఆ ♦ పూవు నీది
గాఁ దల ధరింపవోయి నీ ♦ కనుల నద్ది.
ఎట్లు నడిపించునట్లులే ♦ యేళ్లు తిరుగు
పంటపొలములు మనచేతి ♦ నంటలేదు
పరగ ముక్కారుపంటలు ♦ పండువారి
మొగములును పండు ఆశా ప్ర ♦ మోదములను
కాంత ! నీకొంగు బంగారు ♦ గాఁగ నన్ను
కట్టుకొమ్మని అడిగిన ♦ కార్య మేమి ?
ఆ మహాప్రేమ మనసులో ♦ నలరవలయు
సహజగతులందె గలదు నీ ♦ సంతసంబు
చెడ్డ చేసెడువారలు ♦ చేయుచుండ్రు
వారిహృదయాలలోన లో ♦ పములునుండు.
ఆత్మవత్సర్వభూతాని ♦ యనెడుమాట
మంచికే కాని చెడ్డకు ♦ మలపఁజనదు
ఏనికై నను కడుచింత ♦ నూనరాదు
అట్లు కావలసియె అది ♦ యైన దనుగొ
నటయె లెన్న జగమ్మిమ్ము ♦ గటను గొప్ప
చిత్రఫలకంబు మానవ ♦ జీవితంబు.

3/2

కవికలనములు

చ. కవుల మటంచు లోకమున ♦ గాకులరీతిఁ గళావిలాసముల్
ప్రవిమల సుస్వరాద్యఖిల ♦ రాగము లేరివి కావు కావటం
చవి యివి యల్లి యూర్చుచుఁ గ ♦ టూరొఅమాలుచె కాని మమ్మనే
యవనివిభుండు సత్కవు ల ♦ టంచుఁ బరించి సముద్ధరించెడున్.

ఉ. కావ్యములున్ ప్రబంధములు ♦ కల్పితదివ్యచరిత్ర లెన్నొ మం
తవ్యములట్ల మాకల ము ♦ దారత వ్రాసి నిరర్థవృత్తికిన్
భావ్యముగాఁగ దుఃఖమున ♦ నల్లనియశ్రులు రాల్చుచున్న క
ర్తవ్యము దాచె నీప్రకృతి ♦ రాజన మిచ్చెడు రాజు లేమిచేన్.

మ. జలజాతప్రభవాండ మెప్పుడును ని ♦ స్సారంబుగాఁ బోదు చ
క్రులకున్ జ్ఞాననవాంజనంబిడి కనన్ ♦ సుఖ్యాతవంశంబునన్
జలజాక్షుండని పేరుమోసి మనువో ♦ నానొప్పు ధీశాలి భూ
వలయాధీశ్వరుఁ డాంధ్రసత్కవులనున్ ♦ బాలించుచున్ వెల్గినన్.

ఉ. గంటకు నూరుపద్యములె ♦ కావు సహస్రము చెప్పవచ్చు ము
క్కంటిని ద్రిప్పవచ్చు నది ♦ గర్వముగాదు రసంబు వ్యంగ్యమై
వింటను వీడుబాణముల ♦ వేగమునన్ తులఁదూగు పద్యముల్
గంటము మోపి వ్రాయుటకుఁ ♦ గల్గినవాఁడె కవీశ్వరుం డనన్.

ఉ. అట్టి కవీశ్వరుం బిలిచి ♦ యాదర ముంచి కృపాబ్ధినించి చే
పట్టి త్వదీయ వంశ నృప ♦ వర్యుల పూర్వచరిత్ర లున్న వు
న్నట్టుల వ్రాయజేసి దిశ ♦ లందు యశంబును గూర్పతాదె నీ
యట్టి మహాత్ముఁ డీపనికి ♦ నాయతుఁడైసను సాగకుండునే.

ధనము

ఎనుబదినాల్గులక్షుల య ♦ హీ మహితంబగు జీవరాశిలో
ఘనుఁ డనిపించు మానవుని ♦ గౌరవ మంత స్వతంత్రతన్ స్వశ
క్తిని సముదారభావమున ♦ కేంద్రమునై విలసిల్లుచున్న దా
ధనమె ధనంబు తక్కినవి ♦ దంధనముల్ పదవెన్ని జెప్పినన్
మనుజున కెన్ని భాగ్యములు ♦ మంజులవిద్యలు ప్రాజ్యరాజ్యముల్
దనరినఁగాని వ్యర్థము; స్వ ♦ తంత్రతయున్ స్వకులాభిమానమున్
జననియు జన్మభూమియును ♦ స్వర్గముకన్న గరీయమైన వం
చును నెఱిఁగున్న వానిదె వి ♦ శుద్ధ మహోమహితంబునైన జీ
వనము; స్వతంత్రవర్తనము ♦ పావనమైన స్వగౌరవంబునౌ
ధనము; ధనంబు దంధనము ♦ ధర్మమె నీకు స్వరాజ్య మన్నిటన్
ధనములు వచ్చు పోవు జల ♦ దంబులకై వడి నాత్మగౌరవం
బును స్వకులాభిమానమును ♦ భూషితమైన స్వతంత్రతాప్తియే
ధనము నిషిద్ధజీవన వి ♦ ధంబున మానవుఁ డెన్నఁడైన నీ
ధనమును గోలుపోవలదు ♦ తద్ధనసాధనమే స్వరాజ్యమున్.

శ్రీ మౌలానా మహమ్మదలీ మహర్షి నిర్యాణము

శా. ఏడీ యాగుణరాసి, భాసురకళా ♦ నేకారనిర్ణేత నేఁ
డేడీ భారతదాస్యశృంఖలము నెం ♦ తే త్రెంపనూహించి పో
రాడన్ యూరపు బ్రహ్మరాక్షసికి బ్రా ♦ ణార్థంబులన్ వీడు వాఁ
డేడీ పోయెనె యా మహమ్మదలి లే ♦ నేలేఁడు విద్వాంవళిన్.

ఉ. భారతదేశదాస్యమును ♦ బాపఁగ బ్రౌణధనంబు లాముహా
త్కారపిశాచరాజ్యమున ♦ కుక్ బలిగానిడి, నేడు స్వర్ణ దీ
నారములన్ బ్రశాంత కరు ♦ ణామయవృష్టిని దింపి, దేశ కే
దారములెత్తగా మహిమ ♦ దాలి కటా! దివికేగె నర్థియై.

శ్రీ పేరి పేరయ్యశాస్త్రి గారు

ఉ. శ్రీకరుడాదిదేవుడు న ♦ శేషజగంబులు నొక్కరీతి న
స్తోకదయారసంబునను ♦ జూచుచుగాచెడు నీశ్వరుండు ను
ల్లోకసుఖాప్తిసంపదల ♦ శోభిలసేయుత పేరివంశ నీ
రాకరచంద్రుడై దిశల ♦ రాజిలు పేరయశాస్త్రి కెప్పుడున్.

చ. అనఘు డఖండపండితు డ ♦ వార్యనుతుండవు పెక్కుశాస్త్రముల్
గొని పఠియించి శిష్యులకు ♦ కోరినవారికి వేట్కమీర చె
ప్పిన మహనీయమూర్తివి ప ♦ విత్ర వచోవిభవానువర్తి వీ
వనయ హసన్ముఖుండవు మ ♦ హోత్మక పేరయశాస్త్రి ధీమణీ.

ఉ. ఈవు పిఠాపురంబునకు ♦ నెప్పుడు వచ్చియు కాలుమోపి యు
న్నావొ యదే ముహూర్తమున ♦ నాలుగుమోములవానిరాణి వీ
ణావరపాణి వాణి కరు ♦ ణామతి వచ్చి వసించె నట్టి వి
ద్యావిదుడీవు నిన్నెఱుగ ♦ రజ్జులు పేరయశాస్త్రి సత్తమా.

సీ. చదివించినాడవు ♦ శతసహస్రశ్లోక
గ్రంథార్థములు శిష్య ♦ గణములకును
వినిపించినాడవు ♦ విమల విజ్ఞాన ప్ర
పంచ సంగ్రహ మార్య ♦ వర్యులకును
బోధించినాడవు ♦ పుణ్యలక్షణ లక్ష్మీ
తాకారగరిమ మ ♦ హాత్మ్యులకును
సాధించినాడవు ♦ సకల వాఙ్మయసార
రసవదలంకార ♦ రాజములను

తే. నీకు తెలియని విద్యలు ♦ నీకు రాని
కళలు లేవన్నమాట ని ♦ క్కంబె కాని
యొగులెఱుంగరు నీదు వై ♦ ఖరులవరుస
సకలగుణధుర్య పేరయ ♦ శాస్త్రివర్య.

తే. వాసిగ పిఠాపురోన్నత ♦ పాఠశాల
యందు పదునాల్గు శర పరి ♦ యంతమైన
కాలముండియు ఫలమును ♦ గాంచలేక
వెడలితని విని కన్నీళ్లు ♦ విడిచినాము.

తే. వూలనుండియు వాసన ♦ పోయినట్లు
వసపువిడిచియు పక్షులు ♦ జనినరీతి
ఆవుపొదుగుల పాలారి ♦ పోవునట్లు
నీవు పాఠశాలను వీడి ♦ నావు గాదే.

ఉ. ఎందఱు పండితోత్తముల ♦ కింపెసలారగ పీఠికాపురం
బందు బుభుక్ష తీరెను మ ♦ హాత్ములు సాధులు సత్కవీశ్వరుల్
సుందరు లార్యబ్రాహ్మకులు ♦ సొచ్చి సుఖంబులదేలి హాయిగా
నుందురు శాస్త్రివర్య తమ ♦ రుండుట కిం దిరుకయ్యె నెంతయున్.

మ. ధరవిద్వాంసులు పూజ్యు లన్ని యెడలన్ ♦ దర్కింప నీవెందు నే
పురమం దుండిన లోటులేదు మఱి మా ♦ పుణ్యంబు నే డింతలో
కొఅవోటన్ నిను వీడుకొంటిమి సుమీ ♦ కోటీరవాణిక్యమున్
విరతిన్ భూపతి వీడుకొన్న పగిదిన్ ♦ పేరయ్యశాస్త్రీశ్వరా!

గీ. మణులనైన సువర్ణ భూ ♦ షణములైన
గని పరీక్షించువారలు ♦ గలరుగాని

మనుజకోటిని కుజన స ♦ జ్జనులపోల్చు
వారు మిక్కిలి తక్కువ ♦ వసుధయందు.

ఉ. ఇచ్చోటుబాసి శిష్యులకు ♦ నెంతయు ఖేదముగూర్చియేగు మీ
రెచ్చట నున్న మమ్మ్మ మతి ♦ యీపురి, నున్నతపాఠశాలయున్
మచ్చలుదీరగా మరువ ♦ బోరని స్వాగత మిచ్చుచుంటిమో
సచ్చరితాంక శాంతగుణ ♦ సాగర వేరయశాస్త్రి సత్తమా.

కం. మీకిడ నైషధకావ్యము
ప్రాకటముగ సభ్యసించి ♦ బడసితి విద్యన్
శ్రీకర వేరయశాస్త్రి సు
ధాకర మా స్వాగతంబు ♦ దగ గైకొనుమా.

లైలా విలాపము

రాళ్ళు రువ్వకుఁ డతఁడు నా ♦ ప్రాణవిభుఁడు
వెట్టివాఁ డని మీరేమి ♦ వెరువవలదు
పిచ్చివాఁ డని మీరేమి ♦ పిలువవలదు
వేదవాఁ డని మీరేమి ♦ పెట్టవలదు
యాచకుం డని మీరేమి ♦ యాడవలదు
వెలఁది విశ్వంబుగా మార్చి ♦ వెలఁదియందు
విశ్వమునుఁ బెట్టి తనవైపు ♦ వికచ మంద
హాసములు సేయు సౌందర్య ♦ వాసరముల
కలిసి నవ్వేడు నా చెలి ♦ కాఁ డితండు.

ఈశ్వరుఁడు

తే. గీ. అవని సృజియించినట్టి వి ♦ శ్వాత్మకుండు
మానవుల కన్నియెడల తో ♦ డ్పడెడునాఁడు
ఊహలకు నందనట్టి మ ♦ హోన్నతుండు
ఈశ్వరుఁడు మాకు నెప్పుడు ♦ హితమ్ము గూర్చు.

తే. గీ. పంచభూతంబు లెవ్వాని ♦ వాసగృహము
పరగ నక్షత్రలోక మె ♦ వ్వాని పథము
భానుచంద్రు లెవ్వనియాజ్ఞ ♦ బాయకుండ్రు
అతని నీశ్వరు సేవింతు ♦ ననవరతము.

తే. గీ. రాత్రియందున నెలవెల్లు ♦ గ్రాలజేసి
పగటి యందున భానుని ♦ పంపి యెల్ల
జంతు జాలంబులను గాచు ♦ సర్వమయుఁడు
నీశ్వరుఁడు మాకు దోడ్పడు ♦ విశ్వమంసు.

తే. గీ. ఆకు పచ్చని కొమ్మకు ♦ నందమైన
నెఱ్ఱని సుమంబు కల్పించు ♦ నెమ్మికొఁడు
శుక్తిగర్భాన ముత్యాలు ♦ జొనుపు నట్టి
ఈశ్వరుండిచ్చు మాకు న ♦ భీష్టసిద్ధి.

పంచములు

సీ. ఆర్య లార్యావర్త ♦ మందు పాదముమోపి
క్కారదశ్యుల కల్పు ♦ కొనఁగలేదె
బౌద్ధులు ధరనెల్ల ♦ వ్యాపించి మతదీక్ష
పాశ్చాత్యులకునిచ్చి ♦ పరగలేదె
రామానుజుఁడు ప్రేమ ♦ రాలగ గడజాతి
శ్వపచులకు మత మొ ♦ సంగలేదె
ష ణ్మతోద్ధారుఁడౌ ♦ శంకరగురుఁడు చం
డాలి భోజనమును ♦ గ్రోలలేదె

తే. ఎందరో మహనీయు లీ ♦ చందమునను
జాతి నవ్వలఁద్రోసి న ♦ న్నీతిదలఁచి
విశ్వ మేకాత్మకంబని ♦ వెలసినారు
ఇంక మనమేల పంచము ♦ నేలరాదు ?

ఉ. పంచములంచు వారి వెలి ♦ వేయగ నేమి కతంబు వారు ప్రా
పంచిక మర్త్యజాతులకు ♦ బాహ్యులె! యేహ్యులె! వారినెల్ల సృ
ష్టించిన దైవ మింకొకఁడె ♦ చెల్లరె! మానవకోటి నిట్లు గ
ర్హించుటకన్న పాపమిక ♦ నెయ్యది యుండు మనస్సునాక్షి మీ
రించుక వంచి శీర్షమును ♦ హృన్మకుకంబున జూడగల్గినన్.

ఆంధ్రదేశపు మహమ్మదీయుల స్థితి

ఉ. భారతవర్షమా! ధరణి ♦ భారతవీరులఁ గన్న తల్లి వి
స్ఫారనదీనదార్భట వి ♦ భాసిని వింధ్య హిమాలయ ప్రభా
ధారిణి సర్వభాగ్యచయ ♦ దాయిని మాకొక కల్పవృక్షమై
కోరినవిచ్చి నీవపుడె ♦ కొంటివి యిచ్చిన సొత్తులన్నియున్.

భా. ఈరాన్‌దేశ నివాసులో యవనులో ♦ యేరీతి నిఁజేరిరో
వారిన్ నీ గృహమందు విందిడి వసిం ♦ పన్‌జేసి స్వాతంత్ర్యముల్
దారంబోసి మయూర పీఠముల లీ ♦ లం జేర్చి సౌభాగ్య స
ర్వారంభంబు లొసంగినా వపుడు మా ♦ కత్యంతమో యిండియా!

మ. పరిపూర్ణంబగు విద్యయుం గలిగి భూ ♦ భాగంబు బాలించి యీ
ధరణిన్ గోటలుపేటలాదిగల సౌం ♦ దర్యంబు నెకొ్కల్పి బం
ధుర సత్కీర్తి గడించి పూర్వులు మహో ♦ ద్యోగంబులం జేసి పో
యిరి యీనాటి వసంతకాలమిక మా ♦ కీనాఁడు రాఁజాలునే!

మ. అధికారంబదియన్తమించెఁ, గల భా ♦ గ్యంబెల్ల సున్నాయె, నీ
పృథివీరాజ్యము పూజ్యమాయె, జదువున్ ♦ వీక్షింపఁగాలేదు హా
విధి చెద్దయంబులు మాన్యపాలకుల యే ♦ వీధిన్ గరీంద్రాళిపై
సధిరోహించెనొ యండెకాల్నడక బో ♦ సయ్యెన్‌గదా దీనతన్.

చ. పుడమియు రాజ్యమున్ విజయ ♦ భూతియశంబు లొసంగ వేడ్కతో
గడుపునబెట్టి పెంచితివి ♦ కాని యమున్ దుదకిట్లుపీడి యీ
యిడుమల బెట్టెదంచెరుగ ♦ మింతయు హైందనమాత ధాత్రి నీ
తడవు దలంపగా సవతి ♦ తల్లివి మాకిక ముందు నాళ్ళకున్.

శా. యోషారత్నము లందటిం బలెను మా ♦ యోషల్ ధనాకృష్టికై
గోషావీడి ప్రయత్నముల్ సలుప సం ♦ కోచింత్రు మాయందొగిన్
భూషింపందగు విద్యలేదరిగి యే ♦ భూపాలునే గొల్వ యీ
వేషంబుల్ మఱి సాగనేరవిటుపై ♦ భిక్షార్థమేగన్ దగున్.

కం. వాకొ్క పీల్చుచు సింటను
మక్కా-వార్తలను వినుచు ♦ మగువల వలలో
జిక్కి మదోన్మత్తతో
లెక్కింపమి భాగ్యలక్ష్మి ♦ లీలన్ బోయెన్.

గీ. హిందూమాత్మక సీతప్పా ♦ కింతలేదు
శాత ఖడ్గంబు రణభేరి ♦ కేతువవని
రాజ్య మధికార భాగ్యా గా ♦ రవము ప్రజల
యోగ్యతా యోగ్యతలఁబట్టి ♦ యొసఁగెదీవు.

శా. ఏవాక్కుల్ మును మిమ్ములం బొగడగా ♦ యే లేఖినుల్ వ్రాసెనో
యా వాక్కుల్ నిరసింప నిప్పుడకటా ♦ యాలేఖినుల్ వ్రాయుము
న్నే వారిచ్చిన మాన్యముల్ తిని ముదం ♦ బేపార జీవింతుకో
ఆ వారిన్ ఖలు లందు రేలయని మీ ♦ రాలోచనల్ మానుడీ.

మ. చతురంభోధి పరీతభూతలము మీ ♦ సర్వాధిపత్యంబు లు
న్నతరీతుల్ రిపులాజి గైకొనిన నా ♦ నాదేశరాజన్య పూ
జితమై యేరిపు చేతులంబడక సత్ ♦ క్షేమంబులంగూర్చు సం
స్తుతమా విద్యను గోలుపోయి రిది మీ ♦ దోషంబు గాకుండునే!

సీ. ఉద్యోగముల జేయ ♦ నూహించి ప్రజలలో
మర్యాద గడియించి ♦ మనగ లేరు
ఆస్థానముల కేగి ♦ యమల విద్యాప్రౌఢి
ప్రకటించి కానుకల్ ♦ పడయలేరు

అంగడులకుఁ బోయ ♦ యడ్డిగ కూలికి
బరువు మోయుటకైన ♦ పనికిరారు
కొనలలో బోయి ♦ కష్టంబులకు నోర్చి
కదుపుల కట్టితో ♦ గాయలేరు

గీ. చదువ కీరీతి చెడినారు ♦ చదువుకున్న
పలువిధంబులఁ గడియించి ♦ బ్రతుకగలరు
కాన యికనైన మీదు సం ♦ తానములకు
తెరవు జూపుడు జీవించు ♦ కొఱకు మీరు.

శా. ఏదీపంబులు మేరు భూధరముదా ♦ కో జాలెనో వెల్గు నే
డా దీపంబులె యారిపోయినవి క♦ట్టా కొన్నియున్నన్ నిరా
మోదంబొప్పగ మాయజూచెడి నదే ♦ పూరించి తైలంబు లే
దే దానిన్ మతిదాపనేల యవె మా ♦ యిస్లాం సభాదీపముల్.

కం. ఏపుర వీధులలో మా
భూపతు లరుదెంచు ధ్వనులు ♦ పూరించిరొ నేఁ
డా పుర వీధులలో బి
క్షా పాత్రములెత్తు ధ్వనులె ♦ గానగనయ్యెన్.

గీ. దీనజనులార! మాహమ్మ ♦ దీయులార
ధరఁ మీ వినాశము సొ ♦ మరితనంబు
విద్యలేమియె సుండు స ♦ ద్విద్యయున్న
రాజ్య మున్నట్లు మీ రల ♦ రారఁ గలరు.

గీ. ఇప్పుడైనను మనము స ♦ మిద్ధవిద్య
చదువు కొన్ననుఁ బూర్వ తే ♦ జస్సు రూప
గౌరవము వచ్చుఁ; గులమెల్ల ♦ గడనకెక్కు
లేని-చో నధోగతి రాక ♦ మానదింక.

322

బాగ్దాదు మధువీధి

(కాపాలికుని దృశ్యము)

ఆచిగొంటిని వలపు మొత్తాలసరులఁ
గొల్లగొట్టితి ప్రేమ నిగూఢసీమ
దోఁచుకొంటిని విరహకాణాచిఁజూచి
సంగ్రహించితి బాగరసఁబు డంబు
పాలుగూడితి ప్రణయరత్నాల గనుల
నింక నస్తేయమేది నాకేటి సిగ్గు
ఇంక వ్రతభీతి యేది నాకేటి యెగ్గు?

మేఘములఁ దొంగిచూచెదు మెఱపుపసిఁడి
కుసుమసతు లిచ్చు పుప్పొడి కుంకుమంబు
కులుకు బేడిసమిాల క్రొందళుకు వెండి
శర్వరీకన్య తలమిాఁది చంద్రవంక
నెచ్చెలీ! నీవని యెఱింగి నిలిచి నిలిచి
దోఁచుకొనిపోయి దాఁచుకోఁ జూచినాఁడ
ఇంక నస్తేయమేది నాకేటి సిగ్గు
ఇంక వ్రతభీతి యేది నాకేటి యెగ్గు?

ప్రకృతి జపరాలి కేదార రాగరసము
రిక్కగములంటి రాచు గోరంట కెంపు
కలువ వగకాని తేటవెన్నెలల సుధలు
అబ్జసన్నిభ విహ్వలైణాంబకములు

నెచ్చెలీ! నీవసి యెటింగి నెమకి నెమకి
దోచుకొనిపోయి దాచుకో జూచినాను
ఇంక వ్రతభీతియేది నా కేటి సిగ్గు
ఇంక నస్తేయమేది నా కేటి యెగ్గు!

ఆహా! నాట్యాంగనలు నృత్యము సేయుచు, పాటలు పాడుచున్నారు. ఆహా! ధన్యము. ధన్యము. నే నిప్పుడొక నటుఁడను.

చేసితి జన్నముల్ దపముఁ జేసితి జీవరహస్య మేమిటో
యీసరి కక్కటా! తెలియు దింతయు వ్యర్థము బ్రహ్మవిద్య సం
న్యాసమొసంగు ఘోర విషనాగము గావున వీడినాఁడ నా
యాసవమున్ మృగాక్షీయధరాసవమున్ ననుఁ దేర్చు నెంతయున్.

(శ్రుతి నభినయించి) ఆఁగు మాఁగుము శైలూషాధమా! దోషీ! దోష దూషితపరాయణా! జగము మిథ్యగాదు మనసుమిథ్య మనభావములు మిథ్యం. అతీంద్రయములైన స్వర్గనరకంబులు మిథ్య పాపపుణ్యములు మిథ్యం. ఓమతాంతర దురంత దుర్వాదీ! నీ వ్యాసము లింకఁగట్టి పెట్టుము. ఇదిగో నీ నోటికి తాళము వేయుచున్నాను. చూడు మింక నీ వాకల్పాంతముదాఁక లేవఁబాలవు.

మధువె యమృతంబు శైలూషి మంజువదన
లెల్ల దేవకిన్యలు గానమే రసంబు
తంత్రినాదమె తేజంబు తనయమనోజ్ఞ
వనితగలచోటె కైలాసపట్టణంబు.
వసుధ కిదె ప్రేమ నేర్పెడు పాఠశాల
కవుల కాణాచి గాయక కల్పతరువు
సోమరస మమ్మ్రి సంతలో భూములుండు
కోన బ్రహ్మచారుల కొల్వుకూట మిదియు.

ఇందులో నేనిప్పు డొకఁడను. ఆహా! ఏమి నాయదృష్టము!

ముంగురు లంగరాలు నెలఁబోలు మొగంబును చేరఁడేసి క
న్నుంగవ బారఁడేసి సుమనోజ్ఞకచంబులు పైటచాటునన్
తొంగిలిచూచు చన్నవలు తోట్రిలు గాజుల నిక్వణంబుతో
నంగజ రాజ్యలక్ష్మివలె యంగన వచ్చెను కౌఁగిలింపఁగన్.

(మెఱపుమెఱసిన ట్లొకసుందరి ముందఱకు వచ్చి ప్రసన్న యగును

ఆనళినీదళాయతములైన కనుంగవ మేనితావి యా
జాను విలంబికేశములు చారుపయోధరముల్ మనోహరం
బైన తనూవిలాసము బయల్పడ గాజులు గజ్జెలందెలున్
వీణియఁబోలె మ్రోయ నలివేణి యిదే చనుదెంచె ముద్దిడన్.

నిగనిగలాడు సీతనువు సీకసుదమ్ములు నీయొయ్యారమున్
సొగసగు నీదుఱవి కడు సొంపులునింపు పయోగుహాంబులున్
నగు మొగమున్ విలాసము ఘనా ఘన సన్నిభ కుంతలంబులున్
మగువల మేలిబంతివని మాటికిఁ జెప్పక చెప్పు నెచ్చెలీ!

గొలముల్లట్లు గ్రాలి తమకంబున నెందరి మానసంబులన్
గాలిచి కారుచీఁకటుల కైవడి నీకరు లొప్పుచున్న వో
బాలకురంగలోచన! భవత్పరిపుల్లముఖాబ్జ మెందటిన్
దేలిచి నవ్వువెన్నెలలఁ దీగ్బుచు నున్నదో చెప్పు మంగనా!

కారుమెయిళుల చిమ్మచీఁకటులఁ బోలు
నీదు కురు లంధకారంబు నింపుచుండ
నీ మనోహరవదనంబు నిండు చంద్ర
బింబమును బోలె వెలిఁగించు విశ్వమెల్ల.

(మోకాళ్లపైఁ గూర్చుండి)

ప్రియుని యసువులు నీ వనవీథి వీచు
వాయువులఁ బోలుటకునైనఁ బనికిరావె
ప్రియుని ప్రేమాగ్ని నీ యింట వెలుఁగు దీప
పంక్తులకుఁ బోలుటకునైనఁ బనికిరాదె.

నివసింతునా నట నీన్ని రేజనయన వ
క్రాలకమ్ముల నీడఁ గాంచి కాంచి
వగతునా వగలాఁడి బాలమృగీ దృగం
చల విలాసంబులఁ దలఁచి తలఁచి
నిల్చుదునా ప్రాణి నెలఁత నెమోము నుం
దరహాసచంద్రిక లరసి యరసి
వీక్షింతునా ప్రేమవెలఁది వాగమృత వా
హినులందు రసమునై యేఁగి యేఁగి

పాట పాడెదనా నాతి ప్రణయగీతి
తో సుధాధారలను దొప్పఁ దోఁగి తోఁగి
మోహవార్ధిని వేసారి మునిఁగి మునిఁగి
కరగిపోయెద నా నాతికొఱకు నేఁడు.

చుట్టలుగఁజుట్టి యురులట్లు సోలుచున్న
ముంగురుల నాదు హృదయ విహంగ మట్టె
చిక్కువడి వియోగాబ్ధివీచికలఁ దోఁగి
యశ్రువుల రాల్చుచున్న న న్నరయ వేమి?

కురు లురులలీల ననుఁ జుట్టుకొనియె నేను
వెఱ్ఱినై పోయితిని మోహవీచికలను

దొప్పదోగియు నాదుచేదోయి కతిప
నీవె సంకెల్లువేయు మింకేమి వలదు.

ప్రణయినీ! నీప్రేమవార్ధి వీచికలందు
సొక్కి సోలుచునున్నఁ జూడ నేమి
ప్రేయసీ! నీరాగవీథిలోఁ దెగి రక్త
సిక్తమై యుండ వీక్షింప వేమి
నెచ్చెలీ! నీ మోహనిషహ దావాగ్ని ద
హించివేసినను చింతించ వేమి
భామినీ! నీవచో మాధుర్యవాహిని
రసువు లర్పించిన నరయ వేమి

సంతసము నమ్మి దుఃఖమ్ము సంతలోఁ
గొంటి వెతఁగంటి బేడిసకంటి! నిన్ను
నుల్లమను నింటిలో దాఁచుకొంటి దాని
తెఱచి కనుఁగొమ్ము నీకు సుందరపటమ్ము.

వెదడలై స్వచ్ఛమైన నీ బెళుకు కనులు
కులుకుజవ్వన మొయ్యార మొలుకు సుధలఁ
జిలుకు పలుకులు రత్నాలు, తళుకు లీను
చిన్ని పొన్నారి నవ్వేల జేరినావు?

విటుపుచూపులు నగుమోము కురులవీరులు
నడుముసన్నంబు కుచభార మడుగరాని
ఘాయలు కింకణిక్వణములు నొలయునట్టి
పానదీర్చిన జంత్రపాంచాలి కీవు.

సొగసుకన్నులు జిగిబిగువైన యురము
మొగలిపువ్వు వన్నె తెగడు మేను
భోగవిలసనంబు రాగాను రాగంబుఁ
బోలు నీవు పలపుమూట గావె.

ముంగురులసారు చారుకురంగలోల
లోచనంబులఁ బొలుచు లోక మధుర
రాగములతీరు మరుని సారంగధరుని
మీఱి సొంపారు చిన్ని పొన్నారి నీకు,

తేనెల తేటలై పలుకు తియ్యని ముద్దులమూటగట్టు చం
ద్రానన! చారు భీత హరిణాయతలోచన! పద్మగంధి! నీ
పీనపయోధరాలపయి వేసిన పైఁట పడల్చియున్న నీ
జాణతనంబు నే మఱువఁజాల యుగంబులు నేండ్లు పోయినన్.

వలపులవలంతి మరుని ప్రాంజలులబంతి
ఇంతి రత్నాలదొంతి చేమంతి కుసుమ
కాంతులీను సతాంత శృంగారమైన
మేను దొలుఁకాడ మేఘాలలోన మెఱపు
మెఱసినట్టుల ముత్యాలు కురిసినటుల
స్వర్గతేజంబు భువి దిగి వచ్చినటుల
భరతరాజ్య మహాలక్ష్మి వచ్చినటుల
వచ్చి మాటాడవేమి నాపాప మబల!

(ఆమె పువ్వులు గురియును)

కా:— ధన్యోఽస్మి.

చెలి :-

శశివి నీవైన నే నొక నిశిని గానో
వాక్య మీవైన నే నొక పలుకు గానో
శరధి నీవైన నేను నిర్ఝరిని గానో
భవుఁడ వీవైన నేను పార్వతిని గానో!

కా :- ఎట్లు ?

చెలి :- మఱచితిని. నేను నీ ప్రియురాలను. బానిసవర్తకునిచే నవ
మృతనై యీ పురి విక్రయింపబడుచుంటిని. అని (కన్నీళ్ళునించును)

కా :- హా! హతోఽస్మి (అని కౌగిలించుకొనును.)

౧

గారవము కోరి ఈ రీతి ♦ దారిలేని
వేదజీవితమును చాల ♦ ఖేదముపడి
ఈడ్వగావలసెను యిట్లు ♦ లెన్ని నాళ్ళో
బాధపెట్టుదువో సామి ♦ పలుక వేమి.
గడనసేయఁగ నాకేమి ♦ తెలిసిరాదు
విద్యయూ లేదు బలము తె ♦ ల్వియును లేదు
సామి నీవె ఆధార మీ ♦ బ్రతుకునకు యు
థార్థమగు సాధనమ్మిగాఁ ♦ దలపవయ్య.

౨

పాపము చేసెడు వారికె
లోపము రానున్న దన్న ♦ లోకోక్తికి ఏ
పాపము చేసిన చెల్లదు
తాపత్రయముల్ సమున్న ♦ తంబులె చెపుమా!

నిశానందేశము

౧. శ్రీ మొహియద్దీన్ బాషా

నామమహాబుషి నుతింప నర్థింపఁ దరం
బే మాబోంటకు నది వి
ద్యామార్గము తత్త్వపథమునం దగపడఁగన్. 1

౨. రేలన్ గొన్ని ప్రియార్థభావముల నర్థింపన్ సమర్థంబులై
రోలన్ రోకలఁ బాడునా తలఁపులో రూపించు ప్రేమైక గా
నాలాపంబులు స్వర్థునీ దివిజ స్వర్గానందమున్ దీసిపో
దా లావణ్యము దాస్యజీవనమునం దర్థంబుగా దింతయున్. 2

౩. స్ఫురదద్రాగరసంబు సంధ్యల నుషఃస్రోసుత్సలన్ దాఁగి త
చ్చరితార్థ ప్రతిపాదకంబగు నభఃస్వర్గీయ గానంబులో
నెఱుసైపోయిన ప్రేమపాత మెవరేనిన్ బాడి నిద్రాణమై
యిరులన్ గాటుకపట్టియున్న మతి నెంతే లేపగా వత్తురే. 3

౪. లేప వచ్చినాము లెండు నిద్రించెదు
వారలెల్ల తెల్లవారె నదిగో
వేగుచుక్క నిశల వెన్నాఁడు నీకళా
కౌశలంబు చూడఁగలరె పగలు. 4

౫. చిత్రము లేఖనాకలనచే ప్రహసించెదు చూడు నీ జగ
త్సూత్రము చిత్రపున్ హృదయ సూత్రములో లవమైన లేము త
ద్ధాత్రము కౌశికీలసిత కాంచనమున్ బుకుడించు నీకళా
మాత్రక కాలవాహినుల మాన్చు జయధ్వజ మెత్త చూచితే. 5

ఉ. ఆకటిచేత గొట్టుకొను వ్యక్తిసుధాకలశానభావి యే
దో కథ చెప్పునట్లు తనధోరణి పెద్దయెలుంగులాల గీ
తాకలనంబు చేయునది తత్త్వము భిక్షుకమైన తృప్తియో
మా కెఱిగింపడేమి యటు మాటలు కోటలుదాటి చాటుచున్. 6

ఉ. ఈ నిశలందు బండవలె నెన్నిదినా లిటు నిద్రపోదు వా
జాను విలంబకేశములు జారి విమీలిత లోచనంబులం
దాని మలీమసంబగు నజాండము చీకటి క్రమ్మివేసి నీ
స్థానము మార్చివేసె ననుసంగతి సుంత యెఱుంగ వయ్యెయో! 7

శా. నేనే కోకిలమైన మావిచివుళ్ నిండార భక్షించి మీ
జ్ఞానంబంతయు పంచమస్వరము శృంగారంబులో బెట్టి నే
గానంబున్ లోనరించి యీవనము లోకంబంచు జూపించి మి
మ్మానందాబ్ధిని దేల్చియుందునుగదా యీనాటి కీనాటికిన్. 8

ఉ. పాడిన దొక్కపాటి యది పాడకముందె విపంచికాశ్రుతిన్
బాడి రహస్యముల్ తెలియుపచ్చె నిసీ యని పాఱవేసి మై
నాడి సమూర్ధ్వగాత్రకలనంబున నింగి కదల్చిజూచు నీ
పోడిమి వల్లకాటి బుడబుక్కలవానిగ నుండబోలునే. 9

చ. హృదయము ప్రక్కలై రుధిర మేరుగ బాఱుచు చెప్పుచున్న యీ
పదమున నగ్నియున్న దది పాడకు మో కథకుండ నీకు మ్రొ
క్కెద మిదె మా నమస్సుల నొకింతనిజంబును చెప్పి యీ ప్రియా
సదనము దారిచూపు మదె చాలును శాంతికి మోక్షలక్ష్మిగన్. 10

ఉ. ప్రేమపిపాస యీ విపినవీథుల విహ్వలజేసి తెచ్చె నా
నా మహితాగమంబుల గనంబడు వైదికరూపపంక్తియే
సోమరసంబొ త్రావి తమ చూడ్కులు కేంద్రముజేసి చూచు నా
భూమి తపస్సమాధులకు బోలినదే యని చెప్పి చూచితే. 11

సీ. గేదంగిరేకులలో దాఁగినట్టి సొ
యగము సౌరభముల నవిసిపోయె
పారాణిపెట్టిన పాదంబులో చక్ర
రేఖలు నేల ముద్రింపఁబడియె
రంగవల్లికల కురంగాంకుఁ డలరి నె
త్తిని నేలఁబెట్టి వర్ణపఁదొడఁగె
కస్తూరికాతిలకంబు కలంకారి
చీరల సొబగులోఁ జేరిపోయె

గీ. ప్రకృతివ్యక్తిత్వమందు రూపములు వేరు
వేరులై రసోపాసనా వీక్షణముల
లేచి యాతిథ్య మిచ్చు నీ జీవితమున
మెట్టవేదాంతు లెఱుఁగ రీ గుట్టొకింత. 12

సీ. జ్ఞానమార్గముబట్టి గగనాలకెగసి నీ
స్వీయస్వర్గంబు వీక్షింపలేవ
బ్రహ్మవిద్య నెఱిఁగి బయలును భేదించి
చీఁకట్లతెరవులు చెప్పలేవ
స్వస్వరూపముపెట్టి పాతాళవీథుల
హేమభాండారంబు లెత్తలేవ
చిచ్ఛక్తి సంధించి చేలునాగట దున్ని
మంచిముత్యాలు పండింపలేవ

గీ. స్వరము గుర్తించి రేల నీపాట పాడి
చూపి ప్రాన్పడ్డజీవుల లేపలేవ
నీవు నీవై నచోటులో నిలిచి నిఖిల
మేలఁదగు స్వరాజ్యంబు తే నెంచలేవ. 13

గీ. భ్రాంతివదలిన తత్త్వ మెవ్వానికిఁ దెలియు
• తత్త్వమన్న తానేకదా తనకుఁ దాను
తెలియు టేబిటి యున్న దే తాను తనకు
మార్పు లేదని చూచుటే బ్రహ్మవిద్య. 14

ఉ. మాకు జగత్త్రయైకమగు మర్మములన్ని యెఱుంగవచ్చు మా
రాక విశాల విశ్వపరిరంభ రమామహితాత్మకక్రియా
శ్రీకర సత్కళాకలనచే విహరించెడు మోదమందు మా
నాకము మా నివాళినిగొనం దలపోసినదంచు నొప్పిడుఁ. 15

ఉ. మే మిల పుణ్యపాపముల మేలును కీళ్ళు గ్రహించినాము మా
నీమములందు మానసికనిగ్రహముల్ వెలిబుచ్చినార మీ
సోమరసంబునందుగల సోయగ మీ ప్రజ యేమెఱుంగు స్వ
ర్ధామము దాఁగియున్నదను తిప్పలు చెప్పట తేప్ప మూర్ఖులై. 16

ఉ. మే మొక గవ్వకైన నుపమింపనిరీతిని దోఁచుచుంటి మీ
భూమి ప్రజాప్రపంచమును బోలక ప్రేమరసంబునందు మా
సోమముపోల్చి యీప్రకృతి సోయగమందు విభూతమైన వి
ద్యామహిమంబు మా కరములం దిడుకొంట నెఱుంగ రెవ్వరున్. 17

సీ. ఈయేటిపాటల్లో నాయాసుగీతాలు
పాడుకొంటాను రేబగలుకలిసి
ఈమిట్టమామిళ్ళలో మీది పలవెక్కి
యూఁగుచుంటాను నా రాగమునకు
ఈకాలినడకతో నాకాశమెక్కి నే
కలిసికొంటాను నాకములకెగసి
ఈపల్లెకొంపల్లో కాపాలికనుబోలి
చూచుకుంటాను నా చోటుసొగసు

గీ. ఎచటబుట్టినానొ యెచటకువస్తినో
ఎచట కేగుటగునొ యేమిగతియొ
పుట్టుచావులేని పురిచేరుకుంటాను
నవ్వునవ్వి మనసు దువ్వుకొందు. 18

గీ. ఏమిచెప్పిన నిజమునం దేమిలేదు
చెప్పునవి కల్పనాకథ లెప్పటికవి
సాక్ష్యమియ్యువు తనమనస్సాక్ష్యనుండు
లగ్నమై నిన్ను నీవు దలంచుకొనుము. 19

మ. నదివై పాఱుచు పక్షివై యెగురుచున్ నాకంబుమిన్నేటిలో
నొదవన్ రోదసి ప్రేమగానముల నెంతో గూర్చి యానంద సం
పద పాడన్ మధుపానమత్తమతిక్రేవ న్నియభివ్యక్తి యా
యుదయాస్తాచలమున్ గదల్చెదు స్వభావోన్మేష మర్థింపగన్. 20

సీ. ఈయేటి పడవలో నీ గట్టుదారిలో
నేయూరు నేపల్లె కేగువారో
తేలిపోయేదొకరు కాలనడిచేదోరు
కలుసుకోవాలంచె కానిమాట

మాటలాడాలంచె చోటుసాగాలంచె
ఊసులాడక తత్త్వ ముండవలదె
మనసులో ప్రేమలు మనసులోనేయుండి
అగ్నియైమండి చల్లారిపోవె

గీ. చీఁకటులదాఁటి వెన్నెల చేరులోన
నెవరు నేమూలచేరునొ యెవరికెరుక
ఊహ యొక్కచోట ఆ నిజ మొక్కచోట
నుండిపోవును మోక్షంబు నొదవబోదు. 21

చ. అరవిరిమొగ్గలో గలుగునట్టిసుధామధురంపు ప్రేమమై
తరువులనెక్కిపాడు నల తాత్త్వికగీతములందు సొక్కిబం
భర మదెవచ్చె నీజడతబాసిననాఁడుగదా! రసాత్మక
స్ఫురణ నిజానురాగమతి పుప్పొడియై వెలిజిమ్ము తెమ్మెరల్. 22

సీ. శైవులు నన్ను వైష్ణవుఁడంద్రు వైష్ణవుల్
శైవుఁడందురు నేను శైవుఁడనొగొ
వైష్ణవుఁడనొ నాకె బాగుగాఁదెలియదు
శైవవైష్ణవభేద సంగ్రహంబు
శైవమేమిటికి వైష్ణవమేమిటికి పెద్ద
మచ్చలుపడ్డ జీవనముపొంత
చీఁకటిపోదు చేసేది తోఁచదు మత
భేదాలకాలంబు వెడలిపోయె

తే. నేమనుష్యుండ నైతిక మేనువిడువ
నాకు నిందేమి స్తుతియేమి లోకమును త
రించుటే నామంతంబు గుర్తించువరకు
శూన్యదృక్కుల భేదాలు చూడఁబడును. 23

సీ. అల విరోచనుఁడు శూన్యము నెప్డు వాదించె
దాని నెప్పుడుద్రుంచె ప్రాణవాది
ప్రాణవాదులనెప్డు పడఁద్రోసె నల మనో
వాదులు వారి సంవాదమందు
విజ్ఞానవాదులూ విధిని బౌద్ధులు వారి
నోడించినారు పేరోలగముల
అణువాదులనఁగ మధ్యమవాదులనుబట్టి
తర్కించినారు విద్యాప్రసక్తి

గీ. న్యాయవైశేషికాది నానాప్రకార
మతమతాంతర దివ్యధర్మప్రచార
మెప్పు డెవ్వార లేరీతి నెసక మెసగ
చేసిరో వారిచరితలు చెప్పలేము. 24

ఉ. గౌరవమూఱగా విషయగాధల వైదుషులంచు కొంగుబం
గారముగా నటించి గుణకర్మలడించి నిషిద్ధజీవనా
కారముదాల్చి క్రమ్మర నొకానొకప్రేమతరంగ విప్లవో
ద్వారిధియందు బోర్లపడి వాగెడు భక్తుడితండు సెచ్చెలీ. 25

గీ. చేతులెత్తి నీవేమి వీక్షించినావు
చెలి త్వదీయాత్మ హారిని వీక్షించినాఁడ
ప్రేమపాఠాలు చదివి చెప్పినది రాధ
ఆరహస్యంబు విప్పె నీహాసమదిగొ. 26

గీ. గుళ్ళదేవుళ్లు రాళ్లుగాఁ గొల్తువీవు
నేను నీలోన దేవు నీక్షించుచుంటి
నీవు దేవళమును ప్రొక్క నేగుచుంటి
వదిగొ దేవుఁడె నిను ప్రొక్క నరుఁగుచుండె. 27

గీ. పువ్వుపువ్వును భ్రమరంబు పోయి మధువు
బిచ్చమెత్తును నది కులవృత్తిగాఁగ
నీదువేదాంత మిూరీతి నెగడుచుండ
చెప్పెదేమిటి విని చేయు చేతయేమి? 28

సీ. ఎన్నాళ్ళువేఁడినా యేపూజఁజేసినా
ఎవరువిన్నారు నింకెవరుగలరు
ఏమేమిపాడినా యేమి సాధించినా
యెరిగేదియొకఁటి చూచేదియొకఁటి

ఏమాటచెప్పినా యేదారిచూపినా
వెల్లేదిలేదు మూవల్లకాదు
ఏజ్యోతియెదుటైన నేరాతి మ్రొక్కినా
పలికేదిలేదు ఆపథమెకాదు

గీ. చేసినదె చేసి చేడ్పడి చెప్పుకొనుట
కైన కొఅమాలి నిర్జీవమైన తెరవు
బట్టి యేవీటకేగునో బలుకరాదు
రాదురాదని యూర్కుండరాదు కాద. 29

సీ. కథకుఁడా యీలాటి కవితచెప్పానంచె
మనసులోమచ్చలు మాయగలవె
కథకుఁడాయీతీరు పథముపెట్టావంచె
ప్రియులపాట్లింక తప్పించదరమె
కథకుఁడాయీరీతి గాధలల్లావంచె
రక్తపాతాలు వారధులుగావె
కథకుఁడా యీభాతి కష్టాలుకూర్చితే
ప్రియులసమాధులు పెట్ట గలమె

గీ. ఒట్టుపెట్టిన గతి నోరుకట్టి నీక
విత్వరసవాహినులు మనోవీధులందు
ప్రేమప్రళయాలమధ్య పాలించవయ్య
అర్ఘ్యములు గూర్తు రెరఁగి నీయువని యెఱఁగి. 30

శా. చైతన్యంబు లచేతనంబులు నవస్థాభేదముల్ స్థావర
వ్రాతంబుల్ శ్వసనాహతిన్ గదలుచున్ భాషించు మ్రాన్పడ్డి
విద్యాతత్త్వంబులు నుద్ధరించునెడ వాచాగోచరంబున్ పృథ
గ్ధాతుత్వార్థము లుగ్గడించెడు మహా స్థాణుత్వ మర్థించుచున్. 31

ఉ. చంచులగింజలేరికొని చాతకి జీవితమందు నేడ్చు ప్రా
పంచికవాంఛ యీపులుగువంటిదె లోకము భౌతికంబులో
కొంచెము మార్పులున్న నవి కోవిదులెంచరు యిట్లు వీని న
ర్థించి కృతార్థులౌదురన నెంతప్రమాదము చెప్పుమీ నిశా. 32

శా. గోరింటన్ రుధిరాపశేషహృదయాకోశంబు మేఘూల గ
ర్జారావంబులఁ దోఁగి వారిధితరంగార్భటుల్ దాఁగి దు
ర్వారంబైన నిగూఢప్రేమకలనారాగంబు గర్భంబులో
నీరై నిల్చినతీరు పాఠములుగా నేగ్పున్ మహాత్యాగియై. 33

ఉ. ఈవును నే నెఱుంగము గతించినసంగతి శూన్యభాండ మీ
వేవొ వచించు మీటునటకుండు నెఱుంగఁడు బోర్లవడ్డ నా
జీవితమెత్తుకోఁదలఁచి సీథువుకై కయిచాపుచున్న దా
భావము ముక్తకంఠమునఁ బాడుచునున్నది యీగికంబుగన్. 34

ఉ. ఊహసతంబు మేలునకు నువ్విళులూరునుగాని ప్రాప్త మా
కూహకమందు తోడ్పడదు గృధ్రము మాంసము పీకిపీకి యా
రావమువు వక్రమైనపడి రాలునరుండు నివాతదీపము
ల్లోహికదగ్ధజీవితమునందు పదంపడి నెగ్గనేర్చునే. 35

ఉ. ఏమినిరీక్షణంబు నిటులేమిటి కైహికజీవితంబు నా
నామలినావభావముల నగ్నతఁజెంది కరంబు చేడ్పడన్
భూమికివచ్చి నీప్రళయమ్ముల్ గడవంబరమే నిశాప్రయా
ణామని లెక్కపెట్టుచు మహావిపదంబుధి నీదులాడుచున్. 36

శా. ఎన్నేండ్లేగెనొ రోదసీకుహర మింకెన్నేండ్లుగానుండునో
మన్నైపోయిరి పెక్కు రీతిరుగలిన్ ప్రవాన్పడ్డరంధ్రాల న
ధ్వానంబున్ దివిబొక్కి శూన్యహృదయ ద్వారాలఁజోకట్ల క్రిం
దన్నిద్రింపక లేచిపోయిరి దివాంధంబట్లు చీరాడకన్. 37

సీ. జన్మజన్మాలెత్తి జానపదాలలో
పాటపాడిననాఁటి మూట తెలుసు
రకరకాలైనట్టి రాగాలు తెలిసి మా
రక చూచుకొన్న గౌరవము తెలుసు
తరతరాలుగనున్న నరకాల స్వర్గాల
తలుపులు తెఱచిన తెలివి తెలుసు
చిమ్మఁచీకట్లు నెపమ్మున నిశినాట్య
మాడిన సొగసుగుడ్యములు తెలుసు

గీ. తెలుసు పుణ్యాపాపంబుల తెరవులేము
మరణమేమిట్లో యీ తెరమఱుఁగులేము
తెలుసు నేనన్నతత్త్వంబు తెలుసు నా ర
హస్యమంతయు నాలోనిదనుచు తెలుసు. 38

సీ. ఎత్తేటిజన్మాలు యీనాఁటికైనను
విరమించులాగు కాన్పించలేదు
ఇంద్రియలోలత్వ మేనాఁటికానాఁడు
పెఱుఁగుచునేయుండె తరుగదింత
గడ్డువేసంగిలోఁ గాలిమ్మన్నె వాన
కారున మొలకెత్తుగతిని నీవు
జన్మజన్మాల సంస్కారాన బుట్టుచు
చచ్చుచుంటివిగాని చావనట్టి

గీ. తెరవువెదకవు నొక్క యక్కరమునందు
నీదుమోక్షంబు నీయుందు నిలిచియుండు
చూడవేమిట్లు సర్వంబు చూచుపగిది
నిన్నుగాఁ జూచుకొమ్మ నభ్యున్నతమ్మ. 39

శా. ఓసీ! మేఘి గతాగతంబయిన నీయూర్ధ్వాపరోదగ్రసం
వాసంబున్ విడనాఁడీ కాంతులు వెసన్ బాయన్ విడంబింతువే
మేసన్యాసి నిపాతవాతములలో నీ నేల వర్షించి నీ
రై సస్యాలజనింతువే మఱి పునర్జన్మంబు పోనాఁడవే. 40

సీ. ఏరూపుచూచినా నారూపమందులో
తొంగిచూచేలాగ తోఁచుచుండు
నేపాటపాడినా నాపాటలో స్వర
మేనుగా రేకెత్తి యెసఁగుచుండు
నేచుక్కచూచినా నాచుక్కలోకాంతి
నాకాంతిగావచ్చి నవఘళించు
నేప్రొద్దుచూచినా నాప్రొద్దులోతేటు
నాచోటుగావచ్చి నాట్యమాడు

గీ. విశ్వరూపంబుగా నన్ననశ్వరముగ
చూచుచున్నాను నాకింక చోద్యమేది
మరణమేది మార్పేది యావరణమేది
యేదిలేదింక నేనుగా నెసఁగు కతన.

శా. ఆలాపంబుల నుగ్గడించు నవవిద్యాతత్త్వమం దెన్ని యో
క్షాలిత్యంబులు నున్న వా తెఱవులో సంపూర్ణ పాండిత్యమున్
రాలేదింక నికాకవాటములలో రాగాలవేర్లుంచి నీ
వాలాపంబులు సేయుమా తెఱవులం దర్థంబు గానేర్చునే.

ఉ. ఆగెడిదేమి యీపథమునందు నిదర్శన మేమికాన మీ
యాగడమందు జీవితములాగునె యీశ్వరసృష్టియందు
నానాగతు లున్నవింక సహనం బతికష్టము లేచిపోవఁగా
సాగదు ప్రొద్దుక్రుంకినది సంకట మేమిఘటించునోకదా.

సీ. బాకాలునూదిన వ్యాసంగరచన క
లాకలాపంబు చల్లారఁజూచు
సోదెలుచెప్పి నిస్తుల వస్తుసామగ్రి
శూన్యాలయాల ప్రాచుర్యమెసఁగు
గాథలుకప్పి దిగ్దంతిదంతావళ
ములలేపి మచ్చుమందులనుజల్లు
శపథాలుపెట్టి యూసల సువ్వీళులూరు
బాలకురంగాల బట్టితెచ్చు

గీ. నాటకములాడు తత్త్వవిజ్ఞానములను
పెట్టి చదలేటి బంగారు విపణివీధు
లందు ప్రేమలకమ్మి వక్రాలకముల
ముల్లువిప్పును పువ్వుపండిళ్ళతపసి.

ఇది

శ్రీఉమర్ అలీషాకవికృత

నిశాసందేశము

సంపూర్ణము.

రెండవ భాగము

Blank Page

౧

అదిగో చూడము ఆలకింపు మల బ్రహ్మాండబు భాషించు తో
యదముల్ వార్ధులు మారుతాహతిని వృక్షానీకముల్ ప్రొద్దులం
దుదయార్క్కండు సుధాంశుఁ డాకసము నుద్యోగించి యాపాటలో
వెదకంబొమ్మ్మ త్వదీయనామము మహా విశ్వాకృతిన్ బోల్చుచున్.

౨

భళ్ళున తెల్లవారినది పక్షులు కూసెడివేళ చీకటుల్
క్రదెళ్ళిను వేగుచుక్క తెరదీసి ఉపస్సును తొంగిచూచున్
చల్లని గాలికై తిరుగు స్వర్గరమన్ తెగముద్దుపెట్టు నో
పల్లవపాణి నీప్రణయ పాఠము దిద్దుము యాగికంబుగన్.

౩

నేనే కోకిలనైన నీజగము రేకెత్తించి నాపంచమ
స్థానూత్వంబును డింభి పోయి ప్రణవస్థానంబు సాధించగా
నానందాన రసైకలోక విగళద్వ్యాపార రత్నాకరం
బేనై పోల్చి.మరల్చియుండును వసంతేచ్ఛాప్తి దాస్యావనిన్.

౪

ఆడుడిదేమి ఈప్రకృతి యందము ముందర నాడుచున్న పూ
బోడి దృగంచలంబు లవె పూసినకాటుక మాటునుండి వె
న్నాడు విలాసభాసురమునందు విలిప్తములైన రేఖ లీ
రేడు జగాలత్రోవల గురించి వరించును నాడునాటికిన్.

౫

అది హృదయానుషంగమగు నట్టి యధార్థము దానినుండి యా
పదలు, వ్యధల్, వృధాపరిభవావసధంబులు పుట్టు జీవితా
స్పద విషవారి ప్రేమ వివశంబగు నగ్ని రగిల్చి నీలతో
యదను కటిల్లతల్ పిడుగులట్టుల రాల్చుచుఁ బోవు నేయెడన్.

౬

పూచినయీాసుమంబు నెలబోలె హసించుచు అనవాస్తినం
కోచమనస్కయై రజని కొంగున ముంగురుబోలు భృంగినన్
జూచి భయాన నీతమను జూచిన డోకని లేచి పోవఁగా
చూచెనుగాని ఆ కపటిసుళ్ళకు నేలను రాలె ముక్కలై.

౭

ఇది యొకదగ్ధకాష్ఠము అదేపనిగా వెలుగియ్యఁజాల దిం
దొడవినతైల బీజములు నుష్ణున బూడిదయై మరుత్తులో
కదిసి లయాంతవీధులకు కాలికొలందిని పోయి నీరుగా
పొదలి జలాభమై కురిసి పువ్వాయి నీజడ సొంపు నించెడున్.

౮

ఈచిగురాకుబోడి తన కేమిటో చిత్తము తత్తరించునం
చాచతురంతయానమున నాలపనం బొనరించునట్లు దో
బూచులనాడు నేత్రములు బొమ్మల పోలిక నిల్చిపోయె; ఆ
ఖేచరియూర్ధ్వదృష్టి పరికించిన సంయమి గాక యేమగున్.

౯

ప్రేమ జడంబు ప్రేమ కడు విహ్వలయైనది దీనియందు నే
మేమొ మహావిలాసములు నేర్పడుచున్నవి వాని వ్రాయఁగా
లేము వచింపలేము కబళించెడు జువ్వని తాటిచెట్టు ఆ
రామమునందు ప్రేమ కొక రాగము పెట్టెడు గంటె నెచ్చెలీ.

౧౦

ఆలమునందు బెట్టె వెలయాలిని బోలిన బొమ్మలాట వై
తాళికు లాసవాంగడిని తద్ధిమితా యని గజ్జెకట్టి ఆ
డాలని బోల్తకొట్టిరి కడాపటికిన్ సిగపట్ల గోత్రమున్
గాలికి బుద్ధిచెప్పినది కాసరకూసర యైన కైవడిన్.

౧౧

అటా! నన్విడనాడి పోయెదవె నీయందేను ప్రాణంబు ని
ల్పికదా తిర్గుచునుంటి నాచెలిమి నోలింబాసిపో జెల్ల దూ
రక నన్గన్గొను మీవు నేను ఒకటే ప్రాణంబు కాదా యిదే
సకియా నాల్కకు రెండుదార్లు గలవా చాలించు నీకోపమున్.

౧౨

పొంగిపోయెను కన్నులుపోవ నిన్ను
చూచు తలపున కాయంబు సొక్కిపోయె
ఎందరినో నీదుజాడ యాచించినాడ
గాని; చెప్పరు తెలియని కారణమున...

౧౩

కార్తిక మీనెలన్ మధుమఖింబగు పూలు విలాసలాలసా
వర్తిత చంద్రికన్ మధువు పాత్రలఁబోసి విహారవైఖరీ
నర్తన నివ్వటిల్లెడు పునర్మిళితాప్త వధూవర ప్రియ
స్ఫూర్తినిఁ గంటివే ప్రణయశోభిత రాగరసాంకురావధుల్.

౧౪

కార్తికమున్ వసంతవసిత కాలము తూర్పుదివాణ మెక్కి- ఒ
క్కర్తుక వెన్నెలన్ బిలిచి కైవడి వెన్నెలవచ్చె నాసుధా
మూర్తిని గాంచి హర్షమునఁ బొంగెడు నీమధురాసవంబు క
క్కర్తిగఁ ద్రాగెదేల నిజ కోమలి పాత్రలు నింపుచుండగన్.

౧౫

పెక్కు లగచాటులను బడి విసిగివిసిగి
వేగి వేసారి వేసారి విచ్చియున్న
ప్రాణి యీకక్షనుండీ యీపగిది నూత్న

ధోరణిని లేచి వచ్చి నీ ద్వారవీధి
ద్రొక్కి యాత్మీయవివశ మాధుర్యగీత
మాలికాయాపమున వీచు మాపురేపు
వేరె వింజామరల నీవు పెట్టవలదు.

౧౬

మనసున ప్రేమ యున్న నొకమూరయినన్ కనిపించి యుందువో
వనజనిభాస్య ప్రేమకు నివాసము రాళ్ళనుఁగల్గఁబోదు నీ
కనులకు సాంధ్యరాగములుఁ గానఁగవచ్చిన నాదు రక్తమం
చనుకొను మద్ది వ్యాజమున కాకస మెక్కెను నీవు చూడఁగన్.

౧౭

కవిత రసానుషంగమగు కావ్యము; ఏకళతోడ పోల్చగా
నవు నదిగాదు; ఇయ్యది పయఃపరిపుష్పిత పారిజాత సం
భవసుమ వాసనాలహరి పాడిన యాడిన వింత వైఖరుల్
దవిలినఁగాని అకవిత లాస్యము సేయరు మానసంబులన్.

౧౮

ప్రేమ నిపాతవాసనల విహ్వలమైన మనస్సు జీవిత
వ్యోమము నెక్కి శాంతికయి యువ్విళు లూరుచు రాలిపోవు దృ
ష్ఛ్యామసగఁబు నేటి ప్రతిబింబితమై పడి లేవలేదు; ని
ర్ధూమవిదగ్ధ జీవనము స్తోవలు చెప్పఁగలేము నెచ్చెలీ!

౧౯

ఆమని యీవసంత మధురాసవమున్ కలశాలఁ బోసి యీ
భూమిను లాడుచున్ చషక పంక్తుల ద్రావుచు మేళవించు నీ
యామిని మేల్మునుంగుల నొయారముగా పరువెత్తు మోము సా
దామిను లంటి యీనటక ధామము తోరణఁ గట్టి రక్తికిన్.

౨౦

ఇది విపరీత మీ మాలగడు నెవ్వనిదో పరకీయ యీ మె యీ
సదనము కెట్లు వచ్చినది పాపము పండినదో యనంగ నీ
సదనము ప్రాయికంబయిన సౌష్ఠవముక్ విడనాడి పోయె ఆ
పదలకు లుప్తమై మదిర పానము చేసెడు చోట నియ్యెడన్.

౨౧

ఎక్కడ చెప్పుకొందు నిక నెక్కడిశాంతి నిజానురాగ మిం
కెక్కడ నున్నదో శలభ మింగలమం దసు రిచ్చి ప్రేమకున్
జక్కనిపాఠ మిచ్చె నది సైకతసీమల గ్రాలు తెమ్మెరల్
సొక్కుచుఁ బోయి గ్రొవ్వారిని సోలి పరీమళమైన కైవడిన్.

౨౨

ధ్వనులన్ కాంతుల రూపరేఖల సదా ధ్యాహారమైనట్టి యీ
తనువున్ దత్ప్రతిభావిభాసమగు సంధ్యారాగ రాగాలలో
జను మోహాత్మకమైన జీవితమునన్ జంచత్సుధామాధురీ
ధ్వనులన్ పాటల నాలకించు మదె నీవాసంబు సందేశమున్.

౨౩

ఆహా! కాలము పోవుచున్నది శరవ్యాహూత వేగంబునన్
మోహావేశముతో జగత్సకలమున్ మోదావహంబైన సం
దేహం బింతయు మిథ్యయో నిజమొ యీ దివ్యప్రభాభాసకం
బీహాదూరము నైన నీమయగులో సృష్టిన్ విలోకింపుమా.

౨౪

అన్నిటికన్న నెన్నికగు నాసవపానము మిన్న మూకు తల్
ఖిన్నపరంపరంబయిన క్లిష్టపదంబులె మేలు మూకు త
ద్భిన్నపదంబు శాంతియు గతిన్ గలిగింపనిదేని యీ ప్రమ
త్తోన్నతజీవయాత్ర నెటులో యుగియించుట కర్జ మియ్యెడన్.

౨౫

ఇది విపరీత మాయగదు లేటికిఁ బుట్టిను శాంతిధామ మీ
సదనము సామగానముల సాగెడుచోట సురాపణంబుగా
మొదలు పురాది ఆయుధపు పోసెడు సంతేల కాలవాలమై
ఇది యొక పెద్ద సోదెవలె నేర్పడి యున్నది చూడవచ్చినన్.

౨౬

నేనే మేఘమునైన నాయుగుబులున్ నిర్ఘాత పాతంబులున్
ఫేనాలన్ని మరల్చి జీవనము దాస్యభావదృగ్వల్లభా
ధీనంబునే బొనరించి సంస్కరణ పండీభూత చేతస్కనై
జ్ఞానానందము స్వాంతవీధుల నటత్కాదామినిన్ జొన్పుదున్.

౨౭

ఆలపనంబు సేయు హృదయాలయ ప్రేమ విపంచి తంత్రికా
జాలము ముళ్ళువడ్డ దిక సాగదు పాట యయాచితంబుగా
గాలికి కొట్టుకొన్న ప్రియ గానము కొంగున మూటగట్టి కెం
గేల నివాళించోయు పరకీయకు మచ్చట చూపఁబోలదే.

౨౮

ఆలపనంబు సేయు హృదయాలయ రాగ విపంచితంత్రికా
జాలము చిక్కువడ్డ దిక సాగదు పాట మృదంగ నిస్వనా
భీలరస ప్రవాహముదె వీచికలన్ మిష బోర్లవడ్డ కెం
గేలను ముళ్ళు విప్పుచును కేంద్రము చేసెడు జీవితంబునన్.

౨౯

గమ్యస్థానము లేదు జీవికి మహా గాఢావగాహంబునై
సామ్యత్వ ప్రతిబంధకంబయిన యీ సంహారపాథోధితో
సామ్యంబై తెగ ఘోషపెట్టు నది ప్రాసందేశ మాదిబ్బ యీ
భూమ్యాకాశమనేటి యీశిరుగలిన్ బూడ్దై విడంబించెడున్.

30

పకపక నవ్వుచున్న సుధుపానలసత్కలశంబు పొంగి పొ
ర్లకమునుపే మృగాక్షి చికురంబుల పువ్వులఁ దోగు వాసనా
వికసిత వారిలో మునిగి విశ్వము రాగరసంబులోఁ గళ
చ్ఛకలముగాగ నెంచు సుట స్వర్గము దాగుడుమూఁత లాడెడున్.

31

అది యొకమాఱు గాని తనయుం దనుఁగాగము మానినట్టి ఆ
సుదతిఁ జేపుమ్ము లవి శోకపు టశ్రువులందు మూడ మా
యెదగల నిర్మలత్వ మిఁక నేటికి ప్రేమపదార్థమున్న దు
న్నదె యిహజీవితంబున కనంతనిశ్వాసముపాస్యమౌ నెడన్.

32

నిండలు మోపుచుండిసను నేరము లందరికుండు వానిలో
కొండ రెరుంగ రావరుగు కొంచె మెఱింగిన సవ్విపచ్చు నో
మందుర సర్వమున్ జలముబిందు నిపాతము నైన యే మహా
నందము ప్రేమ యెందునుఁ గనంబడ దీ యిహజీవితంబునున్.

33

కాటుకఁబెట్టు కన్నులకు కాంచనహారముఁగుఁ బోయుగం
బేటికి చూడ నెంచెదవు ఏదో వికారము సీపిలాసమం
దోటు ఘటించునేమొ యని యూరక పొక్కుదవేల యీ జగ
న్నాటకమందు పాత్రల కనంతత లేదని నేర్చియున్న నా
మాటల లెక్కయేమి పరమాణుల దూళుల పోల్చుకొన్నచోన్.

34

ఒక తెరవెల్లు వెల్లున మహాగోన్నతలీల తటిల్లతాకృతిన్
ప్రకట మొనర్చి నింగిని నిపాత తమోమలినావభావ మీ
ప్రకృతిరసానుషంగము ప్రభాతములన్ రచియించుఁట్లు లీ
వికటము మాని మానవసిక విహ్వలమున్ విడి కాంచు మీశ్వరున్.

3౫

ఇది యొక దొంగవెల్లు తనకేటికి మోహము ప్రేమయందు ఏ
సుదతియు నెగ్గలేదు తన చూడ్కులు బండలు చేసి బొప్పముల్
వదలిన దాని వానికయి బొసలు నాసలె గాని యీ స్త్రియా
హృదయము చొచ్చిపో వనుచు నేడ్చెడు నీసతికూడ రాయియే.

3౬

చెలిమికి వ్యక్తి యేమిటికి సృష్టి సమస్తము నీపుగాగ నీ
కలిమికి మేరలే దనెడు జ్ఞానికి లోకమునందు నెల్లరున్
చెలులుగదా ముదావహముచేగనుగొన్న జడంబు లన్ని నీ
తలపున మాటలాడు మహితం బొక వ్యక్తిగతంబె నెచ్చెలీ!

3౭

జీవనభాండమం దొలికి సీధుపుం బోసి ప్రసిద్ధ దానభా
రావహమైన మైకమున నాకము చూడుము దీనికన్న నీ
భూవలయాన దుఃఖములు పోవు చికిత్స యొఱుంగరాదు ఏ
దోవిధమైన బాధ యెద నొచ్చి ప్రియంపడనీయ దేయెడన్.

3౮

విధి! మనోగతవ్యథ యెట్లు వెలువరింతు
ఎవరు గ్రహియింతు రెవ్వారి కెఱుక దీని
నిజము నిజదగ్ధపటల సన్నిభము; ఈర్ష్య
రుం డొకడె తోడ్పడగ సమర్థుండు సూవె.

3౯

కన్నులలోన చూపు నినుఁ గాంచెడుదాకను నున్న దింక ఆ
పన్నతఁ గన్న జీవితము పట్టున నూపిరి ముక్కు నున్నదో
యన్నులమిన్న నీమనసునం గల క్రోధము బాయలేదు వి
చ్ఛిన్న తమో నివృత్తమగు జీవిత మారడిగొట్టు కాదొకో.

౪౦

కపటగు జవ్వనంబు కనకాంగి తమోవృత రుద్ధ వైకృతా
వసథమునందు చీకటుల పాలయిపోయె లతాంగి పల్లవో
ల్లసిత వికాసపుష్పముల లాతిమెరుంగులు పెట్టు కీల్జడన్
కుసుమములన్ని జారినవి కోమలి వెన్నెల నేరికొందువే.

౪౧

పృథుమధురాధరంబులును వీణియతంత్రులు మేళవింప నీ
సుధలవెలార్చు గానముల సొంపు నుతింప నిలింప గాయనుల్
మధుకలశాలతో ప్రమద మంజులగాత్రము లాలపించి నీ
కథలు నుతింతు రాకలన కాదన నేర్తువె ప్రేమపాశమున్.

౪౨

బొమ్మలఁ గొల్వఁ జేసితివి బోదెల కానల దాచినావు మో
హమ్మున ప్రాణమిచ్చుటకు నైనను జంకఁగలేదు గాని నీ
వమ్మకచెల్ల ! నాచెలిమి నావహితి చేసితి వెంతజాణ వీ
విమ్మెయి యేమిచేయుటకు నెంచితొ బూడిద ప్రామికొంటకున్.

౪౩

చూచితి దేశదేశముల చూచితి వాని యథార్థ శౌచశీ
లాచరణంబు లాచదువు లామహనీయ విలాస విహ్వల
ప్రాచరణంబు లాంధ్రులకు ప్రాయికమైన విశేష శేముషిన్
గోచరమై తనర్చు తెలుగున్ తెలిగించెదుజూడఁ జూచెదన్.

౪౪

కాదంబరిని నొక్క కణమైన మూడులో
కములకు కాణాచిగా నొసంగ
ప్రియురాలి వేడుక వీణ పాడిన ప్రేమ
గీతాక్షరములు స్వర్గీయవృష్టి

వెన్నెల బయలులో గన్న ప్రేయసి సోయ
గము సుధాంబుధి ప్రేమకలశములు
ఆరూఢమునకు నిందాభాసమైన నా
వెలది దృగంచల విలసనములు
ఎవరు కొలుతురు రాగరసేతరంబు
లైన చారలచేరల గందరాని
ప్రేమపాఠాల నవసిన పీఠులంపు
వాసనలదోగు మధుమాస వాసరములు.

౪౫

వీణాతంత్రులు మేళవించి విలుతర్త్వైమైకపాఠాల వి
న్నాణంబున్ హృదయాంతరాళ విచలన్నాదంబు మూర్ఛోన్మయ గీ
ర్వాణిన్ బాడెడు నామె గాత్రలహరిన్ స్వర్గీయ సౌందర్య మే
రాణన్దోచెడు జూచితే యదియె మార్గం బీశ్వరున్ గొల్వంగన్.

౪౬

కిన్నెరకంఠమెత్తి తన గీతము దిక్కట కుంభికుంభముల్
ధన్యనిపాడు నాస్వర సుధారసధారల మోనులెత్తు రా
గోన్నతి విశ్వభాగతికి నుప్పిళుబూరు నివాళిగూర్చున
ట్లున్నది దీనిలో మరుగు లున్నవి ప్రేమరసంబు గ్రోలగన్.

౪౭

గగనము శూన్యవీధి నుడిగాలి మలీమస ధూళిధూరం
బగు నోకవ్వకి దాచ్చి విలయాలయ మేగుచు దగ్ధకాష్ఠమ
ట్లగడు జనించు జీవితమునందు మరీచికబోలు విశ్వమం
దగపడుచున్న దాప్రళయముంచు సుషస్సగు ప్రేమ గంటివే.

౪౮

సిద్ధనిషిద్ధ జీవనము చేసెడువాని హృదంతరాళ సం
బద్ధ రసస్వరూప సముపాసితమైన జలాంజలిన్ విము
క్తోద్ధతిఁ గన్నము త్తెములతో నెనవచ్చినఁ జాలు నైష్ఠికా
రుద్ధవిషంబు స్వర్గపు పురుంగయి యేటికి నారగింతువో.

౪౯

హారతి యీయాయుషస్సున జలాంజలిఁ బట్టెద వేమి వింతనో
భారతి నీహృదంతరముపై తెరతీసిన ప్రేమమూర్తి సిం
గారము మాటుచేసుకొని గానముచేసెడు నీవచస్సు కం
గారయిపోవుచున్న కడకన్నుల నశ్రులురాల్చె నెచ్చెలీ!

౫౦

హారతి యీప్రభాతము సుమాంజలితో నిడి పాడుచున్న గం
భీరము నీముఖాబ్జమున వెన్నెలపై తెరఁదీసినట్టి సిం
గారముఁ గూర్చె నీసొగసుకంటెను స్వర్గము లేదు ప్రేమవా
చా రచనాప్రకారముల చాటున ప్రాణము లియ్యఁ బోలదే.

౫౧

తోరణగట్టు మూటలను దోయిలి వేదన క్రుమ్మరింతు వీ
తీరున జీవితంబు కడతేర్చెదవో మధుపాన మైక మే
పారెడు నేడు నీప్రియ పిపాస నుపాసితమైన ప్రేమ యె
వ్వారికిఁ జెప్పవచ్చు నుడుపంక్తుల నేరుల తొంగిచూడగన్.

౫౨

ప్రకృతి విశాలవిశ్వమున పాటలు పాడుచు నవ్వుచున్న దీ
వికసిత సాంధ్యరాగముల విశ్రుతమైన నిశావధూటి త
న్నకలుషిత ప్రభాతముల నాకరమైన వెలుంగు మాన్పునం
చొక లవమైన నేర దదిగో భవితవ్యము తోఁచ దేరికిన్.

౪౩

పారాణిపెట్టిన పాదంబు తిరిగిన
నెత్తురుటమ్మలు నెమకవలదు
కాటుకదిద్దిన కన్నుల చీకట్లు
కనుబొమల్ మధ్యను గాంచవలదు
తెలిముత్తెసరులు మల్లెలుఁగ్రాలు తలఁబ్రాలు
బోయుచు నేరుకో బోవవలదు
ప్రేమసోపానాల వెడలుచు పడిపోయి
బూడిదయై లేవఁ జూడవలదు
ఈపరాగంబుఁ దోగి యే రూపరాగ
రసనముజ్వలమై, యధోర్ధ్వాధ్వగమన
వాహినులఁ జెందునో దానిఁ బట్టుకొనఁగ
వింగలివిధాన వెంటాడి వెడలవలదు.

౪౪

భారుగఁ గ్రుమ్మరించి జలభాండము నుత్తది చేసివేసి యీ
దారిని పారవేసి తనదారిని పోయెను నవ్వులాడి మ
ర్వారవిచార వారిదము వర్షములై వడగండ్లు రాల ని
ట్టూరుపుటగ్ని భగ్నమగుచుండగ నెంచెడు నాసయున్నదే.

౪౫

కాయలు కాచిపోయినవి కన్నులు; కానగరాదు నాకళా
ప్రేయసి విశ్వరూపము వరించినదో ప్రతియంద మూమెదే
గేయము పాడుచున్న దది కిన్నెరసాని, నిపాతధూతకెం
జాయల నీలిరంగు తెరచాటున దాగుడుమూత లాడుచున్.

౫౬

భళ్ళున తెల్ల వారెను ప్రభాతము తూరుపుకొండ సూపె నా
గళ్ళను దున్నినట్లు నవకంబులుఁ దీర్చె నభంబు నాంధ్రు ముం
గిళ్ళను ముగ్గు లుంచి తమకేల నుషస్సున కర్ఘ్యమిచ్చు ఆ
నోళ్ళు కవీ! రచించుటకు నోచెదవే కథ లెన్ని వాగినన్.

౫౭

వగవునుఁదెచ్చి నీహృదయవాసముఁ జేసెదవేల నవ్వులో
నగపడుశాంతి నీమనసునం దమృతత్వము జిమ్ముచున్న చా
సొగసున నిన్ను పోల్చుకొని చూడుము రాగరసైకవీచికా
శుగములు మిన్నుముట్టు దివిజొచ్చి జయధ్వజ మెత్తు నెచ్చెలీ.

౫౮

ప్రియునియుదంత మెంతయు నవీన మహామహనీయరాగసం
చయ మెవరేని దెత్తురని సారెకు దారులు చూచుచున్న ఆ
పె; యనల దగ్ధమానసము వీగిన ఆశలతాప్రసక్తికిన్
జయ మెప్పుడైన గల్గునె నిజంబుగ బూదయి పోవు లోపలన్.

౫౯

నదివై, విశ్వము పక్షివై యెగురుచున్ నాకంబు మిన్నేటిలో
పొదవన్ రోదసిప్రేమగానముల నెంతో గూర్చి యానందసం
పద పాడన్ మధుపానమత్తమతిక్రేవన్ నీయభివ్యక్తి ఆ
యుదయాస్తాచలమున్ కదల్చెడు స్వభావోన్మేష మర్థింపగన్.

౬౦

ఎన్నేండ్లేగినొ రోదసీకుహర మిం కెన్నేండ్లుగా నుండునో
మన్నై పోయిరి పెక్కుకీ తిరుగలిన్ ప్రమాన్వడ్డరంధ్రాల న
ధ్వాన్నంబున్ దిని పొక్కి శూన్యహృదయద్వారాల చీకట్లుక్రిం
ద న్నిద్రింపక లేచిపోయిరి దివాంధంబట్లుఁ జీరాడక న్.

౬౧

గోరింటన్ రుధిరావలిప్త హృదయాక్రోశంబు మేఘాల గ
ర్జారావంబులదోగి వారధితరంగార్భటముల్ దాగి
చుర్వారంబైన నిగూఢ ప్రేమకలనా రాగంబు గర్భంబులో
నీరై నిల్చినతీరు పాఠములుగా నేర్పున్ మహాత్యాగియై.

౬౨

చైతన్యంబులు చేతనంబులు నవస్థాభేదముల్ స్థావర
వ్రాతంబుల్ శ్వసనాహతిన్ కదలుచున్ భాషించు ప్రాణ్పడి
ద్యాతత్వంబులు లేచుకాలము స్వభావవ్యక్తసంజ్ఞాప్తి త
చ్చేతన్సంగతు లాలపించెడు జగత్సామాన్య భాషాకృతిన్.

౬౩

గౌరవమారగా విషయగాధల వైదుషులందు గొంగు బం
గారముగా నటించి గుణకర్మల డించి నిషిద్ధజీవనా
కారము దాల్చి క్రమ్మర నొకానొక ప్రేమతరంగ విప్లవో
ద్వారధియందు బోర్లవడి వాగెడు భక్తుడితండు నెచ్చెలీ.

౬౪

భాషలు వచ్చివేసినవి భావములం గల మార్పు వానిలో
దోషము లుగ్గడింపగల త్రోవలు వచ్చెనుగాని రాత్రిన్నై
లూషి నిశాకవాటములలో వెనుకంజల వేయుచున్ తృషా
పోషితమైన రాగముల పోకల నేర్పుట గాన మెచ్చటన్.

౬౫

ఆలాపంబుల నుగ్గడించు నవ విద్యాతత్వమం దెన్నయో
క్షాలిత్యంబులు నున్న వాతెరవులో సంపూర్ణ పాండిత్యమే
రాలే దింక నిశాకవాటములలో రాగాలపేర్లుంచి నీ
వాలాపంబులు సేయ మానెలవులం దర్థంబు కానేర్చునే.

౬౬

కాలము తప్పివచ్చు నది కాదనలేము ప్రయత్నపడ్డ ఆ
వేళకు బుద్ధిమాంద్యమొ వివేకవిహీనతో సంభవించు దుఃఖాలు సుఖాలు వానికవె గల్గును వానిరహస్యముల్ తృణాగ్రాళిని మంచుబిందువుల యట్లె యహర్నిశలందు రాలెడిన్.

౬౭

ఏదో బుద్ధి ప్రమాదమందు తన కేమేమో స్వలాభాప్తికై
వాదంబొడుచు బెంగపెట్టుకొని ప్రాప్తంబుల్ విలోకించు నీ
గాధల్ త్రవ్వినకొద్ది పూను పెరుగున్ కర్తవ్య మూహించు వా
రీదారిన్ జనబోరు కావున స్వతంత్రేచ్ఛన్ విడంబించుమా.

౬౮

ఆగెదవేమి ఈవిపినమం దొక చేరెడునీళ్ళు లేవు ఈ
ఆగడమందు జీవితము లాగవు ఈశ్వరసృష్టియందు నా
నాగతు లున్న వింక సహనం బతికష్టము లేచిపోవగా
సాగదు ప్రొద్దు క్రుంకినది సంకట మేమి ఘటించునో కదా!

౬౯

ఎత్తుము లంగ రీపడవ యేటిని బడ్డది గాలివాన ఉ
వ్వెత్తుగ వచ్చుచుండె తెర దించుము ఈ నడిరేయియందు నీ
చిత్తము తత్తరించినను చేయుస దేమి నిశావధూటి చే
యెత్తున మేల్ముసుంగు ధ్వజమెత్తెను యేకడ త్రోసివేయునో.

౭౦

ఇటుకలు శిల్పి కొన్నిటిని పృథ్వి పునాదిని కప్పివేయు కొ
న్నిటి శిఖరాగ్రసౌధముల నింపు విలాసముగాక పంపకం
బటువలె వచ్చు కర్మఫలమం చనవేటికి కల్మిలేములన్
ఘటనలు కోరి పెట్టినవిగావు కృపామతి మార్చుమంటకున్.

౭౧

పాడైపోయి ప్రతాగ్నిహోత్రములు సంప్రాప్తంబునా కర్మ వె
న్నాడన్ దీర్ఘికలందు మృత్తికలు అన్నప్రాయమై గ్రాల నే
నాడో పచ్చికరూపు దాల్చి కుసుమప్రాయంబు సంధిల్ల పూ
బోడీ నీయలివేణి గొల్చెను మహాపుణ్యంబు రాజిల్లగన్.

౭౨

పానకమందు పుల్లవలె వచ్చి వధూటి రచించు గీతికా
గానరసార్ద్రమైన స్ఫటికంబున వీణను మీటుచుంటి వా
గానము గాత్రమాధురికి గాదు స్వతంత్రతలోన గన్న వి
జ్ఞాన రసానుభూతి త్రిజగంబుల నూపునటంచు చెప్పెడున్.

౭౩

కలువ గులాబి మోదమున గ్రాలుచు నావగలాడిఁ బోలు నా
వల నగుబాటుగా వలపు వడ్డికి బారగ కొగిలించు వె
న్నెల నెలబాల గ్రుంకు గిరి నిల్చి నిశాంగన కొంగునందు నా
చెలిమిని బాయుచున్ కనుచు చెప్పగ తెప్పలు మూసె నెవ్వగన్.

౭౪

ఎప్పుడు చిక్కులె ప్రాణికి
చెప్పుకొనందగిన సుఖము జేకూరదు ఈ
ముప్పుల తేలుట యనునది
ఎప్పుడొ తెలియంగ రాదు ఏమనవచ్చున్.

౭౫

ఏదో పెద్దరహస్యమిమ్రబ్రతుకులో ఏనాటి కానాడు నా
పాదించున్ నిమునోన్న తంబయిన ఈ ప్రాప్తంబు ద్వాపర
ద్యోధామంబుల పర్వులెత్తు నిది అంతో యింతో లేకుండినన్
రాదే లాభము కోర్కె లెప్పుడు ఫలప్రాప్తంబులై రావుసూ.

౭౬

ఆలాగే అనుకొమ్మ్ ఆతలవులో అయ్యేవి ఐపోవు ; నీ
పాలేదో అదె గాని ఈనిధులు నీపాకాలుగా సాగవీ
బాలోన్మత్తునిలీల ఏల విఫల ప్రారంభవై యేడ్చెదో
బాలా ఏది లలాటమందు గలదో భావింపగా నేర్చువే.

౭౭

ఏలా పాడెద వట్టిపాటలను నీ యిష్టంబు చేకూర దే
వేళన్ మిన్నుల మూటగట్టి చను నీ విశ్వంభరా దేవి నిన్
వేళాకోళము జేయు నీమనసులో విభ్రాంతియే గాని నే
త్రాలన్ త్రాళ్ళ బిగింతువే శరధి ముత్యా లేరుకోగల్గినన్.

౭౮

కాశికుఁ డాన్మపున్ చితుల కాపరిగా చెరగొన్ననాడు రా
కాశశి గాంచి కాలు చితి క్రైవడి నుండెనటంచుఁ బోల్చె న
య్యా శనిగన్నవాని మతి యుండదు జీవితకర్మవాసనా
వేశితమైన కాలహతి విహ్వలుజేయును బోర్లవెట్టుచున్.

౭౯

పాల స్నీరును రేబవళ్ళను సుధాప్రాయంబుగా ద్రావుచున్
కేళీలీల నొసంగు సీధువును నీ కెంగేలవర్జించు నీ
వేళాకోళము చూచి యీవెలది నవ్వెన్ నవ్వులో నీవ్రు నీ
లోలత్వంబు నెఱుంగనయ్యె మతి నీలోపంబు మాయించునే.

౮౦

పాటలు నీవు నేను నొక పద్ధతినే వినుచున్నఁగాని ఆ
మాటల కర్థమున్ రసము మాత్రము భేదముఁ జెందుచున్న దో
పాటలగంధి నీసొగసుపై ముసుగున్ మెలివెట్టు మబ్బులో
మా టయి యున్న వెన్నెలల మాడ్కి మనోజ్ఞత చీలినట్లుగన్.

౨౧

పువ్వులు రాలిపోయినవి ముండ్లపొదల్ విలసిల్లుచున్నయీ
నెవ్వారగందుతోట నిశి నెంచెడుకాపుర ముండఁగోరి యిం
దెవ్వరు వత్తు రగ్నిరగిలించిన వానల గ్రాలి క్రమ్మరన్
పువ్వులు లేచు మారణముపొంతను జీవిత మున్న దారయన్.

౨౨

మమ్మ నెరుంగువారు మధుమాసములో కలకంఠమెత్తి వ
న్యమ్మ్రుల పాడుకోకిలల యందు శుకంబులయందు నా మయూ
రమ్మ్రుల కోరికేని వివరంబుగఁ జెప్పును వారు పాంథ లో
కమ్మున ప్రేమపాట చషకమ్ముల సీధువుఁ ద్రావనేర్చినన్.

౨౩

మీ రనుకొన్న చోట నలమేరువు లేదు నిశావధూటి శ్యా
గారపయోదపంక్తి వయి గప్పి పటాంచలమందు దాచె నా
చీరచెరంగునంటగల చేవగలారు జగాన మృగ్య మీ
దారరసైకసీధువుల ద్రావెడు వారికె గోచరంబగున్.

౨౪

నిజము నెఱింగదేని మది నిద్దుర పట్టదు మూఢ్యమందె యీ
ప్రజలు సదాగతాగతికషక్కి చరించుచునుందు రందు భూ
రజము సుడిన్ దిరుగరాలిన రేణువుభంగి ఊహలో
గజబిజినొందుచుండెడు నొకానొకవ్యక్తి గ్రహించు సత్యమున్.

౨౫

నిద్రను లేచినన్ దిరిగి నిద్రను బోవుచునున్న నీమహా
క్షుద్రదరిద్ర జీవితము శోభిలుచున్న ప్రభాతభాసురో
ద్రవ శాతసాయక వివర్త వికంపిత రాగమూధురిన్
నిద్రితమై రసస్ఫురణ నిర్వృతి నేరదు ఎన్ని పాడినన్.

౮౬

పాషాణంబులు బ్రద్దలై యణువులన్ ప్రాపించు నుద్భిజ్జ దు
ర్దేశమ్యంబులు లేచి శూన్యసదనాభావంబు వర్జించి సం
ధ్యోషస్సుల్ సవరింప వాసనల నుద్యోగించు నీపువ్వు నీ
యాషాఢంబు మరల్చుచున్నది దృగాశ్చర్యాంత నిర్వాణమై.

౮౭

శోచనీయార్థముల్ కలముతో రచియించెడుపట్టు నీకు నా
లోచనబుట్టు నీహృదయ లోపములన్ సవరించుకొంచు దో
బూచులనాడు జీవితము పొంతను నీ వొకబొమ్మవోలె నే
దో చదువన్దలంతు వదియున్నదె వాస్తవమందు లెక్కడన్.

౮౮

నీదు కమండలంబు రసనీరసమై చషకంబు నాసవో
న్మాదుల తిట్టుచున్నది ప్రమాదము చూడుము శూన్యభాండమం
దేదో వచించు నామధువునే కడుపారగఁ ద్రావెదేని నా
రోదన పోయి మత్తున పరుండెడి ధ్యాననటంచు ముగ్ధయై.

౮౯

నీవననోడ నీప్రకృతి నీరధివీడుము కర్ణధారి ఆ
దేవుడు వక్రమై నడచి తిప్పుకఁ జేరిన బద్దలౌను ఏ
దీవిగొ చేరనేని బహుదివ్య నవోదయ చారురత్న సౌ
ధావసథంబు పోల్చు మరి పొక్కెద వేటికి జీవితాప్తికిన్.

౯౦

పారాణిన్ బురుడించు నీకనుల సౌభాగ్యైకరాగంబు నిం
దారోపంబుల నేలప్రాకి నదియై యాలేసు పాదాగ్ర మం
జీరంబుల్ లిఖియించు నీమధురవాగ్జీమూత పంక్తుల్ సుధా
ధారల్ నింపుచు పోవు నాప్రణయగాధా మాధురుల్ గ్రోలగన్.

౬౧

పుట్టుం బువ్వు వివర్ణమై రససుధామోదంబు మధ్వాసవం
బట్టుల్ మారి కవోష్ణబాష్పకణ మా యభ్యంతరావాసమం
దట్టే రాల్చెను నెచ్చెలిన్ దవిలి నీ యవ్యక్తరాగంబునన్
ముట్టిన్ ముట్టవు నన్ను నీవలపులో మోసెత్తు సౌదామినిన్.

౬౨

ఐహికమైన మానినులయందము లో రసమున్న దా మహా
మోహిత గానమాధురిని మోదముగూరుచు నాసవంబు వ్యా
మోహితవృత్తి నా తెరలముందు నధఃపతితంబు మేల్ముసుం
గై హాయలార నాట్యముల నాటల గూడ ప్రసిద్ధమే గదా.

౬౩

కేకివిలాసభాసురత కేంద్రముగాగ తదీయషడ్జమా
ఖ్యాకములైన గీతములు గానము సేయుదలంచి పించసం
ధ్యాకలనంబుచే ధవళమైన యుషస్సును మేళవించి ఏ
దో కథ చెప్పనచ్చు నడె తోరపు ప్రేమయెలుంగు రాల్పుడన్.

౬౪

మాది నిషిద్ధజీవితము ప్రాన్పడియున్న తృణాంబుపూరసం
పాదితమైనవృత్తికను పారెడు ఆసెలయేళ్ళమధ్య నిం
పాదిగ పాడునాసుజల వాసితమాజలకన్య నిర్మలా
మోదము సేవ్యమానమయి పోల్చినతీరున నెంచుడీ మమున్.

౬౫

చ్యుతసంస్కారులు నీతిభావ్య లని యేమో నీవు నిస్సాణ మీ
గతి ప్రేమాయించుచు పోవుచుంటివి వృథాగర్వంబు సంధిల్ల నీ
మతి నానావిధదుర్నిమిత్తకలనా మాలిన్యమైయున్న సం
గతి చింతింప వదేల చీకటులలో గాన్పించు సౌదామినుల్.

౯౬

నీకున్ దోచెడినైతికార్థపటలిన్ నిర్వాణ మున్నట్లుగా
లోకం బేటికి మాయజేసెదవు నీలోలేనిస్వర్గంబు యే
లోకానన్ గలదో యెరుంగుదువె నీలోపంబు లోకంబుపై
దాకన్ మోపకు మీసుధామధుర సంధ్యాగాన మర్థించుమీ.

౯౭

నీకున్ దేశికులామలీమసమహా నిర్భాగ్యదామోదరా
నీకంబా సరియూ జపంజపములో నీరై అధోలోకమున్
దాకన్ జేతురు నీవు వారియురులన్ దప్పించి స్వాతంత్ర్య వి
ద్యాకాంతిన్ దివి కట్టుకొమ్ము హృదయ ద్వారంబులన్ విప్పుచున్.

౯౮

నిట్టూర్పుల్ నిగుడించి శూన్యహృదయా న్వేషంబులో విశ్వసా
మ్రాట్టున్ బోల్చుదలంచి బోర్లపడి విభ్రాజత్కళాలోకనా
ఘట్టంబైన స్వజీవనాటకకథాకల్పంబు వీక్షించి నీ
వట్టే మూర్ఛిలిపోయెదేల విఫలావ్యాప్తిన్ వినోదింపకన్.

౯౯

మీరనుకొన్న మార్గముల మేరువు లేదు నిశావధూటి శృం
గారపటాంచలంబు తెరగా రచియించి ముసుంగువెట్టి యా
దారిని మూర్ఛవేసినది తప్పుల నొప్పులు చేసి నైతికా
గారముపేర మ్రాన్పడిన జ్ఞానము ముక్తి నొసంగ దేయెడన్.

౧౦౦

తిట్టుదు మమ్మ్ము మా తెలివి తేటలు వక్రపథాన బోయి మీ
తట్టునఁ జేర వీమధువుచేతను స్వర్గము దాక కాలువన్.
గట్టి తమస్సులో పడవ కైవడి మేము ప్రయాణ మైతి మో
చుట్టములార మాసొగసుచూచి హసించుఁడు వెక్కిరించుచున్.

౧౦౧

ముసుఁగును వీడి రమ్ము భవమోహితపంకిలమైన కాన కీ
వసమున జీవితావధిని పాడొనరింపకు మంతరిక్షమం
దసదృశమైన రిక్కగము లంబుదపంక్తిని హారతుల్ జగ
ద్వ్యసధము పానశాలవలె పాడుచునున్నవి వేడ్క జూడగన్.

౧౦౨

కాల మజాండమున్న వలకప్పి ప్రభాతము సంధ్యలన్న బా
ణాళిని బెట్టి కొట్టి హతమార్చి తమస్సున ముంచివేసె నే
వేళ విచారసీరనిధి వీచిక లే శరణంబు నీకు వి
శ్వాలయ నాటకాంకముకటా మది చూచిద వెట్లు చీఁకటిన్.

౧౦౩

వీడినపూవుపై భ్రమర వీరుడు రెక్కల నార్చి పాటగా
పాడెడుగీతమే విరహ వార్ధిరసాకృతి పొంగిపొర్లగా
ఓడి నిషాదమై పడయ నొల్లని తేనెలసోన లార్తి పో
నాడుచు పోయినట్టి వ్యసనంబులు వ్రాయగలేరు కోవిదుల్.

౧౦౪

చీకటియున్ బవళ్ళనెడు చేతులు చాచి రసస్వరూప వి
ద్యాకలనంబునన్ ప్రకృతి యక్కున దాల్చగ బీల్చుచున్నదో
కా కవి సీమతంబున వికావికలైన ప్రియార్థవాద దుర్
వ్యాకులమైన మచ్చ మరి బాయదు ప్రాణము బాసిపోయినన్.

౧౦౫

సీవు మనోరథంబుపయి నేరక పోయెదు క్రిందిమెట్ల క
య్యో విను వీధిపై కెగయు నూహల కాలము త్రొక్కివేసి నీ
భావము మార్చివేసె సతపస్సును జేసి మరల్చుకొమ్ము నీ
తావు నితాంతశాంతమమృతంబు రసాన్విత మంచు నెంచుమీ.

౧౦౬

ఈ మహనీయమైన నిజ మీశ్వరరూపము ప్రేమభావ; మొం
తే మధుశాలకైవడిని వర్ధిల్లుచున్నది దీనిలోని మా
యామయుకంబు నైహికమయంబుగ నీమది దోచకున్న సా
దామిసీలల చీకటినిదాటిద నెంతయు చింత యేటికిన్.

౧౦౭

ప్రారబ్ధంబును సంచితంబును సనర్థాగామియున్ దైహికా
చారంబైన నిషిద్ధకర్మలు భవత్సత్యంబులో లేవు శ్మ
గారారామ నటన్మయూర విశిఖాగ్రారావముల్ ప్రేములో
యేరై పారి ఘనాఘనంబులకు నెంతే మోసులెత్తున్గదా.

౧౦౮

నీకు దురాగతంబులగు నిందలు బాధలు శోకమోహము
ర్వ్యాకులమైనమచ్చలు అహర్నిశమున్ భయపెట్టుచున్న న
య్యో కలఁ గాదె లోక మిది యూహ నెఱింగిన నవ్వు వచ్చు ఆ
లోకనమైన ప్రేమరస లోకములో విహరించు మెంతయున్.

౧౦౯

అదిగో దూడలు ఆలమందలను దుగ్ధాపేక్ష వెన్నాడు; నం
దుదయంబైన రసావలోకన సముద్యోగంబు చింతించితే
అదె నీజీవిత మందుఁ జూచెదు పిపాసార్థంబు కారెండలన్
వెనుకన్ బోకుము స్వప్నతుల్యము భవద్విశ్వంబు వాంఛాకృతిన్.

౧౧౦

చినిగిసకాగితంబు లీటు చేర్చెద వేటికి చిత్రవస్త్రమై
తనువును గప్పునో అది యథావిధి పెద్దపురాణమౌనో ఈ
జను లిది చూచి నవ్వరో ప్రజాప్రతిపాదకమైన బుద్ధి నీ
పునమున నిల్పి ఈశ్వరుని మార్గము నీవయిపొమ్ము యోగివై.

౧౧౧

అవిగో పక్షులు పాడుచున్నవి కులాయాపేక్ష నాకర్ణనో
త్సవమై భాసిలువస్తు పందు కలదే తర్కింప తద్భ్రాంతి బా
సి విధూతేచ్ఛ తపస్వి మేలుకొని యీసృష్టిన్ విలోకించు నా
యవకాశంబు చరాచరంబయిన బ్రహ్మాండంబు నిద్రించినన్.

౧౧౨

ఎచ్చటి కేగుచుంటి వరరే భవదీయ విలాసదృక్పథం
బెచ్చట నున్న దందు విషయేచ్ఛ లగాధజలార్ణవంబులో
గ్రుచ్చి నెరుంగవేమి అడుగుం బడి రత్నము లేరుకొందువో
త్రచ్చి విషంబు గొందువో సుధారసమందు జనింప కుండగన్.

౧౧౩

సౌందర్యంబు పునాదిపెట్టినకళాస్థానంబు మృగ్యంబు సీ
యందుక్ రూఢములైనవిద్యలె యుపాస్యంబుల్ తదన్యంబు లా
నందంబుల్ క్షణికంబు లైహికములున్ ; నాట్యాంగణం బిందు నీ
యందే యున్నది చూచుచుంటిమి అనూహ్యంబైన మైకంబుగన్.

౧౧౪

కన్నులపండువై విమల కాంచనదివ్యచలద్ఘనాభ
భిన్ననిశాకవాటమును విప్పి కనుంగొను స్వర్గలక్ష్మి యీ
వెన్నెలయందు దోచు వినువీధిని నాటకరంగమట్లుగా
పన్ని తెరల్ రచించి అదె పాడుచునున్న దుషస్సు రాల్పుడన్.

౧౧౫

కాటుకకంటితో కుసుమ కోండము బోల్చెదవేల ఆ కళా
నాటక సూత్రధారినయనంబుల కేంద్రము గన్నసొంపు నీ
పాటల గానవచ్చు మధుపానము వేరుగ చేయనేల యీ
లాటి రసైక మైకముల లాలిక కేమి యెఱుంగు నెచ్చెలీ.

౧౧౬

ఏదినస్వతంత్ర తీబ్రతుకు వీడ్చుటకైనను సుంత నోచుగో
లేదు తెగించి యీవిధి మలీమసజీవితమున్ ముగింప దు
ర్వాదము లెన్నో వచ్చు అపవాదము లింత భరింపరాదు ఇ
స్సీ దయివాన కేమియొనరించిన క్రీడు కలంచివేయగన్.

౧౧౭

పుష్కలావర్తమేఘ భూములవిధాన
నాదుకన్నీళ్ళు గురియు ఏనాడుఁగూడ
నీయువిరహాగ్నిఁగాలి పెన్‌జీకటులను
జారిపోయెడు నెడద యెడారియంను.

౧౧౮

భిక్షుకమైన యీమధువుపాత్రను మైకము పెట్టలేదు నీ
కుక్షిని బెట్టుచున్న దదిగో చషకంబున కంటి నీవు వే
లక్షలు తగ్గిపోయితి విలాసములం బడి ప్రేమపాఠమం
దక్షయమైన ఈమధు వజాండము మైకమునందు ముంచెడున్.

౧౧౯

అదిగో ఉషస్సు మేల్కొనుగునందు నిశ్వాసనంబు వీడి ప్రా
క్సదనము వేగుచుక్క తెరచాటున నవ్వుచు తెల్లనారె మీ
హృదయకవాటముల్ తెరచి యేకముఖాన ప్రభాతగీతముల్
మొదలిడరేల ప్రొన్నడిన మోళ్ళు చిగుర్చు నటంచు చెప్పెడున్.

౧౨౦

ఈభిక్షుంబు సతంబె ఈసుర స్వతంత్రేచ్ఛావిహారక్రియా
సౌభాగ్యంబున గల్గు రాగ రస విజ్ఞానంబు పాలించు వి
ద్యాభావంబు జనించుదాక అదె సంధ్యాచ్ఛన్న సౌందర్య ధు
ర్యాభాసంబు నిశాంగనా పటకుటీరావాస సంగీతముల్.

౧౨౧

ఆ రమణీయ(పేమ విభవాస్పదమైన (ప్రసిద్ధ జీవితం
బేమ హరించినారొ ఘటపేమటియున్నదొ నేమ బద్ధ దు
ర్వారదురంత దుఃఖభవరాగర సోల్బణమైన శూన్యకాం
తారము గానవచ్చు నది ధాట్టగరాని నిశాకవాటముల్.

౧౨౨

భరమహారాగరసంబు సంధ్యలు నుషః (ప్రాసాదముల్ గైకొనన్
చరితార్థ(పతిపాదకంబగు నభఃస్వర్గీయ గానంబులో
నెరసైపోయిన (పేమపాత మెపరేనిన్ బాడి నిద్రాణమై
ఖిరులన్ గాటుకబట్టియున్న మది నెంతే లేపగావత్తురే.

౧౨౩

వరదల్ పాఱెడు నేటిలోగతి నభఃపాలేయగుళ్ఛంద్రికా
స్ఫురసౌంచర్యము చూటగట్టి యెడిగొంపోవున్ నిశాకన్య యూ
తెరలో దాగుడుమూతలాడుమిగ్ధనాంధీభూతరాగంబు నె
వ్వరిదోసిళ్ళ నలంకరించునొ అదే భాగ్యంబు వర్ణింపఁగన్.

౧౨౪

వరదల్ పాఱెడు నేటిలో నెవరు సోపానంబులన్ గట్టి భూ
ధరగర్భంబుల కేగజూచెద రదే దందహ్య కాలానలా
వరణం బొకన మంటుచున్నది మహావాదంబులో ధూళిలో
మరుగైపోయిన వెల్లు త్వన్మధువులో మూఢై కనన్రాదిఁకన్.

౧౨౫

పరమార్థంబు తపస్సు సంధ్యలు మఘ(పాధాన్య వాదంబు లె
వ్వరు కల్పించిరొ (పేమవహ్ని యెడదన్ భగ్నంబు గావింప ఆ
నెరసుల్ పోయి రసంబు తేజమున నిర్ని(ద్రాకృతిన్ బెట్టి ఆ
ఖిరులన్ (దోల (ప్రభాతమూర్ధణము లెంతే విచ్చిపోనాడఁగన్.

౧౨౬

ఆనెలవంక గ్రుంకె అపరాద్రి నిశాంగనకొంగునందు అ
ద్యూ్యా నిదురించుచున్న దదిగో మఱి తేజము లేదు ప్రాప్త కా
లానలమందు నొక్కనెరసై యిటు భూమికి భారమై ఘృణా
నూననిషిద్ధ జీవన మనోవ్యథ నేగతిఁ బుత్తు చీకటిన్.

౧౨౭

బోరలబడ్డ జీవితము పొంతను బొక్కుచు శూన్యభాండ మె
వ్వారికిఁ బోలు నీవిపిన పాంథులకాళ్ళను ముక్కముక్కలై
మారి మనస్సుపై పడిన మచ్చలతో పురుడించు వాని ని
ట్టూరుపు టగ్నివర్షము సముజ్జ్వలకాంతుల మాపఁ బోలదే.

౧౨౮

మరచెదనేను నీప్రియుతమంబగుబాస నిజానురాగ బం
ధురముగు మైత్రి; అక్కటాయన ధుర్యముత్తైన త్వదీయప్రేక్షణా
వరణము ప్రేమగానమును పారము సేయుచు నుందు నన్ను ని
ష్పార రతనాలనేల చొరనిచ్చునె చీకటి కొక్క నాటికిన్.

౧౨౯

ఆతుకో రమ్ము ఓనగకాఁడ నేడు
శాద్వలంబుల నెమిళులు చాలఁగలవు
కేకి కేకారవంబుల కేళిపోయి
కలిసి నాట్యాన నడుగుల కలుపుదాము.

౧౩౦

మధువునుద్రావి మానినులమధ్య విలాసవిశేష శేముషిన్
సుధలనుఁ జిల్కు పాటలను సొక్కుచు జీవితనాటకంబులో
పధికునిబోలె వచ్చి అలస్వర్గకవాటము విప్పుచున్న త
త్కథకునిఁ జూచి నేర్చుకొనగాదగు ప్రేమరసస్వరూపముల్.

౧౩౧

ఏటికి నీవిచార మిక ఏమిటి లాభను వెఱ్ఱిగాని నా
నాటికి విశ్వరూపము అనంత వికారంబుల మారిపోయి నీ
బోటితపస్వి బోర్లబడి పోవుదు నీవిక కాలమందు ఏ
మాటకునైన తావొసగు మార్గము గానగరాదు నెచ్చెలీ.

౧౩౨

పుట్టకపూర్వ మెట్టిదని బుద్ధి దలంపకు పుట్టినాక నీ
వట్టున వచ్చు ప్రాప్తములపట్టు నుపేక్షను సేయబోకు నీ
గుట్టు కులాలచక్రమును కుండను బోలిన; దండు బ్రద్దలై
నట్టు జలావభావము గతాసువు శూన్యమువైపు పోయెదున్.

౧౩౩

శూన్యము పంచభూతములు చొచ్చెడుచోటని యెంచబోకు నీ
కన్యముగాని శాంతినిలయంబున కర్థము దీని యున్కి సా
మాన్యులు చూడలేరు తెరమాటున నాటకరంగమున్న ని
ర్జన్యనిరామ మూర్ద్వ తనరాకను రెండుగ చీలిపోవుదున్.

౧౩౪

చీరచెఱంగు నేలను రచించెడు గంటివె ప్రేమపాశ మా
వారిజనేత్ర నేత్రముల ప్రాపిన కాటుక దాని కంటగా
నేరదు పూతనచ్చు నేర్చిన అదె విహారాగమం
దారవనాలు భిక్షమడిగె జనదే విషమాభిలాషినై.

౧౩౫

ఈతడు గూఢవాదిగ మనకేటికి పుట్టిరికంబు ఈకథా
భూతకు లబ్ధరూపమున గానగరాదు నిగూఢవర్తనా
ఖ్యాత రసస్వరూపములయందు మలీమసమైన మచ్చలన్
జూతురు పాంథలోకము పోలిన నీధువు ప్రావనేస్వరా.

౧౩౬

శృంగారంబును గూర్చు నీసొగసు మాదృష్టిన్ సుమావేశసా
రంగంబట్టుల లాగివేసినది త్వద్రాజీవ పత్రేక్షణా
పాంగంబైన సుధాస్త్రపంక్తి హృదయద్వారాల భేదించి అ
ర్ధాంగీకార నటత్కటాక్ష కలిత విద్యారంగమున్ జూపెనున్.

౧౩౭

కంటేనుల్ కురుల్ హృదయకాండము గ్రుచ్చుచు పోవుచుండె నె
న్నంటి హాసన్ముఖంబు నెలవందలి తేటను బోలు నేదియో
మంట రగుల్చు నీ ప్రణయ మాధురి మాధ్వరసైక మైకమం
దొంటరి జేసి నవ్వుచటులున్నదె పాంథుల పాత్రశాలలన్.

౧౩౮

తానుచేసియున్న విధానము ఎవ్వరికోస మందునై
తాళితి లేమివాడి ప్రమదంబు ఘటించుచు నున్నవారొ రా
త్రేల కనాటకుల్ తెరవ నేల నిశాంగన కొంగులో జగ
జ్జాలము నిద్రవోయె తెరచాటున దాగుడుమూత లాడగన్.

౧౩౯

ధూళి నభంబుపై కెగయ దోయుచు నున్నది దాని వాకిట నా
కాలము మేఘమంటి నను యాగుచునున్నది యీరథంబు చ
క్రాలను జీర్ణమైన తృణకాండము నూర్ధ్వజగాలు గన్న నీ
వేల జితేంద్రియుండవయి ఈశ్వరు గాంచ వుపాధి మాన్పుచున్.

౧౪౦

గాలి సెలన్ హసించుటకు చక్కిలిగింతలు పెట్టుచున్న ఈ
వేలరితాంగి యీలవలి వేళల ముద్దిడుచుండె నెచ్చెలిన్
గ్రాలెను ముగ్ధరాగమతి గన్న తెరంగు ప్రియాప్తి గాంచి కెం
గేలవిదగ్ధ వాక్సఫల గేరుచు నవ్వుచునుండె చూచితే.

౧౪౧

పువ్వులమధ్య తుమ్మెదలు పోవుచు పాటలు పాడుచుండగా
నవ్వేదమొగ్గ మోమును విరినవ్వు బ్రహసించెదుపువ్వు నేలపై
నివ్వటిలున్ లుతచ్ఛాన నిర్వ్యథమైన పథశ్రమంబుతో
నెవ్వరుగాని మోదము వహించరె అశలు చాటు మాటలన్.

౧౪౨

నదిలో కొట్టుకుపోవుచున్నతృణ మేనాడైన పుష్పించి సొం
పొదవన్ మోదము గూర్చునే మెరుగుబుర్వంబోలె కాంతిన్ వెలా
ర్చెదవన్నన్ శిఖి ముట్టునే తుదకు నే రేలన్ నిశాకన్య ప
య్యెదలో దాగొని తొంటియూవు గను పేరాశే విలోకించెడున్.

౧౪౩

అణువులు గూడి కూడి ప్రణవాకృతి దాల్చి జనించుచుండు నా
యణువులు మారి మారి మరణాప్తిఘటించును రాకపోకలం
దణుపరిణామమే ప్రకృతియందు రహస్యము; రేబవళ్ళు జీ
వనపటమెత్తు త్రాళ్ళు తెరబైటను జారకు క్రిందికొల్లకునీ.

౧౪౪

చీకటి యాయజాండమును చేతులఁ జాచుచు కౌగలించి న
మ్మోహ కలయందు సీమరుగులున్నవి వానిని విస్తరించి యీ
లోకము పోల్చుకొమ్మ్ తనలోగల చీకటి పోయి ఆకళా
లోకనమందు నీజడత లుప్తముజెందును నీవె నీవుగన్.

౧౪౫

జన్మైడయందు తూట్లుపడె జాలమునం గలకన్ను లేయెడన్
ద్రెళ్ళినగాని మాసికలు తీరిచి కప్పుగతేము అట్లు నా
యుల్లము తూట్లుతూట్లు పడి యున్నది మాయని మచ్చపై వెసన్
ప్రళ్ళమపో చికిత్స మరికూడదు భైషజ్యులార పొండికన్.

౧౪౬

ప్రతిముత్యంబున రంధ్రమున్న దది హారంబై విరాజిల్లు త
గ్గతి నీలోపము సీసపాత్రలకు సింగారంబు గావించు సం
చితసూచీవిచల ద్భిభేదనకళాచ్ఛిన్నంబు గాకుండ వీ
మతి మున్ శోభిలదానిభావధియె సంభావ్యంబు సాదామినీ.

౧౪౭

పాదుము పాట ఈ విపినపాంథులకున్ సయిదోడుగాగ వె
న్నాడెడు గూఢచారులమనంబులు ప్రక్కలుగాగ నీకళా
రోడము సీధుపాత్రను సురుంగునుబోలె మరొక్క రూపులో
జూడగవచ్చు ఈ చెనటిజోస్యము మైకమునందు గల్గెనున్.

౧౪౮

ఎఱులన్ దాచితి ప్రేమగానము పికీ యాకృష్ణపక్షాల చె
ల్గిటు లాశీ ప్రతిమించికెత్తిన నివాళిన్ దోచురాగంబు క
ర్కటమేసావధిలో ప్రభాతమునుబర్వన్ భావదాస్యంబు మా
న్పటకై యీ శిథిలాశ్రమం బునికిగా బుత్తెంచితే జోడువై.

౧౪౯

ఈ మధుపంబు పూర్వ మొక హీనపుపుర్వు ఉపాధి మార్చి ఆ
హోమవిధిశ్రుతుల్ నుడువుచున్నది మార్మనువుగా వెలార్చు నీ
సామము గానయోగ్యమయి సాగిన ప్రేమరసైకపాఠ వి
ద్యాయహితాప్తి ప్రసాదిన యోగమపంక్తిని లేవనెత్తెదన్.

౧౫౦

ప్రేమ రచించి వీణె విసుపీధికి నెల్గిడి సామ చాయ సో
దామిను లంబుదంబులను తంత్రులతో జతకల్పి నీకళా
ధామము మీటువానియెడదగ జడభావము మేళనించుచ
య్యో మయికాన ... ...

౧౫౧

ఆసాగ్నైన వెన్నెలబయళ్ళ సుధాంశుని ప్రేమరాజ్యమం
దోసఖ! నవ్వుచుంటివి సముజ్జ్వలకాంతులు మీళవింప నా
హాస ముపాసికంబులగునట్టి పదార్థవిమిశ్రితంబులం
దే సహజానురాగ మగుపించు విలాసము లాస్యమాడగన్.

౧౫౨

అంతములేని యీసొగసునందు ప్రఫుల్లముఖారవింద యీ
కాంతప్రియానురాగ మదె గానముచేసెను వింటివా కొర
వ్వాంతదృగంచలంబువయివగ్రసువు దోచి వియోగ మొప్పదే
పొంత ఘటింపరాదనుచు భోరున చాటెను ముక్తకంఠ వై.

౧౫౩

కాదనలేము మా కలనకారణమైన రసానుభూతిలో
వాదము రక్తపాత తిమిరంబగు యుద్ధముకన్న నెక్కుడై
అదియె తాత్వికార్థ విషయాంబుల నిర్గతప్రేమరాజ్య సం
పాదనదెచ్చె యీప్రశయముపానిమ దె ప్రణయాంకురంగముల్.

౧౫౪

చరితే యుపన్యాసంబు నిజసంగతి వ్యక్తముగా నిషక్తి త
ద్గతి గతిభేదముల్ తెలిపి గాదె యథార్థము లుండు; లేనిచో
ప్రతిమనుజుండు కృత్రిమపుపాత్రల వాడుకఁ బెట్టి లోక సం
గతి బరిమార్చుఁ జూచు చిరకాలము దాగదు మాయమృచ్ఛిలన్.

౧౫౫

కథకులు వీర లీలనపుగాదు ప్రసన్నతఁజూపు నూచికా
పథము ప్రియాంగనావ్యాపయ ప్రాగ్వనథంబున వ్యాయు కంటక
ప్రథితమునుంబు వాసనలనాసి యదే శిలక్రింమనై జరత్
వృథివికి రాలఁజూచు నదియె త్తెను ప్రేమరసానుభూతికిన్.

౧౫౬

కోకిల కంఠ మెత్తి తనకుఁ గల మాయనినల్పు బోవగా
కేఁకలు వేసి వేసి తనఖేదము వెల్లడిసేయుచుండ ము
క్కాకలు తీరినట్లు కవికాండము పంచమరాగపూరితా
శ్యాకలనంబుగా తలఁచినట్లు తలంపరు ప్రేమపాశముల్.

౧౫౭

ఆహా! శూన్యము దీని నొక్క ప్రియురాలైనట్టుగా నెంచి నీ
యూహల్ పెక్కువిలాసవైఖరులతో నూరించుచున్నాడ వీ
మోహం బెంతవిషాదపెట్టుగలదో ముం దేమికానున్నదో
యూహల్ మద్యము ద్రావి మత్తమతివై యీనేల నిద్రించుమీ.

౧౫౮

పారము ముట్టగా రజనిపాడెడు పాటల మేళవించి శృం
గారరసానుభూతి పరికంపిత ముగ్ధనితాంగనా నట
త్కారవిలాసవైఖరిని చాటు ప్రభాతవిధూటి నవ్వులో
తోరపుసోయగంబు వెనతోఁచెడిదే దివినవ్వు నీదెసన్.

౧౫౯

వంగపు సంకేతంబయిన సంగతి శూన్యమునందు వెల్గు వ్యా
పంగముచే గ్రహించి నిజసంగతిమందు లయంబు నొందిస్ప
ష్టింగల ప్రేమసీధువును చేరలఁ ద్రావుచు సంతసించు మా
రాంగళియుండె యీశ్వరునిగోడు నెరింగితి మింక దేటికిన్.

౧౬౦

నెల పడియాడుసత్కళలు నేర్పు విశుభ్రవిలాస జ్యోత్స్నచే
పులకితఁజేసె యామినిని ముద్దులఁ బెట్టుచు నున్నయట్లు నీ
వలసిత ప్రేమపాశముల విహ్వాలచేయుచు కౌఁగిలింపఁగా
దలఁచెదవో ప్రభాతమున పాడెడు గానము నాలకింపగన్.

౧౬౧

మేము పరిత్యజించితిమి మేదినిలోని సుఖంబు దుఃఖమున్
సామము లేదు సత్యము ప్రశాంత మహావిభవంబు లేదు, వి
ద్యామధుపాన మత్తమతియై విహరించుచు మేఘమండలం
దామినిబోలె చీకటులదాటి తమస్సులు నిద్ర లేపుచున్.

౧౬౨

వీదియు నిల్వలేదు తుదకీగతి మచ్చలుపడ్డ మానసం
బేదరిలేని దుఃఖముల నీశ్వరు గాంచి తరించునూహచే
బాధల నొందుచున్నది ప్రభాతములోని ఉషస్సు లశ్రుధా
రాదయితంబులై పిలుచు రాత్రులయందు లయంబు నొందగన్.

౧౬౩

గుండెలు తూట్లుపడ్డ వదిగో మురళింబలె ప్రేగుగీతి కా
కాండము పాడుచున్న దలకైపున మత్తిలి పొంగకోటి కూ
ర్చుండెను విశ్వరూప మటఁ జూచుచు ఆ గగనాలమధ్య మా
ర్తాండునిబోలె నాప్రియుఁవిదిర్చిన మచ్చ తమస్సు వీడగన్.

౧౬౪

వీడినదానిలో ప్రియము వీడగలేదు ప్రియంబుగన్న పూ
బోడి పాసన్నఖంబు పెలిబుచ్చినాడు విషంబు గక్కి వె
న్నాడుతలంపులో యిరులునాట్యము నేయు విశీర్ణ మీ జడా
గూఢనిగూఢమర్మ మవరోధము బాయగలేరు మానవుల్.

౧౬౫

ఉవిద యదీయమానసము నూనుపకై యదుగంగవచ్చితే
రవిలిన యగ్నికాంచనము రాశిలునట్లు ప్రియావియోగ సం
భవ బడబాగ్నిలో కరగి భగ్నముగాక మరొక్కపుట్టులో
నవల పదాలధూళినయి నాకము పుట్టెద నంచు చూచెదుక్.

౧౬౬

ఎవరికెఱుంగ జెప్పుదును ఈహృదయాంతర వేదనంబు నిం
దెవరికి లెక్కమావలె ననేకులు ప్రేమ దహించి రా జవం
జవనిహతిక్ తమోనిధిని మాయని మచ్చలు మానసంబుపై
దవిలె ధనుర్విముక్తశరధారలు తోరణగట్టి నిత్తటన్.

౧౬౭

భయపడెదేల యీరాత్రికు వాసరముల్ నిశలందు దీపికా
చయమయి విశ్వరూపమున స్వర్గము గట్టుచునందు కామినీ
నయనములందు కాటుక మనస్సున మాయని మచ్చబోలె నీ
కయితను చెప్పుచున్నది నిగారనిపేయప్రియూసవంబులన్.

౧౬౮

మేము విశీర్ణమానడుగుమెట్లకు బోయి నిషిద్ధజీవితా
రామమునందు సీధువును ద్రాక్షరసంబులో సుధా
ధామము గట్టి మబ్బుతెర త్రాళ్ళను లాగి మెరుంగ శర్వరీ
భామిని మద్దుపెట్టినది రాయని నవ్వుచు నుంటి మీయెడన్.

౧౬౯

చషకమునందు మైకమిడఁ బాలనిసీధువు నీకుఁ గూర్చినఁ
వివయము చెప్పి నవ్వెదవు నెచ్చెలి మైకము రాకమున్నె నా
తృష వివరింప పాడిద నదే యది మైకము గూర్చు నీకు నా
మిష మధుపాన మత్తమతి వీవనునింద వహింతువంగనా.

౧౭౦

ఆవిధి శూన్యనాటకమునం దొకపాత్ర కళాప్రపంచ వి
ద్యావివిధార్థముల్ తెరలు ఆర్థిక మానవ పానమందు మై
కావధిప్రేమమాధురిని గాంచెడు స్నిగ్ధ విలాసలాస్య సం
భావితమైన జీవితము వైణికతంత్రిని బోలె క్రమోగెడుక్.

౧౭౧

బద్దలుకొట్టి జీవితము స్వర్గము గైకొనఁబోయెదన్న నీ
మొద్దుతనంబు మాను మట మోక్షము నాశములోన లేదు నా
ప్రొద్దు నితాంతశోభిత ప్రమోదపదంబులు దెచ్చు నందులో
దిద్దెదు సోయగంబులను తీరిన ఆధివి కట్టు మేయెడన్.

౧౭౨

మధువును పాత్రలో నునిచి మాకిడుచున్న లతాంగి తత్సుధా
మధుర రసైకగానముల మాకధలన్ని వెలార్చుచున్న దీ
మధు సమయంబు కోకిలము మావిపయిన్ గలకంఠ మొత్తి ఆ
విధముగ చాటుచున్న దదె విశ్వము సవ్వుచు వెక్కిరింపఁగన్.

౧౭౩

పాత్రను బోయునట్టి మధు పర్కము మైకము సేయ దీవు ఏ
మాత్రము త్రావినన్ వెగటు మైకమునన్ దెగపాడుచుంటి వీ
క్షేత్రము స్వర్గధామ మని సీధువుకన్నను మైకమిచ్చు నీ
గాత్రము గానమాధురిని గాంచుము మానసికైక మైకమున్.

౧౭౪

కొండలజారు నేళ్ళవలె కోమలమున్ దిగజార్చి కాల నా
ధుండు వినీలజాలములు తోమియు తెల్లగమార్చి వేసె నీ
పండిన నెత్తిపూలు ముడువందలపోసెద వేల నీ వయో
భాండము బద్దలై రసము వాయకపూర్వమె సొంపునింపుమా.

౧౭౫

శుభదివసంబు నీ మొగము చూచిననాఁడు సరోజనేత్ర నీ
విభవము సృష్టిలో కళల వెంబడి బోవుచు మర్మగర్భ న
స్నిభమయి హృత్కవాటముల నీరొనరింపుచు చూపు విశ్వమున్.

౧౭౬

బారుగా పెద్దలుగొత్తి పాడనివ్వు
ముక్తకంఠాన నీ పేరు బొమలు విరచు
ప్రణయ పథములు నొసటను వడెడు వళులు
ప్రేమపాఠాలు నేర్పు వారింపబోకు.

౧౭౭

పడుచున్ లేచుచు నిద్రపోవుచును సంపాదించుచున్ గేరుచున్
కుడుపన్‌బోయిన జన్మభూమి యిది వాకిన్ స్వర్గమున్ బోలి యీ
నడిరేయిన్ నిశివడ్డపాతములు విన్నాణంబు గోల్పోయి ఆ
పాడిచే ప్రొద్దుల పోవ బోవు నదె రేపో మాపో లెక్కించుచున్.

౧౭౮

ఈ కవితాసరస్వతి యనేక సహస్ర శతాబ్దికాబ్దముల్
లోకము సంతరించి నిశిలోఁ బులకింప శరీర మూర్ధినా
ళా కలనంబునన్ సొగసులన్ విలసిల్లునె చెప్పు నీకళా
లోకనమందు భారతికి లోపము లుంచుట చెల్లునే కవీ!

౧౭౯

ఏమేమో యని వెక్కిరించుటకు నెంతే నేర్చితే గాని నీ
మోమాటంబున చెప్పలేదు మరి నీ మూర్ఖ్య మాతిట్లలో
నే మాత్రైనది చూడవేమి పరిపూర్ణేచ్ఛాసిహారక్రియా
సామర్థ్యంబున దోషదృక్కులకు లక్ష్యం బున్న దే చెప్పుమా.

౧౮౦

ఈ విపరీతభైక్షుక మిదేటికి వచ్చెను కష్టపాలలో
దేవుని బెట్టికొంటి మతి దీనత యేమిటి తండులంబు లం
దేవి! క్షుధార్తి మృష్టిగయి తెంపరివై తలపోయుచుంటి వీ
జీవితహోత్స మేమిటో యిసీ యశనంబొ తపస్సొ చెప్పుదే!

౧౯౧

కాళ్ళకు గజ్జె లందియలు గళ్ళున మ్రోయు రవంబు రెండుసం
దిళ్ళను బట్టుకొన్నటుల దిద్దుచుఁ బాడెడు పాటలోన నీ
మోళ్ళు చిగుర్చె ఆ సొగసు ముట్టినచోట రసంబు కాంతిలో
మళ్ళుచునున్న దామరుగుమాటుదె తత్త్వము వేఱయున్నదే.

౧౯౨

దేశము కాలవాహినులఁ దెమ్మెరలన్ సుడివడ్డనావ సం
కాశము నొంది దాస్యముల గ్రాలినదోయి కవీ స్వతంత్రతా
వేశము నింపుమెల్లెడఁ బ్రవీణమతిన్ రచియించు ప్రేమ సం
దేశము కంచు ఢక్కా నిడె దేల బజారిది యూలకింతురే.

౧౯౩

ఏదో యున్నది చెప్పవైతివి నరే యీ కారుమేఘాల నా
మోదంబిచ్చు తటిల్లతా చయము సంబోధించు నీ గట్టు అం
దేదో మాయని మచ్చలందఱును గంటే వచ్చులోటేమి పో
గాదన్ననీ దగవేమి చెప్పుడిది నిక్కంబే గదా నెచ్చెలీ!

౧౯౪

కాటుక కండ్లనుంచి తన కంటెను అందమునందు లేరనే
మాట మనస్సులో నిడి ప్రమాదము లేంచక మోటువాళ్ళ యీ
నాటకమందు పాద మిడినావు త్వదాశకు మేర లేదు ఈ
పాటికి ఇంటికిన్ నడుము పాటలముళ్ళను విప్పుకొంటకున్.

౧౯౫

పాతాళంబు పెకల్చి దోయిలిని నీ వాఃపూరమున్ పట్టి యీ
ప్రాతఃకాలము దెచ్చి యిచ్చితివి నీ పానంబు మధ్యానమో
పితంబైన సువర్ణభాండమున సంప్రీతిన్ ఉషస్సంధ్యలం
బాతిథ్యంబు నొసంగు తెమ్మెరలనే దావాప్తి వర్తించెడున్.

౧౮౬

మొదటి చూపున నీ ప్రేమ పుట్టదేని
నాకు నీయగచాటులు రాకపోను
మనసు మనసు కూడిన దన్నమాట కాని
మంటలెగసిన ఈ ప్రేమ మాయదేమి!

౧౮౭

మాకు రసార్ద్రమైన మధుమాసములందు శకుంతలంబు లా
ప్రాకుల నెక్కి యూగుచును మాటలసందడి చెప్పనూసు లే
దో కలవచ్చినట్లు ఒక టొక్కటి పూర్వగతాగతంబులం
దేకరువెట్టి ప్రేమ నిగురెత్తెను పాఠము లేరు నేర్పిరో!

౧౮౮

చండవిచండితప్రభ లజాండము నిండ నుషస్సు దాటి మా
ర్తాండుడు నెత్తిపై కెగసి దారుణతాపము బెట్టుచున్న యీ
మండెడు వేసవిన్ విపినమూర్గమె పోయెను బాటసారి యె
వ్వండో నిమిత్తమాత్రములు పాడుచు ప్రేమకు దిద్దు రూపులో.

౧౮౯

జానపదంబులందు తనజన్మ పొలంబులలోని చెట్లతో
గాని హితంబులేదు కొరగానియెలుంగులు రాలుపాట లీ
మానిని కెట్లు వచ్చె నసమాన మనోహర చారుకూప శే
ఖానిచయంబు ప్రేమకు నిగారము పెట్టు నొయారమూరయన్.

౧౯౦

ఈ రాలక జవరాలు పాడమిడి పాడేపాట పారాణితో
తోరంబైన విచిత్రరేఖలకు నెంతో మోద మేపార శృం
గారాగారములక సుధామధుర రాగాలాపముల్ సేయు తే
ద్యారంబే యిది బోర్లవడ్డది మహాధ్వాంతంబు రూపింపగన్.

౧౬౧

ఆళ్ళును చోళ్ళు దంచి తమ ఆకలిదీర్చికొనంగ నెంచుకూ
తుళ్ళను గంటివే బ్రతుకు చొంటి మహానరకంబు లేదు ఈ
సుళ్ళను మార్చి విశ్వమును చూచెదుమార్గమె యున్న నింక నె
న్నాళ్ళకునైన రాకదియె నాకముగా నటనుందు నెచ్చెలీ!

౧౬౨

గడచెడు కాలవేగమునఁ గానఁగనయ్యెడు సోయగంబు ఈ
పడువునఁ బుచ్చెనన్న నది స్వప్నము నీరసమైన జీవితం
బడుగున జారిపోవుచును భావవధంబుల నెక్కి చుక్కలన్
గడవఁగజూచు నీపథము కాదనలేము మనుష్యజాతికిన్.

౧౬౩

రాకాచంద్రుడు వెన్నెలన్గుటియు తద్రాజీవమున్ జూచి ని
ద్రాకాంక్షల్ వ్యసనాహతిన్ దవులుముద్రన్ ప్రాప్తకాలంబు లా
లోకింపన్ సమకట్టు నీప్రకరణాలోకంబు శూన్యంబులో
ఏకల్పానకొ నీడ్చు జీవితవిధా నేచ్ఛావిహారక్రియన్.

౧౬౪

దాచినపెద్దకాల మెద దాహము తీరగలేదు వానిలో
దోచినలోపముల్ పరులు దోయిటబట్టిన చిక్కబోవు ఈ
నాచరితంబు మీచదువునం గనరా దది మీరుచూడ రీ
మీచకకుంతలంబు లిటు మేదిని నీడ్చుచు వ్రాసి చూపినన్.

౧౬౫

భానుఁ డుషస్సుతూరుపుదివాణము కోటబురుంజు లెక్కి నీ
పైనిడుచుక కటాక్షములు వంక నదేపనిగా వరించు నా
జాను విలంబకేశములఁ జూరునిశాకలశంబు నాచికో
భూని రసార్ద్రమైన మధుపూరము చేరలఁద్రావు చూచికే.

౧౬౬

కాకా లేవో గుణించి నేర్చితివి నీకావ్యంబులో ప్రేమ యే
లోకంబందున నున్నదో మఱచి నీలోపంబు పై నారిపై
ప్రాకక నిందలు మోపె దీవు నిజముగ పాటించితే ఆకళా
లోకంబందు రవంతపాలు కలదే లుబ్ధుండవై చూచినన్.

౧౬౭

మంగళగీతమందు నొక మాటయినన్ ఎలుగెత్తిపాడి నీ
బంగరు పాదమంటుటకు వచ్చెనె యీ జనరాలు కండ్లకున్
గొంగళిగట్టుకొన్న తనగోమునె నేకరువెట్టుగాని ఆ
కొంగునగట్టుకొన్న ప్రియుకోసము రక్తము ధారవోసునే.

౧౬౮

ఏముగలయట్టి దినముల నెందఱెందఱ
తెఱుఁగ కెన్నేనివాదులఁ బఱపి లేచి
పోయి క్రమ్మర తెలిసి వాపోయి విధిగ
వెదకవత్తురు; మేము లభింప మపుడు.

౧౬౯

కలధన మర్థ వాహినులుగా రచియించి నిజానురాగమం
గలవెలనాంధ్ర వాటికలు గాదులనింపితి ... ...

౧౭౦

నేను మృతుండఁగాను రజనీకరబద్ధములైన చీకటిన్
భానుసహస్రమండలము భాతి వెలింగెడు జ్యోతిగాగ మీ
జ్ఞానము బోర్లవడ్డ చషకంబునుబోలె గ్రహింపలేను ద
ద్ధ్యానల విస్ఫులింగము లయంబగు కేంద్రము వెల్తురేకదా.

Blank Page

సవరణలు

36 వ పేజీ. జల్యానువాలాబాగు—మూడవ పద్యమునకు ఆఖరుపాద మిట్లుండవలెను.

నవ్వునట్లు పాం

చాల కిశోరాననము ♦ చండహుతాశను కీల కప్పగన్.

43 వ పేజీ. నెలవంక—ఈపద్యములు 232 వ పేజీలో 'పాంథుడు' అను శీర్షికలో వచ్చి వేసినవి. రెండవ ముద్రణలో తగ్గింపబడును.

155 వ పేజీ. జాతీయవిద్య – ఆఖరుననున్న రెండు గీత పద్యముల పైన ఈ దిగువ గల సీస పద్య భాగము లుండవలెను.

సీ. వనధిలోపలమున్ని మణులు తీసినరీతి
నిసుకలో బంగార ♦ మేరినట్లు
అరటులనుండి క ♦ ప్పురము గైకొనుభాతి
పూలలోపలి తేనె ♦ బొందినట్లు
తారలలో నరుం ♦ ధతిని జ్ఞాపినమాటిగ్రం
లతలయందత్తిమ్మ ♦ లొగినట్లు
కుటజములనుండి రం ♦ గుల నెతు కెవడి
పాలలోపల వెన్న ♦ బడసినట్లు

సీ. స్వర్గంబుతో బోలు ♦ సౌధంబు నందన
వనముతో సెనసెడు ♦ వనము మాకు
గాంధర్వసదృశమా ♦ గానంబు వివిధ వి
జ్ఞాన ప్రసంగ సం ♦ గతులు మాకు
అమృతసన్నిభ ఫలా ♦ హారాన్నతోయముల్
సొబగైన సకల వ ♦ స్తుప్రులు మాకు
నిరత మానందంబు ♦ నిత్యకల్యాణంబు
పచ్చతోరణముల ♦ పంక్తి మాకు

174 వ పేజీ. 'గాంధి' అను శీర్షికలోని రెండవ పద్యము తరువాత ఈ పద్య ముండవలెను.

మ. తనదేహం బణుమాత్రమైనను మహా ♦ త్మాగాంధి యధ్యాత్మ వి
ద్యను బ్రహ్మాండ శరీరుడై భరత భూ ♦ శానర్థమున్ బాపగా
ఘన యజ్ఞం బసహాయమంత్రమున దా ♦ గావించుచున్నాడు వే
జనుడీ క్రూరనిరంకుశ ప్రభు దురా ♦ చారాజ్యముక్ బోయగన్.

386

174 వ పేజీలోని సీస పద్యాంతమందు గల గీత పద్యము బదు లీ దిగువగల గీత పద్య ముండవలెను.

గీ. ఆపదలుబాసె నిహసౌఖ్య ♦ మబ్బెనన్న
గాంధికి జయ మనియెడు శం ♦ ఖమున గాదె
అతిపవిత్రమైన స్వరాజ్య ♦ మబ్బెనన్న
గాంధికి జయ మనియెడు శం ♦ ఖమునగాదె.

ఈ పై పద్యము తరువాత నీ సీస పద్య ముండవలెను.

సీ. శాసనసభలు మీ ♦ సాలపై తేనెలు
కుక్షింభరుల కొల్వ ♦ కూట మనియు
అంగ్ల కళాశాల ♦ లవి గులాంఖానాలు
బానిసీలకు రచ్చ ♦ పట్టు లనియు
బ్రిటిషు కోర్టులు జ్యాత ♦ గృహకదంబంబులు
కలిప్రేరితుల కది ♦ కాణయాచి
బిరుదులు విందులు ♦ నుతిపొయ్యు త్రాళ్ళవి
ఖూనిఖైదీల సం ♦ కులము లనియు

గీ. వీని వర్జించి బ్రతికెడు ♦ విధము జూపి
రాట మను విరాట్పురుషు నా ♦ రాధనంబు
నేర్పినాడు విజ్ఞానంబు ♦ నేర్పినాడు
సాంద్రగుణకంధి శ్రీ కరం ♦ చంద్రగాంధి.

256 వ పేజీ—తెనుగుభాష—దాని దురవస్థ—ఆఖరిపాదము
"ముత్తయిదే యొసర్పుము ప్ర ♦ మోదము జెందగ నార్యలోకముక్త"

322 వ పేజీ. బాద్గాదుమధుపీధి—247 వ పేజీలో ముద్రింపబడిన శృంగార పద్యము లందలి కొన్ని పద్యము లిందు జేర్చబడినవి.

341 వ పేజీ. రెండవ భాగమందు ముద్రింపబడిన పద్యములలో కొన్ని "సూఫీ వేదాంత దర్శనములోను" "నిత్య సందేశము" లోను గలవు – రెండవ ముద్రణయందు తగ్గింపబడును.

అచ్చటచ్చట కొన్ని యచ్చు తప్పులు పడినవి. అవి రెండవ ముద్రణయందు సవరింపబడును.

Blank Page

388

Check List

Book Number	GVPOIC125	Date	12/11/2020
Front Cover	Yes	Back Cover	Yes
Blank Pages	CT, II, VII, II, VII, 342, 384, 387.		
Missing Pages	NO		
Prepared	Pushpa	Scanned	Yameema
BOOK SIZE	H 8.0 W 5.3	Pages	447